


# మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక




ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 191: మంగళవారం 10 మార్చి 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు25:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్



## గల్ఫ్‌లోని కోటి మంది భారతీయుల భద్రతకు ప్రాధాన్యం

- వార్ జోన్ నుంచి 67వేల మందిని తరలించాం
- ప్రస్తుతం రోజూ 50 విమానాలు నడుపుతున్నం
- భారతీయులు ఇరాన్ వెళ్లొద్దని జనవరిలోనే చెప్పాం
- యుద్ధ ఉద్రిక్తతలు తగ్గాలి.. దౌత్యంతోనే పరిష్కారం
- ఇంధన భద్రతపై కేంద్రం అప్రమత్తం
- ఉభయ సభల్లో విదేశాంగమంత్రి ఎస్ జై శంకర్

4

గల్ఫ్ దేశాల్లో ఉన్నకోటి మంది భారతీయుల భద్రతకు కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదని దేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ చెప్పారు. సోమవారం పార్లమెంటు ఉభయ సభల్లో ఆయన మాట్లాడారు. పశ్చి మాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై ఆయన స్టేట్ మెంట్ ఇచ్చారు. ఉద్రిక్తతలు తగ్గించి చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే సమస్యలకు పరిష్కారం కావాలని ఆకాం క్షించారు.



## 12 లక్షల కోట్లు ఆవిరి

- ప్రారంభంలోనే 2000 పాయింట్లకు సెన్సెక్స్ డౌన్
- కీలకమైన 24 వేల మార్క్ కిందకు జారిన నిఫ్టీ
- బ్యారెల్‌కు 114 డాలర్లకు చేరిన ముడి చమురు ధరలు
- బలహీనపడిన రూపాయి

4

## ఇరాన్ సుప్రీం లీడర్‌గా మొజ్తబా ఖమేనీ

సోషల్ మీడియాలో నిపుణుల కమిటీ ప్రకటన

ఇస్లామిక్ రిపబ్లిక్ మూడో సుప్రీం లీడర్ ఈయన

4



## మొజ్తబా లైట్‌వెయిట్



సుప్రీం ఎంపికలో అమెరికా పాత్ర ఉండాలి.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

4

## పోలవరం జిల్లాలో పులిసంచారం

20 రోజులుగా స్థానికుల ఆందోళన

2



# భూములకు భరోసా రైతులకు భద్రత

### రాయల సీమను 'హార్టికల్చర్ హబ్'గా మారుస్తా

- కరెంట్ ఛార్జీలు పెంచే ప్రసక్తే లేదు
- కర్నూలులో 'డ్రోన్ సిటీ'.. అనంతలో 'ఎయిరో స్పేస్'
- రాయలసీమలో ఫ్యాక్షన్ రాజకీయాలకు స్వస్తి
- రూ. 750 కోట్ల ప్రజాధనం ఫోటోల కోసం వృథా చేశారు
- పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

### ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ చీకటి రోజులు పోయాయి, బ్లాక్ చైన్ టెక్నాలజీతో పక్కాగా రికార్డులు

**అమరావతి /నంద్యాల:** గత ప్రభుత్వం అస్తవ్యస్తం చేసిన రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసి, రైతులకు పూర్తి హక్కులతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను అందజేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సోమవారం నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గంలోని కొత్త బురుజులో జరిగిన కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులకు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన వివాదాస్పద ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను అధికారంలోకి రాగానే రద్దు చేశామని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. "ప్రైవేట్ భూములపై అజమాయిషీ చెలాయించేందుకు, అప్పీలుకు వెళ్లే అవకాశం లేకుండా గత పాలకులు కుట్రలు చేశారు. సర్వే రాళ్లపై, పాసుపుస్తకాలపై ఫోటోలు వేసుకోవడానికి రూ. 750 కోట్లు ప్రజా ధనాన్ని వృథా చేశారు" అని ఆయన విమర్శించారు. ప్రస్తుతం బ్లాక్ చైన్ టెక్నాలజీ, క్యూఆర్ కోడ్ విధానంతో ట్యాంపరింగ్ చేయడానికి వీల్లేని విధంగా అత్యంత పారదర్శకంగా కొత్త పుస్తకాలను రూపొందించినట్లు తెలిపారు.

మిగతా 2 లో



## గర్భాశయ క్యాన్సర్ నివారణకు అడుగు

ఏపీలో హెచ్‌పీవీ టీకా పంపిణీ ప్రారంభం

14 ఏళ్ల బాలికలకు ఉచితంగా వ్యాక్సిన్.. తొలిరోజు 10 జిల్లాల్లో శ్రీకారం

రాష్ట్రవ్యాప్తంగా 3.45 లక్షల బాలికల గుర్తింపు

కమిషనర్ వీరపాండియన్

2



## శ్రీవారి లడ్డూ ప్రసాదాలకు నెయ్యి కొరత లేదు

అసత్య ప్రచారాలను నమ్మవద్దు.. : టీటీడీ స్పష్టత

2

## గణపతి ఎక్కడ?

- నేపాల్‌పై నిఘా వర్గాల దృష్టి
- మావోయిస్టు మాజీ అగ్రనేత కోసం పోలీసుల ముమ్మర వేట
- లొంగిపోతే మెరుగైన వైద్యం, పునరావాసం కల్పిస్తామన్న ప్రభుత్వం

2



## అంతుచిక్కని వైరస్

తెలంగాణలో కోళ్ల మరణాల నేపథ్యంలో సరిహద్దు జిల్లాల్లో హై అలర్ట్



- తెలంగాణలో వేల సంఖ్యలో కోళ్ల మృతి
- కోళ్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి
- పశుసంవర్ధక శాఖ సంచాలకులు
- జీవభద్రతా ప్రమాణాలు పాటించాలని డాక్టర్‌దామోదర్ నాయుడు ఆదేశం

తెలంగాణలోని నాగర్ కర్నూల్ జిల్లాలో పెద్ద సంఖ్యలో కోళ్లు మరణించినట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధక శాఖ రాష్ట్రంలోని కోళ్ల రైతులను అప్రమత్తం చేసింది. సరిహద్దు జిల్లాల్లోని రైతులు తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలనిపశు సంవర్ధక శాఖ సంచాలకులు సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు.




# వివేకా హత్య కేసులో విచారణ

### సీబీఐ ఫైల్స్ ఇండెక్స్ కోరిన నిందితులు

**కడప, మార్చి 9:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుపై సీబీఐ కోర్టులో సోమవారం విచారణ జరిగింది. నిందితులు సీబీఐకోసం కాకుండా, ముందుగా సిట్ దర్యాప్తు చేసిన వివరాలను అందజేయాలని న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. సీబీఐ ఇచ్చిన 13 లక్షల ఫైల్స్‌ను ఇండెక్స్ రూపంలో పొందుపరిచి ఇవ్వాలని నిందితులు కోర్టును కోరారు. సీబీఐ అందజేసిన 13 లక్షల డిజిటల్ ఫైల్స్‌లో కొన్ని ఓపెన్ అవ్వలేదని కోర్టుకు నిందితుల న్యాయవాదులు తెలిపారు. అందువల్ల సీబీఐ ఇచ్చిన ఫైల్స్‌ను ఇండెక్స్ రూపంలో పొందుపరిచి అందించాలని కోరారు. నిందితుల న్యాయవాదుల అభ్యర్థనలను న్యాయస్థానం పరిశీలించింది. ఓపెన్ కాని ఫైల్స్‌ను మంగళవారం కోర్టు సమక్షంలో ఓపెన్ చేయడానికి సీబీఐను ఆదేశించింది. ఈ కారణంగా, కేసులో తదుపరి విచారణను న్యాయస్థానం నేటికి వాయిదా వేసింది.

# పోలవరం జిల్లాలో పులిసంచారం

### 20 రోజులుగా స్థానికుల ఆందోళన



**పోలవరం, మార్చి 9:** పోలవరం జిల్లాలో గత 20 రోజులుగా పెద్దపులి సంచారం కలకలం రేపుతోంది. ఈ పులి మొదట్లో పోలవరం జిల్లాలోని అడవి ప్రాంతాల్లో, రంపచోడవరం, అడ్డతీగల మండలాల పరిసరాల్లో కనిపించింది. ఆ తర్వాత కొన్ని రోజుల పాటు తూర్పు గోదావరి జిల్లాలోకి వెళ్లి, ఏలేశ్వరం మండలం పరింతడక, మర్రివీడు ప్రాంతాల్లో పశువులపై దాడులు చేసింది. అక్కడ గేదెలు, దూడలను దాడి చేసి చంపేసింది. దీంతో అటవీ అధికారులు అప్రమత్తమై, పులిని బంధించేందుకు విస్తృతంగా చర్యలు చేపట్టారు. అయితే, పులి మళ్లీ తప్పించుకుని పోలవరం జిల్లాలోనికి తిరిగి ప్రవేశించింది. ప్రస్తుతం రాజవొమ్మంగి రేంజ్ పరిధిలోని సర్రంపేట అడవి ప్రాంతంలో సంచరిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో అటవీ శాఖ అధికారులు సమీప గ్రామాల ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అటవీ ప్రాంతాలకు వెళ్లవద్దని, ఒంటరిగా తిరగవద్దని సూచించారు. పశువులను అడవి ప్రదేశాలకు తీసుకెళ్లి మేపవద్దని, రాత్రి వేళల్లో బయటకు రావద్దని, పశువులను సురక్షితంగా ఉంచాలని కోరారు. పులిని సురక్షితంగా బంధించేందుకు పెద్ద ఎత్తున గాలింపు, ఆపరేషన్ చర్యలు కొనసాగుతున్నాయి. ఇటీవల వీరభద్రపురం, కొనలోవ, గొండోలు, గవరయ్యపేట, కొట్టంపాలెం వంటి గ్రామాల పరిసరాల్లో పులి జాడలు, పాదముద్రలను అటవీశాఖ అధికారులు గుర్తించిన విషయం తెలిసిందే. యేలేరు రిజర్వాయర్ పరివాహక ప్రాంతం నుంచి రాజవొమ్మంగి అటవీ ప్రాంతంలోకి పులి ప్రవేశించినట్లు ఫారెస్ట్ అధికారులు చెబుతున్నారు.

# శ్రీవారి లడ్డూ ప్రసాదాలకు నెయ్యి కొరత లేదు

### అసత్య ప్రచారాలను నమ్మవద్దు.. : టీటీడీ స్పష్టత



**తిరుమల, మార్చి 9:** శ్రీవారి లడ్డూ ప్రసాదాల తయారీకి అవసరమైన ఆవు నెయ్యి నిల్వలు టీటీడీ వద్ద సమృద్ధిగా ఉన్నాయని, భక్తులు ఎటువంటి అసత్య ప్రచారాలను నమ్మవద్దని తిరుమల తిరుపతి దేవస్థానం సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది. సోషల్ మీడియాలో నెయ్యి నిల్వలు లేవని, ప్రసాదాల తయారీకి అంతరాయం ఏర్పడుతోందని జరుగుతున్న ప్రచారం కేవలం పుకార్లేనని టీటీడీ కొట్టిపారేసింది. లడ్డూ తయారీ కోసం టీటీడీ ఒకే సంస్థపై ఆధారపడకుండా, మూడు వేర్వేరు సంస్థల నుండి నెయ్యిని సేకరిస్తోంది. ఇటీవల ఇందాపూర్ డైరీకి చెందిన ఒక నెయ్యి ట్యాంకర్ కడప జిల్లా కొండాపూర్ వద్ద ప్రమాదానికి గురైన మాట వాస్తవమేనని, అయితే మిగిలిన రెండు సంస్థల నుండి సరఫరా యథావిధిగా కొనసాగుతోందని టీటీడీ వివరించింది. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ఎలాంటి పరిస్థితుల్లోనూ సరఫరాకు ఆటంకం కలగదని స్పష్టం చేసింది. భక్తుల కోసం ప్రస్తుతం సుమారు 7 లక్షల లడ్డూ ప్రసాదాలు సిద్ధంగా ఉన్నాయని టీటీడీ తెలిపింది. రాబోయే వేసవి కాలంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొంది. లడ్డూ తయారీ కేంద్రం (పోటు) లోని యంత్రాల నిర్వహణ, కన్వేయర్ బెల్ట్‌ల మరమ్మతులు క్రమం తప్పకుండా జరుగుతున్నాయని వెల్లడించింది. వాస్తవాలు తెలుసుకోకుండా భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా అబద్ధపు ప్రచారాలు చేయడం సరికాదని టీటీడీ అసహనం వ్యక్తం చేసింది. శ్రీవారి కైంకర్యాలు మరియు లడ్డూ పంపిణీ పూర్తిస్థాయిలో కొనసాగుతోందని, భక్తులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముఖ్య ప్రజా సంబంధాల విభాగం మరోసారి స్పష్టం చేసింది.

# భూములకు భరోసా.. రైతులకు భద్రత

మొదటి పేజీ తరువాయి

సీమ ప్రాంత అభివృద్ధిపై తనకున్న సంకల్పాన్ని వివరిస్తూ, రాయలసీమను దేశానికే ఉద్యానవన కేంద్రంగా మారుస్తామని సీఎం ప్రకటించారు. హంద్రీనీవా, గాలేరు నగరి, తెలుగుగంగ వంటి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతీ ఎకరాకు నీరందిస్తామన్నారు. డోన్ నియోజకవర్గంలో ఇప్పటికే 30 చెరువులకు హంద్రీనీవా ద్వారా నీరు ఇచ్చామని తెలిపారు.





**రైతులకు రాయితీలు:**

మామిడి రైతులకు కేజీకి రూ. 4 సబ్సిడీతో పాటు, కవర్ల వినియోగంపై 50% రాయితీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. దీనివల్ల అంతర్జాతీయ మార్కెట్‌లో టన్నుకు రూ. 1.70 లక్షల వరకు ధర లభిస్తోందని చెప్పారు. కూటమి ప్రభుత్వం ప్రజాహితం కోసమే పనిచేస్తోందని గత ప్రభుత్వం 8 సార్లు ఛార్జీలు పెంచి భారం వేసిందని, కూటమి ప్రభుత్వంలో కరెంట్ ఛార్జీలు పెంచే ప్రసక్తే లేదని ఆయన హామీ ఇచ్చారు. 'తల్లికి వందనం' ద్వారా ప్రతీ బిడ్డకు రూ. 15 వేలు, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను అమలు చేస్తున్నామన్నారు. లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నామని, భవిష్యత్తులో ఈ సంఖ్యను 5 లక్షలకు చేరుస్తామని వెల్లడించారు. కర్నూలులో డ్రోన్ సిటీ, అనంతపురంలో ఎయిరో స్పేస్ సిటీ ఏర్పాటు ద్వారా ఈ ప్రాంత ముఖచిత్రాన్ని మారుస్తామని ధీమా వ్యక్తం చేశారు. తిరుమల లడ్డూ కల్తీ, మద్యం కుంభకోణాలపై గత ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి తీవ్రంగా ఎండగట్టారు. భక్తిని, ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి అవినీతికి పాల్పడ్డారని మండిపడ్డారు. సీమలో ముఠా తగాదాలను అంతం చేసి, ప్రశాంతమైన వాతావరణంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు.

# మద్యం కేసులో ఈడీ దూకుడు

### నిందితులకు నోటీసులు జారీ

**అమరావతి, మార్చి 9:** ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ దూకుడు పెంచింది. మద్యం కుంభకోణంలో నిందితులుగా ఉన్న ధనుంజయరెడ్డి, వెంకటేష్ నాయుడు, చాణక్యలకు ఈడీ నోటీసులు జారీ చేసింది. బ్యాంక్ స్టేట్‌మెంట్లు, పాన్ కార్డులు, కుటుంబ సభ్యుల ఆస్తుల వివరాలతో పాటు సంబంధిత డాక్యుమెంట్లను తీసుకురావాలని నోటీసుల్లో స్పష్టంగా పేర్కొంది. విచారణకు హాజరుకావాలని ఈడీ ఆదేశించింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ మద్యం స్కామ్‌లో వేల కోట్ల రూపాయల కమిషన్లు, మనీలాండరింగ్ జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇటీవలే రూ.441 కోట్లకు పైగా ఆస్తులను ఈడీ అటాచ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో సీఐడీ సిట్ ఇచ్చిన రిపోర్టుల ఆధారంగా కీలక నిందితులకు సంబంధించిన ఆస్తులను భారీ ఎత్తున జప్తు చేసింది. ప్రధాన నిందితులుగా ఉన్న రాజ్ కసిరెడ్డి, చాణక్య, వాసుదేవరెడ్డికి చెందిన రూ.441 కోట్ల ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది.

# దస్త్రాల దోషులకు బెయిల్ నిరాకరణ



**న్యూఢిల్లీ, మార్చి 9:** అన్నమయ్య జిల్లా మదనపల్లెలో రెవెన్యూ దస్త్రాల దహనం కేసులో ఇద్దరు నిందితులకు సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. ఈ కేసులో ఏ3గా ఉన్న మాధవరెడ్డి, ఏ4గా ఉన్న మునిరత్నానికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. దర్యాప్తు పురోగతికి తాము అడ్డురాలేమని జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్‌తో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. నిందితుల్లో ఒకరు మాజీ మంత్రి పెద్దిరెడ్డి మాజీ పీఏ కాగా, మరొకరు ప్రధాన అనుచరుడిగా ఉన్నారు.



# ఐపీఎస్ సునీల్ నాయక్ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

### 12 వరకు విచారణకు హాజరుకావాలని హైకోర్టు ఆదేశం

**అమరావతి, మార్చి 9:** ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సోమవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా దర్యాప్తు అధికారి చేసిన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది. సునీల్ నాయక్ ఈ నెల 12వ తేదీ వరకు దర్యాప్తు అధికారుల ముందు విచారణకు హాజరుకావాలని హైకోర్టు స్పష్టం చేసింది. దర్యాప్తుకు సహకరించాలని సూచిస్తూనే, తదుపరి విచారణను మార్చి 12కు వాయిదా వేసింది. ఈ కేసులో దర్యాప్తు పురోగతిని బట్టి ఆ రోజున ముందస్తు బెయిల్‌పై న్యాయస్థానం తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# అంతుచిక్కని వైరస్

### తెలంగాణలో వేల సంఖ్యలో కోళ్ల మృతి
### కోళ్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి
### పశుసంవర్ధక శాఖ సంచాలకులు
### తెలంగాణ సరిహద్దు జిల్లాల్లో హై అలర్ట్

**విజయవాడ, మార్చి 9:** తెలంగాణ రాష్ట్రంలోని నాగర్ కర్నూల్ జిల్లాలో పెద్ద సంఖ్యలో కోళ్లు మరణించినట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధక శాఖ రాష్ట్రంలోని కోళ్ల రైతులను అప్రమత్తం చేసింది. ముఖ్యంగా తెలంగాణ సరిహద్దు జిల్లాల్లోని రైతులు తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, జీవభద్రతా (బయోసెక్యూరిటీ) ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని పశుసంవర్ధక శాఖ సంచాలకులు డాక్టర్ టి. దామోదర్ నాయుడు సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. తెలంగాణ సరిహద్దు జిల్లాల్లోని పశుసంవర్ధక శాఖ అధికారులు, సిబ్బంది తమ పరిధిలోని కోళ్ల ఫామ్‌లపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆయన ఆదేశించారు. ఇతర ప్రాంతాల నుంచి కోళ్లు, గుడ్లు లేదా వాటి ఉత్పత్తుల రవాణాను కట్టుదిట్టం చేయాలని సూచించారు. సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న కోళ్ల పెంపకదారులు అనుమతి లేకుండా ఇతర రాష్ట్రాల నుండి కోళ్లు, గుడ్లు తీసుకురాకూడదని స్పష్టం చేశారు. ఫామ్‌లలోకి బయటి వ్యక్తుల ప్రవేశాన్ని నిరోధించాలని, పరిశుభ్రత మరియు క్రిమిసంహారక చర్యలను క్రమం తప్పకుండా నిర్వహించాలని తెలిపారు. కోళ్లలో అకస్మాత్తుగా మరణాలు సంభవించినా లేదా ఏదైనా అనారోగ్య లక్షణాలు కనిపించినా వెంటనే సమీపంలోని పశువైద్యాధికారికి సమాచారం అందించాలని డా. దామోదర్ నాయుడు కోరారు. చనిపోయిన కోళ్లను నిర్లక్ష్యంగా పారేయకుండా, పశుసంవర్ధక శాఖ సూచనల మేరకు శాస్త్రీయ పద్ధతిలో పూడ్చివేయాలని సూచించారు. రాష్ట్రంలోని కోళ్ల పెంపకదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అయితే వ్యాధి వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. పరిస్థితిని శాఖా పరంగా నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు ఆయన పునరుద్ఘాటించారు.



# గర్భాశయ క్యాన్సర్ నివారణకు అడుగు

**అమరావతి, మార్చి 9:** మహిళల్లో ప్రాణాంతక గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) ముప్పును తప్పించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన హెచ్‌పీవీ (నూ౦) టీకా పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా ప్రారంభించింది. 14 ఏళ్ల వయస్సు గల బాలికలకు ఉచితంగా ఈ టీకాను అందజేసే ఈ ప్రక్రియ తొలి దశలో కోనసీమ, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, ప్రకాశం, పల్నాడు, శ్రీ సత్యసాయి, విజయనగరం, విశాఖపట్నం మరియు పశ్చిమ గోదావరి జిల్లాల్లో మొదలైంది. మిగిలిన జిల్లాల్లో మంగళవారం నుంచి ఈ టీకా అందుబాటులోకి రానుంది. తొలిరోజు సుమారు 1500 మంది బాలికలకు వ్యాక్సినేషన్ విజయవంతంగా పూర్తి చేసినట్లు వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ భారీ కార్యక్రమం కోసం రాష్ట్రవ్యాప్తంగా కోల్డ్ చైన్ సౌకర్యం ఉన్న 1,647 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. గ్రామ మరియు వార్డు సచివాలయాల రికార్డుల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా 3.45 లక్షల మంది బాలికలను లబ్ధిదారులుగా గుర్తించారు. టీకా వేయడానికి ముందు ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు బాలికల తల్లిదండ్రులను కలిసి టీకా ప్రాధాన్యతను వివరిస్తున్నారు. తల్లిదండ్రుల సమ్మతి తీసుకున్న తర్వాతే ఆధార్ కార్డు నంబర్ ఆధారంగా 'యువిన్' (ఖ-ఔఱఅ) యాప్‌లో వివరాలను నమోదు చేసి టీకా వేస్తున్నారు. వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత బాలికలను సుమారు 30 నిమిషాల పాటు ఆరోగ్య కేంద్రాల్లోనే పర్యవేక్షణలో ఉంచుతున్నారు. టీకా వేసిన చోట స్వల్పంగా నొప్పి, ఎర్రబడటం, వాపు లేదా తేలికపాటి జ్వరం వంటి సాధారణ లక్షణాలు కనిపించే అవకాశం ఉందని, ఇవి రెండు మూడు రోజుల్లో తగ్గిపోతాయని అధికారులు స్పష్టం చేశారు. హెచ్‌పీవీ టీకా అత్యంత సురక్షితమైనదని, భవిష్యత్తులో గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ఈ టీకా పంపిణీ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా రాబోయే మూడు నెలల పాటు నిరంతరాయంగా కొనసాగనుంది.

- ఏపీలో హెచ్‌పీవీ టీకా పంపిణీ ప్రారంభం
- 14 ఏళ్ల బాలికలకు ఉచితంగా వ్యాక్సిన్.. తొలిరోజు 10 జిల్లాల్లో శ్రీకారం
- రాష్ట్రవ్యాప్తంగా 3.45 లక్షల మంది బాలికల గుర్తింపు
- కమిషనర్ వీరపాండియన్

# జగన్ మాటలు విడ్డూరం

**సొంత చెల్లెళ్లలకు న్యాయం చేయలేని వ్యక్తి ఆయన**

**ఆడవాళ్ల గురించి మాట్లాడితే విడ్డూరంగా ఉంది**

**జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి సవిత**

**శ్రీసత్యసాయి, మార్చి 9 :** సొంత తల్లి, చెల్లికి, చిన్నాన్న కుమార్తెకు న్యాయం చేయని వ్యక్తి వైఎస్ జగన్ అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అభివర్ణించారు. ఇంట్లో వారిని బజారు పాలు చేశారంటూ జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై మంత్రి సవిత మరోసారి నిప్పులు చెరిగారు. సోమవారం శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి సవిత మాట్లాడుతూ.. వైఎస్ జగన్ మహిళల గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నిండు అసెంబ్లీలో తల్లి లాంటి నారా భువనేశ్వరిని అవమానించారంటూ మండిపడ్డారు. తాడేపల్లి, పులివెందులలో మహిళలపై జరిగిన అత్యాచారాలు, దారుణాలు అంతా చూశారన్నారు. మహిళా ద్రోహి సీఎం చంద్రబాబు అంటూ జగన్ మాట్లాడడం దుర్మార్గమని పేర్కొన్నారు. ప్రశ్నిస్తే మహిళలపై కూడా కేసులు పెట్టారంటూ సీఎంగా జగన్ వ్యవహరించిన తీరును ఈ సందర్భంగా మంత్రి సవిత తూర్పారబట్టారు. హిందువులు, మహిళలు, బీసీల అభివృద్ధి అంటే సరిపోదంటూ జగన్‌కు చురకలంటించారు. మీ హయాంలో జరిగిన అరాచకాలపై నివేదిక తయారు చేసి గవర్నర్‌కు ఇప్పటికే అందజేశామన్నారు. ‍ూాయలసీమ సాగునీటి గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీ నేతలకు లేదని కుండ బద్దలు కొట్టారు. వారు రాయలసీమ ద్రోహులున్నారు. ఏ రోజు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదంటూ వైసీపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డైవర్షన్ పాలిటిక్స్ కోసం వైసీపీ నాయకులు సభలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. అయితే ప్రజలు, మహిళలు చాలా క్లారిటీగా ఉన్నారు. మహిళా సాధికారత గురించి ఆలోచించింది పూలే ఆ తర్వాత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ అని మంత్రి సబితా తెలిపారు. ప్పుడు ఎన్టీఆర్ తర్వాత చంద్రబాబు మాత్రమే మహిళా సాధికారత కోసం పని చేస్తున్నారని స్పష్టం చేశారు. మహిళలకు



అన్ని అంశాల్లో ప్రాధాన్యత కల్పించింది సీఎం చంద్రబాబేనని పేర్కొన్నారు. ప్రతి ఇంటా మహిళా ఎంటర్ ప్రెన్యూర్ రావాలన్నదే చంద్రబాబు లక్ష్యమని స్పష్టం చేశారు.

# కుటుంబ వ్యవస్థకు మహిళే మూలస్తంభం

- టీటీడీ జేఈవో డా. ఎ. శరత్
- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..
- 32 మందికి 'పద్మావతి అవార్డులు'
- మహతి కళాక్షేత్రంలో సందడిగా సాంస్కృతిక ప్రదర్శనలు



**తిరుపతి, మార్చి 9:** భారతీయ కుటుంబ వ్యవస్థలో మహిళ పాత్ర అత్యంత కీలకమని, పండితులకు వేదం ఎంత పవిత్రమో గృహాలకు గృహలక్ష్మి అంతటి పవిత్రమైనదని టీటీడీ జేఈవో (విద్య, వైద్యం) డాక్టర్ ఎ. శరత్ కొనియాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో టీటీడీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జేఈవో జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు.

**మహిళలే సమాజ మార్గదర్శకులు**

ఈ సందర్భంగా డా. ఎ. శరత్ మాట్లాడుతూ.. ప్రతి మనిషికి తల్లి మొదటి గురువని, పిల్లలకు సంస్కారాలను నేర్పడంలో మహిళల పాత్ర అమోఘమని తెలిపారు. కుటుంబం సుస్థిరంగా ఉంటేనే సమాజం మరియు దేశం ప్రగతి పథంలో సాగుతాయని పేర్కొన్నారు. టీటీడీ బోర్డు సభ్యురాలు పనబాక లక్ష్మి మాట్లాడుతూ, సనాతన ధర్మంలో మహిళలకు అత్యున్నత స్థానం ఉందని, నేటి కాలంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ సమాజ పురోగతికి తోడ్పడుతున్నారని ప్రశంసించారు.

**ముగ్గురు ప్రముఖ మహిళల సందేశం**

డిజిటల్ మహిళా సీఈవో ఆశ్లేష మాట్లాడుతూ, మహిళల్లో నిక్షిప్తమై ఉన్న శక్తి ప్రపంచానికే ఆదర్శమన్నారు. డీఆర్‌డీఓ శాస్త్రవేత్త డాక్టర్ చంద్రిక కౌశిక్ మాట్లాడుతూ, మహిళలపై ఒత్తిడి తగ్గాలంటే కుటుంబ సభ్యులు బాధ్యతలను పంచుకోవాలని సూచించారు. సమాజంలో మార్పు రావాలంటే మహిళలు తమకు తాము ప్రాధాన్యత ఇచ్చుకోవాలని ఆమె కోరారు.

**పద్మావతి అవార్డుల ప్రదానం**

టీటీడీలోని వివిధ విభాగాల్లో విశేష సేవలు అందించిన 32 మంది మహిళా ఉద్యోగులకు ఈ సందర్భంగా 'పద్మావతి అవార్డులను' ప్రదానం చేశారు. విజేతలకు 5 గ్రాముల వెండి డాలర్, జ్ఞాపిక, శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే వచ్చే ఏడాది పదవీ విరమణ చేయనున్న 78 మంది మహిళా ఉద్యోగులను కూడా టీటీడీ అధికారులు సన్మానించారు.

**కళాకారుల ప్రదర్శనలు.. విద్యార్థుల సందడి**

వేడుకల్లో భాగంగా ఎస్వీ సంగీత కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన భరతనాట్యం, వీణా వాద్యకచేరి ప్రేక్షకులను కట్టిపడేశాయి. మహిళా ఉద్యోగుల కోసం నిర్వహించిన క్విజ్, వ్యాసరచన, పెయింటింగ్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో ఆనందరాజు, పీఆర్వో నీలిమ, పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.








# ప్రజారోగ్యంపై దృష్టి పెట్టండి

**పాలకల్తీ బాధితులను ఆస్పత్రిలో పరామర్శించిన షర్మిల**

**అమరావతి, మార్చి 9:** కల్తీ పాలు తాగిన ఘటనలో చికిత్స పొందుతున్న బాధితులను సోమవారం రాజమండ్రి ఆసుపత్రిలో ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్యం గురించి తెలుసుకొని, బాధిత కుటుంబాలను ఓదర్చారు. ఈ ఘటనలో 11 మంది మరణించగా, ఇంకా 9 మంది ప్రాణాలతో కొట్టుమిట్టాడటం చూస్తే, రాష్ట్రంలో కనీసం స్వచ్ఛమైన పాలు కూడా అందించడంలో నిఘా పెట్టలేని ప్రభుత్వం ఉంటే ఎంత ఊడితే ఎంత అంటూ మండిపడ్డారు. ఏఐ మీద పెట్టే శ్రద్ధలో పావు వంతైనా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజారోగ్యం మీద పెట్టాలని సూచించారు. ఫుడ్ సేఫ్టీ వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. జనాభా కనమని చెప్పడం కాదు. ఉన్న వాళ్లకు ప్రజారోగ్యంపై భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రాజమండ్రి కల్తీ పాల ఘటనలో సంభవించిన 11 మరణాలు ప్రభుత్వం చేసిన హత్యలేనని ఆరోపించారు. చనిపోయిన కుటుంబాలకు 25 లక్షల పరిహారం ఇవ్వాలని, చికిత్స పొందుతున్న బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆమె డిమాండ్ చేవారు. రాష్ట్రంలో పాలు కల్తీ, నెయ్యి కల్తీ, మద్యం కల్తీ, వాగ్దానాలు కల్తీ. మొత్తం పాలనే కల్తీ అని విమర్శించారు. 11 ఏళ్లుగా లైసెన్స్ లేకుండా వరలక్ష్మి డైరీ నడుస్తుంటే చర్యలేవి ? తనిఖీలు ఎక్కడ ? అంటూ ప్రశ్నించారు. ఈ ఘటన యాదృచ్ఛికం కాదు .. పూర్తి నిర్లక్ష్యమని అన్నారు. సైతాన్ సైన్యానికి ఆపద వస్తే తప్పా జగన్ మోహన్ రెడ్డి సైతం బయటకు రారని ఆరోపించారు.

# జగన్‌ది పాలన చెత్త పాలన

**విమర్శలు గుప్పించిన మంత్రి నారాయణ**




**నెల్లూరు, మార్చి 9:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వం చెత్త ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. వైసీపీ హయాంలోని ఐదేళ్లపాటు చెత్తపాలన సాగించారని సెటైర్లు గుప్పించారు. సోమవారంనెల్లూరు జిల్లాలో పర్యటించి, పలు కార్యక్రమాల్లో మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఏపీలో కోటి 53లక్షల టన్నుల చెత్త నిల్వలు పేరుకుపోయాయని అన్నారు. మొత్తం చెత్తని క్లియర్ చేయమని సీఎం చంద్రబాబు ఆదేశించారని మంత్రి నారాయణ అన్నారు. ఇప్పటికీ కోటీ 15లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేశామని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 10 వేస్ట్ ఎనర్జీ పవర్ ఎ÷-లాంట్లు మొదలుపెట్టామని.. వాటిలో రెండు పూర్తి చేశామని స్పష్టం చేశారు. జగన్ హయాంలో మిగిలిన వాటిని పూర్తిచేసి ఉంటే, ఈ పరిస్థితి ఉండేది కాదని చెప్పుకొచ్చారు. ఏపీలోని ప్రధాన నగరాల్లో పీపీపీ పద్ధతిలో వేస్ట్ ఎనర్జీ పవర్ ఎ÷-లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# తాళాలు వేసిన ఇంటికి కన్నం

**ఇద్దరు దొంగలను అరెస్ట్ చేసిన పోలీసులు**



**భీమవరం, మార్చి 9:** తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్ చేస్తూ దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు సభ్యుల ముఠాను ముదినేపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి వద్ద నుంచి రూ.45 లక్షలు విలువైన వెండి, బంగారు ఆభరణాలు, వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలోని కలిదిండి మండలానికి చెందిన నిందితులు గొల్ల వంశీ, కాలదేవి ప్రసాద్‌ను రిమాండ్‌కు తరలిస్తున్నట్లు జిల్లా ఎస్పీ సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ నక్క సూర్యచంద్రరావు, ఏఆర్ అదనపల్లి ఎస్పీ ముని రాజా, ఏలూరు డీఎస్పీ శ్రావణ్ కుమార్, సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# అస్థిరతలో లెబనాన్

**సార్వత్రిక ఎన్నికలు రెండేళ్ల పాటు వాయిదా**

**ఇజ్రాయెల్ - హెజ్బొల్లా యుద్ధం నేపథ్యంలో పార్లమెంట్ కీలక నిర్ణయం**

**సొంత మిత్రుల నుంచే హెజ్బొల్లాకు తప్పని వ్యతిరేకత.. పతనావస్థలో ఉగ్రవాద సంస్థ**



**బీరూట్, మార్చి 9:** తీవ్రమైన అంతర్గత సంక్షోభం మరియు యుద్ధ మేఘాల మధ్య చిక్కుకున్న లెబనాన్ దేశం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది మే నెలలో జరగాల్సిన పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికలను భద్రతా కారణాల దృష్ట్యా మరో రెండేళ్ల పాటు వాయిదా వేస్తున్నట్లు పార్లమెంట్ సోమవారం ప్రకటించింది. ఇజ్రాయెల్ మరియు హెజ్బొల్లా మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు, దేశంలో నెలకొన్న అస్థిరత కారణంగా ఎన్నికల నిర్వహణ అసాధ్యమని ప్రభుత్వం భావించింది. ఇజ్రాయెల్ సైనిక దాడులు మరియు హెజ్బొల్లా ప్రతిదాడుల వల్ల లెబనాన్‌లో భయానక వాతావరణం నెలకొంది. సరిహద్దు ప్రాంతాల్లో నిత్యం బాంబు దాడులు జరుగుతుండటంతో లక్షలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఈ యుద్ధ వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తే భారీ ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని, అందుకే ప్రస్తుత పార్లమెంట్ గడువును మరో రెండు సంవత్సరాల పాటు పొడిగిస్తూ చట్టసభ ఆమోదం తెలిపింది.

**హెజ్బొల్లాపై ప్రజాగ్రహం**

గతంలో హెజ్బొల్లాను ఒక నిరోధక శక్తిగా భావించిన లెబనాన్ ప్రజల్లో ఇప్పుడు ఆ సంస్థ పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. హెజ్బొల్లా తన స్వార్థ ప్రయోజనాల కోసం దేశాన్ని అనవసరంగా ఇజ్రాయెల్‌తో యుద్ధంలోకి నెట్టిందని, దీనివల్ల దేశ ఆర్థిక వ్యవస్థ మరియు మౌలిక సదుపాయాలు పూర్తిగా ధ్వంసమయ్యాయని సామాన్య ప్రజలు మండిపడుతున్నారు. సోషల్ మీడియాలో మరియు వీధుల్లో హెజ్బొల్లాకు వ్యతిరేకంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి.

**మిత్రుల మద్దతు కోల్పోయిన హెజ్బొల్లా**

రాజకీయంగా కూడా హెజ్బొల్లా ఒంటరిగా మారుతోంది. గత కొంతకాలంగా ఆ సంస్థకు మద్దతుగా ఉన్న పలు రాజకీయ పక్షాలు మరియు మిత్రపక్షాలు ఇప్పుడు దూరమవుతున్నాయి. హెజ్బొల్లా చర్యల వల్ల దేశానికి తీవ్ర నష్టం వాటిల్లుతోందని భావిస్తున్న ప్రభుత్వంలోని కీలక మిత్రులు తమ మద్దతును ఉపసంహరించుకుంటున్నారు. ప్రధానంగా క్రిస్టియన్ మరియు సున్నీ వర్గాలకు చెందిన నాయకులు హెజ్బొల్లా మిలిటరీ కార్యకలాపాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ పరిణామాలు లెబనాన్ భవిష్యత్తును మరింత అయోమయంలోకి నెట్టాయి. ఎన్నికల వాయిదాతో ప్రజాస్వామ్య ప్రక్రియకు ఆటంకం కలిగినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో దేశ భద్రతే ముఖ్యమని పాలకులు భావిస్తున్నారు.




సంపాదకీయం

# ఇరాన్‌తో ఎలాంటి డీల్ ఉండదు

## ప్రపంచం నెత్తిన చమురు సంక్షోభం!

చమురు ధరలు దారుణంగా పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. ఇరాన్‌పై యుద్ధం కారణంగా భారత్ సహా అనేక దేశాలు ఇంధన సమస్యలు ఎదుర్కోబోతున్నాయి. ఇప్పటికే గ్యాస్ ధరలు పెంచేశారు. సిలిండర్‌పై 80 రూపాయాలు పెరిగింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో కేవలం గృహవినయోగ సిలిండర్లనే సరఫరా చేయాలని నిర్ణయించారు. కమర్షియల్ సిలిండర్లపై ఆంక్షలు విధించారు. కేవలం గృహావసరాలకే సరఫరా చేయాలని దేశాలు ఇచ్చారు. ఇకపోతే విదేశాల్లో సైతం కార్ల ఇంధన ధరలు పెరిగాయి. అమెరికాలోనూ గ్యాస్ ధరలతో అక్కడి వారు గగ్గోలు పెడుతున్నారు. ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయెల్ యుద్ధం కొనసాగుతున్నది. పది రోజులుగా వరుస దాడులు జరుగుతున్నాయి. ఇది ఇంకెంత కాలం సాగుతుందో చెప్పలేం. మర్మూజ్ జలసంధి మూసివేత కారణంగా చమురు నౌకలు కదిలే పరిస్థితి లేదు. అందుకే యుద్ధంతో భారత్ చమురు దిగుమతులకు ముప్పు ఏర్పడే ప్రమాదం కనిపిస్తున్నది. యూరప్‌లో చమురు ధరలు బ్యారెల్‌కు 20 డాలర్లు పెరిగి 80 డాలర్లకు చేరింది. హోర్మోజ్ జలసంధి కూడా మూతపడితే 100 డాలర్లకు కూడా చేరే ప్రమాదం పొంచి ఉన్నదని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సూయిజ్ కాలువ, ఎర్ర సముద్రం నౌకాయానా నికి తీవ్ర అంతరాయం కలుగుతున్నది. దీంతో ప్రపంచ వాణిజ్యంపై ప్రభావం పడుతున్నది. ఈ మార్గాల్లో భారత్ రోజుకు 26 లక్షల బ్యారెళ్ల చమురును దిగుమతి చేసుకుంటుంది. ఒకవేళ బ్యారెల్‌కు 10 డాలర్ల చొప్పున పెరిగితే, మొత్తం 15 బిలియన్ డాలర్ల అధిక వ్యయం అవుతుంది. పెట్రోలియం ఎగుమతి దేశాల సంస్థ ఒపెక్ ఉత్పత్తిని పెంచవచ్చు. కానీ దీర్ఘకాలిక యుద్ధంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగించే ప్రమాదం ఉన్నది. అంతేకాకుండా గల్ఫ్ దేశాలకు ఆర్థిక నష్టాలు, అమెరికా ప్రతిష్ఠకు విఘాతం కలిగే పరిస్థితులు నెలకొన్నాయి. యుద్ధ వాతావరణంతో అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్‌తోపాటు పశ్చిమాసియాలోని ఆర్థిక వ్యవస్థలు, ప్రజల రోజువారీ జీవితాలను సంక్షోభం లోకి నెట్టేలా కనిపిస్తున్నది. ట్రంప్ మూర్ఖపు నిర్ణయం కారణంగా ప్రపంచం మొత్తం ఆర్థిక చక్రబంధంలో ఇరుక్కోవాలసి వస్తోంది. చమురు సరఫరా మార్గాల్లో అంతరాయల వల్ల వాటి ధరలు విపరీతంగా పెరిగి, దీర్ఘకాలికంగా ప్రతికూల ప్రభావం పడుతుంది. చమురు ధరలు పెరగడంతో వాల్‌స్ట్రీట్ 800 పాయింట్లు పడిపోయింది. పెట్రోల్, ఆహారం సహా అన్నింటి ధరలు పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితులు చమురు కంపెనీలకు లాభాలు తెచ్చిపెట్టవచ్చు. కానీ ప్రజలకు ఇబ్బందులు తప్పవు. అమెరికాకు దేశీయంగా చమురు ఉత్పత్తి ఎక్కువగా ఉ ండటం కొంత ఉపశమనం కావొచ్చు. కానీ ఇరాన్ బలాన్ని పట్టించుకోకపోతే ఇది ఇరాక్ యుద్ధంలా పెద్ద తప్పుగా మారే ప్రమాదం ఉన్నదనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతున్నది. ఈ యుద్ధంలో అణ్వాయుధాల వినియోగం జరిగినా, రష్యా, చైనా ప్రత్యక్షంగా యుద్ధంలోకి దిగినా అత్యంత ప్రమాదకర పరిస్థితి ఏర్పడుతుంది. ఈ యుద్ధం వల్ల జపాన్ వంటి ఆసియా దేశాలు అమెరికాపై నమ్మకం కోల్పోయి డాలర్‌కు దూరమయ్యే ప్రమాదం కూడా ఉంటుందనే అభిప్రాయాలు ఉన్నాయి. అమెరికా–ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులను తిప్పి కొట్టేందుకు ఇరాన్ చేస్తున్న ప్రతిదాడుల కారణంగానే ఉద్రిక్తతలు ఇప్పట్లో తగ్గేలా లేవు. ఇరాన్ తలొగ్గేది లేదని, లొంగిపోయేది లేదని తేల్చి చెప్పింది. ఇరాన్‌ను ధ్వంసం చేసే వరకు ట్రంప్ నిద్రపోయేలా కనిపించడం లేదు. ఇప్పటికే టర్కీ నుంచి దుబాయి వరకు అమెరికాకు చెందిన సైనిక స్థావరాలు, పోర్టులు, చమురు శుద్ధి కేంద్రాలు, విమానాశ్రయాలు ఇలా 27 ప్రాంతాలపై ఇరాను విరుచుకుపడింది. ఇవన్నీ కూడా తక్కువ ఖర్చుతో కూడిన డ్రోన్‌ల ద్వారానే జరిపినట్టు తెలిసింది. రవాణా మార్గాలపై ఈ దాడులు తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. దుబాయి, సౌదీ అరేబియా కూడా తీవ్రమైన కష్టాల్లో కూరుకుపోయాయి. ఇరాన్ వినియోగిస్తున్న ఆధునిక ఆయుధాలను దుబాయి, సౌదీ అరేబియా బలహీనమైన రక్షణ వ్యవస్థలు దీటుగా ఎదుర్కోలేకపోతున్నాయి. పెద్ద కంపెనీలు కార్యకలాపాలు నిలిపివేశాయి. దుబాయిలోని 50 లక్షల మంది భారతీయులపైనా ప్రభావం పడుతున్నది. ప్రస్తుత యుద్ధం కారణంగా బ్రిటన్, ఫ్రాన్స్ కాలంలో రూపొందిం చిన పాత సరిహద్దులు కూడా మారిపోయే అవకాశం ఉన్నది. సంక్షోభంగా కారణంగా గల్ఫ్ రాజ్యాల్లో నిరుద్యోగం పెరిగితే ప్రజల్లో అసంతృప్తి వెల్లువెత్తుతుంది. అమెరికా సైన్యం వెనక్కి వెళ్లిపోవాలని ఇరాక్‌లో డిమాండ్‌లు వినిపిస్తున్నాయి. అమెరికా సైనిక స్థావరాలపై జరిగిన దాడుల పట్ల టర్కీ సంతోషం గానే ఉన్నదని కొందరు భావిస్తున్నారు. యుద్ధ వాతావరణంలో యూరప్ మాటలకే పరిమితమైందని విమర్శలు ఎదుర్కొంటున్నది. భారత్ చౌకైన రష్యా చమురుపై ఆధారపడుతున్నది. చైనా తన వాణిజ్య మార్గాలను, నౌకాశ్రయాలను రక్షించుకునేందుకు ప్రయత్నిస్తున్నది. దాడుల కారణంగా ఇరాన్ ప్రజలు తమ అత్యున్నత నాయకుడిని కోల్పోయారు. ఇరాన్ సైనిక కేంద్రాలపై అమెరికా 1,700 దాడులు చేసింది. ఇరాన్ వ్యూహాత్మకంగా ప్రతిస్పందిస్తున్నది. పర్షియన్ నాగరికతకు చెందిన దీర్ఘ చరిత్ర కారణంగా ప్రజలు ఐక్యంగా నిలుస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొని ఆ దేశంలో పెద్దగా కల్లోలం కనిపించడంలేదు. రష్యా, చైనా మద్దతుతో యుద్ధం నిలువగలిగితే ప్రపంచానికి అది విజయం అవుతుంది.




డాక్టర్ కంచర్ల అచ్యుత రావు
ఎడిటర్, మనసులో మాట దినపత్రిక


# 12 లక్షల కోట్లు ఆవిరి

**ఇరాన్-అమెరికా ఉద్రిక్తతలతో స్టాక్ మార్కెట్లు కుదేల్**

- ప్రారంభంలోనే 2000 పాయింట్లకు సెన్సెక్స్ డౌన్
- కీలకమైన 24 వేల మార్క్ కిందకు జారిన నిఫ్టీ
- బ్యాంకింగ్, పీఎస్ఈ బ్యాంక్, ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగాల్లో భారీ అమ్మకాలు
- బ్యారెల్‌కు 114 డాలర్లకు చేరిన ముడి చమురు ధరలు
- డాలర్ ఎదుట బలహీనపడిన రూపాయి



**ముంబై:** పశ్చిమాసియాలో ఇరాన్–అమెరికా మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలు ప్రపంచ ఆర్థిక మార్కెట్లపై ప్రభావం చూపుతున్నాయి. ఈ పరిణామాల ప్రభావంతో భారత స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ పతనాన్ని నమో దు చేశాయి. వారం ప్రారంభంలోనే బెంచ్మార్క్ సూచీలు తీవ్రంగా క్షీణించాయి. ప్రారంభట్రే డింగ్లో సెన్సెక్స్ 2000 పాయింట్లకు పైగా పడిపోగా, నిఫ్టీ కీలకమైన 24 వేల స్థాయి కిందకు జారింది. మార్కెట్ల పతనంతో పెట్టుబడిదారుల సంపదలో ఒకే రోజులో సుమారు రూ.12 లక్షల కోట్లు ఆవిరైంది. రంగాల వారీగా చూస్తే బ్యాంకింగ్, పీఎస్యూ బ్యాంక్, ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగాల్లో అత్యధిక అమ్మ కాలు నమోదయ్యా యి. నిఫ్టీ పీఎస్యూ బ్యాంక్ సూచీ ప్రారంభంలోనే 4శాతం కంటే ఎక్కువ నష్టపోయి వెనుకబ డిన రంగంగా నిలిచింది. నిఫ్టీ బ్యాంక్, నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్ సూచీలు కూడా బలహీనంగా ట్రేడ్ అయ్యాయి. విస్తృత మార్కెట్లలోనూ ఇదే ధోరణి కని పించింది. నిఫ్టీ మిడ్క్యాప్, నిఫ్టీ స్మాల్క్యాప్ సూచీలు రెండూ సుమారు 2.5శాతం కంటే ఎక్కువ పడిపోయాయి. భారత మార్కెట్ ధోరణికి ముందస్తు సూచికగా భావించే గిఫ్ట్ నిఫ్టీ కూడా రెండు శాతం కంటే ఎక్కువ క్షీణించి 23,700 స్థాయికి సమీపంలో ట్రేడ్ అయింది. ఇదే సమయంలో పశ్చిమాసి యా ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు బ్యారెల్కు 114 డాలర్లకు పైగా పెరగడం మార్కెట్లపై ఒత్తిడిని మరింత పెంచింది. చమురు ధరల పెరుగుదలతో ద్రవ్యోల్బణంపై ఆందోళనలు పెరిగాయి. మరోవైపు డాలర్ బలపడటంతో రూపాయి విలువ కూడా బలహీనపడింది. డాలర్ ఎదుట రూపాయి విలువ 0.6శాతం క్షీణించి రూ.92.33 స్థాయికి చేరింది. విదేశీ పెట్టుబడిదారులు జాగ్రత్త ధోరణి అవలంబిం చడంతో మార్కెట్లలో అమ్మకాలు పెరిగాయి. ఆసియా మార్కెట్లలోనూ ఇదే పరిస్థితి కనిపిం చింది. జపాన్ నిక్కీ సూచీ, దక్షిణ కొరియా కోస్పి సూచీలు భారీగా పడిపోగా ఆస్ట్రేలియా మార్కెట్లు కూడా నష్టాల్లో ట్రేడ్ అయ్యాయి. మొత్తంగా పశ్చిమాసియా ఉద్రిక్తతలు గ్లోబల్ మార్కెట్లను కుదిపేస్తున్నాయి. భారత మార్కెట్లపై కూడా దాని ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది.

# గల్ఫ్ లోని కోటి మంది భారతీయుల భద్రతకు ప్రాధాన్యం

- వార్ జోన్ నుంచి 67వేల మందిని తరలించాం
- ప్రస్తుతం రోజూ 50 విమానాలు నడుపుతున్నం
- భారతీయులు ఇరాన్ వెళ్లొద్దని జనవరిలోనే చెప్పాం
- యుద్ధ ఉద్రిక్తతలు తగ్గాలి.. దౌత్యంతోనే పరిష్కారం
- ఇంధన భద్రతపై కేంద్రం అప్రమత్తం
- ఉభయ సభల్లో విదేశాంగమంత్రి ఎస్ జై శంకర్



**ఢిల్లీ, మార్చి 9:** గల్ఫ్ దేశాల్లో ఉన్నకోటి మంది భారతీయుల భద్రతకు కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదని దేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ చెప్పారు. సోమవారం పార్లమెంటు ఉభయ సభల్లో ఆయన మాట్లాడారు. పశ్చి మాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై ఆయన స్టేట్ మెంట్ ఇచ్చారు. ఉద్రిక్తతలు తగ్గించి చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే సమస్యలకు పరిష్కారం కావాలని ఆకాం క్షించారు. పరిస్థితులను కేంద్ర ప్రభుత్వం నిరంతరం సమీక్షిస్తోందని, ప్రధాని నరేంద్ర మోదీ కూడా పరిణామాలను సమీపంగా గమనిస్తున్నారని తెలిపారు. ప్రధాని అధ్య క్షతన జరిగిన కేబినెట్ కమిటీ ఆన్ సెక్యూ రిటీ సమావేశంలోనూ అక్కడ ఉన్న భార తీయుల భద్రతపై చర్చించినట్లు వెల్లడిం చారు. పశ్చిమాసియా ప్రాంతం భారత్కు ఇంధన భద్రత, వాణిజ్య పరంగా కీలకమని జైశంకర్ చెప్పారు. గల్ఫ్ దేశాలతో భారత్కు ఏటా దాదాపు 200 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతోందని పేర్కొన్నారు. గల్ఫ్ దేశాలు, ఇరాన్లో కలిపి సుమారు ఒక కోటి మంది భారతీయులు నివసిస్తూ పనిచేస్తున్నారని తెలిపారు. యుద్ధ పరిస్థితుల్లో అక్కడ చిక్కుకున్న భారతీయులను తిరిగి తీ సుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. యుద్ధ ప్రభావిత ప్రాంతాల నుంచి ఇప్పటివరకు 67 వేల మందిని సురక్షితంగా తరలించినట్లు తెలిపారు. గల్ఫ్ ప్రాంతంలో చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి రప్పించేందుకు ప్రత్యేక విమానాలు ఏర్పాటు చేసినట్లు, ప్రస్తుతం రోజుకు దాదాపు 50 విమానాలు నడుస్తున్నట్లు చెప్పారు.

### ఇరాన్ వెళ్లొద్దని జనవరిలోనే చెప్పాం

ఇరాను వెళ్లవద్దని జనవరిలోనే భారతీయులకు సూచించినట్లు జైశంకర్ గుర్తుచేశారు. ప్రస్తుతం అక్కడ ఉన్న భారతీయుల భద్రతకు భారత రాయబార కార్యాలయం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. పరిస్థితులు చక్కబడిన వెంటనే టెహ్రాన్లోని భారతీయ విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు తీసుకుంటామని తెలిపారు. యుద్ధ ప్రభావంతో అంతర్జాతీయ సరఫరా చైన్ దెబ్బతినే ప్రమాదం ఉందని, పెట్రోలు, గ్యాస్ సరఫరాలపై ప్రభుత్వం నిశితంగా నిఘా పెట్టిందన్నారు. ఇంధన భద్రతకు, భారత కంపెనీల కార్యకలాపాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ఎర్ర సముద్రంలో వాణిజ్య నౌకలపై దాడులు ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు. శాంతి స్థాపన కోసం భారత్ తన వంతు దౌత్య ప్రయత్నాలు కొనసాగిస్తోందని, అంతర్జాతీయ మానవతా చట్టాలను ప్రతి దేశం గౌరవించాలని జైశంకర్ పేర్కొన్నారు. అవసరమైన సందర్భాల్లో మానవతా సహాయం కూడా అందిస్తున్నామని, ఇటీవల ఇరాన్కు చెందిన ఓ నౌకను డాకింగ్ చేసేందుకు భారత్ సహకరించినట్లు తెలిపారు.

## ఇరాన్ సుప్రీం లీడర్‌గా మొజ్తబా ఖమేనీ

**సోషల్ మీడియాలో నిపుణుల కమిటీ ప్రకటన**

**ఇస్లామిక్ రిపబ్లిక్ మూడో సుప్రీం లీడర్ ఈయన**



**టెహ్రాన్:** ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌గా మొజబా ఖమేనీని ఎంపిక చేశారు. తన తండ్రి అలీ ఖమేనీ మరణంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు నిపుణుల సభప్రకటించింది. 88 మంది మతపెద్దలతో కూడిన నిపుణుల సభ(అసెంబ్లీ ఆఫ్ ఎక్స్పర్ట్) ఓటింగ్ ద్వారా ఆయనను ఇస్లామిక్ రిపబ్లిక్ మూడో సుప్రీం లీడర్‌గా ఎన్నుకుంది. 1979 ఇస్లా మిక్ విప్లవం తర్వాత ఇరాన్లో ఇప్ప టివరకు ముగ్గురు మాత్రమే సుప్రీం లీడర్లు ఉన్నారు. తొలి సుప్రీం లీడర్ ఆయతొల్లా రుహొల్లా ఖొమేనీ కాగా, ఆయన మరణానం తరం 1989లో అలీ ఖమెనీ బాధ్యతలు చేపట్టారు. ఇప్పుడు ఆయన కుమారుడు మొల్తబా ఖమేనీ మూడో సుప్రీం లీడర్‌గా ఎన్నికయ్యారు. 56 ఏళ్ల మొల్తబా ఖమెనీ ఇరాన్లో మత పెద్దగా గుర్తింపు పొందిన వ్యక్తి. భద్రతా వ్యవస్థలపై, ముఖ్యంగా రివల్యూషనరీ గార్డ్స్ ఆయనకు ప్రభావం ఉందని భావిస్తున్నారు. తండ్రి పాలన సమయంలోనే ప్రభు త్వవ్యవహారాల్లో ఆయన ప్రభావం పెరిగిందని విశ్లేషకులు చెబుతున్నారు. ఇరాన్లో సుప్రీం లీడర్ పదవి అత్యంత శక్తివంతమైనది. దేశ రాజ కీయాలు, సైన్యం, న్యాయవ్యవస్థపై తుది నిర్ణయాధికారం ఈ పదవికే ఉంటుంది. దీంతో మొల్తబా ఖమేనీ ఇప్పుడు దేశంలోని అన్ని కీలక వ్యవ హారాలపై అధికారం పొందారు.

## మొల్తబా లైట్‌వెయిట్

**సుప్రీం ఎంపికలో అమెరికా పాత్ర ఉండాలి.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్**

**వాషింగ్టన్:** ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌గా నియమితుడైన మొల్తబా ఖమేనీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయనను "లైట్‌వెయిట్" అని పేర్కొన్నారు. ఇరాన్‌కు శాంతి, సామరస్యాన్ని తీసుకువ చ్చే నాయకుడు కావాలని ట్రంప్ అన్నారు. గత వారం ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ, ప్రస్తుతం ఇరాన్లో ఏర్పడుతున్న నాయకత్వం దేశానికి స్థిరత్వం తీసుకురాదని అభిప్రాయపడ్డారు. ఇరాన్‌లో కొత్త సుప్రీం లీడర్ ఎంపిక ప్రక్రియలో అమెరికా కూడా పాత్ర పోషించాల్సి ఉండవచ్చని ఆయన వ్యాఖ్యానించారు. వెనిజువెలాలో జరిగిన రాజకీయ పరిణామాలను ఉదాహర ణగా ప్రస్తావిస్తూ అక్కడలాగే ఇక్కడ కూడా తాను జోక్యం చేసుకోవాల్సి రావచ్చని చెప్పారు. ఇదిలా ఉండగా, ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమెనీ మరణానంత రం ఆయన కుమారుడు మొల్తబా ఖమెనీని దేశ కొత్త సుప్రీం లీడర్ గా ప్రకటించినట్లు అంతర్జాతీయ మీడియాలో వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ట్రంప్ చేసిన వ్యాఖ్యలు అంతర్జా తీయ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.



మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక

ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం

మంగళవారం 10 మార్చి 2026




## మహిళా సాధికారత రైతు సంఘాల బలోపేతానికి

# ప్రభుత్వం కట్టుబడి ఉంది

- వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్‌ప్రెన్యూర్' లక్ష్యంగా చర్యలు

- రాష్ట్ర ఎంఎస్ఎంఈ & ఎన్ఆర్ఐ సాధికారత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్



విజయనగరం,(మనసులోమాట జిల్లాప్రతినిధి )మార్చ్ 09: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక సాధికారతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర ఎంఎస్ఎంఈ మరియు ఎన్ఆర్ఐ సాధికారత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మంత్రి క్యాంపు కార్యాలయం లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశం లో మంత్రివర్యులు మాట్లాడు తూ, మహిళా దినోత్సవం వేడుకల్లో నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో విశేష ప్రతిభ కనబరిచిన మహిళలకు అవార్డులు ప్రదానం చేసినట్లు చెప్పారు.

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మహిళలు స్వయం అభివృద్ధి సాధించేలా 'హ్యాండ్ హోల్డింగ్ సిస్టమ్' ద్వారా అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమల్లో మహిళలకు అవసరమైన జ్ఞానం అందించడం, విలువ ఆధారిత ఉత్పత్తులు (వాల్యూ యాడెడ్ ప్రోడక్ట్స్) తయారీలో శిక్షణ ఇవ్వడం ద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.

రాష్ట్రంలోని ప్రతి మండలంలో ఉన్న రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఫీూలు) బలోపేతానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి వివరించారు. ప్రతి ఫీూకు రూ.15 లక్షల కార్పస్ ఫండ్ కేటాయించామని తెలిపారు. ఈ నిధులతో ట్రాక్టర్లు, డ్రోన్లు వంటి వ్యవసాయ యంత్రాలను కొనుగోలు చేసి అద్దె ప్రాతిపదికన రైతులు వినియోగించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. దీని ద్వారా సుమారు వెయ్యి మంది మహిళా రైతులకు ప్రయోజనం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఫీూల నిర్వహణ మరియు శిక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా పలు స్వచ్ఛంద సంస్థలను అనుసంధానం చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి బ్రీడ్, విజయవాణి చారిటబుల్ ఫౌండేషన్, డిజిటల్ గ్రీన్, కాలుగుడి డిజిటల్ ప్రైవేట్ లిమిటెడ్, వాసన్ గ్రూప్ వంటి సంస్థలు రైతులకు శిక్షణ, మేనేజ్మెంట్ నైపుణ్యాలను అందించనున్నాయని తెలిపారు.

మత్స్యకారులకు అదనపు ఆదాయం కల్పించే లక్ష్యంతో తీరప్రాంతాల్లో సీవీడ్ సాగు ప్రోత్సహిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇందుకోసం నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ మరియు జూ×= సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమాల ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు శిక్షణ ఇచ్చి జీవనోపాధి అవకాశాలు కల్పించనున్నట్లు వివరించారు.

మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు అమృత యూనివర్సిటీ, ఐఐఎం విశాఖపట్నం, ఐఎస్‌బీ, ఎక్స్ఎల్ఆర్ఐ, సెంచూరియన్ యూనివర్సిటీ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకున్నామని మంత్రి తెలిపారు. ఈ సంస్థల ద్వారా మహిళలకు ఫైనాన్షియల్ లిటరసీ, టెక్నాలజీ సహాయం, ఆంట్రప్రెన్యూర్‌షిప్ శిక్షణ అందిస్తామని చెప్పారు.

రాష్ట్రంలో సుమారు కోటి పది లక్షల మహిళలు స్వయం సహాయక సంఘాల్లో ఉన్నారని మంత్రి తెలిపారు. ప్రస్తుతం మహిళల ద్వారా సుమారు రూ.92 వేల కోట్ల బ్యాంకు రుణాలు వినియోగంలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ వనరులను సరైన విధంగా ఉపయోగించుకుంటే మహిళల ఆర్థిక స్థితి మరింత మెరుగుపడుతుందని అన్నారు.

ప్రతి కుటుంబం నుంచి కనీసం ఒక మహిళను వ్యాపారవేత్తగా తీర్చిదిద్దే లక్ష్యంతో వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని మంత్రి చెప్పారు. గ్రామీణ మహిళలకు మరింత ఆర్థిక అవకాశాలు కల్పించే విధంగా వెలుగు 2.0 రూపంలో కొత్త విధానాలను తీసుకువస్తున్నామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వెల్లడించారు.

## గుంకలాం ప్రధానోపాధ్యాయునికి జాతీయ అవార్డు



**విజయనగరం, మార్చ్ 09: ( మనసులో మాట)** విజయనగరం మండలం గుంకలాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా. వెలమల శ్రీనివాస్ విద్యా రంగంలో అందించిన విశిష్ట సేవలకు గాను ఇటీవల న్యూఢిల్లీలో నిర్వహించిన రాష్ట్రీయ సేవా సమ్మాన్ - 2026 అవార్డ్స్ కార్యక్రమంలో జాతీయ అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమాన్ని నీతి ఆయోగ్ మరియు కారవాన్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించాయి. సోమవారం డా. వెలమల శ్రీనివాస్ ఈ అవార్డును జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి వద్ద ప్రదర్శించి, ఆయన చేతుల మీదుగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. శ్రీనివాస్ ను అభినందిస్తూ, విద్యా రంగంలో ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు.విద్యార్థుల విద్యాభివృద్ధి, పాఠశాల అభివృద్ధి, నూతన బోధన విధానాల అమలులో ఆయన చేసిన కృషికి గాను ఈ జాతీయ అవార్డు లభించడం జిల్లాకు గర్వకారణమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో విద్యా రంగంలో మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.



## సముద్రాల గిరిజా ప్రసన్న కు

# ఉత్తమ మహిళా పురస్కారం

**విజయనగరం (మనసులోమాట జిల్లాప్రతినిధి) మార్చ్ 09:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్నిశ్రీ పురస్కరించుకుని హైదరాబాద్‌లో బిర్లా సైన్స్ సెంటర్ లో జరిగిన వేడుకల్లో ఉపాధ్యాయ రంగంలో గడిచిన 23 సంవత్సరాలుగా అందిస్తున్న సేవలను గుర్తించి విజయనగరం జిల్లా కేంద్రానికి చెందిన ది వైజాగ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆంగ్ల ఉపాధ్యాయురాలు సముద్రాల గిరిజా ప్రసన్న కు ఉత్తమ మహిళా పురస్కారాన్ని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రదానం చేశారు .ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ చిలుముల బాల్ రెడ్డి అధ్యక్షతన పాన్ ఇండియన్ సోషియో కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల నుంచి ఎంపిక చేసిన 20 మంది మహిళలకు పురస్కారాలు అందజేశారు. ఈ వేడుకల్లో అసోసియేషన్ అధ్యక్షులు అద్దంకి రాజా ,కాంతిరేఖ తదితరులు పాల్గొన్నారు

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల పక్షపాతి

# ఆపదలో ఉన్నవారికి చేదోడుగా నిలబడడమే లక్ష్యం

- సీఎంఆర్ఎఫ్ నిధులతో సీఎం చంద్రబాబు ఎంతో మందిని కాపాడుతున్నారు
- రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు



**అచ్చుతాపురం మార్చి 9 మనసులో మాట.** ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులు.. కష్టాలలో వున్న ప్రజలను ఆదుకోవడంలో కూటమి యొక్క నిబద్ధతకు నిదర్శనమన్నారు. రాష్ట్రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు అచ్చుతాపురం మండలం దుప్పుతూరు గ్రామంలో పరిధిలోని రెడ్డి నవీన్ కు 4,00,000 రూపాయలు, ప్రగడ లక్ష్మి కు 20,000, ప్రగడ సోమరాజుకు 45,800 రూపాయలు ,మొత్తం 3 మందికి 4,65,000 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ మెరుగైన వైద్య అవసరాలకు పేదరికం అడ్డు కాకూడదన్న ఆశయంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎంఆర్ఎఫ్ నిధుల ద్వారా వేలాది కుటుంబాలను ఆదుకుంటున్నారన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే కూటమి ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అన్నారు. అనారోగ్య బారిన పడి ఆర్థికంగా చితికి పోయి కష్టాలలో వున్న కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ సహాయం కొండంత అండ నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దుప్పుతూరు పి ఎ సి ఎస్ అధ్యక్షులు చైర్మన్ దేశంశెట్టి వెంకటరమణ,గ్రామ శాఖ అధ్యక్షులు బద్ది తాతాజీ,నాయకులు ప్రగడ జూనియర్ నాగేశ్వరరావు,ప్రగడ రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కునిశెట్టి రమణ,జనసేన నాయకులు దేశంశెట్టి వెంకట్,దేశంశెట్టి త్రినాథ్,ప్రగడ చిన నాగేశ్వరావు,సీనియర్ నాయకులు దేశంశెట్టి యల్లయ్య నాయుడు,దేశంశెట్టి కాసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపే వాహనదారులపై విస్తృతమవుతున్న పోలీసు తనిఖీలు

# 107 డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో రూ.10.70 లక్షల జరిమాన

విజయనగరం (మనసులోమాట. జిల్లాప్రతినిధి ):మార్చ్ 09::విధించిన న్యాయ స్థానం ఒక్క రోజునే డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో రూ.10.70 లక్షలు జరిమానాగా చెల్లించిన 107 మంది వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపి, పట్టుబడిన వాహనదారులు ఒక్కొక్కరికి రూ.10వేలు జరిమానాను విజయనగరం అడిషనల్ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎం.ఎస్.హెచ్.ఆర్.తేజ చక్రవర్తి విధించారని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఆదేశాలతో విజయనగరం ట్రాఫిక్ సిఐ సూరి నాయుడు ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై 107 కేసులు నమోదు చేసి, విజయనగరం అడిషనల్ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వారి వద్ద హాజరుపర్చగా, మెజిస్ట్రేట్ ఎం.ఎస్.హెచ్. ఆర్.తేజ చక్రవర్తి ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున మొత్తం 107 మందికి రూ.10.70 లక్షలను జరిమానగా విధించారని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించడం మరియు ప్రజల ప్రాణాలను రక్షించుటలో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై ప్రత్యేక డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే ప్రమాదాలకు గురవ్వడం లేదా ఇతర వాహనాలను ఢీ కొట్టి ప్రమాదాలకు కారకులవుతున్నారన్నారు. ఈ తరహా వాహనదారులను కట్టడి చేసేందుకు, రహదారి ప్రమాదాలను నియంత్రించేందుకు ప్రతీ రోజూ నిర్వహిస్తున్న విజిబుల్ పోలీసింగులో భాగంగా ప్రత్యేకంగా డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపడుతూ, మద్యం సేవించి, వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఇకపై మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని జైలుకు పంపడం ఖాయం అని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. అదేవిధంగా డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడిన వారి డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసే అవకాశం కూడా ఉందని జిల్లా ఎస్పీ తెలిపారు. అదేవిధంగా ముఖ్యంగా యువత బాధ్యతగా వ్యవహరించాలని, రోడ్డు భద్రత అందరి బాధ్యత అని, ప్రజలు రహదారి భద్రత నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని, పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ కోరారు.

# అనకాపల్లి లో కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ నూతన కార్యాలయం ప్రారంభం




**అనకాపల్లి, మార్చి 9 (మనసు లో మాట ):** అనకాపల్లి ఆర్టీసి కాంప్లెక్స్ రోడ్ లో ప్రశాంతినికేతన్ స్కూల్ సమీపంలో సోమవారం కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ ( సిఆర్ సి భారత్) ఆధ్వర్యంలో నూతన కార్యాలయం ప్రారంభమైంది. వినియోగదారుల హక్కులను రక్షించడం, ప్రజలకు న్యాయ సహాయం అందించాన్న ప్రధాన ఉద్దేశ్యంతో ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా ముఖ్య అతిథి సిఆర్ సి భారత్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వికాస్ పాండే కార్రాలయాన్ని ప్రారంభించారు. కాగా డాక్టర్ దొడ్డి చంద్రశేఖర్ అనకాపల్లి కార్యాలయ ఇంచార్జి గా నియమితులయ్యారు. ఈ కార్యాలయం ద్వారా అవసరమైన వారికి ఉచిత న్యాయ సహాయం, మార్గదర్శకత్వం ఎలాంటి కన్సల్టేషన్ ఫీజు లేకుండా అందించబడుతుందని చంద్రశేఖర్ తెలిపారు. అనకాపల్లి జిల్లా వాసులు న్యాయ సహాయం లేదా వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారం కోసం దొడ్డి చంద్రశేఖర్ ని సంప్రదించవచ్చని డాక్టర్ వికాస్ పాండే అన్నారు. అవసరమైతే 8297895556 నంబర్‌కు కాల్ చేసి కూడా సంప్రదించ వచ్చున్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ స్టాండింగ్ కౌన్సిల్ సుకన్య ప్రియా, జాతీయ ప్రతినిధి కె. అవినాష్, రాష్ట్ర కార్యదర్శి విద్యాసాగర్, విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు శరత్ చంద్ర, రాష్ట్ర స్టాండింగ్ కౌన్సిలు దివ్య భారతి తదితరులు పాల్గొన్నారు.

# 'విబి-జి రామ్ జి' చట్టంపై అవగాహన, ప్రచార కార్యక్రమాలు

- 125రోజుల ఉపాధి పనిదినాల కల్పనపై పోస్టర్లు, కరపత్రాలు విడుదల
- ఈ చట్టం గ్రామాల్లో నివసించే ప్రజల ఆర్థిక స్థితిగతులను మెరుపరచుతుంది
- జిల్లాలో గ్రామిణ ప్రజల వలసలను అరికడుతుంది
- గ్రామీణ ఉపాధి రంగంలో విప్లవాత్మక మార్పులు - జిల్లా కలక్టరు ఎం.రాంసుందరరెడ్డి




**విజయనగరం (మనసులోమాట జిల్లాప్రతినిధి ):మార్చ్ 09::** భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన 'వికసిత భారత్ - రోజ్‌గార్ మరియు ఆజీవిక మిషన్ (గ్రామీణ)' చట్టం-2025పై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా వ్యాప్తంగా "జన్-సంవాద్" ప్రచార కార్యక్రమాలను జిల్లా నీటి యాజమాన్య సంస్థ (ఐఔహీూ) ద్వారా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలక్టరు ఎం.రాం సుందర్ రెడ్డి తెలిపారు. సొమవారం కలక్టరేటు ఆడిటోరియంలో పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమంలో జిల్లా కలక్టరు వికసిత భారత్ - రోజ్‌గార్ మరియు ఆజీవిక మిషన్ (గ్రామీణ)' (ఎదీ-+=ూవీ +) చట్టం-2025పై ఉపాధి 125 రోజుల పనికల్పనపై పోష్టరును, కరపత్రాలను జిల్లా కలక్టరు ఎం.రాం సుందర్ రెడ్డి విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికసిత భారత్-2047 దార్శనికతలో భాగంగా, పాత ఉపాధి హామీ చట్టం (వీ+చీ=జు+ూ) స్థానంలో ఈ నూతన చట్టాన్ని పార్లమెంటు ఆమోదించిందనిచ నైపుణ్యాభివృద్ధి మరియు దీర్ఘకాలిక ఆస్తుల సృష్టే లక్ష్యంలో భాగంగా ఈ నూతన పథకం కేవలం కూలీ పనులకు మాత్రమే పరిమితం కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత మౌలిక సదుపాయాల కల్పన మరియు వాతావరణ మార్పులను తట్టుకునే పనులకు ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు. నవ చట్టంలో ముఖ్యంశాలు వివరిస్తూ పని దినాల పెంపులో భాగంగా ఏటా ప్రతి కుటుంబానికి 125 రోజుల ఉపాధి హామీ, వేగవంతమైన వేతనాలు కల్పిస్తూ పని చేసిన 15 రోజుల్లోగా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో వేతనం జమ, పని కోరిన 15 రోజుల్లోగా పని కల్పించని పక్షంలో నిరుద్యోగ భృతి చెల్లింపు, డిజిటల్ పారదర్శకతలో కృత్రిమ మేధ (ూ×), ఈూ మరియు మొబైల్ యాప్‌ల ద్వారా పనుల పర్యవేక్షణ, అవినీతికి తావులేని పాలన, రైతులకు వెసులుబాటుకు పంటల సాగు మరియు కోత సమయాల్లో కూలీల కొరత రాకుండా, రాష్ట్ర ప్రభుత్వాలు 60 రోజుల పాటు ఉపాధి పనులను నిలిపివేసే వెసులుబాటు ఉంటుందని వివరించారు. ప్రధానంగా దృష్టి సారించే నాలుగు అంశాలు గురించి తెలిపుతూ నీటిభద్రతలో భాగంగా చెరువులు, కాలువల పునరుద్ధరణ మరియు భూగర్భ జలాల రీఛార్జ్, గ్రామీణ మౌలిక వసతులు రోడ్లు, అంగన్‌వాడీలు, స్కూల్ భవనాలు, సోలార్ లైట్లు మరియు క్రీడా మైదానాల నిర్మాణం. జీవనోపాధి వనరులు పశువుల షెడ్లు, కోల్డ్ స్టోరేజీలు, వర్మి కంపోస్ట్ యూనిట్లు మరియు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు. ప్రకృతి వైపరీత్యాల నివారణలో భాగంగా వరద కాలువలు, తుఫాను షెల్టర్లు మరియు విస్తృత స్థాయిలో మొక్కల పెంపకం. ఈ చట్టం ద్వారా గ్రామాల్లో నివసించే ప్రజల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడమే కాకుండా, జిల్లాలో గ్రామాలలో వలసలను అరికట్టి గ్రామాలను స్వయం సమృద్ధంగా తీర్చిదిద్దడమే ఈ 'విబి-జి రామ్ జి' పథకం ఉద్దేశ్యమని ఆయన తెలిపారు. ఈ మార్పులపై క్షేత్రస్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించి, ప్రతి కూలీకి మరియు రైతుకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటామని కలక్టరు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ (ఐఔహీూ) పిడి ఎస్. శారద దేవి, డిఆర్ఒ సత్తిబాబు, డిఆర్డిప పిడి శ్రీనివాస్ పాణి, జిల్లా స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు ఇ.మురళి, డి.వెంకటేశ్వర రావు, రాజేశ్వరి, బి. శాంతి, కళావతి, సి.పి.ఒ. బాలజి, హౌసింగు పిడి మురళీధర్, డి.ఇ.ఒ., మణిక్యంనాయుడు, జిల్లా పరిషత్ సిఇఒ బి.వి.సత్యనారాయణ, డి.పి.ఒ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర క్లస్టర్ ట్రైనింగ్ క్యాంపు

- శిబిరంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర



**అనకాపల్లి, మార్చి 9 (మనసు లో మాట ):** గుంటూరు జిల్లా మంగళగిరి తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయంలో రెండు రోజుల పాటు సోమవారం జరుగుతున్న ఉత్తరాంధ్ర క్లస్టర్స్ ట్రైనింగ్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ శిబిరానికి అనకాపల్లి 81 వ డివిజన్ టీడీపీ ఇంచార్జ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర హాజరయ్యారు. క్లస్టర్ ఇంచార్జ్ విధులు, బాధ్యతలు, టీడీపీ సంస్థాగత నిర్మాణం, కమ్యూనిటీ ప్రచారం, సోషల్ మ్యాపింగ్, రాజకీయ సాధికారత, కేస్ స్టడీస్, సోషల్ మీడియా ట్రైనింగ్, సంబంధించిన ట్రైనింగ్ క్లాస్ లు జరిగాయి. కాగా ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, పెనుమూలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్ , ఖాదీ బోర్డు కార్పొరేషన్ చైర్మన్ కె.కె రాజు లు ఈ ట్రైనింగ్ క్లాస్ లు నిర్వహించడం జరిగిందని సురేంద్ర తెలియజేశారు.



# అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధి, కార్యకర్తల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**- రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**




**అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, మనసులో మాట మార్చి 9:** కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధి, కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో విలేకర్లతో ఆయన మాట్లాడారు. అంగన్‌వాడీ వ్యవస్థ చిన్నారుల ఆరోగ్యం, పోషణకు ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు చిన్నారులకు మెరుగైన సేవలు అందించడంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. వారి సేవలను ప్రభుత్వం గుర్తించి పలు సంక్షేమ చర్యలు చేపడుతోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రస్తుతం అంగన్‌వాడీ కార్యకర్తలకు అందుతున్న వేతనం సుమారు రూ.10,500 ఉండగా, దానిని రూ.11,500కు పెంచుతూ అదనంగా రూ.1,000 ప్రోత్సాహకం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే అంగన్‌వాడీ సహాయకుల వేతనాల పెంపుపై కూడా ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తోందని చెప్పారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం, అవసరమైన సామగ్రి అందించడం, చిన్నారులకు పోషకాహారం అందించేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని చెప్పారు. గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల్లో చిన్నారుల ఆరోగ్యం, పోషణ మెరుగుపడేందుకు అంగన్‌వాడీ కేంద్రాల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, కార్యకర్తల సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తో పాటు దారేలా సర్పంచ్ పాండు రంగ స్వామి, ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు, మహిళా నాయకులు మహేశ్వరీ, కళావతి, వార్డ్ సభ్యులు రాంబాబు, మల్లేష్, ప్రసాద్, రాజేంద్ర, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# హుకుంపేట మండలంలో ఆకస్మిక తనిఖీలు

**- సకాలంలో సేవలు అందకపోతే కఠిన చర్యలు - ఆర్డీఓ లోకేశ్వరరావు**

**- ములియాపూట్టు సచివాలయం రికార్డులు తనిఖీలు చేస్తున్న ఆర్డిఓ**



**హుకుంపేట మార్చి 9 మనసులో మాట..** మండల కేంద్రంలోని పలు సచివాలయాలలో ఆకస్మిక తనిఖీలు సోమవారం చేపట్టారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు హుకుంపేట మండలంలో క్షేత్రస్థాయి యంత్రాంగం పనితీరును పరిశీలించేందుకు రెవెన్యూ డివిజనల్ అధికారి ఎంవీఎస్ లోకేశ్వరరావు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ములియాపుట్టు గ్రామ సచివాలయం, మండల తహసీల్దార్ కార్యాలయాలను సందర్శించి సిబ్బందికి పలు ఆదేశాలు జారీ చేశారు. ములియాపుట్టు గ్రామ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్లు విధుల్లో ఉన్నట్లు గుర్తించి కార్యాలయ రిజిస్టర్లను పరిశీలించారు. పంచాయతీ సెక్రటరీ ఇతర గ్రామంలో డిప్యూటేషన్‌లో ఉండటంతో పనులు ఆలస్యం అవుతున్నాయని గ్రామస్తులు అధికారులకు తెలిపారు. దీనిపై స్పందించిన ఆర్డీఓ, ఎంపీడీవోతో మాట్లాడి సెక్రటరీని తిరిగి ములియాపుట్టు సచివాలయంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్‌ఓలు, రెవెన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించి రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ప్రజల నుండి వచ్చే టి జి ఆర్ ఎస్ పిటిషన్లు, ఐ వి ఆర్ ఎస్ కాల్స్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రతి సేవను నిర్ణీత గడువు ( ఎస్ ఎల్ ఎ ) లోపే పూర్తి చేయాలని, గడువు దాటి పెండింగ్‌లో ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రజలకు సకాలంలో పారదర్శకంగా సేవలు అందించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు

# జలగలగడ్డ గ్రామస్తులపై దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**- ఎస్ఎఫ్ఐ అల్లూరి జిల్లా కమిటీ డిమాండ్**



**పాడేరు రూరల్ మర్చి 09 మనుసులో మాట:** చింతపల్లి మండలం లంబిసింగి పంచాయతీ పరిధిలోని జలగలగడ్డ గ్రామంలో గిరిజనులపై దాడి చేసిన గిరిజనేతరులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) అల్లూరి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ ఘటనకు నిరసనగా జలగలగడ్డ గ్రామస్తులు, ఎస్ఎఫ్ఐ నాయకులు కలిసి సోమవారం పాడేరు ఐటిడిఏ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు పి. జీవన్, జిల్లా కార్యదర్శి కార్తీక్ శ్రీను మాట్లాడుతూ గత వారం జలగలగడ్డ గ్రామంలో మంజూరైన రహదారి పనులు పూర్తి చేయాలని గ్రామస్తులు కోరడంతో వివాదం చోటుచేసుకుని, కొందరు గిరిజనేతరులు గ్రామస్తులపై దాడి చేశారని ఆరోపించారు. కొండలు, లోయల్లో నివసిస్తున్న పీవీటీజీ గిరిజనులపై దాడి చేయడం దారుణమని అన్నారు. ఈ ఘటనలో హత్యాయత్నానికి పాల్పడిన వారిపై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాల్లో నివసిస్తూ గిరిజనులపైనే దాడులు చేయడం అన్యాయమని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. జలగలగడ్డ గ్రామానికి మంజూరైన రూ.90 లక్షల రహదారి పనులను వెంటనే ప్రారంభించాలని, గ్రామంలో విద్యార్థుల కోసం పాఠశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పీవీటీజీ గిరిజనుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి వారికి పూర్తి రక్షణ కల్పించాలని కోరారు. అధికారులు వెంటనే స్పందించి జలగలగడ్డ గ్రామస్తులకు న్యాయం చేయాలని, వారి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. లేనిపక్షంలో భవిష్యత్తులో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఎస్ఎఫ్ఐ నాయకులు హెచ్చరించారు.

# ఇటుకబట్టీల నిర్వహణలో నిబంధనలుకు నీళ్లు

**- ఇటుక బట్టీలుకు సాగునీటిచెరువుల్లో అక్రమంగామట్టితరలింపు**

**- పట్టించుకోని అధికారులు**



**ఎస్. రాయవరం, మార్చి9 (మనసులో మాట):** ఎస్. రాయవరం మండలంలోని పలుగ్రామాల్ల ఇటుక బట్టీలు నిర్వహకులు నిబంధనలు పాటించక పోవటంతో పర్యవరణ ముప్పు ఏర్పడుతుందని పలువురు పర్యవరణ నిపుణులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒమ్మవరం, పెనుగొల్లు, సర్వసిద్ది గ్రామాల్లో అక్రమంగా చెరువులునుండి మట్టినితవ్వి ఇటుకలుతయారీకి వినియోగిస్తున్న ప్పటికి ఇరిగేషన్, రెవెన్యూఅధికారులు పట్టించుకోవటం లేదంటూ విమర్శలు వెలువెత్తుతు న్నాయి. ఇటీక బట్టిల నిర్వహణలో యజమానులు ప్రభుత్వ అనుమతులు, పర్యవరణ నిబంధనలు, భౌగోళిక ప్రమాణాలు పాటించక పోవటంవిశేషం. ఇటీక బట్టీలును నివాసప్రాంతాలు, చెరువులు, నదులు, వ్యవసాయ భూములుకు 200నుండి 500మీటర్ల దూరంలో చట్టపరమైన లైసెన్స్ తో బట్టీలు నిర్వహించవలిసి ఉంది.రైల్వేట్రాకులు, జాతీయ, రాష్ట్ర రహదారులు కు 200మీటర్లు దూరంలో ఉండాలి. స్థానిక పంచాయితీ, రివెన్యూ, కాలుష్యనియంత్రణ మండలినుండి తప్పనిసరిగా అనుమతులు పొందవలిసి ఉన్నప్పటికి ఇక్కడ నిర్వహిస్తున్న బట్టీలుకు పూర్తిస్థాయి అనుమతులు లేవు. ఇటీక బట్టీలను వ్యవసాయానికి వనికి రాని భూముల్లో మాత్రమే ఏర్పాటు చేసుకోవలిసి ఉంది. రెండు ఇటుకబట్టీల మధ్య కనీసం మూడువందల మీటర్లు దూరం ఉండాలి. వ్యవసాయభూమిని ఇటుక బట్టీలకు వాడరాదని, పర్రవరణ పరిరక్షణకు గ్రీన్ బెల్ట్ పెంచాలనే ప్రభుత్వనిబంధనలు ఉన్నప్పటికీ మండలంలో సర్వసిద్ధి, ఒమ్మవరం, పెనుగొల్లు,గుడివాడ, చిన్నగుమ్ములూరు గ్రామాల్లో ఇటుకబట్టీల నిర్వహకులుపట్టించుకోలేదంటూ స్థానికులు అరోపిస్తున్నారు. అధికారులు విచారణ జరిపి,చర్యలుతీసుకోవాలని వారు డిమాండ్ చేసారు.



మహిళా మోర్చా ఆధ్వర్యంలో

# మహిళా దినోత్సవ వేడుకలు

- మహిళల ఆరోగ్యంపై సదస్సు
- స్త్రీ శక్తి పంచకం పై మోడీ దిశా నిర్దేశం
- అనకాపల్లి జిల్లా మహిళలు విజయవంతం చేయాలి

అనకాపల్లి రూరల్, మార్చ్ 9 (మనసులో మాట): ఈనెల 10న మంగళవారం బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు అనకాపల్లిలో నిర్వహిస్తున్నారు.

భారత ప్రధాని నరేంద్రమోదీ దేశవ్యాప్త పిలుపుమేరకు భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చ ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్యంపై పెంపొందించే లక్ష్యంతో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు అనకాపల్లి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు ఓరుగంటి తెలిపారు. సోమవారం ఆమె ఒక ప్రకటనలో మాట్లాడుతూ

స్త్రీ శక్తి పంచకం అనే ప్రత్యేక కార్యక్రమం ఈనెల 10 న లక్ష్మీదేవిపేట సీతారామ కళ్యాణ మండపం మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభిస్తామన్నారు. స్త్రీ శక్తి పంచకం మోడీ ఆలోచనలు వచ్చిన కార్యక్రమమని, ఈ కార్యక్రమం ద్వారా మహిళల శక్తిని దేశానికి ఉపయోగించుకునే విధంగా రూపుదిద్దారన్నారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమానికి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ద్వారాపురెడ్డి పరమేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరవుతారు అన్నారు. మహిళా మోర్చ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షురాలు ఓరుగంటి నాగమణిఅధ్యక్షతనజరుగుతుందన్నారు. ఈ అవగాహన సదస్సులో మహిళల కోసం ప్రత్యేకంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామని, ఈ శిబిరంలో వివిధ పరీక్షలు డాక్టర్లు నిర్వహిస్తారన్నారు. జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా మహిళల ఆరోగ్యంపై నిర్వహి అవగాహన సదస్సులో ఆరోగ్యంతో పాటు కేంద్ర ప్రభుత్వం మహిళల కోసం ఎటువంటి అభివృద్ధి, సంక్షేమం కోసం చర్యలు తీసుకుందో వివరించడంజరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్న మహిళా మోర్చా సభ్యులు, మహిళలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని నాగమణి కోరారు.

# పాపంపేటలో ముత్యాలమ్మ అమ్మవారి ప్రథమ వార్షికోత్సవం వేడుకలు



**రోలుగుంట మనసులో మాట మార్చు 9..** అనకాపల్లి జిల్లా, రోలుగుంట మండలం, పాపంపేట : శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ప్రథమ 10-03-20265 ఘనంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. గ్రామవాసుల అభిరుచులకు అనుగుణంగా అంగరంగ వైభవంగా సాగనున్న ఈ ఉత్సవం గ్రామానికి మాత్రమే కాక, చుట్టుపక్కల ప్రాంతాల్లోనూ ఆకట్టుకుంటోంది. ప్రతి సంవత్సరం జరిగే ముత్యాలమ్మ అమ్మవారి పండుగ గ్రామస్తులకు ప్రత్యేకమైనది. ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, సాంఘిక నాటకాలు, డాన్స్ బేబీ డాన్స్, సాంస్కృతిక నృత్యం ప్రదర్శనలు వంటి వివిధ కార్యక్రమాలతో కన్నుల విందుగా మారనున్నాయి ఈ వేడుకలు. యువకులు, పిల్లలు, మహిళలు అందరూ పాల్గొనేలా ప్రత్యేక ఏర్పాట్లు రూపొందించారు. మధ్యాహ్నం 12 గంటలకు దేవాలయ వద్ద భారీ అన్నసమర్పణ నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పాపంపేట గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల, ఇతర ప్రాంతాల నుంచి వేలాది భక్తులు తరలిరావడం జరుగుతుంది. సుదూర ప్రాంతాల నుంచి అమ్మవారి ఆశీస్సుల కోసం వచ్చే భక్తుల సౌకర్యం కోసం అన్ని వసతులు తాగునీరు, వైద్య సహాయం, రవాణా వ్యవస్థలు సహా పూర్తి ఏర్పాట్లు చేశారు. కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ, "ఈ ఉత్సవం గ్రామ ఐక్యతను పెంచడమే కాక, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటానికి దోహదపడుతుంది. అందరూ సుఖంగా పాల్గొనేలా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం" అని తెలిపారు. గ్రామ పంచాయతీ, స్థానిక నాయకుల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ ఉత్సవం గ్రామీణ భక్తి సంస్కృతి ఘనతను ప్రదర్శిస్తూ, సమాజంలో సానుకూల వాతావరణాన్ని సృష్టించనుంది.



# తక్కువ వడ్డీకి డ్వాక్రా సంఘాలకు రుణాలు

**కోటవురట్ల (మనసులో మాట) మార్చి 9:** డ్వాక్రా సంఘాలకు డీసీసీబీ తక్కువ వడ్డీకి రుణాలు అందజేస్తున్నట్లు బ్యాంకు చైర్మన్ కోన తాతారావు తెలిపారు. కోటవురట్ల డీసీసీబీ బ్రాంచ్ లో సోమవారం మీడియాతో మాట్లాడుతూ సంఘాలకు రూ.3 లక్షల నుంచి, రూ. 20 లక్షల వరకు 9% వడ్డీతో రుణాలను మంజూరు చేస్తున్నామన్నారు. మిగిలిన ఏ బ్యాంకులో ఇంత తక్కువ వడ్డీకి రుణాలు డ్వాక్రా సంఘాలకు ఇవ్వడం లేదన్నారు. ఇప్పటివరకు డీసీసీబీ బ్రాంచ్ పరిధిలో 780 గ్రూపులకు రూ. 84 కోట్ల రుణాలను అందజేశామన్నారు. ఎంత రుణం తీసుకున్న తమ బ్యాంకులో ప్రాసెస్ ఫీజు ఉండదన్నారు. మిగిలిన బ్యాంకుల్లో రూ. 4000 వరకు ఈ ఫీజు వసూళ్లు చేస్తారన్నారు. తమ సేవలను అన్ని వర్గాల వారు వినియోగించుకోవాలని సూచించారు. సొసైటీల్లో రుణాలు తీసుకున్న రైతుల పిల్లల్లో పదవ తరగతి ఇంటర్లో అత్యధిక మార్కులు సాధించిన వారికి ప్రోత్సాహకాలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఈఓ డివిఎస్ వర్మ, స్థానిక పీఏసీఎస్ చైర్మన్ వేచలపు జనార్ధన్, టీడీపీ మండల అధ్యక్షుడు లింగన్నాయుడు పాల్గొన్నారు.

# మహిళా పోలీసులకు ఘన సన్మానం



**నర్సీపట్నం రూరల్, మార్చి 9, ( మనసులో మాట ) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం సాయంత్రం నర్సీపట్నం పట్టణ పోలీస్ స్టేషన్ లో మహిళా పోలీసులను ఘనంగా సన్మానించారు. పట్టణ సీఐ షేక్ గఫూర్ ఆధ్వర్యంలో ఎస్సైలు జె రమేష్, జి ఉమామహేశ్వరరావు, ఏఎస్ఐ కృష్ణమూర్తి మహిళా పోలీసులను ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను, బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ, మహిళా సిబ్బంది కరుణ, ధైర్యానికి ప్రతీకలుగా నిలుస్తారన్నారు. ఒక ప్రక్క కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూ, మరో ప్రక్క సాహసంతో కూడిన ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తూరు పాఠశాలలో మహిళ దినోత్సవ వేడుకలు

**మహిళ ఉపాధ్యాయులకు సత్కారం**



అనకాపల్లి రూరల్, మార్చ్ 9 (మనసులో మాట):అనకాపల్లి మండలం, కొత్తూరు పంచాయతీ, రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ప్రధానోపాధ్యాయులు కె ఎస్ ఎస్ శాస్త్రి, పెనుమత్స కృష్ణంరాజుల ఆధ్వర్యంలో జరిగాయి. కార్యక్రమంలో భాగంగా పాఠశాల లో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులు రత్నమణి, అనసూర్యా, శారద, నాగ లక్ష్మి, రాజ్య లక్ష్మి, సుబ్బ లక్ష్మి, హిమవతి, లలిత, రత్నం లను సత్కరించి, జ్ఞాపికలను బహుకరించారు. కార్యక్రమంలో ఏం.ఎ. అలీ, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అడ్డురోడ్డులో అభయాంజనేయ స్వామివార్షిక ఉత్సవాలు



**ఎస్. రాయవరం, మార్చి 9,(మనసులో మాట):** మండలంలోని అడ్డురోడ్డుజంక్షన్ లో ఉన్న శ్రీ ఆభయాంజనేయ స్వామి 30 వ వార్షికోత్సవ ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. దీనిలో భాగంగా స్వామివారికి జలాభిషేకం నిర్వహించారు. అనంతరం నూతన వస్త్ర అలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద భారీ ఎత్తున బాణాసంచా వెలింగించారు.ఆలయం వద్ద పిల్లలు కోలాటం, నేలవేషాలు, సాంఘికనాటక ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. మంగళవారం తెల్లవారుజాము నుండి ప్రత్యేక హోమాలు, అభిషేకాలు నిర్వహిస్తామన్నారు.

# అర్ ఎస్ కెల వద్ద రబీ ఈ పంట నమోదు జాబితాలు ప్రదర్శన



**ఎస్. రాయవరం, మార్చి 9,(మనసులో మాట):** మండలంలోని రైతులు రబీలో సాగుచేస్తున్న పంటల వివరాలను ఈ పంటలో నమోదుచేసిన జాబితాను అన్ని రైతు సేవాకేంద్రాలలో ప్రదర్శంచనున్నట్లు మండలవ్యవసాయాధికారి టి. సౌజన్య తెలిపారు. ఈ నెల 12 వతేదీ వరుకు రైతుసేవకేంద్రాల్లో గ్రామసభలు నిర్వహిస్తారని, రైతులు ఈపంట నమోదులో తప్పులు ఉంటే సవరణ చేసుకోవచ్చునని ఆమె తెలిపారు. సవరణలుఅనంతరం రైతులు పంట వివరాలుతో కూడినజాబితాను ఈ నెల 15 వతేదీన రైతు సేవకేంద్రాలులో ప్రదర్శించనున్నట్లు ఎఓ తెలిపారు.

KANCHARLA మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక



## మిరియాల కాపు విస్తారం ధర లేక రైతుల ఆవేదన

- మిరియాల సేకరణలో బిజీగా ఉన్న రైతు అధ్యక్షులు మాతే అప్పలకొండ.
- ప్రభుత్వం మిరియాల రైతులకు మద్దతు ధర ప్రకటించాలి.

**హుకుంపేట మార్చి 9 మనుసులో మాట..** హుకుంపేట మండల కేంద్రంలోని జి.తాడేపుట్టు పంచాయతీ ఉరాడ బుడ్డపుట్టు గ్రామంలో మిరియాలు సేకరణకు బిజిగా రైతులు. పాడేరు ఏజెన్సీ ప్రాంతంలో మిరియాల పంట విస్తారంగా సాగు అయినప్పటికీ సరైన ధరలు లేక రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సీజన్‌లో మిరియాల దిగుబడి బాగుండటంతో అనేక గ్రామాల్లో రైతులు మిరియాల సేకరణ పనుల్లో బిజీగా ఉన్నారు. అయితే మార్కెట్లో సరైన ధర లేకపోవడంతో మిరియాలను అమ్మాలా వద్దా అనే సందిగ్ధంలో రైతులు ఉన్నారు.
ప్రస్తుతం మార్కెట్లో మిరియాలను కిలోకు రూ.600 నుంచి రూ.650 వరకు మాత్రమే వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. ఈ ధర రైతులకు ఏమాత్రం లాభదాయకం కాదని వారు చెబుతున్నారు. గ్రామాల నుంచి మార్కెట్‌కు మిరియాలను తీసుకురావడానికి రవాణా ఖర్చులు, కూలీ చార్జీలు పెరగడంతో వచ్చే మొత్తంలో ఎక్కువ భాగం ఆ ఖర్చులకే సరిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫలితంగా సంవత్సరం పొడవునా కష్టపడి పండించిన పంటకు తగిన లాభం అందడం లేదని అంటున్నారు.
అదే సమయంలో దళారీల వ్యవహారం కూడా రైతులను మరింత ఇబ్బందులకు గురి చేస్తోంది. గ్రామాలకు వచ్చే మధ్యవర్తులు తక్కువ ధరలు చెప్పి రైతులను మోసం చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. మార్కెట్ ధరలు పెరుగుతాయని చెప్పి కొందరు రైతుల వద్ద తక్కువ ధరకు మిరియాలను కొనుగోలు చేసి తర్వాత అధిక ధరలకు విక్రయిస్తూ లాభాలు పొందుతున్నారని అంటున్నారు. తూకాల్లో కూడా అవకతవకలు జరుగుతున్నాయని కొందరు రైతులు చెబుతున్నారు.
మిరియాల సాగు కోసం రైతులు ఎరువులు, కూలీలు, మందులు వంటి వాటికి భారీగా ఖర్చు చేస్తున్నప్పటికీ చివరికి సరైన ధరలు లేక నష్టాలు చవిచూస్తున్నారు. దీంతో అప్పులు చేసి సాగు చేసిన రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో పడుతున్నామని వాపోతున్నారు.
ప్రభుత్వం వెంటనే స్పందించి మిరియాల రైతులను ఆదుకోవాలని వారు కోరుతున్నారు. మిరియాలకు కనీస మద్దతు ధర ప్రకటించి కిలోకు కనీసం రూ.1000 వరకు కొనుగోలు చేస్తేనే రైతులకు ఆర్థికంగా కొంత ఊరట లభిస్తుందని పలువురు రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రత్యేక కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి దళారీల దోపిడీ నుంచి రైతులను రక్షించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## గంజాయి రవాణా నేరానికి నిందితులకు పదేళ్లు కఠిన కారాగార శిక్ష

చోడవరం, మార్చి 9(మనసులో మాట ): గంజాయిని అక్రమంగా తరలిస్తున్న నిందితులు ఇద్దరికి పది సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ సోమవారం 9వ అదనపు జిల్లా జడ్జి ఎం.హరి నారాయణ తీర్పు వెలువరించారు. నిందితులు ఒక్కొక్కరికి కారాగార శిక్షతో పాటు లక్ష రూపాయలు జరిమానా విధించారు. జరిమానా చెల్లించలేదని ఎడ్ల అదనంగా మరో రెండు సంవత్సరాల సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని జిల్లా జడ్జి తన తీర్పు లో స్పష్టం చేశారు .కేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి . 2016 సెప్టెంబర్ 2వ తేదిన చోడవరం మండల కేంద్రానికి సమీపంలోని గౌరీపట్నం గ్రామ జంక్షన్ వద్ద నిందితులు వంతల జయరాం, గొల్లూరి భీమరాజు లు అక్రమంగా 148 కేజీల గంజాయి ని తరలిస్తుండగా అప్పటి చోడవరం ఎస్ఐ పి.నర్సింహమూర్తి సిబ్బంది తో నిందితులను అరెస్టు చేసి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు . నిందితుల మోపిన నేరాభియోగాలను నిరూపిత చేయడానికి గల పక్కా సాక్ష్యాధారాలతో ఛార్జ్ షీట్ దాఖలు చేసారు. ప్రాసిక్యూషన్ తరపున సిహెచ్ సూర్యనారాయణ తన వానలు వినిపించారు. గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితులకు కఠిన శిక్ష పడే విధంగా దర్యాప్తు జరిపిన ఎస్ఐ తదితరులను అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అభినందించారు. గంజాయి అక్రమ రవాణా నేరానికి పాల్పడేవారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

# సంచార గిరిజనుల జీవనోపాధిపై సదస్సు

**విజయనగరం (మనసులోమాట.. జిల్లాప్రతినిధి) మార్చ్ 09:** కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం సామాజిక సేవ విభాగం ఆధ్వర్యంలో “సంచార మరియు అర్ధసంచార గిరిజనుల సాంస్కృతిక జ్ఞానం జీవనోపాధి స్థిరత్వం: సామాజిక సేవ దృక్పథం” అనే అంశంపై సోమవారం జాతీయ సదస్సు ఘనంగా నిర్వహించబడింది.



ముఖ్య అతిథి పద్మశ్రీ గిరీష్ ప్రభుణే తన ప్రసంగంలో సంచార మరియు విముక్త గిరిజన సమాజాలు భారతదేశ సాంస్కృతిక వారసత్వంలో కీలకమైన స్థానాన్ని కలిగి ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సమాజాలు అనేక కళలు, వృత్తులు, సంప్రదాయ జ్ఞానం మరియు ప్రకృతితో అనుబంధమైన జీవన విధానాలను కలిగి ఉన్నప్పటికీ, సామాజికంగా ఇంకా పలు సవాళ్లను ఎదుర్కొంటున్నాయని తెలిపారు. విద్య, ఉపాధి మరియు సామాజిక గుర్తింపు ద్వారా ఈ వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ముఖ్యంగా యువతలో నైపుణ్యాభివృద్ధి మరియు సామాజిక అవగాహన పెంపొందించడం ద్వారా సంచార గిరిజన సమాజాల జీవనోపాధిని అభివృద్ధి చేయ వచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ప్రసంగించిన ఇన్‌చార్జ్ ఉపకులపతి ప్రొఫెసర్ టి. శ్రీనివాసన్ మాట్లాడుతూ భారతదేశంలో సంచార మరియు అర్ధసంచార గిరిజన సమాజాలు శతాబ్దాలుగా తమ ప్రత్యేక సాంస్కృతిక సంప్రదాయాలను మరియు జీవన విధానాలను కొనసాగిస్తూ వస్తున్నాయని తెలిపారు. అయితే ఆధునికీకరణ, పట్టణీకరణ మరియు జీవనోపాధి మార్పుల కారణంగా వారి సంప్రదాయ జీవన విధానాలు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వారి సాంస్కృతిక జ్ఞానాన్ని పరిరక్షిస్తూ జీవనోపాధి అవకాశాలను బలోపేతం చేయడం సమాజ శాస్త్రవేత్తలు, సామాజిక సేవకులు మరియు విధాన రూపకర్తల ప్రధాన బాధ్యతగా మారిందన్నారు.
విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ దాసరి శ్రీనివాసులు, మహారాష్ట్రకు చెందిన భట్కే విముక్త వికాస్ పరిషత్ సంస్థ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ సువర్ణ రావల్, సేవా భారతి దక్షిణ భారత ప్రాంత సేవా ప్రముఖ్ శ్రీ ఏక్కా చంద్రశేఖర్, కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జితేంద్ర మోహన్ మిశ్రా, సామాజిక శాస్త్రాలు మరియు మానవిక శాస్త్రాల పీఠాధిపతి ప్రొఫెసర్ ఎం. శరత్ చంద్రబాబు తమ ప్రసంగాలలో సంచార మరియు అర్ధసంచార గిరిజన సమాజాల సమస్యలను సమగ్రంగా అర్థం చేసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రభుత్వ పథకాలు, సామాజిక సేవ సంస్థలు మరియు విద్యాసంస్థలు పరస్పర సహకారంతో పనిచేస్తే ఈ వర్గాల అభివృద్ధి మరింత వేగంగా సాధ్యమవుతుందని వారు పేర్కొన్నారు. గిరిజన సమాజాల సాంస్కృతిక సంపదను పరిరక్షిస్తూ వారికి విద్య, ఆరోగ్యం మరియు ఉపాధి రంగాల్లో స్థిరమైన అవకాశాలు కల్పించడం ద్వారా సమగ్ర సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని వారు అభిప్రాయపడ్డారు.
సోషల్ వర్క్ విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ నాగేష్ ఎం. సమన్వయకర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయానికి చెందిన వివిధ విభాగాధిపతులు, అతిథి ఆచార్యులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నిర్మూలనకు ‘బాల్య వివాహ ముక్తి రథం’ అవగాహన యాత్ర ముగింపు

**పాడేరు,రూరల్ మర్చి 09 మనుసులో మాట..** బాల్యవివాహాల నిర్మూలన లక్ష్యంగా చేపట్టిన ‘బాల్య వివాహ ముక్తి రథం’ 100 రోజుల విస్తృత అవగాహన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. భారత ప్రభుత్వ మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా రథం జిల్లా గ్రామాలు, పట్టణాల గుండా ప్రయాణిస్తూ బాల్యవివాహాల దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించింది.



జిల్లాలో ఈ రథాన్ని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్, ఐఏఎస్ జెండా ఊపి ప్రారంభించారు. మొత్తం 30 రోజులపాటు సాగిన ఈ యాత్రలో రథం సుమారు 1650 కిలోమీటర్లు ప్రయాణించి 50 గ్రామాలను సందర్శించింది. ఈ ప్రచార కార్యక్రమంలో దాదాపు 18 వేల మందికి పైగా ప్రజలు భాగస్వాములయ్యారు.
బాల్యవివాహాల వ్యతిరేకంగా నిర్వహించిన ఈ కార్యక్రమం మూడు దశల్లో సాగింది. మొదటి దశలో విద్యాసంస్థల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. రెండో దశలో మతపెద్దలు, వివాహాలకు సంబంధించిన సేవలందించే క్యాటరర్లు, డెకరేటర్లు, బ్యాండ్ సభ్యులు తదితరులను కలుసుకుని బాల్యవివాహాలు నిర్వహించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మూడో దశలో గ్రామ పంచాయతీల్లో విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు ప్రతిజ్ఞ చేయించారు.
ఈ కార్యక్రమాన్ని సొసైటీ ఫర్ ఎడ్యుకేషన్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ డెవలప్‌మెంట్ (సీడ్ ) సంస్థ, దేశవ్యాప్తంగా బాలల హక్కుల కోసం పనిచేస్తున్న జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ నెట్‌వర్క్ భాగస్వామ్యంతో నిర్వహించింది. దేశవ్యాప్తంగా 439 జిల్లాల్లో ఈ అవగాహన కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.
ఈ సందర్భంగా సీడ్ సంస్థ డైరెక్టర్ వి. సన్యాసి రాజు మాట్లాడుతూ బాల్యవివాహం ఒక సామాజిక దుష్ప్రవర్తన మాత్రమే కాకుండా బాలలపై జరిగే లైంగిక దాడికి సమానమని పేర్కొన్నారు. ఇది చట్టపరంగా శిక్షార్హమైన నేరమని ప్రజలకు వివరించారు. బాల్యవివాహాలు బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తును దెబ్బతీస్తాయని తెలిపారు.
ప్రభుత్వం, పరిపాలన, ప్రజాప్రతినిధులు మరియు ప్రజల సహకారంతో బాల్యవివాహ రహిత అల్లూరి సీతారామరాజు జిల్లా లక్ష్యాన్ని సాధించేందుకు ఈ కార్యక్రమం ప్రజా ఉద్యమంగా మారిందని నిర్వాహకులు తెలిపారు.

## ఎల్.కోటలో హెచ్‌పివి టీకా కార్యక్రమం ప్రారంభం

### 14 ఏళ్ల ఆడబిడ్డలకు గర్భాశయ క్యాన్సర్ నివారణకు కీలక చర్య - డాక్టర్ అనిల్ కుమార్

**లక్కవరపుకోట ( మనసులో మాట)..** విజయనగరం జిల్లా లక్కవరపుకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం హెచ్‌పివి (హ్యూమన్ పాపిల్లోమా వైరస్) టీకా కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ టీకా కార్యక్రమం ప్రస్తుతం 14 సంవత్సరాలు నిండిన మరియు 15 సంవత్సరాలు దాటని ఆడబిడ్డలకు మాత్రమే అందించబడుతుంది.




అంటే 01-03-2011 నుండి 28-02-2012 మధ్య జన్మించిన బాలికలకు ఈ టీకా వేయనున్నారు..
ఈ టీకా పూర్తిగా సురక్షితమైనదని వైద్య అధికారులు తెలిపారు. ముఖ్యంగా ఈ టీకా గర్భాశయ క్యాన్సర్ రాకుండా ముందస్తుగా రక్షణ కల్పించడంలో కీలకంగా పనిచేస్తుందని వెల్లడించారు. లక్కవరపుకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని మూడు నెలల పాటు కొనసాగించనున్నారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట ఎమ్మెల్యే శ్రీమతి కోళ్ల లలిత కుమారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అలాగే మాజీగ్రాజ కే. ఈశ్వరరావు, దాసరి కార్పొరేషన్ చైర్మన్ రత్నాజీ, జనసేన నాయకుడు షేక్ ఫిరోజ్, వీజూా శ్రీనివాస్, =×, వైద్యాధికారులు డా. అనిల్ కుమార్, డా. ప్రవీణ్ కుమార్, డా. అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మరియు వైద్య సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అధికారులు బాలికల ఆరోగ్య రక్షణకు ఈ టీకా ఎంతో ఉపయోగకరమని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. 1415 సంవత్సరాల మధ్య ఉన్న బాలికలకు మాత్రమే టీకా వేయనున్నారు.

## ప్రజలకు న్యాయమైన తాగునీరు అందించాలి

- జనతా వారధి కార్యక్రమంలో బిజెపి నాయకులు డిమాండ్
- ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేత

అనకాపల్లి రూరల్, మార్చ్ 9 (మనసులో మాట): అనకాపల్లి జిల్లాలో ప్రజలకు నాణ్యమైన తాగునీటిని అందించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆదేశాల మేరకు జనతా వారధి చేపట్టారు.కలుషిత తాగునీటి వల్ల వ్యాధుల వ్యాప్తి, రాష్ట్ర వ్యాప్తంగా అత్యవసర నీటి శుద్ధి కార్యక్రమం చేపట్టాలని జనతా వారధి కార్యక్రమం ద్వారా నాయకులు కోరారు. ఈ సందర్భంగా నాయకులు జాయింట్ కలెక్టర్ తో మాట్లాడుతూ రాష్ట్రంలో కలుషిత తాగునీటి కారణంగా వ్యాధుల వ్యాప్తి పెరుగుతున్న నేపథ్యంలో తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు. భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమం జనతా వారధి ద్వారా గ్రామాలు, పట్టణాలు నగరాలు లో స్వయంగా పర్యటించి క్షేత్రస్థాయిలో సమస్యలను అడిగి తెలుసు కుంటున్నామన్నారు. త్రాగు నీరు ద్వారా వ్యాధుల



వ్యాప్తి పై ప్రజల నుంచి ఆందోళన కనిపిస్తుంది. ప్రజలు నుంచి పెద్దఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయన్నారు.తాగునీటి కలుషితం కారణంగా డయేరియా, కలరా, అంటువ్యాధులు,సీజనల్ జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని రాకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఇటీవల శ్రీకాకుళం జిల్లాలో జరిగిన ఘటన రాష్ట్ర ప్రజలను ఆందోళనకు గురిచేసిందనీ, కలుషిత తాగునీటి కారణంగా పలువురు అనారోగ్యానికి గురై ఆసుపత్రులలో చేరడం, మరణాలు కూడా చోటు చేసుకోవడం తీవ్రంగా ఆందోళన కలిగించే విషయం అన్నారు. అధికారిక నివేదికలు మరియు ఆరోగ్య శాఖ సమాచారం ప్రకారం 2019 నుంచు 2024 వరకు కలుషితం త్రాగు నీరు ద్వారా వచ్చే వ్యాధులు పెరుగుతున్నాయి అన్నారు.
రాష్ట్ర వ్యాప్తంగా నీటి ద్వారా వ్యాధి వ్యాప్తి ఘటనలు సుమారు 59 వరకు నమోదయ్యాయి. 2025 సంవత్సరంలో ఇటువంటి ఘటనలు 21 నమోదు అయ్యాయి అన్నారు. అధికారిక ఘనాంకాలలో కేవలం 10శాత్రమే నమోదు అవుతున్నాయి అన్నారు. పాత మున్సిపల్ తాగునీటి పైపులైన్లు లీక్ అవడం, డ్రైనేజ్ నీరు తాగునీటి పైపుల్లో కలవడం,పట్టణాలు మరియు గ్రామాల్లో శుభ్రం చేయని ఓవర్ హెడ్ ట్యాంకులు, సరైన నియంత్రణ లేకుండా నడుస్తున్న ప్రైవేట్ =ా ప్లాంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో శుద్ధి చేయని బోర్‌వెల్ నీటి వినియోగం, గృహాల్లో శుభ్రం చేయని వాటర్ ట్యాంక్ లు వలనే సమస్యలు తలెత్తుతున్నాయనిగుర్తించమన్నారు. ఈ కార్యక్రమంలోఈశ్వర్ ప్రసాద్, చెన్నారావు, చదరం రామరాజు పాల్గొన్నారు.




## గ్యాస్ ధరను పెంపుదల ఉపసంహారించుకోవాలి

### - సీపీఎం పార్టీ డిమాండ్

**చీడికాడ, మార్చి9, (మనసులో మాట)..** మండలంలో కొండల కొత్తూరు గ్రామంలో వినూత్నంగా నిరసన తెలియజేయడం జరిగింది. వంట గ్యాస్ సిలిండర్‌కు రూ.60లు, వాణిజ్య సిలిండర్‌కు రూ.115లు కేంద్ర ప్రభుత్వం పెంచడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఆర్ దేముడు నాయుడు మాట్లాడుతూలి ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడి, రష్యా నుండి ఆయిల్ కొనుగోలుపై ఆంక్షలు నేపథ్యంలో ఈ ధరల పెంపుదల ప్రజలపై శరాఘాతంగా మారింది. ఈ యుద్ధాన్ని ఖండించి నిలుపుదల చేయించడంలో మోడీ ప్రభుత్వం విఫలమైంది. ఆ భారాన్ని నేడు ప్రజలపై నెట్టడం ఘోరం. ఇప్పటికే నిత్యవసర సరుకుల ధరలు పెరిగి సతమతమవుతున్న సామాన్యులపై వంటగ్యాస్ ధర పెంపు పెద్ద దెబ్బ. అలాగే ఉపాధి కోసం తోపుడు బళ్ళు, ఇతర చిన్న చిన్న వ్యాపారాలతో పొట్ట గడుపుకుంటున్న చిరు వ్యాపారులను వాణిజ్య సిలిండర్ ధర పెంపు తీవ్ర నష్టం కలిగిస్తుంది. అంతేకాక అసంఘటిత కార్మికులు స్వల్ప ఆదాయాలు కలిగిన వారు కొనుక్కునే టిఫిన్, కర్రీ తదితర ఆహార ధరలు కూడా పెరుగుతాయి. అన్ని విధాల ప్రజా జీవితాన్ని ఘోరంగా నష్టపరిచే గ్యాస్ ధర పెంపును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వ మనుగడకు ఆక్సిజన్ సమాకురుస్తున్న టిడిపి కూడా ఒత్తిడి చేయాలని కోరుతున్నాం. గ్యాస్ భారాన్ని ఉపసంహారించాలని సీపీఎం పార్టీకోరుతున్నది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ వార్డ్ నెంబర్ బొబ్బది నాగరాజు శాఖ కార్యదర్శి కుంభయన కన్నబాబు రామలక్ష్మి వరలక్ష్మి సన్నిబాబుతదితరులు పాల్గొన్నారు.

## ముఠా కళాశీల కూలి రేట్లు పెంచండి

### - సిఐటియు డిమాండ్




అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మనసులో మాట మార్చి 9:అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో గత 30 సంవత్సరాలుగా ముఠా కలసిలు సిమెంట్, ఐరన్, కిరణ సంబంధించిన మెటీరియల్ లోడింగ్ అన్లోడింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. 2019లో వ్యాపారస్తులు లోడింగ్ అన్లోడింగ్ కూల్ రేట్లు పెంచరని అప్పటినుండి నేటి వరకు కూలి రేట్లు పెంచలేదని మోదమాంబ ముఠా కళాసిల యూనియన్( సిఐటియు అనుబంధం ) అధ్యక్షులు సూరిబాబు తెలిపారు. సోమవారం పాడేరు కేంద్రాలు యూనియన్ జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసి ముఠా కళాసిల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. రోజురోజుకు నిత్యవసర సరుకులు ధరలు పెరుగుతున్న కూలి రేట్లు పెంచకపోవడంతో అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు అన్నారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎల్ సుందర్రావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు సమావేశంలో మాట్లాడారు. కూలి రేట్లు పెంచాలని రెండు తపాలుగా షాపు యజమానుల సంఘం యూనియన్ నాయకులతో చర్చిలు జరిగాయని అయినా షాపు యజమానులు కూలి రేట్లు పెంచేది లేదని చెప్పారని తెలిపారు. తక్షణం పాడేరు కేంద్రంలో ఉన్న షాపు యజమానులు ముఠాకళాసి తో మరోసారి సమావేశం ఏర్పాటు చేసి కూలి రేట్లు పెంపుపై నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. లేకుంటే పని బంద్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అప్పలనాయుడు, ఉపాధ్యక్షులు సూరిబాబు, తదితరు పాల్గొన్నారు.

## బొడ్డేడ ప్రసాద్కు వివిధ మండలాల వైసీపీ నేతలు ఘనసత్కారం



**మునగపాక, మార్చి 9, మనసులో మాట..** వైఎస్సార్సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా బొడ్డేడ ప్రసాద్ ని మునగపాక పార్టీ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసినవైఎస్సార్సీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి, సిఎస్సిమెంబర్ బొదేపు గోవింద్ మాజీ ఎంపీపీ, మున్సిపాలిటీ అధ్యక్షులు బొద్దపు ఎర్రదొర,జిల్లా మున్సిపాలిటీ వింగ్ అధ్యక్షులు అరెపు గుప్తా , రాంబిల్లి మండలం అధ్యక్షులు కిషోర్ రాజు,రాంబిల్లి జడ్పిటిసి దూళి నాగరాజు,జిల్లా యూత్ జనరల్ సెక్రెటరీ దంతులూరి వర్మ ,మరియు యలమంచిలి మండలం,మున్సిపాలిటీ &రాంబిల్లి మండలం ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు కలిసి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ ని గజమాలతో ,శాలువాతో, ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ నాయకత్వంలో జిల్లాలోని వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతం కాగలరని ఆశాభమాన్ని వ్యక్తం చేశారు.



మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక KANCHARLA

# మానవత్వం పరిమళించి మంచి చేస్తున్న కర్రి సాయికృష్ణ

## - నిరుపేద కుటుంబానికి శ్రీ ధర్మ ఫౌండేషన్ సాయం



**మునగపాక, మార్చి 9, మనసులో మాట..** యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం మునగపాక గ్రామంలోని స్థానిక సెట్టిబలిజ కాలనీకి చెందిన గండిమని పెంటారావు ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా ఆకస్మికంగా మరణించాడు. కుటుంబానికి ప్రధాన ఆధారంగా ఉన్న పెంటారావు మరణంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఇదే సమయంలో ఆయన తండ్రి కూడా అనారోగ్యంతో బాధపడుతూ ఉండటంతో కుటుంబంపై ఆర్థిక భారం మరింత పెరిగింది. కుటుంబంలో ఆదాయం లేకపోవడంతో వారి పరిస్థితి చాలా క్లిష్టంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న శ్రీ ధర్మ ఫౌండేషన్ చైర్మన్ కర్రి సాయికృష్ణ ఆ కుటుంబానికి సహాయం చేయాలని నిర్ణయించారు. మానవత్వంతో ముందుకు వచ్చి, బాధలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచారు. శ్రీ ధర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ సభ్యులతో కలిసి స్థానిక ఇందిరమ్మ కాలనీలో అద్దెకు నివాసం ఉంటున్న వారి ఇంటికి వెళ్లి రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు. బియ్యం, పప్పులు, నూనె, కూరగాయలు మరియు ఇతర అవసరమైన సరుకులను అందిస్తూ కుటుంబానికి ఆర్థికంగా కొంత ఉపశమనం కలిగేలా చర్యలు చేపట్టారు. కుటుంబంలో కొడుకు మృతి చెందడంతో తీవ్ర దుఃఖంలో ఉన్నప్పటికీ, పెద్ద కొడుకులా ముందుకు వచ్చి సహాయం అందించిన కర్రి సాయికృష్ణకు కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో తమకు అండగా నిలిచి సహాయం చేసినందుకు శ్రీ ధర్మ ఫౌండేషన్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీ ధర్మ ఫౌండేషన్ చైర్మన్ కర్రి సాయికృష్ణ, సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన మరియు కష్టాల్లో ఉన్న కుటుంబాలకు సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రజా సేవను లక్ష్యంగా పెట్టుకుని మరియు ధర్మాన్ని కాపాడే ఉద్దేశంతోనే శ్రీ ధర్మ ఫౌండేషన్‌ను స్థాపించడం జరిగిందని ఆయన తెలిపారు. సమాజంలో బాధలో ఉన్నవారికి తోడుగా నిలవడం, అవసరమైన చోట సహాయం చేయడం ద్వారా మానవత్వాన్ని చాటుకోవడం తమ సంస్థ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.

అలాగే భవిష్యత్తులో శ్రీ ధర్మ ఫౌండేషన్ సేవలను మరింత విస్తరించి, సమాజంలో విద్య, వైద్యం, సామాజిక సేవలు మరియు అత్యవసర పరిస్థితుల్లో సహాయ కార్యక్రమాలను పెద్ద స్థాయిలో నిర్వహిస్తామని కర్రి సాయికృష్ణ వెల్లడించారు.

నిరుపేదలు, వృద్ధులు, అనాథలు మరియు అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు సహాయం చేయడంలో ఫౌండేషన్ ఎప్పటికీ ముందుండేలా కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు.

శ్రీ ధర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని, భవిష్యత్తులో కూడా సమాజానికి ఉపయోగపడే విధంగా మరిన్ని కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలిచి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

ఈ సేవా కార్యక్రమంలో శ్రీ ధర్మ ఫౌండేషన్ సభ్యులు రంగాల అనిల్, యశోద కృష్ణ, ప్రసాద్, కళ్యాణ్, వెంకట్రావు, పూర్ణ, గణేష్, భాస్కర్, వేణు తదితరులు పాల్గొన్నారు. వారు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో మరింత మంది సభ్యులను కలుపుకుని సమాజ సేవలో ముందుండాలని వారు సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని చూసిన స్థానిక ప్రజలు కూడా శ్రీ ధర్మ ఫౌండేషన్ చేస్తున్న సేవలను అభినందించారు. కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలుస్తూ సమాజంలో మానవత్వాన్ని చాటుతున్న కర్రి సాయికృష్ణ మరియు ఫౌండేషన్ సభ్యుల సేవా కార్యక్రమాలను ప్రశంసించారు.

# స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహిళా దినోత్సవం




**వి మాడుగుల మార్చి 9 (మనసులో మాట)..** మాడుగులలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అవగాహనా కార్యక్రమం సోమవారం నిర్వహించబడింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి జి.జయలక్ష్మి అధ్యక్షోపన్యాసం చేస్తూ నేటి ఆధునిక మహిళ అన్ని రంగాలలోనూ అభివృద్ధిని సాధించిందని తదనుగుణంగా విద్యార్థులు మహిళా సాధికారత దిశగా బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక అతిథిగా ఆంధ్ర యూనివర్సిటీ మహిళా అధ్యయన కేంద్రం సహాయ ఆచార్యులు డాక్టర్ పి ఉష హాజరై మహిళల అభ్యున్నతికి అవరోధాలను వాటిని ఎదుర్కొనే విధానాలను విద్యార్థులకు విశదీకరించారు. ఇంకా మహిళల రక్షణ కొరకు గల వివిధ చట్టాలను ఎలా వినియోగించుకోవాలో అవగాహన కలిగించారు. కళాశాల జంతు శాస్త్ర ఉపన్యాసకురాలు డాక్టర్ జె. షర్మిలశ్రీ మహిళల అభివృద్ధి దేశ అభివృద్ధికి దోహదపడేలా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి డాక్టర్ పి ఉష, ప్రిన్సిపల్ జి జయలక్ష్మి, జంతు శాస్త్ర ఉపన్యాసకురాలు డాక్టర్ జె షర్మిలశ్రీ గార్లను అధ్యాపకులు జ్ఞాపిక దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విశ్రాంత అధ్యక్షులు డాక్టర్ సి వి ఎస్ ఎస్ శాస్త్రి మరియు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పులవర్తి పైడిరాజు, ఇతర ఉపన్యాసకులు బి.రాజు, డాక్టర్ వి. అప్పలనాయుడు, బి. నారాయణ, డాక్టర్ ఎస్. శ్రీనివాసరావు, ఎస్. అంబేద్కర్ రాజు, కేపీ నాగేశ్వరరావు, బోధనేతర సిబ్బంది సులేమాన్ శ్రీనివాసు మరియు విద్యార్థినీవిద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఒత్తిడికి గురవుతున్న వైద్య విద్యార్థులు!



**విజయనగరం మార్చి 9 ( మనసులో మాట)..** వైద్య విద్యార్థుల ఆత్మహత్యలు ప్రస్తుతం సమాజంలో ఆందోళన కలిగిస్తున్నాయని సైకియాట్రిస్ట్ విభాగం హెచ్ఓడి హేమంత్ మాధవ్ వెల్లడించారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నెల్లిమర్ల మిమ్స్ వైద్య కళాశాలలో వైద్య విద్యార్థుల ఆత్మహత్యలను అరికట్టడానికి సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ విద్యార్థుల ఆత్మహత్యలను నివారించడానికి వైద్యకళాశాలలో మానసిక నిపుణులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో మానసిక వైద్య నిపుణులు ప్రొఫెసర్ నెల్సన్ మాట్లాడుతూ వైద్య విద్యార్థుల ఆత్మహత్యలు సర్వసాధారణంగా మారాయని చెప్పారు.

వైద్య విద్యార్థులు ఎదుర్కొనే ఒత్తిడి మిగిలిన వారితో పోలిస్తే భిన్నంగా ఉంటుందన్నారు. సిలబస్ చాలా ఎక్కువగా ఉండటం, నిరంతర పరీక్షలు, ఎప్పుడూ మొదటి స్థానంలో ఉండాలనే తపన విద్యార్థులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయని చెప్పారు.

ఆసుపత్రుల్లో ఎక్కువ గంటల పాటు నిరంతర డ్యూటీలు చేయడం వల్ల మెదడు తీవ్రమైన అలసటకు గురవుతుందన్నారు.

సీనియర్ల వేధింపులు, ప్రొఫెసర్ల కఠిన వైఖరి విద్యార్థుల్లో ఆత్మన్యూనతా భావాన్ని కలిగిస్తాయని వెల్లడించారు. డాక్టర్లు ఎప్పుడూ ధైర్యంగా ఉండాలనే సామాజిక అంచనాల వల్ల, విద్యార్థులు తమ బాధను బయటపెట్టలేక లోలోపలే కుమిలిపోతున్నారని చెప్పారు. మానసిక సమస్యలు ఎదురైనప్పుడు అది బలహీనత కాదు, అనారోగ్యం అని గుర్తించాలని తెలిపారు. వెంటనే సైకియాట్రిస్ట్ లేదా కౌన్సిలర్‌ను సంప్రదించాలని సూచించారు. చదువుతో పాటు సంగీతం, క్రీడలు లేదా మెడిటేషన్ వంటి వాటికి కొంత సమయం కేటాయించడం వల్ల ఒత్తిడి తగ్గుతుందని సూచించారు. ఒంటరిగా ఉండటం, తక్కువగా మాట్లాడటం, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే అప్రమత్తం కావాలని సూచించారు. సమస్య ఏదైనా సరే, ప్రాణం కంటే పెద్దది కాదని, మాట్లాడటం వల్ల సగం ఒత్తిడి తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సంగీత పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించవద్దు

## - సిఐటియు ధర్నా




**అనకాపల్లి, మార్చి 9 (మనసులో మాట ):** రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ కిచెన్ పేరుతో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు వ్యక్తులకు, స్వచ్ఛంద సంస్థలకు అప్పగించే చర్యలకు నిరసనగా అనకాపల్లి డీఈవో కార్యాలయం వద్ద సోమవారం ఏపీ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ కె.హుస్సేన్ కి వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నా ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత మధ్యాహ్నం భోజన పథకం మొత్తాన్ని ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టడానికి చర్యలు చేపట్టిందని ఆరోపించారు. అనంతపురం జిల్లాలో స్మార్ట్ కిచెన్ ఏర్పాటు చేశారన్నారు. అలాగే శ్రీకాకుళం జిల్లాలో 20 స్మార్ట్ కిచెన్లు ఏర్పాటు చేశారన్నారు. ఇదిలావుంటే అనకాపల్లి జిల్లా కసింకోట మండలాన్ని మొదలుగా స్మార్ట్ కిచెన్ కి ప్రతిపాదనలు పంపించారన్నారు. ఇది చాలా దుర్మార్గమని గత 20 సంవత్సరాలుగా మధ్యాహ్నం భోజన పథకం కార్మికులు చాలీచాలని జీతాలతో పనిచేస్తూ వంట చేసి వేడిగా పిల్లలకి వండి పెడుతున్నారన్నారు. అటువంటిది రుచి పచీలేని ఎక్కడో దూర ప్రాంతాల్లో వండి తీసుకొచ్చే చర్యలకు కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందని ఇది చాలా అన్యాయమన్నారు. ఎటువంటి లాభాపేక్షా లేకుండా పిల్లలకు వండి పెడుతున్న వంట కార్మికుల పొట్ట కొట్టే చర్యలని అందరూ ఖండించాలని, గతంలో చంద్రబాబునాయుడు ప్రభుత్వం అధికారంలోకి ఉన్నప్పుడు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థల కట్టబెట్టడానికి అక్షయపాత్ర , ఇస్కాన్ వంటి సంస్థలను రప్పించారని ఆనాడు ఐక్యంగా పోరాడి తిప్పి కొట్టారని గుర్తు చేశారు. నేడు మరలా అదే చర్యలను చంద్రబాబునాయుడు ప్రభుత్వం చేపడుతుందన్నారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు కనీస వేతనం 10000 రూపాయలు ఇవ్వాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ,గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, మెనూ చార్జీలను ఒక్కొక్క పిల్లాడికి 20 రూపాయలు చొప్పున పెంచాలన్న డిమాండ్ల తో ఆందోళన చేపట్టారు . ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శంకరరావు, మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘ జిల్లా అధ్యక్షురాలు ఎం. శ్రీదేవి, అమ్మాజీ, విమల, సూర్యలక్ష్మి, పార్వతి, వి. సత్యవతి తదితరులు పాల్గొన్నారు.



# నేడు వాడ్రాపల్లి శ్రీ పారిపల్లమ్మ జాతర మహోత్సవం

మునగపాక, మార్చి 9, మనసులో మాట మండలంలో గల వాడ్రాపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పారిపల్లెమ్మ జాతర మహోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేసామని ఉత్సవ కమిటీ చైర్మన్ మల్ల సంజీవరావు తెలిపారు. ఈ జాతర మహోత్సవాన్ని తిలకించడానికి అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్ వంటి సుదూర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకుంటారు. వేకు జాము నుండి మునగపాక మండల సమీప గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు, అన్న సమారాధన కార్యక్రమాలు జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి మల్ల రాజేష్, జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మల్ల వరహానరసింగరావు భారీ స్థాయిలో కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలోని ప్రధాన కూడళ్లలో రేలా రేలారే, డాన్స్ బేబీ డాన్స్, శ్రీ వెంకటరమణమూర్తి పాట, అనేక సంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఉత్సవ కమిటీ చైర్మన్ తెలిపారు. జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది అని స్థానిక ఎస్సై బి ప్రసాదరావు తెలిపారు. గ్రామం అంతా విద్యుత్ దీపాలతో పూర్తిగా అలంకరించారు. అమ్మవారి దేవాలయానికి ప్రత్యేకంగా రంగులు హద్ది సర్వాంగ సుందరంగా దేవాలయాన్ని తీర్చిదిద్దారు.

# మూడవ వార్డు స్మశాన వాటికకు సౌకర్యాలు కల్పించండి



**నర్సీపట్నం, మార్చి 9, ( మనసులో మాట) :** నర్సీపట్నం మున్సిపాలిటీ ఎస్సీ కాలనీ , 3 వ వార్డ్ , లో గల స్మశాన వాటికలో పిచ్చి తుప్పలు తో స్మశాన వాటిక స్థలం మొత్తం నిండిపోయాయని, స్మశాన వాటికలో సరైన సౌకర్యాలు ఏమాత్రం లేక ఎవరైనా మరణిస్తే చాలా ఇబ్బందులు పడుతున్నారని, స్మశాన వాటికకు వెళ్లే సి సి రోడ్డు మొత్తం తుప్పల మయమై ఉందని, స్మశాన వాటిక లో షెడ్డు లో స్నానాలు చేయడానికి, నీటి కుళాయిలు ఏర్పాటు చేయాలని మారేడుపూడి సతీష్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో సోమవారం ఫిర్యాదు అందజేశారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ, దళిత కులస్తులకు సంబంధించిన స్మశాన వాటిక ఎంత దారుణంగా ఉందో ఇట్టే తేట తెల్లముగా కనబడుతుందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి దళితులకు సంబంధించిన స్మశాన వాటిక కు సౌకర్యాలు కల్పించాలని, ఇక్కడ ఉన్న దళితులందరూ ఆవేదన చెందుతున్నారన్నారు. స్మశాన వాటిక గూర్చి నర్సీపట్నం మున్సిపాలిటీ కమిషనర్ కు ఎన్ని అర్జీలు పెట్టినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా స్మశాన వాటికకు అపరిశుద్ధ్యం నుండి మోక్షం కలిగించాలని అన్నారు.

# 14 న జాతీయ లోక్ అదాలత్

**విజయనగరం, (మనసులోమాట జిల్లా ప్రతినిధి) మార్చి 09 :** స్థానిక జిల్లా కోర్టు ప్రాంగణంలో మార్చి 14 న జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందని, సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఎ.కృష్ణప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో వాహన ప్రమాదాలు, బ్యాంకులకు సంబంధించిన కేసులు, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, ఎన్ఐ ఏక్ట్, ఎక్సైజ్ కేసులు, కుటుంబ వివాదాలు, కార్మిక సంబంధిత కేసులు, సివిల్ కేసులతోబాటు ఇతర కేసులను సైతం పరిష్కరించుకోవచ్చని సూచించారు. ఫూల్‌బాగ్ కాలనీ హనుమాన్ నగర్‌లోని ఎంఆర్‌వీఆర్‌జీఆర్‌పిజి బాయ్స్ హాస్టర్ ప్రాంగణంలోని నూతన కోర్టు భవనంలో ఆరోజు ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# హ్యాపీ కిడ్స్ ప్లే స్కూల్లో క్రికెట్ టి20 విజయోత్సవాలు

## - చిన్నారుల కేరింతలు

**మునగపాక, మార్చి 9, మనసులో మాట..** స్థానిక హ్యాపి కిడ్స్ ప్లే స్కూల్లో క్రికెట్ టి20 విజయోత్సవాలు ఘనంగా నిర్వహించారు. వరుసుగా మూడుసార్లు టి20 క్రికెట్ లో ప్రపంచ కప్ సాధించడం మన క్రికెట్ ఆటగాళ్ల ఘనతని, క్రికెట్ టి20 చరిత్రలో వరుసగా మూడు ప్రపంచ కప్ లు సాధించిన దేశంగా భారత్ చరిత్ర సృష్టించిందని కరస్పాండెంట్ శేశెట్టి గిరీష్ కుమార్ తెలియజేశారు. చిట్టి పొట్టి చిన్నారులు త్రివర్ణ పతాకాలు చేత పట్టి ఇంతటి ఘనత సాధించిన మన క్రికెటర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సునీత సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు విశ్రాంత ఏఈ మల్ల చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# బొడ్డేడ ప్రసాద్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపినమండల దళిత నేతలు



**మునగపాక, మార్చి 9, మనసులో మాట..** వైఎస్సార్సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన బొడ్డేడ ప్రసాద్ ని మునగపాక మండలం దళిత నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా పార్టీ అధ్యక్ష పదవికి నియమితులైన సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ,బొడ్డేడ ప్రసాద్ నాయకత్వంలో జిల్లాలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి మునగపాక మండలం దళిత నాయకులు,కార్యకర్తలు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు.దీనికి స్పందించిన బొడ్డేడ ప్రసాద్,తమను కలిసి అభినందించిన మునగపాక మండలం దళిత నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మునగపాక మండలానికి చెందిన దళిత నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నేతలు కోనపల్లి రామ్మోహన్రావు, రాజాన బుజ్జిబాబు, కరణం గణేష్, పిల్లి అప్పారావు, దిమ్మల శివ గణేష్, లంబ అప్పారావు పలువురు పాల్గొన్నారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

## – ఎంపీడీవో లోవరాజు

**అరకులోయ, మార్చి 9 (మనసులో మాట) :** నేడు( మంగళవారం) అరకులోయ మండల సర్వసభ్య సమావేశం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రంజపల్లి ఉషారాణి అధ్యక్షతన సాధారణ సమావేశం జరుగుతుందని అరకులోయ మండల ప్రజాపరిషత్ అధికారి లోవరాజు తెలిపారు. ఆయన సోమవారం విలేకరులకు ఓ ప్రకటన విడుదల చేస్తూ నేడు జరిగే మండల సర్వ సభ సమావేశం ఉదయం 11 గంటల నుండి మండల పరిషత్ సమావేశ మందిరంలో జరుగుతోందని కావున మండలానికి చెందిన ఆయా శాఖ అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి రావాలని ఎంపీడీవో కోరారు.

# పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని ఆందోళన




**డంబ్రిగుడ, మార్చి 9 (మనసులో మాట) :** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ కితలంగి పంచాయతీ బిల్లాపుటులో సి పి ఎం ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సి పి ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎస్ బి పోతురాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిత్యవసర ధరలు విపరీతంగా పెంచుతుందనీ, సామాన్య ప్రజలు నిత్యవసర వస్తువులు కొనుక్కోలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచినటువంటి గ్యాస్, నిత్యవసర ధరలను వెంటనే తగ్గించాలని పెట్టుబడిదారులకు లక్షల కోట్ల రాయితీలు ఇస్తున్న ప్రభుత్వం పేదలపై భారం మోపడం సరికాదని, ప్రభుత్వం పెంచిన ధరలను వెంటనే తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు టీ సూర్యనారాయణ,జి మహేశ్వరరావు, జి నర్సింగ్ రావు, మోహన్ రాజు జీ నీలన్న తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ రామ దర్బార్ ఆలయ తృతీయ వార్షికోత్సవం

## - పాల్గొన్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)



**విజయనగరం జిల్లా, గుర్ల మండలం,09మార్చి ( మనసులో మాట )** గుర్ల మండలం, గుజ్జింగవలస గ్రామంలో ఉన్న శ్రీ సంపత్ గణపతి – శ్రీ సుబ్రహ్మణ్య సహిత శ్రీ రామ దర్బార్ ఆలయ తృతీయ వార్షికోత్సవ మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చిన్న శ్రీను ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజలందరికీ శుభం చేకూరుతుందని, భక్తి భావం వల్ల సమాజంలో శాంతి నెలకొంటుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, ఆలయ ధర్మకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు..

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## బాబురావును పరామర్శించిన మాజీ డిప్యూటీ సీఎం బూడి

దేవరాపల్లి, మార్చి 9, (మనసులో మాట) : రోడ్డు ప్రమాదంలో గాయపడిన వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు, బోయిలకింతాడ సర్పంచ్ బూరె బాబురావును మాజీ డిప్యూటీ సిఎం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల వైఎస్సార్సీపీ రీజనల్ కోఆర్డినేటర్ బూడి ముత్యాలనాయుడు సోమవారం పరామర్శించారు. ఈ నెల 7న సబ్బవరం మండలం గుల్లెపల్లి సమీపంలో బాబురావు ద్విచక్ర వాహనానికి కుక్క అడ్డు రావడంతో వాహనం అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాబురావు ఆసుపత్రిలో చికిత్స అనంతరం సోమవారం స్వగ్రామం బోయిలకింతాడకు చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు వెంటనే బోయిలకింతాడలోని బాబురావు ఇంటికి చేరుకొని పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.. బాబురావును పరామర్శించిన వారిలో జెడ్పిటీసీ కర్రి సత్యం, వైఎస్సార్సీపీ మండల యువజన అధ్యక్షుడు కర్రి సూరినాయుడు, వైఎస్సార్సీపీ యువజన విభాగం అనకాపల్లి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ బొబ్బిలి రాము తదితర నాయుకులు, గ్రామస్తులు ఉన్నారు.

### 2.44 కోట్లు తో అనకాపల్లి రావుగోపాలరావు కళామందిర అభివృద్ధి పనులు పనులు నత్తనడక గా సాగడం పై

## టిడిపి రాష్ట్ర కార్యానిర్వహక కార్యదర్శి దాడి రత్నాకర్

# మండిపాటు



**అనకాపల్లి, మార్చి 9 (మనసు లో మాట ):** అనకాపల్లి రావుగోపాలరావు కళామందిర అభివృద్ధి పనులకు 2.44 కోట్ల రూపాయలు మంజురయ్యాయి. సోమవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యానిర్వహక కార్యదర్శి దాడి రత్నాకర్ ఈ పనులను పరిశీలించి అసంతృప్తి వ్యక్త పరిచారు. వీఎంఆర్డీఏ అధికారుల నిర్లక్ష్య ధోరణిని ఎండగట్టారు. ఈ సందర్భంగా దాడి రత్నాకర్ మాట్లాడుతూ మాజీ మంత్రి దాడి వీరభద్రరావు హయాంలో అనకాపల్లి పాత బస్టాండ్ ను అనకాపల్లి పుర ప్రజలు వినియోగించుకునే విధంగా రావుగోపాలరావు పేరు మీద కళా కేంద్రంను నిర్మించడం జరిగిందన్నారు. సుమారు 1500 మందికి సరిపడే విధంగా అత్యాధునిక వేదికను ఏర్పాటు చేశారన్నారు. ఈ వేదిక పై పెద్ద ఎత్తున నాటకాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించడం జరుగుతుందన్నారు. అలాగే వివాహాది శుభకార్యాలు నిర్వహించుకునే విధంగా 2000 సంవత్సరంలో నిర్మించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఐదు సంవత్సరాల పాటు నిర్లక్ష్యం వహించి పూర్తిగా నిర్వీర్యం చేసి వాడుకోవడానికి వీలు లేకుండా చేయడం వల్ల నిరుపయోగంగా మారిందన్నారు. దీంతో కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తో దాడి వీరభద్ర రావు వేదిక పరిస్థితి వివరించి, వి ఎం ఆర్ డి ఏ అధికారులతో మాట్లాడి కళా కేంద్రం అభివృద్ధి పనులకు వీఎమ్ఆర్డీఏ కమిషనర్, విఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ ద్వారా సుమారు 74 లక్షల అంచనా వ్యయంతో గ్యాలరీ అభివృద్ధి పనులు, ఆధునీకరణ పనులకు మరొక 74 లక్షల రూపాయలతో మంజురు చేయించడం జరిగిందన్నారు. అంతేకాకుండా స్టేజ్ వెనుక భాగంలో వివాహాది శుభకార్యాలు జరిగినప్పుడు వధూవరులు ఉండడానికి ఒక ఆధునిక వసతులతో విడిది రూములతో కూడిన భవంతిని నిర్మించడానికి, ముందు భాగం లో వాణిజ్యపరంగా ఉపయోగించుకునే విధంగా నూతన షాపులను నిర్మించి నిరంతర ఆదాయం ఉండే విధంగా మరో 67 లక్షల రూపాయల నిధులను ఏర్పాటు చేసి, గ్యాలరీ కింద ఇండోర్ డైనింగ్ హాల్ మరియు మినీ ఫంక్షన్ హాల్ లో పూర్తి ఏసి సౌకర్యంతో 150 మందికి సరిపడే విధంగా 29 లక్షల రూపాయలతో నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. ఈ మొత్తం నిర్మాణం వ్యయం రెండు కోట్ల 44 లక్షల రూపాయలు తో విఎంఆర్డీఏ నిధులతో కళా కేంద్రంకు పూర్వ వైభవం తీసుకొచ్చే విధంగా నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. కానీ సుమారు పది నెలల క్రితమే నిధులు మంజూరైనప్పటికీ పనులు వేగంగా జరగడం లేదని అవేదన వ్యక్తం చేశారు. గత నెలలో కొత్త విఎంఆర్డీఏ కమిషనర్ ను స్వయంగా కలిసి పనులు వేగవంతం చేయాలని కోరడం జరిగిందన్నారు. దీనికి కారణం పూర్తిగా అధికారులు నిర్లక్ష్యమేనని, పనులు జరుగుతున్న సమయంలో వర్క్ ఇన్స్పెక్టర్, సూపర్వైజర్ లు ఏర్పాటు చేయలేదని క్వాలిటీ విషయంలో బాధ్యతారాహిత్యం కనబడుతున్నదని రత్నాకర్ ధ్వజమెత్తారు. కనీసం ఏ.ఈ, డి.ఇ లు పనులను పర్యవేక్షించడం లేదని మండిపడ్డారు . ఈ నిర్లక్ష్యం చూపుతున్న ఆధికారులపై స్వయంగా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. కళా కేంద్రం పునః ప్రారంభం ఉగాదికి పెడదామని సంకల్పించినప్పటికీ పనులు నత్తనడకన సాగుతూ ఉండడం చేత అది సాధ్యం అయ్యేవిధంగా కనిపించడం లేదన్నారు. ఏదేమైనా అధికారులు ఇప్పటికైనా పనులను వేగవంతం చేసి ఏప్రిల్ 1 వ తేదీ కి పనులు అన్ని పూర్తి చేసి పూర్తి ఉపయోగంలోనికి తీసుకొని రాకపోతే స్వయంగా పనుల పర్యవేక్షణ బాధ్యతను తీసుకుంటామని హెచ్చరించారు. డి.ఈ, ఏ.ఈ లపై చర్యలు తీసుకోవాల్సిందిగా కమిషనర్ ని, చైర్మన్ ని కోరారు. వెంటనే రాగోపాలరావు కళా కేంద్రం ని ఉపయోగంలోకి తేవాలని వివాహాది శుభకార్యాలు జరుపుకునే విధంగా చేయాలని రత్నాకర్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శిలపరశెట్టి బాబి, మద్దాల కృష్ణ, దొడ్డి రమణ, కర్రీ అప్పాజీ, కోరుబిల్లి ఆరుద్ర,కోటిపల్లి శ్రీను, పెంటకోట కోదండపాణి, రేభక ఇంద్ర కుమార్, కొణతాల పరదేశి నాయుడు, పలకా కాసులు, గాజుల రాంబాబు, దాడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### సబ్బవరం, పరవాడ మండలాలాల్లో తక్షణం 4 పనులకు

# ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం

### - మీడియా సమావేశంలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు వెల్లడి




**సబ్బవరం , మార్చి 9, మనసులో మాట:** తాను ఎన్నికైన పెందుర్తి నియోజకవర్గం లో అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్లు గా పని చేస్తున్నప్పటికీ, కొత్తగా పరవాడ, సబ్బవరం మండలాలకు 4 అభివృద్ధి పనులు కు సీఎం చంద్రబాబు నాయుడు ఆమోదం తీసుకున్నానని, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు స్పష్టం చేశారు. సోమవారం సబ్బవరం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇట్టీవల అసెంబ్లీలో నియోజకవర్గం సమస్యలను, దీర్ఘ కాలం పాటు ఉన్న పంచ గ్రామాల సమస్యపై ప్రస్తావించిన సంగతి గుర్తుచేశారు. దానికి ముందుగా 250 కోట్ల రూపాయల ఎన్టీపీసీ నిధులతో పోలవరం ప్రాజెక్టు నుంచి గోదావరి నీటిని పైప్ లైన్ ద్వారా పరవాడ, సబ్బవరం మండలాలకు తగునీరందించే పనులు, తాడి గ్రామాల ను 2 చోట్లకు తరలించేందుకు, సబ్బవరం మండలంలో బాట జంగాలపాలెం లో 10 ఎకరాల విస్తీర్ణంలో మినీ స్టేడియం నిర్మాణం పూర్తి కోసం పనులు 10 రోజుల్లో ప్రారంభ మవుతాయని, భూ సేకరణ పనులు చేపట్టాలని అన్నారు.

ఇటీవల కొన్ని యూట్యూబ్ ఛానెల్స్ లో తన జనసేన పార్టీ నేతలు ఎమ్మెల్యే అండ దండలతో ప్రభుత్వ స్థలాలు అక్రమిస్తున్నారని వచ్చిన వార్తలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

తనపై ఆరోపణలు వచ్చినప్పుడు తప్పకుండా తన వివరణ తీసుకోవాలని, అలా కాకుండా ఒకే వర్షన్ గా రాసే వార్తలు తమ రాజకీయ భవిష్యతు మీద ప్రభావం చూపుతుందన్నారు.

ఈ సమావేశంలో బిజెపి నేత చొక్కాకుల వెంకటరావు, జనసేన పార్టీ నేతలు బలిరెడ్డి అప్పారావు, ఇందలి వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షుడు కర్రి కనకరాజు, బంతికోళ్ల పద్మ, శేఖర్, రోమాల చంద్ర శేఖర్, పల్ల రమణ,ఆడారీ వెంకీ, వాకాడ రవితేజ,రాము తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీల్లో దూసుకుపోతున్న అనకాపల్లి జిల్లా రగ్బీ జట్టు



**అచ్యుతాపురం మార్చి 9 మనసులో మాట.** యు- 12 రాష్ట్రస్థాయి పోటీలు గన్నవరంలో ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ సహకారంతో కృష్ణాజిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో 8, 9 తేదీల్లో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో అనకాపల్లి జిల్లా ఇరు జట్లు క్వార్టర్ ఫైనల్ కీ ఎంపిక అయ్యాయని జిల్లా సెక్రెటరీ కూండ్రపు నాగ వెంకటరావు తెలియజేశారు లీగ్ స్టేజ్లో బాలుల జట్టు వెస్ట్ గోదావరి 0-5, రెండో మ్యాచ్ కడప పై 0-10 ట్రేస్ పెట్టి క్వార్టర్ ఫైనల్ కి చేరుకున్న బాలుల జట్టు అదేవిధంగా బాలికలు జట్టు చిత్తూరు 0-5 రెండవ మ్యాచ్ కృష్ణ తో 0-0 టై గా మార్చుకుని పూల్ రన్నర్స్ క్వార్టర్ ఫైనల్ కు ఎంపిక కావడం పట్ల జిల్లా అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కూండ్రపు వెంకు నాయుడు కోచ్ లాగా వ్యవహరించిన బొడ్డి కుసుమ, ధర్మిరెడ్డి వసంత మేనేజర్ రాజన్న బాల , గొర్లి హారిక ను అభినందించారు

జిల్లాకి గొప్ప పేరు ప్రత్యేకతలు తీసుకొస్తున్న రగ్బీ క్రీడాకారులను జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జగదీష్, రెడ్డి చిరంజీవి , డాక్టర్ వెంకట్, డాక్టర్ సుధీర్ లు జిల్లాకి మరి ఎన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించి శుభాకాంక్షలు తెలిపారు.

### పైడివాడ అగ్రహారం గ్రామంలో అనకాపల్లి కొత్తవలస వరకు

# కొత్తగా బైపాస్ డబుల్ ఆపివేయాలి

### పైడవాడ అగ్రహారం గ్రామస్థులు జిల్లా కలెక్టర్ వినత పత్రం






**సబ్బవరం, మార్చి 9, మనసులో మాట:** అనకాపల్లి జిల్లా, సబ్బవరం మండలం, పైడివాడ అగ్రహారం గ్రామంలో అనకాపల్లి నుంచి కొత్తవలస వరకు కొత్తగా బైపాస్ డబుల్ లైన్ నిర్మించేలా ప్రతిపాదిస్తున్నట్లు తెలుసుకున్న గ్రామపెద్దలు ఆ ప్రతిపాదనను విరమించుకోవాలని కోరుతూ నేడు వి ఎం ఆర్ డి ఎ మరియు రైల్వే డిపార్ట్మెంట్, జిల్లా కలెక్టర్ కు స్పందనలో అర్జీ చేసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ అక్కిరెడ్డి రామలక్ష్మి దుర్గినాయుడు మీడియాతో మాట్లాడారు. గతంలో నివేదించిన మాస్టర్ ప్లాన్ ప్రకారంగానే రైల్వే లైన్ నిర్మాణం జరగాలని కోరారు. నూతన ప్రతిపాదన అమలైతే అలైన్మెంట్ రైల్వే లైన్ పైడివాడ అగ్రహారం, పీతపాలెం, గండ్రెడ్డివానిపాలెం గ్రామాలను ఆనుకుని వెళ్లడం జరుగుతుందని, దానివలన ఆయా గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గ్రామాల్లో ఎక్కువ శాతం ఉన్న పాడిరైతులు కూడా తమ జీవనోపాధిని కోల్పోతారన్నారు. రైల్వే మార్గం నివాస ప్రాంతాలు, స్మశాన వాటికలు, చెరువులు, వాగుల మధ్యలో నుంచి వెళ్లేలా తాయారు చేసిన ప్రతిపాదనను విరమించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సీరం అప్పలరాజు, మాజీ గండ్రెడ్డి వెంకటరమణ, పెద అప్పారావు, కోన సత్యనారాయణ, నాగరాజు గొంతిన పైడిరాజు అక్కిరెడ్డి అచ్చిబాబు బొబ్బరి అమ్మ తల్లి, సత్యారావు, మడక సూరిబాబు శ్రీనివాసరావు సరిపల్లి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ఎలమంచిలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త కరణం ధర్మశ్రీని మర్యాదపూర్వకంగా కలిసిన పూడిమడక గ్రామస్తులు



**అచ్యుతాపురం మార్చి 9 మనసులో మాట.** మాజీ శాసనసభ్యులు ఎలమంచిలి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ వారి నివాసంలో.....

అచ్చుతాపురం వైఎస్ఆర్సిపి మండలం నాయకులు -పూడిమడక ఎక్స్ ఎంపీటీసీ మేరుగు చిన్నరాజులు గారు, కో- ఆప్షన్ ఎంపీటీసీ చేపల శ్రీరాములు , ఎరిపల్లి భాను, ఎరిపల్లి శ్రీను, జగదీష్, పూడిమడక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు మేరుగు రాజేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. రానున్న రోజుల్లో మండలంలో స్థానిక సంస్థ ఎన్నికలలో వైఎస్ఆర్సిపి పార్టీ విజయానికి కష్టపడి పనిచేసి ధర్మశ్రీ కి కానుకగా ఇవ్వాలని మా పూడిమడక గ్రామస్తుల కోరిక.

# నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన



**అరకులోయ, మార్చి 9 (మనసులో మాట):** అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గం పరిధి

అనంతగిరి మండలంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు పుష్పగిరి కంటి ఆసుపత్రి, విజయనగరం వారిచే సోమవారంనయుక్తంగా నిర్వహించిన నేత్ర వైద్య శిబిరంనకు విశేష స్పందన లభించింది. అనంతగిరి మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అనంతగిరి, లుంగపర్తి మరియు కాశీ పట్నం వెల్నెస్ సెంటర్ లో జరిగిన శిబిరంలో 119 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 24 రోగులకు ఉచిత కంటి అద్దాలు సిఫారసు చేయడం జరిగిందని అల్లూరిజిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ విశ్వేశ్వర నాయ్ుడ్ుతెలిపారు . ఈ శిబిరంలో55పేషెంట్లుఅంతరకుసుమలతో(కేటరాక్ట్) మరియు బాధపడుతున్న వారిని గుర్తించి పుష్పగిరికంటిఆసుపత్రి కి శస్త్రచికిత్సలకుతరలించడం జరిగిందన్నారు. ప్రభుత్వం తరుపున వీరికి ఉచిత రవాణా మరియు భోజన సదుపాయాలు కల్పించడఎ జరుగుతుందని అల్లూరిజిల్లా అంధత్వ నివారణ సంస్థ,అధికారి ప్రోగ్రామ్ మేనేజర్డా.టి.విశ్వేశ్వర నాయుడు తెలియచేశారు.ఈ నెల 8 నుండి 14 వరకు గ్లకోమా వారోత్సవాలు సందర్భంగా 40 సంవత్సరం వయస్సుదాటిన ప్రతి ఒక్కరూ జిల్లాలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, పాడేరు ఏరియా ఆసుపత్రి అరకులోయ , ఏరియా ఆసుపత్రిచింతపల్లి,ఏరియాఆసుపత్రిరంపచోడవర ంమరియు కమ్యూనిటీ ఆసుపత్రి చింతూరు లో కంటి వైద్యుల నిపుణులు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ సదవ అవకాశంనుప్రజలువినియోగించుకోవాలని ఆయనకోరారు.



### వరహాపురం హైస్కూల్లో

# మహిళ దినోత్సవ వేడుకలు

### - మహిళ ఉపాధ్యాయులకు సిబ్బందికి సత్కారం

చీడికాడ, మార్చి 9, (మనసులో మాట) మండలంలో వరహాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలు ప్రధానోపాధ్యాయులు దొడ్డి వరహా మూర్తి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల లో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను మధ్యాహ్నం భోజనం మహిళలను సత్కరించి, పండ్లు అందజేశారు ఈ కార్యక్రమంలో డ్రిల్లు మాస్టర్ సింహాచలం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళలలే అసలైన సమాజ నిర్మాతలు



**ఎస్.రాయవరం, మార్చి 9,(మనసులో మాట):** అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకల్లో భాగంగా ఎస్. రాయవరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ పీ.మీనా కుమారి ఆధ్వర్యంలోమహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ మహిళా సిబ్బంది,పంచాయతీమహిళా కార్యదర్శిలుతో పాటు ఎంపిడి ఓ మానాకుమారిని ఈ సందర్భంగా ఘనంగాసన్మానించారు . కార్యక్రమంలో ఎంపిడిఓ మినాకుమారి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందు ఉన్నారని, మహిళలు పోటీతత్వంతో పనిచేయాలని సూచించారు. డిప్యూటీ ఎంపిడిఓ సత్యనారాయణ మాట్లాడుతూ మహిళలు అసలైన సమాజ నిర్మాతలు అని వారి సేవలు ప్రశంస దాయకమన్నారు . అనాది కాలం నుండిస్ఫూర్తి దాయకంగా నిలుస్తున్నారని. మహిళలను గౌరవించడం మనందరి బాధ్యత అని ఏవో రమేష్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలోజిఎస్ డబ్ల్యు ఎసై డిప్యూటీ ఎంపిడిఓ సతీష్ కుమార్, పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

## 11న వాకపల్లిలో శ్రీ అభయాంజనేయ స్వామి తీర్థ మహోత్సవం



దేవరాపల్లి, మార్చి 9, (మనసులో మాట) : మండలంలోని వాకపల్లి గ్రామంలో ఈనెల 11న శ్రీ అభయాంజనేయ స్వామి 14వ తీర్థ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు మాజీ ఎంపీటీసీ, ఆలయ ధర్మకర్త పెనగంటి సింహాచలం నాయుడు తెలిపారు. ఆరోజు ఉదయం నుంచి స్వామివారికి దుప,దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తితో పాటు మండలంలోని కూటమి నాయకులు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాస్థాయి గుర్రం పరుగు ప్రదర్శన జరుగుతుందన్నారు. అదే రోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి భారీ అన్న సమారాధన కార్యక్రమం జరుగుతుందని పెనగంటి సింహాచలం నాయుడు తెలిపారు.

## దేమునిగుమ్మం శ్రీ వెంకటేశ్వర స్వామి ని దర్శించుకున్న ఆర్ జె సి వేండ్రా త్రినాథ్



**అనకాపల్లి, మార్చి 9 (మనసు లో మాట):** అనకాపల్లి పట్టణం దేమునిగుమ్మం శ్రీ వెంకటేశ్వరస్వామి ని అన్నవరం దేవస్థానం ఈవో, దేవాదాయ ధర్మదాయ రీజనల్ జాయింట్ కమిషనర్ వేంద్ర త్రినాథ్ దర్శించుకున్నారు. ఆలయ మర్యాద లతో దేవస్థాన కమిటీ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, అర్చకులు ఆర్ జెసి త్రినాథ్ కు స్వాగతం పలికి, బేడా మండపం ప్రదక్షిణ గావించి, ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పులకండం విజయబాబు, పులకండం రాజేష్, జనసేన నాయకుడు, దేవాలయం మాజీ చైర్మన్ శ్రీరామదాసు గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

కోస్తాంధ్ర

| | | |
|---|---|---|
| తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా |
| గుంటూరు | ప్రకాశం | నెల్లూరు |

మంగళవారం 10 మార్చి 2026




# చేతకాని ప్రభుత్వం ఉన్నా లేకున్నా ఒకటే..

- జగన్, చంద్రబాబూ దొందుకు దొందే..
- అన్నిట్లోనూ కల్తీయే..చివరకు పాలనలోనూ కల్తీయే..
- ఫుడ్ సేఫ్టీ శాఖ ఉందా..చచ్చిందా?!
- కల్తీ పాల ఘటనకు పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే
- ప్రజల ఆరోగ్య విషయంలో ఇంత నిర్లక్ష్యమా?
- కల్తీ పాల ఘటనలో మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు పరిహారం ఇవ్వాలి
- ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిళా రెడ్డి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 9:** ప్రజల ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే ప్రభుత్వం ఉంటే ఎంత..లేకుంటే ఎంత అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళా రెడ్డి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్తీ పాల ఘటనలో అనురియాతో బాధపడుతూ స్థానిక బొల్లినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను సోమవారం ఆమె పరామర్శించారు. చికిత్స పొందుతున్న వారి కుటుంబ సభ్యులతో, వైద్యులతో మాట్లాడారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో ఆమె మాట్లాడుతూ.. కల్తీ పాల ఘటనలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించటానికి తానొచ్చినట్టు చెప్పారు. కల్తీ పాల ఘటనలో 11 మంది మృతిచెందారని, మరో తొమ్మిది మంది ప్రాణాలతో పోరాడుతున్నారని చెప్పారు. వీరిలో అయిదుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, చాలా భయంకరమైన పరిస్థితి ఇదన్నారు. ఎవరికీ ఎటువంటి అనారోగ్యం లేకున్నా.. కేవలం పాలు తాగటం వల్లే కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నారని, దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. ప్రజల ఆహారంలో ఎటువంటి కల్తీ లేకుండా చూడాల్సిన ప్రభుత్వ నిఘా వ్యవస్థ ఫుడ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ నిర్లక్ష్యం, ప్రభుత్వ అసమర్థత కారణంగానే 11 మంది మృతిచెందారని..ఇవి పూర్తిగా ప్రభుత్వ హత్యలేనని షర్మిళా రెడ్డి ఆరోపించారు. గత 11 సంవత్సరాలుగా ఎటువంటి ప్రభుత్వ అనుమతీ లేకుండా పాల కేంద్రాన్ని నడుపుతున్నాడంటే..గత జగన్, ప్రస్తుత చంద్రబాబు అసమర్థ చేతకాని పాలనల వల్లనే అని ధ్వజమెత్తారు. ప్రజల ఆరోగ్య విషయంలో ప్రభుత్వాలు ఏమి చేస్తున్నాయి..గాడిదలు కాస్తున్నారా అని మండిపడ్డారు.

**కల్తీ కల్తీ..చివరకు పాలనలోనూ కల్తీయే..**

పాలు కల్తీ, నెయ్యి కల్తీ, మద్యం కల్తీ, వాగ్దానాలు కల్తీ..చివరికి పాలన కల్తీ అంటూ ప్రభుత్వంపై షర్మిళా రెడ్డి తీవ్ర స్థాయిలో ఆరోపించారు. ఏదైనా సంఘటన జరిగితే మూడు నాలుగు రోజులు హడావిడి డ్రామా ఆడి, ఆ తరువాత వదిలేస్తారని, మళ్ళా ఎవరూ పట్టించుకోరని..ఇదే పాలకుల తీరు అని వ్యంగ్యంగా అన్నారు. టెస్టింగ్స్ అయిపోయాయి, పాల గురించి పట్టించుకోరు..ప్రజల ఆరోగ్యం గురించి పట్టించుకోరని మండిపడ్డారు.

**రాష్ట్రంలో ఫుడ్ సేఫ్టీ శాఖ ఉందా..చచ్చిందా?!..**

ప్రజల ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాల్సిన ఫుడ్ సేఫ్టీ శాఖ రాష్ట్రంలో సమర్ధవంతంగా పనిచేయడం లేదని, అసలు ఆ వ్యవస్థ ఉందా చచ్చిందా అని సీరియస్ గా షర్మిళా రెడ్డి ప్రశ్నించారు. ఎక్కడ చూసినా కల్తీ కల్తీ..అన్నిట్లోనూ కల్తీ జరిగి ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నా సంబంధిత శాఖ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం ఏమి చేస్తోందని ప్రశ్నించారు. ఇన్ని మరణాలు సంభవించినా మంత్రి ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ఇదే కదా అసమర్థత, తప్పించుకోవడం అంటే అని మండిపడ్డారు. ఈ ఘటనకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ఫుడ్ సేఫ్టీ బాధ్యత వహించాలని, ప్రభుత్వం బాధ్యత వహించాలని, చంద్రబాబు బాధ్యత వహించాలని డిమాండు చేశారు. నిజంగా ప్రభుత్వం పనిచేస్తే నిఘా సంస్థలు పనిచేస్తాయని..అప్పుడు ఇటువంటి పరిస్థితి వచ్చి ఉండేది కాదన్నారు. ఈ జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారి ఒకరే ఉన్నారట..ఆమె కూడా ఇక్కడ ఉండరని తెలిసిందని..మరెందుకు ఈ శాఖ అని షర్మిళ ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఫుడ్ సేఫ్టీ నిఘా వ్యవస్థలో అధికారులు, సిబ్బంది లేరని, అటువంటప్పుడు ప్రభుత్వం ఖాళీలను భర్తీ చేయాల్సిన అవసరం ఉంది కదా అన్నారు.

**జగన్, చంద్రబాబూ దొందే..**

ఇంత దారుణమైన పరిస్థితి నెలకొన్నప్పుడు కూడా జగన్ స్పందించరని, ఆయనకు బలప్రదర్శన, క్యాడర్, ఆయన వర్గీయులకు ఏమైనా ఇబ్బందులు కలిగితే చూపించే శ్రద్ధ ప్రజల విషయంలో ఎందుకు స్పందించరని ప్రశ్నించారు. అలాగే చంద్రబాబు కూడా ప్రజల ఆరోగ్య విషయంపై శ్రద్ధ చూపడం లేదన్నారు. పనికిరాని ఇతర విషయాలపై చూపే శ్రద్ధ ప్రజల ఆరోగ్యంపై చూపిస్తే బాగుంటుందని చురకలు వేశారు. జగన్, చంద్రబాబు దొందుకు దొందే అన్నారు.

**వ ు ృ త ు ల**

**కుటుంబాలకు రూ.25 లక్షలు పరిహారం ఇవ్వాలి..**

కల్తీ పాల ఘటనకు పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే కాబట్టి.. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు చొప్పున పరిహారం అందజేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండు చేస్తోందని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళా రెడ్డి డిమాండు చేశారు. ఫుడ్ సేఫ్టీ శాఖను పటిష్ఠం చేసి కల్తీని సమర్ధవంతంగా నివారించాల్సిన అవసరం, బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జేడీ శీలం, సీడబ్ల్యూసీ సభ్యుడు గిడుగు రుద్రరాజు, పీసీసీ ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అమర్ జహా బేగం, డీసీసీ అధ్యక్షుడు బోడా వెంకట్, జిల్లా పార్లమెంటు కోఆర్డినేటర్ డాక్టర్ టీకే విశ్వేశ్వర రెడ్డి, రాజమహేంద్రవరం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బాలిపల్లి మురళీధర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మోతా శారద, కాటం రవి, సింధియా రాణి తదితరులు పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ ద్వారా 205 అర్జీలు స్వీకరణ

### - జాయింట్ కలెక్టర్ వై మేఘూ స్వరూప్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 9:** స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాల ద్వారా ప్రజల నుండి మొత్తం 205 అర్జీలు స్వీకరించినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘూ స్వరూప్ తెలిపారు. విభాగాల వారీగా అందిన అర్జీల్లో.. రెవెన్యూ (రెవెన్యూ క్లినిక్) కు 87, పంచాయతీ రాజ్– గ్రామీణాభివృద్ధి శాఖకు 57, హోం శాఖకు 11, ఎనర్జీ శాఖకు 8, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్– అర్బన్ డెవలప్‌మెంట్ శాఖకు 5, కన్స్యూమర్ అఫైర్స్, ఫుడ్ అండ్ సివిల్ సప్లైస్, ఇండస్ట్రీస్ అండ్ కామర్స్, ట్రాన్స్‌పోర్ట్, రోడ్స్ అండ్ బిల్డింగ్స్, మహిళా, శిశు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమం, పశుసంవర్ధక, పాలు, మత్స్య శాఖ, పాఠశాల విద్య శాఖలకు చెంది 3 అర్జీలు చొప్పున అందాయన్నారు. జల వనరుల, ఆర్థిక శాఖ, వ్యవసాయం, వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, మైనార్టీస్ వెల్ఫేర్ శాఖలకు చెందిన అర్జీలు స్వీకరించడం జరిగిందన్నారు. ప్రజలు తమ సమస్యలను 1100 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, అలాగే మీకోసం వెబ్ పోర్టల్ ద్వారా కూడా నమోదు చేయవచ్చని జాయింట్ కలెక్టర్ తెలిపారు. అందిన అర్జీలను సంబంధిత శాఖలు సత్వరంగా పరిశీలించి పరిష్కరించేందుకు వ్యక్తిగత బాధ్యతతో పనిచేయాలని అధికారులకు జాయింట్ కలెక్టర్ వై మేఘూ స్వరూప్ సూచించారు. అలాగే పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని రెవెన్యూ డివిజన్ అధికారులు మండలాల వారీగా పర్యవేక్షించి సమర్థంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రెవెన్యూ క్లినిక్ ద్వారా ఆర్డీవోలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామమూర్తి పీజీఆర్ఎస్ ఫిర్యాదులను జిల్లా స్థాయి అధికారులతో కలిసి స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మహిళల సమస్యల ఫిర్యాదుల కొరకు..

- రాష్ట్ర వ్యాప్తంగా జన్ సున్వాయి స్పెషల్ డ్రైవ్
- మహిళా సమస్యల పరిష్కారమే ధ్యేయం
- ఈ నెల 12న ఆర్ అండ్ బీ అతిథి గృహం నూతన సమావేశ మందిరంలో
- జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి టీ శ్రీదేవి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 9:** జాతీయ మహిళా కమిషన్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలలోని మహిళల సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కరించేందుకు మహిళా కమిషన్ చైర్పర్సన్ రాయపాటి శైలజ ఈ నెల 12న ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ న్యూ మీటింగ్ హాల్ లో "జన్ సున్వాయి" స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నారు. ఈ డ్రైవ్ లో జిల్లా యంత్రాంగం, లీగల్ సెల్, పోలీస్ సిబ్బంది పాల్గొంటారని జిల్లా మహిళాభివృద్ధి– శిశు సంక్షేమ, సాధికారిత అధికారి టీ శ్రీదేవి తెలిపారు. ఏదైనా గృహహింస, ఇతర అన్యాయాలకు గురయ్యే మహిళలు ఈ స్పెషల్ డ్రైవ్ లో ఫిర్యాదు చేయ వచ్చునని, వచ్చిన ఫిర్యాదులపై సత్వరమే చర్యలు తీసుకుని వేగవంతంగా ఫిర్యాదులను పరిష్కరించనున్నట్లు శ్రీదేవి తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వైసీపీ ప్రతి అంశాన్నీ రాజకీయం చేస్తోంది

- ▶▶ దౌర్భాగ్య రాజకీయాలు, చిల్లర రాజకీయాలు మానండి
- ▶▶ దురదృష్టకర సంఘటనలు జరగకూడదని కోరుకోవాలి
- ▶▶ కానీ వైసీపీ వాళ్ళు ఇందుకు విరుద్ధంగా భావన చేస్తున్నారు
- ▶▶ గత ప్రభుత్వం మాదిరిగా తప్పుచేసిన వాళ్ళను వెనకేసుకొచ్చేది లేదు
- ▶▶ తప్పుచేస్తే శిక్ష తప్పదని కూటమి ప్రభుత్వంలో నిరూపిస్తున్నాం
- ▶▶ మహిళల భద్రత కోసం కూటమి ప్రభుత్వం కృషి
- ▶▶ నిన్నటి ఘటనలో బాధితుడికి మెడికల్ బిల్లు భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరపున చెల్లిస్తాం
- ▶▶ బాధితులను పరామర్శించిన అనంతరం మీడియాతో ఎమ్మెల్యే వాసు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 9:** ఏ సంఘటన జరిగినా వైసీపీ వాళ్ళు దౌర్భాగ్య రాజకీయాలు చేస్తున్నారని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) విమర్శించారు. ఎక్కడైనా దురదృష్టకర సంఘటన జరిగితే అయ్యో అలా జరగకూడదని, ఎవరూ చనిపోకూడదని కోరుకోవడం సహజమని, అయితే ఇందుకు భిన్నంగా వైసీపీ వాళ్ళు ఆలోచన ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఇటీవల జరిగిన దాడితో గాయపడి యూనివర్సల్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విజయ కుమార్ ను, అతని కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పరామర్శించి హాస్పిటల్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. బొల్లినేని ఆసుపత్రిలో ఫార్మశీ ఇంటర్న్ షిప్ చేస్తున్న నాగాంజలి అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటనకు సంబంధించి ఆమె కుటుంబ సభ్యులను ఆర్థికంగా ఆదుకుంటామని హామీ ఇచ్చిన మేరకు పోస్టల్ కాలనీలోని జనసేన పార్టీ రాజమహేంద్రవరం ఇన్‌ఛార్జ్ అనుశ్రీ సత్యనారాయణ ఇంటి వద్ద ఆయనతో కలసి నాగాంజలి తండ్రికి రెండు లక్షల రూపాయలను భవానీ చారిటబుల్ ట్రస్టు తరపున అందజేశామని ఎమ్మెల్యే వాసు గుర్తు చేశారు. మరి సంఘటన జరిగినపుడు ఇక్కడ వైసీపీ నాయకులు గొడవ చేసి, జగన్మోహన్ రెడ్డి దగ్గరకు తీసుకెళ్లి సాయం చేస్తామని చెప్పి, ఎందుకు చేయలేదని ఆయన ప్రశ్నించారు. సాయం చేయడానికి చేయి రావడం లేదా అని ఎమ్మెల్యే వాసు నిలదీశారు. అధికారం ఉంటేనే సాయమా, అధికారం లేకపోతే మీకు అవసరం లేదా అని ప్రశ్నించారు. ఇక నిన్నటి రోజున విజయకుమార్ అనే వ్యక్తిపై అప్పారావు అనే వ్యక్తి దాడి చేసి గాయపరచడం దారుణమని ఎమ్మెల్యే వాసు అన్నారు. గతంలో ఇదే అప్పారావు అనే వ్యక్తి అనేక రకాల దాడులు చేస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వస్తే మహిళల భద్రతకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన మేరకు, అధికారంలోకి వచ్చాక అతడిపై రౌడీ షీట్ ఓపెన్ చేయించామన్నారు. ఇప్పుడు చేసిన దాడికి సంబంధించి అరెస్టు చేసి రిమాండ్ కి పంపించామని, ఇది కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగా తప్పుచేసినా వెనకేసుకుని రావడం, ప్రయివేటు సైన్యంలా తిప్పుకోవడం వంటివి కూటమి ప్రభుత్వంలో ఉండవని ఎమ్మెల్యే వాసు స్పష్టం చేశారు. ఎప్పుడూ లేని విధంగా ఇలాంటి అల్లరి మూకలపై రౌడీషీట్స్ ఓపెన్ చేసి, ఆదివారాలు పిలిచి కౌన్సెలింగ్ ఇస్తున్నారని, ప్రవర్తన మారకపోతే చర్యలు కూడా ఈ ప్రభుత్వం తీసుకుంటోందని ఎమ్మెల్యే వాసు స్పష్టం చేశారు. క్రికెట్ టీమ్ నెగ్గితే ర్యాలీలు చేయడానికి సమయం ఉంది గానీ దాడిలో గాయపడిన వారికి భరోసా ఇవ్వడానికి సమయం లేదా అని ఆయన ప్రశ్నించారు. దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తికి అయ్యే మెడికల్ బిల్లు మొత్తం భవాని చారిటబుల్ ట్రస్టు తరపున చెల్లిస్తామని ఆయన చెప్పారు. అలాగే ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి కూడా సాయం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. నగరంలో శాంతిభద్రతల పరిరక్షణకు కూటమి ప్రభుత్వంలో పోలీసులు అన్నివిధాలా కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే వాసు అన్నారు. చేతనైతే మంచి విషయాల్లో, సాయం అందించే విషయాల్లో కల్సి రావాలే తప్ప విమర్శించాలనే ధోరణిలో వెళ్తే, నవ్వుకుంటూనే వింటామని ఆయన అన్నారు.

**ఎమ్మెల్యే వాసుకి కృతజ్ఞతలు..**

ముందుగా వచ్చి సాయం అందించి భరోసా ఇచ్చినందుకు ఎమ్మెల్యే వాసుకి బాధితుడి భార్య సుంకర అన్నపూర్ణ కృతజ్ఞతలు తెలిపారు. తన భర్తపై దాడిచేసిన వ్యక్తిని జైలు నుంచి బయటకు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. మా ఇంట్లో అందరికీ ప్రాణభయం ఉందని, దాడి చేసిన వ్యక్తి వెనుక ఎవరున్నారో వాళ్లందరినీ బయటకు లాగాలన్నారు. ఉమ్మడి కరెంట్ లో ఉన్న చిన్న లైట్ కోసం వచ్చిన గొడవతో తమపై దాడికి దిగారని చంపేస్తామని బెదిరిస్తున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఆడవాళ్ళనే గౌరవం లేకుండా ప్రవర్తించాడని, అందరూ భయంతో ఉన్నామని ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే వాసు వెంట ఉన్నారు.

## రాజమండ్రి జీజీహెచ్ లో ఐటమ్ సాంగ్ కు నర్సుల డాన్స్

### ఇద్దర్ని సస్పెండ్ చేసిన వైద్య శాఖ ఉన్నతాధికారులు

-మరో 16 మంది నర్సింగ్ స్టాఫ్ కు షోకాజ్ నోటీసులు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 9:** రాజమహేంద్రవరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో విధి నిర్వాహణను పక్కన పెట్టి, రోగులను పట్టించుకోకుండా ఐటమ్ సాంగ్స్ తో డాన్స్ చేసిన ఇద్దరు నర్సులను వైద్య శాఖ ఉన్నతాధికారులు సోమవారం సస్పెండ్ చేశారు. ఆసుపత్రి కార్యాలయంలో నర్సులు ఐటం సాంగ్ కు డాన్స్ చేసిన వీడియోలు సామాజిక మాధ్యమాలలో వైరల్ అయ్యాయి. విధుల్లో ఉండగా డాన్స్ చేస్తూ తీసుకున్న వీడియోలు వైరల్ కావడంతో సంబంధిత శాఖాధికార్లు స్పందించారు. విచారణ అనంతరం ఇద్దరు నర్సులను సస్పెండ్, మరో 16 మంది నర్సింగ్ స్టాఫ్ కు షోకాజ్ నోటీసులను సోమవారం జారీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఇటువంటి చర్యలు క్రమశిక్షణా రాహిత్యమని అధికార్లు పేర్కొన్నారు.



## దివ్యాంగుల సేవలో 'తదేకం ఫౌండేషన్'

# అభినందనీయం

### - మంత్రి కందుల దుర్గేష్

- తదేకం ఫౌండేషన్ సహకారంతో నిడదవోలు క్యాంప్ కార్యాలయంలో దివ్యాంగులకు ట్రైసైకిల్స్, ఎలక్ట్రికల్ స్కూటర్ పంపిణీ
- రాబోయే రోజుల్లో ఫౌండేషన్ సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడి
- 2027 గోదావరి పుష్కరాల్లోనూ తదేకం ఫౌండేషన్ భాగస్వామ్యం ఉంటుందని ప్రకటన



**నిడదవోలు / రాజమహేంద్రవరం, మనసులో మాట, మార్చి 9:** సమాజంలోని అట్టడుగు వర్గాలకు, ముఖ్యంగా దివ్యాంగులకు అండగా నిలవడమే పరమావధిగా 'తదేకం ఫౌండేషన్' అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ కొనియాడారు. సోమవారం నిడదవోలులోని తన క్యాంప్ కార్యాలయంలో తదేకం ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన ట్రైసైకిల్స్ పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి గ్రీన్ రిబ్బన్ కట్ చేసి వాహనాలను ప్రారంభించారు. లబ్ధిదారులు కొప్పాక సీతారాంబాబు, మంత్రి ప్రగడదేవి, దాసరి శివలకు ట్రైసైకిల్స్, అలాగే పిడుగు గోవిందరాజుకు ఎలక్ట్రికల్ స్కూటర్‌ను అందజేశారు. ఈ పరికరాలను సద్వినియోగం చేసుకుని ఆనందంగా ఉండాలని లబ్ధిదారులను మంత్రి దుర్గేష్ ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ..ఒక ప్రైవేట్ సంస్థ అయినప్పటికీ సామాజిక బాధ్యతతో తదేకం ఫౌండేషన్ ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఈ ఫౌండేషన్ స్థానిక ఇన్చార్జ్ సుధా, వారి బృందం నిడదవోలు నియోజకవర్గంలోని దివ్యాంగులకు సహకరించేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నారని తెలిపారు. గత ప్రభుత్వాల కంటే మిన్నగా సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్‌ను రూ.3 వేల నుండి రూ.6 వేలకు పెంచిందని మంత్రి దుర్గేష్ గుర్తు చేశారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు నెలకు రూ.15 వేలు సాయం అందిస్తున్నట్లు తెలిపారు. తదేకం ఫౌండేషన్ సహకారంతో రాబోయే రోజుల్లో మరిన్ని పంపిణీ కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల్లోనూ తదేకం ఫౌండేషన్ సహకారాన్ని కోరామని, వచ్చే నెల నుండి దీనికి సంబంధించిన కార్యాచరణ సిద్ధం చేస్తామని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు కూడా ఇలాగే చేతులు కలిపితే పేదలకు మరింత మేలు జరుగుతుందని మంత్రి దుర్గేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను వినియోగించండి



**ఏలూరు, మార్చి ,9(మనసుల మాట)..** సేంద్రియ ఎరువుల వినియోగంతో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల వినియోగంతో మన ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక గోదావరి సమావేశపు హాలులో సోమవారం పిజిఆర్ ఎస్ కార్యక్రమ సమయంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలు, వంటనూనెలను రైతులు కలెక్టర్ కు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రసాయనిక ఎరువుల ద్వారా సాగు చేసిన ఆహార పదార్థాలు వినియోగం కారణంగా కేన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు గురికావచ్చని, ప్రకృతిసిద్ధమైన సేంద్రియ ఎరువుల వినియోగంతో పండించిన ఆహార ధాన్యాలు, కూరగాయలు, వంట నూనెల వంటి వాటి వినియోగం ద్వారా అనారోగ్యాలకు దూరంగా ఉండవచ్చని, ప్రజలు సేంద్రియ వినియోగంతో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఆహార ఉత్పత్తుల వినియోగించాలన్నారు. ముందుగా జిల్లాలోని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులని వినియోగించి, ప్రజలలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ఆరోగ్య ప్రయోజనాలపై విస్తృత అవగాహన కలిగించాలన్నారు.



## ఆర్పీసీపీ ఏపీ మీడియా కో- ఆర్డినేటర్ గా జమ్ముగంటి మోహన్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 9:** "ఓటును ఇవ్వండి సంపదను ఇస్తాం".. అనే జాతీయ నినాదంతో పోరాడుతున్న రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ (ఆర్పీసీ) వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ ఉద్యమ స్ఫూర్తికి ఆకర్షితుడైన గుంటూరు నివాసి, సీనియర్ పాత్రికేయుడు జమ్ముగంటి మోహన్ ను ఆ పార్టీ ఏపీ మీడియా కో-ఆర్డినేటర్ గా నియమితులయ్యారు. ఆర్పీసీ కో- ఆర్డినేటర్ పంగులూరి బుచ్చిబాబు సూచనల మేరకు ఆర్పీసీ అధినేత మేడా శ్రీనివాస్ నియమించినట్లు ఆర్పీసీ సీనియర్ నేత పెండ్యాల కామరాజు సోమవారం అధికారికంగా ప్రకటించారు. సుమారు 29 ఏళ్ల నుండి ప్రజా సమస్యలు, రాష్ట్ర ప్రయోజనాలు, పేదరికం లేని సమాజ నిర్మాణం, మానవ హక్కుల భద్రత, మెరుగైన పౌర సేవలు పట్ల అంకిత భావంతో అలుపెరగని పోరాట ఉద్యమం చేస్తున్న అధినేత మేడా శ్రీనివాస్ ఆలోచనలు, ఆదర్శవంతమైన స్ఫూర్తి సమాజానికి ఎంతో అవసరం అని గుర్తించి ఆర్పీసీ పార్టీలో చేరుతున్నట్టు జమ్ముగంటి మోహన్ తెలిపారు. మరి ముఖ్యంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యా, వైద్య విధానాన్ని రద్దు చేసి ఆ స్థానంలో మెరుగైన విద్యా - వైద్య ప్రమాణాలను అమలు చేసే దిశగా శ్రమిస్తున్న మేడా శ్రీనివాస్ తోనే ఆంధ్రప్రదేశ్ కు బంగారు భవిష్యత్తు వుంటుందని భావించి ఆర్పీసీ పార్టీలో చేరటానికి ప్రధాన కారణం అన్నారు. తనపై నమ్మకంతో రాష్ట్ర స్థాయిలో భాద్యతలు అప్పగించిన ఆర్పీసీపీ అధినేత మేడా శ్రీనివాస్ నమ్మకానికి అనుగుణంగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, త్వరలో గుంటూరు ఇతర జిల్లాల్లో కమిటీలను ఏర్పాటు చేయటానికి శ్రమిస్తానని చెప్పారు. తనను మేడా శ్రీనివాస్ కు సిఫార్సు చేసిన పంగులూరి బుచ్చిబాబుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు ఏపీ మీడియా కో- ఆర్డినేటర్ గా నియమితులైన జమ్ముగంటి మోహన్ తెలిపారు.

## హెటిరో డ్రగ్స్, ఎంఆర్ఎఫ్ లలో 41 మంది ఎంపిక



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 9:** ఆదికవి నన్నయ యూనివర్సిటీ ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో హెటిరో డ్రగ్స్, ఎంఆర్ఎఫ్ టైర్స్ కంపెనీల ఆధ్వర్యంలో క్యాంపస్ ప్లేస్మెంట్స్ డ్రైవ్ ను నిర్వహించారు. సోమవారం యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్లో జరిగిన ఈ కార్యక్రమంలో విశ్వ విద్యాలయంతో పాటు అనుబంధ కళాశాల నుండి విద్యార్థులు ఉద్యోగాల నిమిత్తం హాజరయ్యారు. హెటిరో డ్రగ్స్, ఎంఆర్ఎఫ్ టైర్స్ కంపెనీల హెచ్ ఆర్ లు విద్యార్థులకు వ్రాత పరీక్ష, హెచ్ఆర్ రౌండ్ లో ఇంటర్వ్యూ నిర్వహించారు. చక్కని ప్రతిభ కనబరిచిన వారిలో నుండి 31 మందిని హెటిరో డ్రగ్స్, 10 మందిని ఎంఆర్ఎఫ్ టైర్స్ కంపెనీలలో ఉద్యోగాల నిమిత్తం ఎంపిక చేశారు. తరువాత వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ ని ప్లేస్మెంట్ ఆఫీసర్, హెచ్ ఆర్ లు కలిసి ప్లేస్మెంట్ డ్రైవ్ వివరాలు తెలియజేశారు. 18 నుంచి 28 సంవత్సరాలలోపు పదవ తరగతి, ఇంటర్, ఐటీఐ పాస్ ఆర్ ఫెయిల్ అయిన పురుష అభ్యర్థులకు..అలాగే బీఏ, బీఎస్సీ, బీకాం డిప్లమా, బీటెక్ చదివిన 18 నుంచి 25 సంవత్సరాల పురుష అభ్యర్థులకు ఎంఆర్ఎఫ్ టైర్స్ హైదరాబాద్ సదాశివపేట నందు వివిధ పోస్టులకు ఇంటర్వ్యూ నిర్వహించి పది మందిని ఎంపిక చేశామని చెప్పారు. ఇంటర్వ్యూలో ఎంపికైన అభ్యర్థులకు రూ.17,500ల నుంచి రూ.20,500ల వరకు స్టైఫండ్ ఇస్తామని, కేటగిరీలు వారీగా ఇంక్రిమెంట్లు, అలవెన్సులు, వసతి సదుపాయం కల్పిస్తామని తెలియజేశారు. అలాగే హెటిరో డ్రగ్స్ హైదరాబాద్ కంపెనీలో బీఎస్సీ కెమిస్ట్రీ, ఎంఎస్సీ కెమిస్ట్రీ, ఐటీఐ చదివిన పురుష అభ్యర్థులకు కెమిస్ట్, జూనియర్ టెక్నీషియన్, జూనియర్ ఆఫీసర్, ట్రైనీలుగా 2.3 నుంచి 2.8 లక్షలు వార్షిక జీతంతో పని చేయుటకు ఇంటర్వ్యూ నిర్వహించి 31 మంది అభ్యర్థులను ఎంపిక చేశామని తెలిపారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ మాట్లాడుతూ గోదావరి జిల్లాలో ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయ విద్యార్థులు ఎంతో ప్రతిభతో ఉంటారని, వారి పనికి తగిన వేతనం ఇచ్చే విధంగా చక్కని అవకాశాలు కల్పించాలని సూచించారు. భవిష్యత్తులో విశ్వవిద్యాలయ విద్యార్థులకు మరిన్ని ఉన్నత ఉద్యోగ అవకాశాలు అందించాలని తెలియజేశారు. తమ విద్యార్థులకు ఉద్యోగులు కల్పించిన హెచ్ఆర్ లను వీసీ సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్లేస్మెంట్ ఆఫీసర్ ఆచార్య బీ జగన్మోహన్ రెడ్డి, ఎంఆర్ఎఫ్ టైర్స్ హెచ్ ఆర్ పీ రఘురాం, హెటిరో డ్రగ్స్ హెచ్ఆర్ కే సమీర్, ఉపాధి ప్రాజెక్టు అధికారి వీ రాంకుమార్ పాల్గొన్నారు.

### సేవా పథంలో సరికొత్త రికార్డు..19 నెలల్లో 673 మందికి

# రూ. 5.12 కోట్ల లబ్ధి

- పేదవాడి గుండె ధైర్యం.. ముఖ్యమంత్రి సహాయనిధి
- నిడదవోలు క్యాంపు కార్యాలయంలో 38 మంది లబ్ధిదారులకు రూ.26.32 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ వోసీ పత్రాలు పంపిణీ చేసిన మంత్రి దుర్గేష్
- ప్రతి పేద కుటుంబానికి రూ. 25 లక్షల ఆరోగ్య బీమా..
- విప్లవాత్మక మార్పుకు సీఎం చంద్రబాబు నాయుడు త్వరలోనే శ్రీకారం చుడతారని వెల్లడి
- సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి దుర్గేష్ లకు కృతజ్ఞతలు తెలిపిన బాధిత లబ్ధిదారులు
- ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని, భరోసాగా సీఎం సహాయనిధి ఉందని ధైర్యం ..సీఎంఆర్ఎఫ్ తో నిరుపేదలకు ఆర్థిక రక్ష కల్పిస్తున్నామన్న మంత్రి దుర్గేష్



**నిడదవోలు / రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 9:** "కన్నీరు తుడిచే చేయి.. కష్టం తీర్చే గుండె.. కూటమి ప్రభుత్వానికి నిరంతర ఆయుధాలు" అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఉద్ఘాటించారు. నిరుపేదల ఆరోగ్య భద్రతే ధ్యేయంగా, ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఒక సంజీవనిలా మారుతోందని ఆయన అభివర్ణించారు. సోమవారం నిడదవోలులోని తన క్యాంపు కార్యాలయంలో 38 మంది లబ్ధిదారులకు రూ. 26,32,753లు విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ వోసీ పత్రాలను మంత్రి దుర్గేష్ స్వయంగా పంపిణీ చేశారు. అందులో 35 మందికి రూ. 19,76,689లు విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను, ముగ్గురికి రూ. 6,56,064లు విలువైన ఎల్ వోసీ పత్రాలను మంత్రి దుర్గేష్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ గత 19 నెలల కాలంలో నిడదవోలు నియోజకవర్గంలో అక్షరాలా 673 మందికి రూ. 5,12,20,251 లబ్ధి చేకూర్చామని సగర్వంగా ప్రకటించారు. "ప్రతి 15 రోజుల కొకసారి పేదలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందించడం నా రాజకీయ జీవితానికి లభిస్తున్న అసలైన సంతృప్తి" అని ఆయన భావోద్వేగంతో అన్నారు. వైద్య ఖర్చుల భారంతో కుంగిపోతున్న కుటుంబాలకు ఈ నిధులు కొత్త ఆశలను చిగురింపజేస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనల నుంచి పుట్టిన విప్లవాత్మక మార్పును మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల ఆరోగ్య బీమా కల్పించే దిశగా అడుగులు పడుతున్నాయని, ఇది 5 కోట్ల ఆంధ్రుల జీవితాలకు కొండంత అండగా నిలుస్తుందని వెల్లడించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో ప్రతి ఇంట్లో ఒక మహిళా పారిశ్రామిక వేత్తను తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ సంకల్పమని గుర్తు చేశారు. కార్పొరేట్ స్థాయి వైద్యం తమకు ఉచితంగా అందేలా చొరవ చూపిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి కందుల దుర్గేష్‌లకు లబ్ధిదారులు నిండు మనసుతో ధన్యవాదాలు తెలిపారు. ఆపదలో అండగా నిలిచిన నేతలను వారు ఆశీర్వదించడం కార్యక్రమానికి ఒక ప్రత్యేక శోభను చేకూర్చింది. ప్రభుత్వం చేస్తున్న ఈ మంచి కార్యక్రమాల్లో ప్రజలు కూడా భాగస్వాములై, సమాజ పునర్నిర్మాణానికి సహకరించాలని మంత్రి దుర్గేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యలపై అధికారులు దృష్టి సారించాలి

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 9:** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే జనతా వారధి కార్యక్రమం ద్వారా ప్రజా ఫిర్యాదులలో ఎక్కువ శాతం త్రాగునీటి సమస్య, త్రాగునీటి కలుషితం వంటి అంశాలపై ఉంటున్నాయి కనుక వీటిపై అధికారులు వెంటనే దృష్టి పెట్టాలని, సత్వర పరిష్కారంతో ప్రజల ఇబ్బందులను దూరం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర కోరారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గం కొంతమూరులో జనతా వారిధి జట్టుతో క్షేత్ర స్థాయి పర్యటన చేసినప్పుడు పెద్ద ఎత్తున కుటుంబాలకు త్రాగునీటి సమస్య ఉందని, దానిని వీలైనంత త్వరగా పరిష్కరించే విధంగా బాధితులతో కలసి అధికారులకు దృష్టికి తీసుకొచ్చామని చెప్పారు. వీలైనంత త్వరగా వాటి పరిష్కార మార్గాన్ని కనుగొని ప్రజలకు ఎన్నో ఏళ్లగా కలుగుతున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారాన్ని చూపిస్తామని అన్నారు. కేవలం కొన్ని ప్రాంతాల్లోనే కాకుండా అనేక ప్రాంతాలలో త్రాగునీటికి మంచినీటి వాడకంపై ఉన్న అనేక సమస్యలు పైప్ లైన్లు లీకేజీ వాటి నిర్వహణ పారిశుద్ధ్యం మంచినీటి సరఫరా చేసే ట్యాంకులు వద్ద నిర్వహణ వీటన్నిటిపై అధికారులు దృష్టి పెట్టాలని రాబోయే కాలం వేసవి కాలం కావున అధికారులు ముందుగానే మేల్కొని వాటిని సత్వరం పరిష్కరించడం ద్వారా ప్రజలను ఇబ్బందులకు గురికాకుండా చూడాలని కోరారు. కొవ్వూరు పట్టణంలో ఈ నెల 7న మంచినీటి సరఫరాలో కలిగిన అంతరాయం, అదే విధంగా రాజమండ్రి పట్టణ ప్రాంతంలో కొన్నిచోట్ల పైప్ లైన్లు లీకేజీ వంటి సమస్యలపై జనతా వారిధి కార్యక్రమం ద్వారా అధికారుల దృష్టికి తీసుకొచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనతా వారధి కన్వీనర్ ఎంఎస్ఆర్కే రాజు, కో కన్వీనర్లు యానాపు ఏసు, బండి సత్యప్రసాద్, సూర్య కిరణ్, క్షత్రియ సుబ్రమణ్య సింగ్, మీనాక్షి, ఆకుల శ్రీధర్. నాగల శివకుమార్ పవన్. సిద్ధిని వెంకట్, దుర్గారావు, పడాల హాథిరామ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ ధరల పట్ల సీపీఎం నిరసన



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 9:** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను ఉప సంహరించు కోవాలని సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక శ్యామలా సెంటర్ లో సోమవారం నిరసన తెలిపారు. పెంచిన గ్యాస్ ధర లను ఉప సంహరించుకోవాలని, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలని, యుద్ధం వద్దు, శాంతి కావాలని నినాదాలు చేశారు.
ఈ సందర్భంగా సీపీఎం తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి టీ అరుణ్ మాట్లాడుతూ గ్యాస్ ధరల పెంపుపై జనాగ్రహం పెరుగుతోందని, వంట గ్యాస్ సిలిండర్‌పై రూ.60లు, వాణిజ్య సిలిండర్‌పై రూ.115లు పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు, రష్యా నుంచి ఆయిల్ కొనుగోలుపై ఆంక్షలు వంటి అంతర్జాతీయ పరిస్థితులను ఎదుర్కొనే విషయంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, ఆ భారాన్ని ఇప్పుడు ప్రజలపై మోపడం అన్యాయమని అన్నారు. ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరలు పెరిగి సామాన్యులు ఇబ్బందులు పడుతున్న సమయంలో వంట గ్యాస్ ధర పెంపు మరింత భారంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక పక్క దేశంలో ఆయిల్, గ్యాస్ నిల్వలకు కొదవ లేదంటున్నారని, అలాంటప్పుడు గ్యాస్ ధరలు పెంచాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు ఎస్ఎస్ మూర్తి, బీ పవన్, టీ తులసి, ఐ సుబ్రహ్మణ్యం, బీ పూర్ణిమ రాజు, జీ తాతారావు, పడాల రామకృష్ణ, ప్రకాష్, వీ రాంబాబు, ఎన్ రాజా, భాస్కర్, ఎస్ వెంకటేశ్వరరావు, పేరయ్య లింగం, సోమేశ్వర్రావు, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే విద్యా సంవత్సరానికి పాఠశాలలో అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభం

**-"ప్రభుత్వ బడిలో పిల్లలను చేర్పిద్దాం" పోస్టర్ ను ఆవిష్కరించిన డీఐ**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 9:** రానున్న విద్యా సంవత్సరానికి ప్రభుత్వ బడిలో అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభించినట్టు కొవ్వూరు డివిజన్ డీవైఈఓ, అర్బన్ రేంజ్ డీఐ బీ దిలీప్ కుమార్ తెలిపారు. స్థానిక జైల్ వార్డర్ లేన్ ప్రాథమిక పాఠశాలలో అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మొండ్రేటి నరేష్, ఉపాధ్యాయులు రూపొందించిన కరపత్రం, యూటీఎఫ్ రూపొందించిన "ప్రభుత్వ బడిలో పిల్లలను చేర్పిద్దాం" పోస్టర్ ను ఆవిష్కరించారు. స్థానిక 44వ వార్డులో ఎన్ రోల్ మెంట్ డ్రైవ్ ను దిలీప్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించి, మొదటి అడ్మిషన్ పూర్తి చేశారు. అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తమ పాఠశాల పరిధిలోని బడి ఈడు గల బాల బాలికల వివరాలను సిద్ధపరచుకుని, ఇంటింటి సర్వే నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఆవాస ప్రాంతంలో బడి ఈడు గల పిల్లలు ఎవరూ బడి బయట ఉండరాదన్నారు. ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను తల్లిదండ్రులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మాజీ కార్పొరేటర్ జే విజయలక్ష్మి, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం నరేష్, ఉపాధ్యాయులు వైఎస్ వీఎస్ నారాయణ, సీఆర్ఎంటీ పబ్బినీడి ప్రసాదరావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## నారాయణలో ఈ-కిడ్డ్ స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 9:** చిన్నారి విద్యార్థుల్లో ఉన్న బోధనా నైపుణ్యాన్ని వెలికి తీయాలనే లక్ష్యంతో ఏజీఎం షేక్ అలీషా, ప్రిన్సిపాల్ శైలజ ఆధ్వర్యంలో నారాయణ ఈ-కిడ్డ్ స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సబ్జెక్టులకు సంబంధించిన అంశాలను చార్టు, టీఎల్ఎం సహాయంతో తమ తల్లిదండ్రులకు సులభంగా వివరించారు. చిన్నారులు ధైర్యంగా, అనర్గళంగా సబ్జెక్టులకు సంబంధించిన విషయాలను వివరించడం చూసి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. నారాయణ సంస్థల డైరెక్టర్ రమ విద్యార్థుల ప్రతిభను అభినందించగా, ఈ కిడ్జ్ ఆర్ అండ్ డి హెడ్ సుస్మిత పిల్లల ప్రదర్శనను చూసి ప్రశంసించారు. జోనల్ కో-ఆర్డినేటర్ హరిత, వైస్ ప్రిన్సిపాల్ అపర్ణ, ఉపాధ్యాయ సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మహిళా ప్రాక్టీషనర్లకు సత్కారం

**బీఎంపీ నగర శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం**




**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 9:** బీఎంపీ రాజమహేంద్రవరం నగర శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నగర శాఖ ఆధ్వర్యంలో మహిళా ప్రాక్టీషనర్ లను సంఘం ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు లంక సత్యనారాయణ, రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి కొమ్మా శ్రీనివాస్, నగర శాఖ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి వీ బాలకృష్ణ, వీవీ ప్రసాద్, బాబు వీ, శివశంకర్, ఉపాధ్యక్షుడు డీ గౌరీ శంకర్రావు తదితరులు పాల్గొన్నారు. నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా విశేషంగా రాణిస్తున్నారని కొనియాడారు. మహిళలు అందిస్తున్న సేవలను ఎల్లప్పుడూ స్మరించుకుంటూ వారిని సత్కరించుకోవడం ఆనందంగా ఉందని డాక్టర్ లంక సత్యనారాయణ అన్నారు. మహిళా ప్రాక్టీషనర్లు సైతం తమ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ పేద, మధ్య తరగతి వర్గాలకు మంచి వైద్య సేవలను అందిస్తున్నారని ప్రశంసించారు.

## విద్యార్థుల విజయమే రాష్ట్ర భవిష్యత్తుకి పునాది



**తణుకు (మనసులో మాట) మార్చి 9..** తణుకు నియోజకవర్గం ఇరగవరం మండలంలోని 10వ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలను విజయవంతంగా రాయాలని ఆకాంక్షిస్తూ, స్థానిక శాసనసభ్యులు అరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో హైస్కూల్లో చదువుచున్న విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు బాగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయమే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు, ఇరగవరం మాజీ జడ్పిటిసి సభ్యుడు చుక్కా సాయిబాబు, మండల అధ్యక్షులు బొంతు శ్రీను, సెక్రటరీ పోతిరెడ్డి శ్రీను, విద్య కమిటీ చైర్మన్ రాజేష్, సొసైటీ ప్రెసిడెంట్ వేండ్ర నాగు,కూటమి నాయకులు కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని విద్యార్థులకు తమ శుభాకాంక్షలు తెలియజేసారు.

## ప్రతి అర్జీకి పరిష్కారం చూపాల్సిందే

- అదనపు కమిషనర్ పీవీ రామలింగేశ్వర్
- పీజీఆర్ఎస్ ద్వారా 33 అర్జీలు స్వీకరణ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 9:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో వచ్చిన ప్రతి సమస్యకు పరిష్కారం చూపాల్సిందేనని అదనపు కమిషనర్ పీవీ రామలింగేశ్వర్ ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను సోమవారం నిర్వహించగా.. మొత్తం 33 అర్జీలు వచ్చాయి. వీటిలో ఇంజనీరింగ్ కి సంబంధించి 5, రెవెన్యూకి సంబంధించి 3, టౌన్ ప్లానింగ్ కి సంబంధించి 13, పబ్లిక్ హెల్త్ కి సంబంధించి ఒకటి, వార్డు సచివాలయాలకు సంబంధించి 4, అకౌంట్స్ విభాగానికి సంబంధించి 7 ఉన్నాయి. వీటన్నింటినీ సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం చూపాలని అదనపు కమిషనర్ ఆదేశించారు. పరిష్కారం కాని యెడల.. అర్జీదారులకు అర్థమయ్యేలా తెలియజేయాలన్నారు. అలాగే లాగిన్లకు వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని.. పెండింగ్ లో ఉండకూడదని సూచించారు. 24 గంటలలో గడువు ముగిసే పిటిషన్లు బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా ముందుగానే పరిష్కరించాలన్నారు. అలాగే 1100 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి అర్జీల స్థితిగతులను ప్రజలు తెలుసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎస్ వెంకటరమణ, సెక్రటరీ జీ శైలజావల్లి, సిటీ ప్లానర్ జీవీఎస్ఎన్ మూర్తి, ఎస్ఈ రీటా, ఎంహెచ్ఓ వినూత్న, మేనేజర్ సీహెచ్ శ్రీనివాసరావు, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక



# గ్యాస్ సిలిండర్ ధరలు పెంపును కేంద్రం వెంటనే ఉపసంహరించుకోవాలి

**- వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి తెన్నేటి కిషోర్**

**రాజోలు మార్చి 09 మనసులోమాట :** పెంచిన గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించు కోవాలని వైయస్సార్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి తెన్నేటి కిషోర్ డిమాండ్ చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే నిత్యవసర ధరలు పెరిగి సామాన్యులు ఇబ్బంది ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఇప్పుడు ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడులు, రష్యా నుంచి ఆయిల్ కొనుగోలుపై ఆంక్షలు వంటి అంతర్జాతీయ పరిస్థితులను ఎదుర్కొనే విషయంలో కేంద్ర ప్రభుత్వం విఫలం అయిందని ఆరోపించారు. ఆ భారాన్ని ఇప్పుడు ప్రజలపై మోపడం అన్యాయమని తెన్నేటి కిషోర్ అన్నారు నిత్యవసర సరుకులు అధిక భారమై ప్రజలు ఇబ్బంది పడుతున్న సమయంలో వంట గ్యాస్ సిలిండర్ రూ.60, వాణిజ్య గ్యాస్ సిలిండర్ రూ.115 ధరలను పెంచి సామాన్యులకు మరింత భారం పడే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు ఉన్నాయని అన్నారు. భారతదేశంలో ఆయిల్ గ్యాస్ నిలవలకు కొదువ లేదని చెబుతూనే గ్యాస్ ధరలు పెంచడం దుర్మార్గమని విమర్శించారు. పెంచిన వంట గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే రద్దు చేయాలని తెన్నేటి కిషోర్ డిమాండ్ చేశారు.

# వివక్షతలపై ఎస్ సి కమిషన్ కు పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ పిర్యాదు

ముమ్మిడివరం( మనసులో మాట) మార్చి 9. ఎస్ సి సామాజిక వర్గాల పై గ్రామాల్లో కుల వివక్షత కొనసాగుతుందని పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ జిల్లా కన్వీనర్ కుంచె చినబాబు కమిషన్ కార్యదర్శి గుడే శ్రీనివాస్ లు ఈ మేరకు పిర్యాదు చేశారు. జాతీయ ఎస్ సి కమిషన్ రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం దిండి రిసార్ట్స్ లో జరిగిన జిల్లా అధికారుల సమీక్షా సమావేశం అనంతరం పిర్యాదులు స్వీకరించారు.దీనిలో భాగంగా పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ గత 15 నెలలుగా జిల్లాలోని వివిధ గ్రామాల్లోని ఎస్ సి ల స్థితిగతులను పరిశీలించగా, పలు ఎస్ సి గ్రామాల్లో ఇప్పటికీ కుల వివక్ష కొనసాగుతుందని,ఎస్ సి గ్రామాలకు రోడ్లు, విధి లైట్లు లేకపోవడం, పక్కా గృహాలు ,మరుగుదొడ్లు లేవని, చాలా ప్రాంతాల్లో పాఠశాలలు అందుబాటులో లేక చాలా మంది విద్యకు దూరమవుతున్నారని,మహిళల పై అత్యాచారాలు కొనసాగుతున్నాయని గుర్తించి కమిషన్ దృష్టికి తీసుకువెళ్ళినట్లు పేర్కొన్నారు. రామచంద్రా పురం వెంకటాయ పాలెం శిరోముండనం కేసు మూడు దశాబ్దాలు దాటినా బాధితులకు న్యాయం జరగలేదని,గత ప్రభుత్వ హయంలో వీధి సుబ్రమణ్యం ను చంపి డోర్ డెలివరీ చేసినా దోషులపై శిక్షలు లేకపోవడం కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. అంతే కాకుండా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత డిప్యూటీ ముఖ్యమంత్రి ఇలాకా పిఠాపురంలో ఎస్ సి కులాల పై "వెలి" సంఘటనలు జరిగినా పోలీసులు కేసులు నమోదు చేయకపోవడం, పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్ధులను కుల వివక్షత పేరుతో వివక్షకు గురి చేస్తున్నారని,ఉప ప్రణాళిక నిధులు దారి మల్లుతున్నాయని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ కల్పించాల్సిన యంత్రాంగం ఆయా గ్రామాల గ్రామ కమిటిలే సి సి కెమెరా లు ఏర్పాటు చేసుకోవాలి అని పోలీసులు ఆదేశించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నిస్తూ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ పి సుధీర్, జి చిట్టి బాబు, శరత్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యుల పనితీరు మారాల్సిందే..

# లేకుంటే చర్యలు తప్పవ్

**- ప్రభుత్వాసుపత్రిపై విమర్శలు ఎక్కువగా వస్తున్నాయ్**

**- లోపాలను సరిదిద్దుకోవాలి ..**

**ఆస్పత్రులను తనిఖీ చేయాలని ఎమ్మెల్యే అంజిబాబు డీఎంహెచ్ వో కు ఆదేశాలు**

**భీమవరం, (మనసులో మాట) మార్చి 9 :** భీమవరం ప్రభుత్వాస్పత్రిలో డాక్టర్ల పనితీరు మారాల్సిందేనని లేకుంటే చర్యలు తప్పవని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) హెచ్చరించారు. సోమవారం ప్రభుత్వాస్పత్రిలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడారు. ప్రభుత్వాసుపత్రిపై విమర్శలు ఎక్కువగా వస్తున్నాయని, ఎక్కువగా కేసులను, టెస్టులను బయటకు రిఫర్ చేస్తున్నారని, వైద్య సేవలు సక్రమంగా అందించాలన్నారు.



లోపాలు ఇలాగే కొనసాగితే ఈసారి చర్యలు తప్పవని

హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు సిబ్బంది సమన్వయంతో సేవాభావంతో పని చేయాలని, పేదలకు ప్రేమతో దయతో వైద్య సేవలు అందించాలన్నారు. లోపాలు ఇలాగే కొనసాగితే ఈసారి జరిగే ఆకస్మిక తనిఖీలలో చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రతి నెల తనిఖీలు చేపట్టాలని డీఎంహెచ్ వో కు సూచించారు. కార్యాలయంలో కలెక్టర్ నాగరాణి, ఆసుపత్రి వైద్యులు ఉన్నారు.

## హెచ్ పీ.వీ టీకాతో బాలికలకు గర్భాశయ

# క్యాన్సర్ దూరం కలెక్టర్ ఆర్ మహేష్

**అమలాపురం (మనసులోమాట) మార్చి 9:** హెచ్ పీ.వీ టీకాను 14 ఏళ్లు దాటి 15 ఏళ్లు లోపు గల బాలికలకు వేయించి గర్భాశయ క్యా న్సర్‌ను దూరం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కలెక్ట రేట్ నందు హెచ్పీవీ వ్యా క్సిన్ ప్రచార బ్యానర్ ను





ఆయన ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ 14 ఏళ్ల బాలికల కోసం హెచ్పివి టీకా డ్రైవ్ ను కేంద్ర ప్రభు త్వం ప్రారంభించిందని సర్వైకల్ క్యాన్సర్ గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ నివారణకు హెచ్పీ వీ వ్యాక్సిన్ ఉద్దేశిం పబడిందని కలెక్టర్ పేర్కొన్నారు. దీని ద్వారా ఏటా బాలికలకు ప్రభుత్వ కేంద్రాల్లో ఉచితంగా టీకా లు వేస్తారన్నారని ఈ ప్రత్యే క కార్యక్రమం 3 నెలలపాటు కొనసాగుతుందనీ, ఈ ప్రక్రియ స్వచ్ఛందమైనదనీ, తల్లి దండ్రుల సమ్మతితో జిల్లాలో ఉన్న 10,989 మంది టార్గెట్ బాలికలకు వేయబడుతుం దన్నారు. 14 ఏళ్ళు దాటిన బాలికలకు 15 సంవ త్సరాల లోపుగా ఉచితం ప్రభుత్వ ౹౩౦ఆజలు, జఎజ లు మరియు జిల్లా ఆసుప త్రులలో 3 నెలల పాటు మిషన్ మోడ్‌లో వ్యాక్సిన్ వేస్తారన్నారు మహిళల ఆరోగ్యానికి, స్వస్థ నారి లక్ష్యానికి దోహదప డుతుందన్నారు. తల్లిదండ్రులు తమ 14 ఏళ్ల కుమార్తెలకు ఈ టీకా వేయించాలని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ సూచిం చిందన్నారు. హెచ్‌పీవీ వ్యాక్సి నేషన్ మిషన్ మోడ్ కార్యక్రమం గురించి ప్రజలకు సమగ్ర అవగాహనను పెంపొం దిస్తూ టార్గెట్ బాలికలకు ఈ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయిం చాల న్నారు. ఈ ప్రక్రియలో భాగ స్వామ్యం కావాలని వివిధ అనుబంధ శాఖలకు నిర్దేశించిన విధులను సమగ్రంగా చేపట్టి విజయ వంతం గావించాల న్నారు Human Papil loma Virus అనేది మహిళల్లో ముఖ్యంగా గర్భాశయ క్యాన్సర్‌కు కార ణమయ్యే వైరస్ అన్నారు. ఈ ప్రమా దకరమైన వ్యాధిని నివారిం చడానికి ప్రభుత్వం హెచ్‌పీవీ వ్యాక్సి నేషన్ మిషన్ మోడ్ కార్యక్రమంను ప్రారం భించింద న్నారు 14 వీళ్ల దాటిన బా లికలకు ఈ టీకా ఇవ్వడం ద్వారా భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ ప్రమా దాన్ని తగ్గించవచ్చునన్నా రు.తల్లిదండ్రులు తమ పిల్లలకు ఈ టీకా వేయించేందుకు ముందుకు రావాలనీ. సమీ పంలోని ఆరోగ్య కేంద్రం లేదా పాఠశాలల్లో నిర్వహించే టీకా శిబిరాలను సద్వి నియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం దుర్గారావు దొర, డి సి హెచ్ ఎస్: కే కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిల్లకూరు టు తూర్పు కనుపూరు రహదారి అధ్వాన్నం

**గుంటలమయంగా ప్రధాన రహదారి - సగం వరకే పరిమితమైన రోడ్డు మరమ్మత్తు పనులు..**

**అసహనం వ్యక్తం చేస్తున్న వాహన చోదకులు,భక్తులు..**

**నెల్లూరు /చిల్లకూరు (మనసులో మాట) మార్చి 9:** ఈ నెల 10 వ తారీఖు నుండి నెల్లూరు జిల్లా చిల్లకూరు మండలంలోని తూర్పుకనుపూరు ముత్యాలమ్మ అమ్మవారి జాతర వైభవంగా ప్రారంభం కానుంది.ఈ జాతర ఈ నెల మార్చి 10 నుండి మార్చి 13 వరకు నాలుగు రోజుల పాటు వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.



మార్చి 10: సింహవాహన సేవతో జాతర ప్రారంభం.ఈ ఏడాది సుమారు 10 లక్షల మంది భక్తులు ఈ జాతరకు హాజరవుతారని అధికారుల అంచనా వేస్తున్నారు.

రహదారి పరిస్థితి అధ్వాన్నం మరియు భక్తుల ఇబ్బందులు...

అధ్వాన్నమైన రోడ్లు కారణంగా జాతరకు వెళ్లే ప్రధాన రహదారులు గుంతలమయంగా ఉండటం వల్ల భక్తులు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉంది. ముఖ్యంగా భారీగా తరలివచ్చే వాహనాల వల్ల ట్రాఫిక్ సమస్యలు ఎక్కువ గా వున్నాయి.

**ప్రమాదాల భయం:**

రోడ్లు ఇరుకుగా ఉండటం, గుంతల వల్ల రాత్రి వేళల్లో ప్రయాణించే భక్తులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు చొరవ చూపాలి....

భక్తుల సౌకర్యార్థం ఇప్పటికే స్థానిక ఎమ్మెల్యే ఆదేశించినా కానీ అధికారులు మాత్రం ఇంతవరకూ రహదారి మరమ్మత్తు పనులు చేపట్టక పోవడం, నిర్లక్ష్యం వహిస్తుండటం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్న పరిస్థితి వుంది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రహదారుల మరమ్మతులపై తక్షణ చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

# మంత్రి సుభాష్ ని మర్యాద పూర్వకంగా కలిసిన కాజులూరు ప్రెస్ క్లబ్ సభ్యులు

**- మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపిన మంత్రి సుభాష్**

**- ప్రెస్ క్లబ్ నిర్మాణానికి మంత్రి హామీ**

**కాజులూరు (మనసులో మాట) మార్చి 9..** జర్నలిస్టు సోదరుల సమస్యల పరిష్కారానికి అన్ని విధాల కృషి చేస్తామని మంత్రి వాసంశెట్టి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యంలు హామీ ఇచ్చారు.

నూతనంగా ఏర్పడిన కాజులూరు మండల ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు సోమవారం మంత్రి సుభాష్, సత్యం లను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారిని పుష్పగుచ్చాలందించి, శాలువలు కప్పి సన్మానించారు.



యూనియన్ నూతన అధ్యక్షుడు చందాల బాబి(విశ్వం వాయిస్), గౌరవ అధ్యక్షుడు తాడి వీరవెంకటరెడ్డి(సాక్షి), ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన రాంబాబు(పల్లె జ్యోతి), కోశాధికారి వరదా వెంకటేశ్వరరావు (బాబి) (మనసులో మాట )ఉపాధ్యక్షులు తుమ్మలపల్లి సత్తిబాబు(ఆంధ్రజ్యోతి), పాలిక వీరబాబు(నిఘావార్త), సంయుక్త కార్యదర్శిలు నల్లమిల్లి బుజ్జి రెడ్డి(సాగర సాక్షి), బొక్కా రాజు(కోస్తా ఎన్కౌంటర్) ఇతర కార్యవర్గ సభ్యులను మంత్రి సుభాష్, సత్యంలు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు బాబి మాట్లాడుతూ కాజులూరు మండలం గొల్లపాలెంలో ప్రారంభంలోనే నిలిచిపోయిన ప్రెస్ క్లబ్ భవనానికి నిధులు మంజూరు చేయాల్సిందిగా కోరారు.

వెంటనే స్పందించిన మంత్రి సుభాష్ త్వరలోనే నిధులు కేటాయించి నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

అదేవిదంగా నియోజకవర్గంలో అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయిస్తామని పేర్కొన్నారు.

జర్నలిస్ట్ సోదరులకు అండగానిలుస్తామన్న మంత్రి సుభాష్ వ్యాఖ్యలపట్ల జర్నలిస్ట్ సోదరులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గుబ్బల నాగేంద్రకుమార్(సాక్ష్యం), అనిల్(వార్త), గవర వెంకటరమణ(ప్రభ న్యూస్), సిహెచ్ త్రిమూర్తులు(తూర్పు ఉదయం), రాయుడు గోవిందరావు ,(అమరావతి న్యూస్) గంధం రాంబాబు(నేటి బ్రహ్మాస్త్రం) తదితరులు పాల్గొన్నారు.





# ఈ విజయానికి మీరు అర్హులు..

**- ప్రపంచ కప్ విజేతలపై మార్నింగ్ కాఫీ క్లబ్ ప్రశంసలు**

**- మార్నింగ్ కాఫీ క్లబ్ అధ్వర్యంలో ఆనందోత్సవ సంబరాలు**

**భీమవరం, (మనసులో మాట) మార్చ్ 9 :** అహ్మదాబాద్ మోదీ స్టేడియంలో లో జరిగిన క్రికెట్ ఫైనల్స్ లో న్యూజిలెన్ ను ఓడించి భారత పురుషుల క్రికెట్ జట్టు ప్రపంచ విజేతగా నిలిచిందని, ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయమని,ఆనందోత్సవాల జరుపుకునే సంఘటన అని మార్నింగ్ కాఫీ క్లబ్ కన్వీనర్ బొండా రాంబాబు, కొత్త శ్రీనివాస్,కోట్ల నాని అన్నారు. భారత్ టీ20 ప్రపంచ కప్ గెలిచిన సందర్భంగా డిఎన్నార్ రోడ్డులో తాడిమళ్ళ గిరి ప్రాంగణంలో మార్నింగ్ కాఫీ క్లబ్ అధ్వర్యంలో భారత్ టీమ్ ను అభినందిస్తూ ఆనందోత్సవ సంబరాలను నిర్వహించారు. రాంబాబు మాట్లాడుతూ ఫైనల్ మ్యాచ్ లో జట్టు అద్భుతంగా ఆడిందని, మన క్రీడాకారులకు ప్రత్యేక అభినందనలన్నారు. కో కన్వీనర్ ఓలేటి శ్రీనివాస్, పిఆర్ఓ భట్టిప్రోలు శ్రీనివాసరావు, కారుమూరి సత్యనారాయణ మాట్లాడుతూ టి 20 ప్రపంచ కప్ చరిత్రాత్మక విజయమని, ఇది గర్వించాల్సిన సమయమని, భారత పురుషుల క్రికెట్ జట్టు సాధించిన విజయం కోట్లాది గుండెలను తాకిందన్నారు. మీ ధైర్యం భారత దేశానికి కీర్తిని అందించిందని, ఈ విజయం మరింతమంది భవిష్యత్ చాంపియన్లు ఆటలను కెరీర్ గా తీసుకునేందుకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. అనంతరం అందరికీ స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమం లో బొడ్డు వాసు, బోయ్స్ శ్రీనివాస్, కోట్ల ప్రసాద్, బంగారు ప్రసాద్, గుండు సుమూర్తి, కంచర్ల భాస్కరరావు,సంకా బాబు,తటవర్తి బదరీ,భామ కృష్ణమూర్తి, బొండాడ మనీష్, కురిశెట్టి సతీష్ ,తటవర్తి నారాయణ, కార్మురి బదరి, సభ్యులు పాల్గొన్నారు.

# గర్భిణులకు వైద్య పరీక్షలు



**కపిలేశ్వరపురం (మనసులో మాట)మార్చ్ 9..** ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ కార్యక్రమములో భాగముగా కపిలేశ్వరపురం మండలం అంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ పి.ఎన్.ఎస్. డి రత్నకుమారి ఆధ్వర్యంలో 27 మంది గర్భిణీ స్త్రీలకు సోమవారం ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు.రక్త పరీక్షలు చేసి మందులను ఉచితంగా అందజేశారు. రక్త హీనత ఉన్న హైరిస్క్ గర్భిణీలు గా నలుగురిని గుర్తించి,వారికి ప్రత్యేక వైద్య సదుపాయము నిమిత్తము సిహెచ్సి, కపిలేశ్వరపురం కు రిఫరల్ చేశారు. ఈ కార్యక్రమములో డాక్టర్ పి. రత్నకుమారి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల ఎర్లీ నమోదు, రెగ్యులర్ హెల్త్ చెకప్, పోషకాహారం, వ్యాధి నిరోధక టీకాలు, ప్రసవ ప్రణాళిక ఏర్పాటు, ఆసుపత్రిలో ప్రసవించడం వల్ల ప్రాముఖ్యత, ఆరోగ్య ఆసరా, 108, 102, వాహనాల సేవలు, హైరిస్కు గర్భిణీలకు ప్రత్యేక పరీక్షలు తదితర వాటి గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఎంపీహెచ్ఇఓ. జె. మల్లికార్జునుడు, హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్. బి రామారావు, హెల్త్ విజిటర్ టీ.మేరీ మణి, హెల్త్ సూపర్ వైజర్ ఎం.నాని బాబు, స్టాఫ్ నర్స్ హసీనా, ఫార్మసిస్ట్ ప్రిస్కిల్లా, యమ్.ఎల్.హెచ్.పి. రమాదేవి ఆరోగ్య కార్యకర్తలు దుర్గ, బేబీ, ఆశా కార్యకర్తలు తదితరులు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# పాన్ ఇండియా అవార్డు పొందిన హెల్త్ అసిస్టెంట్ సుశీల

**- మాజీ గవర్నర్ దత్తాత్రేయ చేతుల మీదుగా అవార్డు ప్రదానం**

**పలువురికి అభినందనలు**



**కపిలేశ్వరపురం (మనసులో మాట) మార్చ్ 9..** కపిలేశ్వరపురం మండలం తాతపూడి గ్రామ ఎంపీ హెచ్ ఏ (ఎఫ్ ) గా వైద్య సేవలశీదిస్తున్న తాళ్ల సుశీల కు ప్రతిష్టాత్మక పాన్ ఇండియా అవార్డు అందుకున్నారు. ఈ అవార్డు హైదరాబాదులో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సభ యందు మాజీ గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా అందుకున్నారు. అవార్డు గ్రహీత తాళ్ళ సుశీల కపిలేశ్వరపురం మండలం అంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తాతపూడి గ్రామం నందు స్త్రీ ఆరోగ్య కార్యకర్త గా విధులను నిర్వహిస్తున్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మారుమూల గ్రామీణ ప్రాంతవాసుల ఆరోగ్య నిమిత్తం చే అందిస్తున్న అనేక సేవా కార్యక్రమాలను సుశీల ప్రజలకు అర్థమయ్యే విధంగా అవగాహన కలిగించడమే కాకుండా వారందరికీ వైద్య సేవలశీదించి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయిలో అనేకమందిచే అభినందనలు సుశీల పొందారు. ఇప్పుడు ప్రతిష్టాత్మక పాన్ ఇండియా అవార్డు లభించడం పట్ల సోమవారం మండపేట నియోజకవర్గ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వర రావు, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, ఎంపీపీ జుత్తుగ వెంకటలక్ష్మి, అంగర పీహెచ్సీ వైద్యాధికారిని పి. రత్నకుమారి అంగర పి.హెచ్.సి. వైద్య ఆరోగ్య సిబ్బంది, ప్రజలు సుశీల సేవా కార్యక్రమాలను అభినందిస్తున్నారు.





## కేంద్ర మాజీ మంత్రి, సాంబశివరావు మృతి

**అమలాపురం (నసులోమాట) మార్చి 9:** కేంద్ర మాజీ మంత్రి సీనియర్ రాజకీయ వేత్త కావూరి సాంబ శివరావు(82) సోమవారం కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.

ఆయన రాజకీయ ప్రస్థానానికి సంబంధించిన కొన్ని ముఖ్య అంశాలు:

ఆయన మచిలీపట్నం నుంచి మూడుసార్లు (1984, 1989, 1998), ఏలూరు నుంచి రెండుసార్లు (2004, 2009) మొత్తంగా 5 సార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు.

కేంద్ర మంత్రిగా: యూపీఏ-2 ప్రభుత్వంలో (2013-14) కేంద్ర జౌళి శాఖ మంత్రిగా సేవలందించారు.

సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన ఆయన, 2014లో రాష్ట్ర విభజనను నిరసిస్తూ ఆ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరారు.

ఆయనకు ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. విశాఖపట్నం ఎంపీ ఎం.శ్రీభరత్ ఈయనకు మనవడు (కుమార్తె కుమారుడు).

ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## నిధుల దుర్వినియోగం పై ప్రశ్నించినందుకే మాజీ ఎంపీపై దాడి

**- నిందితుడికి జైలు శిక్ష ఖరారు...**

**కాకినాడ (మనసులో మాట) మార్చి 9..** కాకినాడ ప్రముఖ రవాణా సంస్థ లో జరిగిన నిధుల దుర్వినియోగం (మీసప్రోప్రియేషన్ ) గురించి ప్రశ్నించినందుకు, మాజీ పార్లమెంట్ సభ్యుడు చుండ్రు శ్రీహరిరావు జరిగిన దాడి కేసులో నిందితుడికి శిక్ష పడింది. కాకినాడ స్పెషల్ మొబైల్ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎన్. లక్ష్మి కుమారి ఈ మేరకు తీర్పునిచ్చారు.

**కేసు నేపథ్యం మరియు మోటివ్:**

సంస్థలో జరిగిన ఆర్థిక అక్రమాలపై శ్రీహరిరావు నాటి సంస్థ అధినేత ఇతరులను నిలదీశారు. ఈ క్రమంలోనే 1997 సంవత్సరం ఏప్రిల్ 9వ తేదీన డైరెక్టర్ ఎం.వి.వి. సత్యనారాయణరావు, బాధితుడైన శ్రీహరిరావు భౌతిక దాడికి దిగారు. కేసు నిరూపణ కావడంతో కోర్టు నిందితుడు ఎం.వి.వి. సత్యనారాయణరావుకు 3 నెలల జైలు శిక్ష మరియు 8 వేల రూపాయలు జరిమానా విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో మరో 20 రోజుల జైలు శిక్ష అనుభవించాలని ఆదేశించింది. బాధితుడి తరపున కాకినాడ న్యాయవాది తానాల వీర ప్రభాకర్ వాదనలు వినిపించారు.

## పొట్నూరి అప్పారావు మృతికి సిపిఎం నివాళి..



**పిఠాపురం,( మనసులో మాట) మార్చి 9 :** విశ్రాంత మున్సిపల్ కార్మికుడు, ప్రజానాట్య మండలి జిల్లా నాయకుడు పొట్నూరి అప్పారావు మృతికి సిపిఎం మండల నాయకులు ఘన నివాళులర్పించారు. అగ్రహారంలోని ఆయన నివాసంలో పార్థివ దేహంపై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ కుంచే చిన్న, సీనియర్ నాయకులు కోనేటి రాజు మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికుల సమస్యలపై సిఐటియు నేతగా అప్పారావు చేసిన పోరాటాలు స్మరణీయమన్నారు. ఆయన మృతి ప్రజా సంఘాలకు తీరని లోటని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు కె. నాగేశ్వరరావు, కుంచే మణి, కె. విశ్వనాథం,
వి. సూర్యనారాయణ పాల్గొన్నారు.

## రోడ్డు పనులు మొదలు పెట్టకపోతే
# కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో పెట్టిస్తా

### రోడ్లపై ఆలస్యం సహించం - ఎమ్మెల్యే రామకృష్ణ హెచ్చరిక



**నెల్లూరు /వెంకటగిరి(మనసులో మాట) మార్చి 9:** వెంకట గిరిబాలాయపల్లి రహదారి పనుల్లో కొనసాగుతున్న ఆలస్యంపై ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మరో రెండు రోజుల్లో పనులు ప్రారంభం కాకపోతే ప్రస్తుత కాంట్రాక్టర్‌ను మార్చాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా పనులు వాయిదా పడటాన్ని ఏమాత్రం సహించబోమని హెచ్చరించారు. వెంకటగిరి పట్టణములోని లోని తెలుగు గంగ అతిథి గృహంలో సోమవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆర్‌అండ్‌బీ అధికారులతో ఎమ్మెల్యే సమగ్రంగా చర్చించారు. ఈ రహదారి పనులకు ప్రభుత్వం ఇప్పటికే నిధులు మంజూరు చేసినప్పటికీ, ఇప్పటివరకు పనులు ప్రారంభం కాకపోవడం పట్ల ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రోడ్డు దుస్థితి కారణంగా ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యంగా రహదారిపై గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో కూడా పనులు ఆలస్యం కావడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. రెండు రోజుల్లో పనులు ప్రారంభం కాకపోతే కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి. అవసరమైతే వెంటనే కాంట్రాక్టర్‌ను మార్చాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. పనుల అమలుపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, నాణ్యత విషయంలో రాజీపడకూడదని కూడా స్పష్టంచేశారు. నియోజకవర్గంలో గుంతలు లేని రహదారులు నిర్మించడం తమ లక్ష్యమని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పేర్కొన్నారు. ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా అందించేందుకు రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని ఆర్‌అండ్‌బీ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధితో పేద, మధ్యతరగతి వర్గాలకు మేలు

### - కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**కొత్తపేట మనసులో మాట మార్చి 9..** ముఖ్యమంత్రి సహాయనిధితో పేద, మధ్యతరగతి వర్గాలకు ఎంతో మేలు జరుగుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. సోమవారం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో జరిగిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి కింద సహకారం అందిస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా సోమవారం రూ.51,32,571లు అందించడం జరిగిందన్నారు. మానవసేవే మాధవ సేవగా భావించి ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఎక్కడా లోటు లేకుండా సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులు ఇచ్చిన వెంటనే ముఖ్యమంత్రి సహాయనిధి కింద ఎప్పటికప్పుడు చెక్కులు మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. కొత్తపేట నియోజకవర్గ పరిధిలో ఎవరికైనా సీఎం రిలీఫ్ ఫండ్ అవసరమైతే ఆసుపత్రిలో బిల్లులు తమకు అందిస్తే సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. వైసీపీ పాలనలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎవ్వరికీ దొరికేది కాదని, వారికి కావలసిన కొద్దిమందికే పరిమితమయ్యేదని ఆయన విమర్శించారు. నేడు అర్హులైన అందరికీ ముఖ్యమంత్రి సహాయనిధి కింద ఆర్థిక సహాయం అందుతుందన్నారు. ఇంతటి బృహత్తరమైన కార్యక్రమాన్ని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు సర్వదా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఆత్రేయపురం మండలానికి చెందిన 24 మందికి రూ.22,49,532లు, రావులపాలెం మండలానికి చెందిన 20మందికి రూ.12,07,081లు, కొత్తపేట మండలానికి చెందిన 17మందికి రూ.9,86,235లు, ఆలమూరు మండలానికి చెందిన 12మందికి రూ.6,89,723లు, మొత్తం 66 రీయంబర్స్మెంట్,7 ఎల్వోసీలు కలిపి రూ.51,32,571ల విలువైన చెక్కులను అందజేశారు.

## జర్నలిస్టుల కుటుంబాలకు అండగా ఏపీడబ్ల్యూజేఎఫ్

**- జర్నలిస్టు దేగల చినబాబు కుటుంబానికి ఆర్థిక సహాయం గా చెక్కు అందజేత...**

**- ఏపీ డబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు**

**- వాతాడ నవీన్ రాజ్ ముమ్మిడి లక్ష్మణ్ - రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎం.డి అధికార్**



**అన్నవరం (మనసులో మాట) మార్చి 9..** ఇటీవల మృతి చెందిన ఏబీఎన్ అన్నవరం రిపోర్టర్ దేగల చినబాబు కుటుంబానికి జర్నలిస్టుల ఫెడరేషన్ అండగా నిలిచింది.

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో చినబాబు కుటుంబ సభ్యులకు సోమవారం ఆర్థిక సహాయం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు చినబాబు నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చినబాబు మరణం జర్నలిస్టు సమాజానికి తీరని లోటని వారు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఈ కష్టకాలంలో జర్నలిస్టుల ఫెడరేషన్ ఎప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వాతాడ నవీన్ రాజ్, ముమ్మిడి లక్ష్మణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అధికార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ చినబాబు జర్నలిజం రంగంలో ఎంతో అంకితభావంతో పనిచేసిన వ్యక్తి అని, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చేందుకు ఆయన ఎప్పుడూ ముందుండేవారని గుర్తుచేశారు. నిజాయితీ, నిబద్ధతతో వార్తలను అందించడంలో ఆయన చూపిన కృషి ఇతర జర్నలిస్టులకు ఆదర్శమని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ నిరంతరం కృషి చేస్తోందని, జర్నలిస్టులు లేదా వారి కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొన్నప్పుడు సహాయ సహకారాలు అందించేందుకు ముందుంటామని నాయకులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో చినబాబు కుటుంబానికి సంఘం తరపున ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. నిరంతరం పని ఒత్తిడితో జర్నలిజం వృత్తిని చేస్తున్న పలువురు అకస్మాత్తుగా మరణిస్తుండడంతో వారి కుటుంబాలు వీధిని పడుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకోవడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా చినబాబు కుటుంబ సభ్యులు ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సమయంలో జర్నలిస్టుల సంఘం అండగా నిలవడం తమకు ధైర్యాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు పురె త్రినాథ్, కే.వి.సత్యనారాయణ, శ్రీధర్, ఎస్. కే ఇమ్రాన్, దుర్గా శ్రీనివాస్, స్థానిక జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు రమణ, వెంకట్, ప్రసాద్, హరగోపాల్, ప్రవీణ్, లోవరాజు పడాల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## గాంధీనగర్ రైతుబజార్ సమస్యలపై కమిషనర్ దృష్టి

### పార్కింగ్ సమస్య పరిష్కారానికి చర్యలు - వీధి దీపాలు మరమ్మతు చేయాలని ఆదేశాలు



**కాకినాడ (మనసులో మాట) మార్చి 9..** కాకినాడ నగరంలోని గాంధీనగర్ రైతు బజార్ ప్రాంతంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు నగర పాలక సంస్థ చర్యలు తీసుకుంటుందని మున్సిపల్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు. సోమవారం ఉదయం కమిషనర్ సత్యనారాయణ 41వ డివిజన్ పరిధిలోని గాంధీనగర్ రైతు బజార్ ప్రాంతాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు బజార్ సమీపంలో ఉన్న సామూహిక మరుగుదొడ్లను తనిఖీ చేసి ప్రతిరోజూ శుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే మరుగుదొడ్ల సమీపంలో ఉన్న డంపర్ బిన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.

ఈ సందర్భంగా స్థానికులు రైతు బజార్ వద్ద పార్కింగ్ సమస్య తీవ్రంగా ఉందని, మార్కెట్ ప్రాంతంలో వీధి దీపాలు వెలగకపోవడంతో రాత్రి సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కమిషనర్ ఎస్టేట్ అధికారితో చర్చించి పార్కింగ్ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే పనిచేయని వీధి దీపాలను వెంటనే సరిచేసి వెలిగేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీచరణ్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ సత్తిబాబు, స్థానిక కమిటీ నాయకులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## చిన్నారి చికిత్సకు లక్ష రూపాయిల ఆర్థిక సాయం

ముమ్మిడివరం( మనసులో మాట) మార్చి 9. ముమ్మిడివరం మండలం అయినాపురం కోమటి చెరువు గ్రామానికి చెందిన ఈ పాప గుత్తాల రాంబాబు కుమార్తె సోనాక్షి పాప ఆడుకుంటూ వంట పొయ్యి లో పడిపోయి మొహం మొత్తం కాలిపోయింది. చికిత్స నిమిత్తం 10 లక్షల వరకు ఖర్చు అవుతుంది అని డాక్టర్స్ తెలిపారు. అయినాపురం గ్రామ సర్పంచ్ మోకా రామారావు కుమారుడు మోకా నవీన్ కుమార్ స్నేహితులు ( ఏలూరు జిల్లా,కొయ్యలగూడెం,కన్నాపురం) అయిన కన్నాపురం యువత దాదాపు 150 కి.మీ ప్రయాణం చేసి మన గ్రామానికి వచ్చి, సర్పంచ్ ఆధ్వర్యంలో గుత్తాల రాంబాబు కు ఒక లక్ష రూపాయలు నగదు సహాయం అందించటం జరిగింది. ఈ సందర్భం గా సర్పంచ్ రామారావు మాట్లాడుతూ కన్నాపురం యువతకు గ్రామ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలుపుతూ వారిని ప్రశంసించారు. అలాగే మరెన్నో సేవా కార్యక్రమాలు చెయ్యాలని కన్నాపురం యువతని కోరారు. అలాగే మీ వంతు గా ముందుకు వచ్చి బాధిత కుటుంబానికి సహాయం చెయ్యవలసిందిగా కోరారు.

## పెద్దాపురంలో గ్యాస్ సిలిండర్ లకు కటకట



**పెద్దాపురం (మనసులో మాట) మార్చు 9;** పెద్దాపురం పట్టణంలో గ్యాస్ సిలిండర్లకు భారీ కొరత ఏర్పడింది. సామాన్య ప్రజలకు గ్యాస్ సిలిండర్లు అందరి ద్రాక్షలా మరినట్లు ప్రజలు వాపోతున్నారు. ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధాన్ని ఆసరాగా చేసుకుని ఇంధన సరఫరా సంస్థలు గ్యాస్ ధరలను ఇప్పటికే భారీగా పెంచడం జరిగింది. కమర్షియల్ సిలిండర్కు 115 రూపాయలు, డొమెస్టిక్ సిలిండర్లకు 65 రూపాయల వంతెన ధరలబారం అందించింది. అయినప్పటికీ గ్యాస్ ఏజెన్సీల నుండి సిలిండర్లు లభించడం, డెలివరీ బాయ్ కూడా స్పందించడం లేదని ప్రజలు వాపోతున్నారు. కమర్షియల్ సిలిండర్లను వినియోగించే హోటల్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, ఇతర వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించే వ్యాపార దుకాణాలకు మాత్రం పూర్తిస్థాయిలో డొమెస్టిక్ సిలిండర్ల సరఫరా జరుగుతున్న విషయం బహిరంగ రహస్యమే. 150 నుండి 300 రూపాయల వరకు అధికంగా చెల్లిస్తే మాత్రం బ్లాక్లో గ్యాస్ సిలిండర్లు లభించడం ఇక్కడి ప్రత్యేకతగా పేర్కొనవచ్చు. గ్యాస్ ఏజెన్సీనిర్వహకుల కొను సన్నాల్లోనే డొమెస్టిక్ సిలిండర్లన్నీ హోటల్స్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు తరలిపోతున్న విషయం బహిరంగ రహస్యమే. సివిల్ సప్లై అధికారులు మాత్రం స్పందించకపోవడం వారి పనితనానికి,చిత్తశుద్ధికి నిదర్శనంగా పేర్కొనవచ్చు. పెద్దాపురం కేంద్రంగా జరుగుతున్న అక్రమ గ్యాస్ దందా పై విజిలెన్స్ అధికారులు దర్యాప్తు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## వాడపల్లి వెంకన్నను దర్శించిన కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు దంపతులు



కొత్తపేట మనసులో మార్చి 9.. ఏడువారాల వెంకన్నగా పేరుపొందిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సోమవారం తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు దంపతులు స్వామివారిని దర్శించు ఉన్నారు . ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు ప్రత్యేక దర్శనం చేయించి స్వామి తీర్థప్రసాదాలు, వేద ఆశీర్వచనం, స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పటిష్టతే లక్ష్యంగా పనిచేస్తా

### - పార్టీ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి రాచర్ల రమేష్



**ఏలేశ్వరం (మనసులో మాట) మార్చి 9..** ఏలేశ్వరం పట్టణంకు చెందిన రాచర్ల రమేష్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ సెక్రెటరీగా నియమితులైయ్యారు ఈసందర్భంగా, ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు,ని వారి నివాసంలో ఈ రోజు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా రమేష్,ని ముద్రగడ గిరి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలుపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పార్టీ విజయం కోసం కష్టపడి పని చేస్తానని నాపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతపై అంకితభావం పనిచేస్తానని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. పట్టణ వైసిపి పార్టీ అద్యక్షులు సిడగం వెంకటేశ్వరరావు, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి బదిరెడ్డి గోవింద్ , పేకల జాన్ బాబు, సఖిరెడ్డి బుజ్జి , లోగేష్ శేఖర్,సిరిపు రపు రాజేష్,లు రాచర్ల రమేష్ ను అభినందించిన వారిలో ఉన్నారు.



## పిజిఆర్ యస్ లో అందిన ప్రతి అర్జీ రీఓపెన్ కాకుండా నాణ్యమైన పరిష్కారం చూపాలి

- దరఖాస్తులోని అంశాలపై క్షేత్రస్థాయిలో పరిశీలించాలి
- ధరఖాస్తులు పరిష్కారంలో అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
- పిజిఆర్ యస్ లో అందిన అర్జీలు 271.
- జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...



**ఏలూరు, మార్చి , 9(మనసులో మాట)..** జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజాసమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు యల్.దేవకిదేవి, ఎస్సీ కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటి, తదితరులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ పిజిఆర్ యస్ లో అందిన ప్రతి అర్జీ రీఓపెన్ కాకుండా నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పిజిఆర్ యస్ లో అందిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదని , కావున అధికారులు ధరఖాస్తులో తెలియజేసిన విషయాలపై క్షేత్రస్థాయిలో విచారణ చేసి, నిబంధనల మేరకు పరిష్కరించాలన్నారు. క్షేత్రస్థాయిలో ఉత్పన్నమయ్యే సమస్యలకు క్షేత్రస్థాయిలోనే పరిష్కారం చేసి అర్జీలు రీఓపెన్‌కు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. భూ సమస్యలు రెవిన్యూ క్లినిక్ ద్వారా పరిష్కరించుకోవాలని కోరారు.

**అందిన అర్జీలలో కొన్ని ..**

పెదవేగి మండలం ముందూరు గ్రామానికి చెందిన కాసగాని రమాదేవి తన దరఖాస్తులో తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయవలసిందిగా కోరారు. చింతలపూడి మండలం రేచెర్ల గ్రామానికి చెందిన మూడి వెంకటేశ్వరరావు తన దరఖాస్తులో తాను కాన్సర్ తో బాధపడుతున్నానని తనకు పెన్షన్ మంజూరు చేయవలసిందిగా కోరారు. పెదవేగి మండలం దుగ్గిరాల గ్రామానికి చెందిన పోతుల పద్మనాలిని తన దరఖాస్తులో తమ భూమిని 22ఏ జాబితాలో నుండి తొలగించవలసిందిగా కోరారు. దెందులూరు మండలం రామారావుగూడెం నకు చెందిన దాసరి తులసమ్మ తన కొడుకు తన ఇంటిని తీసుకుని తనను వెళ్లిపొమ్మంటున్నాడని తనకు న్యాయం చేయాలి కోరారు. ముదినేపల్లి కి చెందిన ఎన్ . విక్టర్ పాల్ తన దరఖాస్తులో తమ గ్రామంలో చేపల చెరువు యజమాని తన చేపల చెరువులో కలుషిత నీటిని తమ ప్లాట్ లోనికి వదులుతున్నారని తమకు న్యాయం చేయాలనీ కోరారు. పెదవేగి మండలం న్యాయంపల్లికి చెందిన ఎన్ . సలోమి తన దరఖాస్తులో తన భూమిని కృష్ణ అనే వ్యక్తి ఆక్రమించాడని తనకు న్యాయం చేయాలనీ కోరారు. సదరు దరఖాస్తులను పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. సోమవారం జరిగిన పిజిఆర్ యస్ కార్యక్రమంలో 271 అర్జీలు అందాయి.

## చర్చి పాస్టర్ పై కేసు నమోదు

**ముమ్మిడివరం (మనసులో మాట )మార్చి 9.** వివిధ మతాలు, వర్గాల మధ్య మత విద్వేషాలు లేపే విధంగా ప్రసంగించిన చర్చి పాస్టర్ పై కేసు నమోదు చేసినట్లు ముమ్మిడివరం పోలీసులు తెలిపారు. ముమ్మిడివరం మండలం అనాతవరం శివారు సింగరాయపాలెం చర్చిలో మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాస్టర్ బి చంటి దొర ఎలియాస్ డేనియల్ కెనడి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పైన సనాతన ధర్మం పైన అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ఫిర్యాదులు రావడంతో అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముమ్మిడివరం ఎస్సై డి జ్వాలా సాగర్ తెలిపారు. వివిధ మతాలు, వర్గాల మధ్య మత విద్వేషాలు లేపే విధంగా ప్రసంగించిన చర్చి పాస్టర్ పై కేసు నమోదు చేసినట్లు ముమ్మిడివరం పోలీసులు తెలిపారు. ముమ్మిడివరం మండలం అనాతవరం శివారు సింగరాయపాలెం చర్చిలో మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాస్టర్ బి చంటి దొర ఎలియాస్ డేనియల్ కెనడి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పైన సనాతన ధర్మం పైన అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ఫిర్యాదులు రావడంతో అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముమ్మిడివరం ఎస్సై డి జ్వాలా సాగర్ తెలిపారు.

# పిజిఆర్ఎస్ కు 450 అర్జీలు రాక - రెవెన్యూ క్లినిక్ కు 25 అర్జీలు..

### సకాలంలో నాణ్యతతో అర్జీల పరిష్కారం చేయాలి - కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి



**కాకినాడ (మనసులో మాట) మార్చి 9..** ప్రజా సమస్యలపై అందిన అర్జీల పరిష్కారం పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి సకాలంలో నాణ్యతతో కూడిన పరిష్కరాం అందించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు జరిగాయి. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, సీపీవో పీ.త్రినాథ్, డీఆర్డీఏ పీడీ జి.శ్రీనివాసరావు, డీ.ఎం.హెచ్.ఓ డా.జె.నరసిహనాయక్, జిల్లా ఉపాధి అధికారి జీ.శ్రీనివాసరావు డీఎల్పీవో వాసుదేవరావు తదితర ఉన్నత అధికారులతో కలిసి హాజరై, జిల్లా చుట్టు పక్కల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు, దరఖాస్తు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం, సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, మురికి కాలువలపై ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుధ్యం వంటి అంశాలపై మొత్తం-450 అర్జీలు అందాయని ఆయన వెల్లడించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి మాట్లాడుతూ ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కరించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా ప్రజా సమస్యలపై పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందుతున్న అర్జీలపై అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి ప్రత్యేక దృష్టితో పరిష్కరించాలన్నారు. ఆయా శాఖలలో ఒకే అంశంపై మళ్లీ మళ్లీ అర్జీలు నమోదు అవ్వడానికి గల కారణాలు సంబంధిత అధికారులు సమగ్రంగా అధ్యయనం చేసి, అర్జీదారుని సమస్యకు తగిన పరిష్కారం సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. శాఖల వారిగా పరిష్కరించిన అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సూచించారు.

**రెవెన్యూ క్లినిక్ కు 25 అర్జీలు...**

రెవిన్యూ అంశాలలోని సమస్యల పరిష్కారం నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ వివేకానంద హాలు పైన జరిగింది. ఈ కార్యక్రమంలో డీఆర్వో తిప్పే నాయక్ కెఆర్ఆర్సీ ఎస్డీసీ జి.రత్నమణి, పెద్దాపురం ఆర్డీవో ఎన్.శ్రీధర్ లతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే, భూముల వివరాలు ఆన్ లైన్ లో నమోదు, జాయింట్ ఎల్పీఎంలు, 22ఏలోని భూములు, సర్వే నెంబర్లు ఇతర రెవెన్యూ అంశాలపై మొత్తం -25 అర్జీలు అందాయని డీఆర్వో వెంకటరావు తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి తిప్పే నాయక్ రెవెన్యూ డివిజన్ అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లతో అర్జీల పరిష్కార పురోగతిపై సమీక్ష నిర్వహించి ఈ అర్జీలను గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లు, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విలువలు ఉన్న నేత జనసేన రథసారథి పవన్ కళ్యాణ్

### - సామజిక వేత్త చలంచర్ల



**కాకినాడ (మనసులో మాట )మార్చి 9..** విలువలతో కూడిన రాజకీయాలు చేస్తూ... ప్రజలకు, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తానున్నానంటూ ఆపన్న హస్తం అందిస్తున్న జనసేన పార్టీ రథసారథి పవన్ కళ్యాణ్ అని సామాజిక వేత్త చలంచర్ల వెంకట సత్య నాగేంద్రన్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది .ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వం స్వీకరించిన చలంచర్ల మాట్లాడుతూ దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని రీతిలో కార్యకర్తల సంక్షేమ0, కుటుంబ సభ్యుల భద్రతకు పెద్దపీట వేసిన చరిత్ర పవన్ కళ్యాణ్ కు దక్కిందన్నారు . ఇప్పటికే సుమారు వెయ్యి మందికి పైగా సభ్యుల కుటుంబాలకు రూ. 41.63 కోట్లు ప్రమాద భీమా కింద అందించడం గొప్ప విషయమని అన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలకు ప్రభావితమై తాను పార్టీ సభ్యత్వం స్వీకరిస్తున్నానని చలంచర్ల తెలిపారు. పార్టీ నాయకులు తాటికాయల వీరబాబు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిడుగు సూర్యనారాయణమూర్తి, రవిశంకర్ పట్నాయక్, సిహెచ్. సుబ్బారావు, రాజా, ప్రసాద్ నాయుడు ,ఎస్. శ్రీ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు వృత్తిలో మెలకువలు నేర్చుకోవాలి

### - సీనియర్ జర్నలిస్టులకు సన్మానం



**కాకినాడ (మనసులో మాట) మార్చి 9..** జర్నలిస్టు రంగం లోకి ఎంతోమంది వస్తున్నారని వారు జర్నలిస్టు విలువలు, వృత్తి నైపుణ్యం కలిగి ప్రతి ఒక్క విషయంపై పరిజ్ఞానం ఉండాలని కాకినాడ చెందిన సీనియర్ జర్నలిస్టులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. రోజురోజుకీ వృత్తిలో మార్పులు వస్తున్నాయని దానికి అనుగుణంగా అందరూ నైపుణ్యనతను చెందెందుకు తోటి విలేరులైన సీనియర్ల ద్వారా అడిగి తెలుసుకుని రాణించాలని సూచించారు. ఆదివారం చిన్న, మధ్య తరహా దినపత్రికల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తుని మండలం లోవ శ్రీ తలుపులమ్మ తల్లి యాత్రకు కాకినాడకు చెందిన పలువురు విలేకరులు వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడ అమ్మవారి దర్శనం అనంతరం విలేకరులతో చిరు సమావేశాన్ని సంఘం అధ్యక్షుడు రాయవరపు ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు వృత్తిలో సుదీర్ఘకాలం పనిచేసిన నలుగురు సీనియర్లకు శాలువాలు కప్పి స్వీట్లు, పండ్లను అందించి వారిని గౌరవించారు. సీనియర్ జర్నలిస్టు టీ. మధుసూదన్ రావు, బొడ్డు వెంకటరమణ, నక్కా చిట్టిబాబు, కోనేటి శ్రీనివాస్'లను గౌరవ మర్యాదలతో సన్మానించి వారి చెప్పిన విషయాలను, సలహాలు, సూచనలను సభ్యులు శ్రద్ధగా విన్నారు. సంఘం ఆధ్వర్యంలో విలేకరులకు వృత్తి నైపుణ్య శిక్షణ తరగతులను ఏర్పాటు చేసి వారిలో నూతన మెళకువలు, వృత్తి నైపుణ్యం పెంచాలని తమ అభిప్రాయంలను వ్యక్తం చేశారు. ఈ తరహా కార్యక్రమాల ద్వారా నిత్యం బిజీగా ఉండే విలేకరుల మనసు ప్రశాంతత కలుగుతుందని వారు అన్నారు. కాకినాడ నగరంలో జర్నలిస్టుల ఐక్యత సాధన కోసం తన మిత్రుల సహకారంతో ఈ తరహా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు రాయవరపు ప్రభాకర్ చెప్పారు. ఈ కార్యక్రమాన్ని కాకినాడతో పాటుగా పరిసర ప్రాంతాలకు చెందిన సుమారు 35 మందిపై జర్నలిస్టులు హాజరై విజయవంతం చేశారు.

### వేట్లపాలెం బాణాసంచా కేంద్రం పేలుడు ఘటనలో సేవలందించిన

## మహిళా అధికారులకు ఘన సత్కారం



**కాకినాడ (మనసులో మాట ) మార్చి 9..** కాకినాడ జిల్లా వేట్లపాలెం గ్రామంలోని బాణాసంచా తయారీ కేంద్రంలో ఇటీవల చోటుచేసుకున్న పేలుడు ఘటన సమయంలో వెంటనే స్పందించి సహాయక చర్యల్లో చురుకుగా పాల్గొని బాధితులకు సేవలందించిన ఇద్దరు మహిళా అధికారులను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఘనంగా సత్కరించారు.

రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఆదేశాల మేరకు కాకినాడలోని ఆయన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పెద్దాపురం ఎస్ఐ మౌనిక, సామర్లకోట ఎంపీడీవో హిమా మహేశ్వరిలకు కార్యాలయం ఇన్‌చార్జ్ మేకా లక్ష్మణ్ మూర్తి, కాకినాడ నగరపాలక సంస్థ మాజీ డిప్యూటీ మేయర్ అరిగెల శ్రీనివాసరావు (బున్ని) పుష్పగుచ్చాలను అందించి, శాలువా కప్పి సత్కరించారు..

ఈ సందర్భంగా కార్యాలయం ఇంచార్జ్ మేకా లక్ష్మణ్ మూర్తి మాట్లాడుతూ వేట్లపాలెం పేలుడు ఘటన సమయంలో పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ వెంటనే ఘటన స్థలానికి చేరుకుని గాయపడిన వారికి సహాయక చర్యలు చేపట్టడం, స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ బాధితులకు తక్షణ సహాయం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రమాదకర పరిస్థితుల్లో కూడా ధైర్యసాహసాలతో విధులు నిర్వహిస్తూ మానవత్వాన్ని చాటారని కొనియాడారు.

మహిళలు అన్ని రంగాల్లో తమ ప్రతిభను నిరూపించుకుంటూ సమాజానికి సేవలందిస్తున్నారని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళా అధికారులు చూపిన ధైర్యం, సేవాభావం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. సమాజానికి విశిష్ట సేవలందించిన మహిళలను మహిళా దినోత్సవం సందర్భంగా సత్కరించడం గర్వకారణమని అన్నారు.

ఈ సందర్భంగా ఎస్ఐ మౌనిక, ఎంపీడీవో హిమా మహేశ్వరి మాట్లాడుతూ వేట్లపాలెం ఘటన చాలా దుర దృష్టకరమని పేర్కొన్నారు. విధుల్లో భాగంగా బాధితులను ఆదుకోవడం తమ బాధ్యతగా భావించి సహాయక చర్యల్లో పాల్గొన్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీతో పాటు మొత్తం జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయడం వల్ల సహాయక చర్యలు సమర్థవంతంగా నిర్వహించగలిగామని చెప్పారు. తమ సేవలను గుర్తించి సత్కరించిన రాజ్యసభ సభ్యులు శ్రీ సానా సతీష్ బాబు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అంకమరెడ్డి రామునాయుడు,ఆనంద్ న్యూటన్,లాయర్ దుర్గాప్రసాద్,జిన్నూరు బాబ్జి, బర్ల శ్రీనివాస్,కోటిపల్లి సతీష్,బొబ్బిలి దొరబాబు, పబ్బినీడి అజయ్ కుమార్, కార్యాలయ సిబ్బంది, స్థానిక నాయకులు మరియు ఇతరులు పాల్గొన్నారు.



కోనసీమ జిల్లాలో భారీ దొంగతనం కేసు ఛేదించిన పోలీసులు

### రూ.32.40 లక్షల సొత్తు స్వాధీనం

## ముగ్గురి అరెస్ట్!

**అమలాపురం( మనసులోమాట) మార్చి 9:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రాత్రి వేళల్లో ఇళ్ల తాళాలు పగులగొట్టి వరుస చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు అమలాపురం ఎస్పీ కార్యాలయం లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నిందితుల వివరాలను జిల్లా ఎస్పీ రాహుల్ మీనా వెల్లడించారు. ఫిబ్రవరి 14, 2026న ఆలమూరు పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నంబర్ 22/2026 (సెక్షన్లు 331(4), 305 దీమీ) కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు ముమ్మర గాలింపు చేపట్టారు. ఆలమూరు, కపిలేశ్వరపురం మండలాల్లో వరుసగా జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక నిఘా ఉంచిన పోలీసులు ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

**అరెస్టయిన నిందితులు:** కంద్రె రాజు అలియాస్ చిన్న (22), సన్నపు వెంకట రమణ అలియాస్ వెంకన్న (20), ఉంద్రి ఆనంద్ కుమార్ (22) నిందితుల వద్ద నుంచి సుమారు 203.650 గ్రాముల బంగారు ఆభరణాలు, 765 గ్రాముల వెండి వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ సుమారు రూ. 32,40,000 ఉంటుందని అంచనా. క్లిష్టమైన ఈ కేసును తక్కువ సమయంలో ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన డీఎస్పీ మురళీమోహన్, సీఐ విద్యాసాగర్, సీసీఎస్ సీఐ గజేంద్ర, సిబ్బందిని జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ప్రత్యేకంగా అభినందించారు.

### జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో..

## ఫిర్యాదుల స్వీకరణ, సత్వర పరిష్కారానికి జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఆదేశాలు..



**కాకినాడ (మనసులో మాట) మార్చి 9..** కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ మొత్తం 58 ఫిర్యాదులను స్వీకరించారు. వాటిలో భూ తగాదాలు 13, కుటుంబ కలహాలు 20, ఇతర విభాగాలకు చెందినవి 25 గా గుర్తించబడ్డాయి. ఈ సందర్భంగా ఎస్పీ జి. బిందు మాధవ్ సంబంధిత అధికారులను ఆదేశిస్తూ ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి వాస్తవాలు నిర్ధారించగానే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని 7 రోజుల లోపు విచారణ పూర్తిచేసి తగిన పరిష్కారం చూపాలని వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలని సూచించారు. ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను విన్న ఎస్పీ గారు ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన కర్తవ్యమని, ప్రజా సమస్యలను న్యాయపరంగా పరిష్కరించడంలో కాకినాడ జిల్లా పోలీసులు పని చేస్తున్నారని తెలిపారు.

## దీర్ఘకాలిక డ్రైనేజీ సమస్యలకు మోక్షం

### రూ. 97 లక్షల వ్యయంతో పలు డ్రైనేజీ నిర్మాణాలకు ఎమ్మెల్యే దాట్ల శంకుస్థాపనలు



**తాళ్లరేవు (మనసులో మాట) మార్చి 09:** మండల పరిధిలోని కోరంగి పంచాయతీ సీతారామపురం గ్రామంలో దీర్ఘకాలిక డ్రైనేజీ సమస్యలకు మోక్షం కలగనుంది. గ్రామంలో రూ.97 లక్షల వ్యయంతో నిర్మించనున్న పలు డ్రైనేజీ నిర్మాణాలకు ముమ్మిడివరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు సోమవారం శంకుస్థాపన చేశారు. ఆక్వా వ్యర్థాలతో అపరిశుభ్రంగా ఉన్న డ్రైనేజీలతో ప్రజలు వ్యాపారులు అనేక అవస్థలు పడ్డారు. ఈ నేపథ్యంలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీలలో పూడికలను తొలగించి కొత్త డ్రైనేజీల నిర్మాణం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే సుబ్బరాజు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో సిసి రహదారులు డ్రైనేజీల నిర్మాణాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. తాళ్ళరేవు బైపాస్ జాతీయ రహదారి నుంచి గ్రామంలోకి వచ్చే ప్రధాన రహదారులను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ టేకుమూడీ లక్ష్మణరావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు దూళిపూడి వెంకటరమణ, కోరంగి సర్పంచ్ పెయ్యల మంగేష్, నాయకులు పొన్నమండ రామలక్ష్మి, వాడ్రేవు వీరబాబు, కొత్తూరు కాశి ఈశ్వరుడు, కొప్పిశెట్టి చంటి, చంద్రాల అబ్బు, బండారు దొరబాబు హేమలత తదితరులు పాల్గొన్నారు.



## ఏలేశ్వరం మండలం పరిమితడక పామాయిల్ తోటలో గేది పై దాడి చేసిన పెద్దపులి

**ఏలేశ్వరం (మనసులో మాట) మార్చి 9..** ఏలేశ్వరం మండలం పరంతడక గ్రామసమీపంలో పామాయిల్ తోటలో కట్టి ఉన్న గేదెపై పులి దాడి చేసిన సంఘటనలో గేదె మృతి చెందింది. ఆదివారం రాత్రి పెద్దపులి పాడి గేదెపై దాడి చేసిన సంఘటనతో ఆ ప్రాంతమంతా ఉలిక్కిపడింది. గత వారం రోజులుగా పులి సంచారంతో ఏలేశ్వరం మండలం మద్రి పంచాయతీలోని కంబాలపాలెం తిమ్మాపురం తదితర గ్రామాలలో పెద్ద పులి సంచారంతో ఆవు దూడ తో పాటు ఆదివారం రాత్రి జరిగిన పెద్దపులి పరిమితడక లోని పామాయిల్ తోటలో గేదెను చంపిన సంఘటనతో ఆ ప్రాంతమంతా గుప్పెట్లో ప్రజలు జీవిస్తున్నారు. ఈ సంఘటన జరిగిన విధానంపై గ్రామస్తులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించడంతో సోమవారం సంఘటన స్థలాన్ని ఏలేశ్వరం అటవీ శాఖ అధికారులు రెవెన్యూ శాఖ అధికారులు పోలీస్ అధికారులు పరిశీలించి పులి సంచరించిన నమూనాలను సేకరించి నిర్ధారించారు. పులి ఆ ప్రాంతం నుండి రాజవొమ్మంగి మండలం బొర్నగూడెం అటవీ ప్రాంతానికి వెళ్లినట్లు అధికారులు పులి మెడలో ఉన్న జియో టాక్ ఆధారంగా వెల్లడించారు. ఏది ఏమైనా పులిసంచారంతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని రాత్రి సమయంలో ఎవరు ఒంటరిగా బయటకు వెళ్ళద్దని అటవీ శాఖ అధికారులతో పాటు ఇతర అధికారులు ప్రజలను ఈ సందర్భంగా హెచ్చరించారు.

## ప్రపంచ నీటి కాసుల (గ్లాకోమా) వ్యాధి వారోత్సవాల్లో భాగంగా.. అవగాహన సదస్సులు

### డి ఎం అండ్ హెచ్ ఓ డా. జె.నరసింహా నాయక్







జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయం లో ప్రపంచ గ్లకోమ( నీటి కాసుల వ్యాధి ) వారోత్సవాలు లో బాగంగా, జిల్లా అందత్వ నివారణ సంస్త మరియు శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి, డి ఎం అండ్ హెచ్ ఓ కాకినాడ కార్యాలయ సిబ్బంది సహకారంతో కంటి పరీక్షలు, గ్లకోమ పై అవగాహనా సదస్సు నిర్వహణ గురించి.
మార్చి 8 వ తేది నుండి 14 వ తేది వరకు జరిగే ప్రపంచ గ్లకోమ( నీటి కాసుల వ్యాధి ) వారోత్సవాలు లో బాగంగా, జిల్లా అందత్వ నివారణ సంస్థ శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి ,కాకినాడ వారి సహకారంతో డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయ సిబ్బందికి కంటి పరీక్షలు మరియు గ్లకోమ పై అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది.
థీం గ్లాకోమా లేని ప్రపంచం కోసం ఐక్యత అనే ఇతివృత్తం తో 84 మంది కార్యాలయ సిబ్బందికి కంటి పరీక్షలు మరియు గ్లకోమ పై అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. 54 మందికి కంటి అద్దాల ఆవశ్యకత గుర్తించారు.
ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జె.నరసింహా నాయక్ మాట్లాడుతూ ,కంటి లోపల నీటి వత్తిడి పెరగడం వలన సున్నితమైన కంటి నరంలో మార్పులవల్ల చూపు తగ్గుతుందని, ముందుగా గుర్తించి, నీటి వత్తిడికి మందులు సక్రమంగా వాడడం వల్ల గ్లాకోమా వ్యాధిని నివారించవచ్చని ,క్రమం తప్పకుండ ప్రతీ ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో డి.యం.వొ. డా.ఐ.ప్రభాకర్, ఎ.ఒ.శ్రీమతి జి.దేవకుమారి, , జిల్లా అందత్వ నివారణ మేనేజర్ డా.వి.శ్రీవిద్య, , డా.కమల్నాద్. డా.ప్రత్యూష ఆఫ్తాలమిక్ ఆఫీసర్లు కె.చంద్రశేఖర్,యోగేశ్వరి,రజిత, శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి ,కాకినాడ సిబ్బంది సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# లాడ్జిలో ఐదుగురు దొంగలు అరెస్ట్ 51 లక్షల సొత్తు స్వాధీనం

## - ఏ ఎస్ పి పాటిల్ దేవరాజ్ మనీష్..





**కాకినాడ (మనసులో మాట) మార్చి 9** .. కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఆదేశాల ప్రకారం కాకినాడ సబ్ డివిజన్ ఏ.ఎస్.పి పాటిల్ దేవరాజ్ మనిష్ పర్యవేక్షణలో పిఠాపురం సర్కిల్ పరిధిలో, ఇతర పోలీస్ స్టేషన్ల పరిధిలో గత సంవత్సర కాలంగా జరుగుతున్న రాత్రిపూట ఇంటి దొంగతనాల కేసులను డిటెక్ట్ చేయాలన్న ఉత్తర్వులపై పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాసు వారి సర్కిల్ ఎస్సైలు, క్రైమ్ సిబ్బంది మరియు పోలీస్ స్టేషన్లో సిబ్బందితో నాలుగు బృందాలను ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఎంతో చాకచక్యంగా ముద్దాయిల గురించి ఆచూకీ తెలుసుకొని
ఆదివారం గొల్లప్రోలు ఎస్ ఐ కి రాబడిన సమాచారం మేరకు గొల్లప్రోలు పోలీస్ స్టేషన్ కేసు లో పిఠాపురం టౌన్ రైల్వేస్టేషన్ రోడ్డు నందు ఒక లాడ్జి రూమ్ లో ఉన్న 5 గురు ముద్దాయి లను గుర్తించి వారిని అరెస్ట్ చేసినారు.
వల్లి లక్ష్మణ్ కుమార్ (రాజేంద్రనగర్, గైగోలు పాడు, కాకినాడ) (ప్రస్తుతం తాళ్లరేవు మండలం నీలపల్లి గ్రామం.విత్తనాల దుర్గా ప్రసాద్ కిర్లంపూడి గ్రామం మండలం. (ప్రస్తుతం రాయుడు పాలెం, ఏపీ ఎస్ పి వెనుక, కాకినాడ).మజ్జి నరేంద్ర కుమార్ ,( శ్రీనివాస్ అపార్ట్మెంట్, ఒలేటి వారి వీధి, కాకినాడ.) ప్రస్తుతం ప్రతాప్ నగర్ లో నివాసం ఉంటున్నాడు.వల్లి రామ్ కుమార్ (రాజేంద్రనగర్, గైగులపాడు, కాకినాడ ప్రస్తుతం నీలపల్లి గ్రామం, తాళ్లరేవు మండలం.)బీర సింహాచలం (కాకినాడ లోని అంబేద్కర్ కాలనీ గైగులు పాడు ) ఈ ఐదుగురు ముద్దాయిలు కొరింగ, పెద్దాపురం, తిమ్మాపురం, ప్రత్తిపాడు పిఠాపురం రూరల్, పిఠాపురం టౌన్, యు.కొత్తపల్లి, గొల్లప్రోలు, కిర్లంపూడి పోలీస్ స్టేషన్ ల పరిధిలో తాళం వేసిన ఇండ్ల లో పగటి పూట రెక్కి చేసి రాత్రి వేళలో సదరు ఇంటి వద్ద హౌస్ లాక్ బ్రేకింగ్ నేరం లకు పాల్పడుతూ బంగారం మరియు వెండి వస్తువులను దొంగతనం చేసినారు. అంతే కాకుండా వాటితో పాటు గొల్లప్రోలు, పిఠాపురం టౌన్, పిఠాపురం రూరల్ మరియు యు . కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పలు ప్రదేశంలలో మోటార్ సైకిల్ నేరం లకు పాల్పడినారు. ఈ నేరములలో మొత్తం సుమారు 255.1 గ్రాములు బంగారు వస్తువులను, సుమారు 1760 గ్రాములు వెండి వస్తువులను వారి వద్ద నుండి రికవరీ చేయ్యడం జరిగిందన్నారు. అదే విధంగా వారి వద్ద నుండి 7 కేసు లలో 9 మోటార్ సైకిల్ లను మరియు నేరం చేసిన సొమ్ము తో కొనుగోలు చేసి నేరం చెయ్యు సమయంలో ఉపయోగించిన ఆటో ను కూడా రికవరీ చెయ్యడం జరిగినది. రికవరీ అయినా సొత్తు వివరాలు ఇలా ఉన్నాయి. బంగారం 255 గ్రాములు,వెండి 1760 గ్రాములు, మోటార్ సైకిల్లు ( 9 ద్విచక్ర వాహనాలు) సోరీ సొత్తు విలువ సుమారుగా 51 లక్షల రూపాయలు ఖరీదు చేస్తుందన్నారు.

# అమలాపురం ఆర్టీసీ డిపో లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**అమలాపురం( మనసులోమాట) మార్చి9:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని అమలాపురం ఆర్టీసీ డిపో గ్యారేజ్ నందు కోనసీమ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోడసకుర్రు హైస్కూల్ హెచ్ ఎం సుభాషిణి విచ్చేసి ప్రసంగించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉంటున్నారని, మహిళలకు ఉన్నత విద్యతో సాధికారత లభిస్తుందని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని నాలుగు డిపోల నుంచి ఉత్తమ మహిళా ఉద్యోగులను నగదు బహుమతితో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అమలాపురం డిపో మేనేజర్ ఖాచీ శర్మ రామచంద్రపురం డిపో మేనేజర్ భాస్కర రావు రాజోలు డిపో మేనేజర్ జేమ్స్ రావులపాలెం డిపో మేనేజర్ ఎంచీ కుమార్ అసిస్టెంట్ ఇంజనీర్ గంగుమళ్ల రామలక్ష్మి దేవి, అసిస్టెంట్ మేనేజర్లు ప్రతిమాకుమారి, అచ్యుతాంబ, నాలుగు డిపోల సూపర్వైజర్లు మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిర్ణీత సమయంలో ప్రజల ఫిర్యాదుల పరిష్కారానికి కృషి

## - పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు



**పల్నాడు, మార్చి 9, (మనసులో మాట):** నిర్ణీత సమయంలో ప్రజల ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఆదేశించారు. సోమవారం పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. పి జి ఆర్ ఎస్ లో ఆర్థిక సమస్యలు, కుటుంబ సమస్యలు, పలు మోసాలకు సంబంధించిన సమస్యలు, బెదిరింపులు, ఆక్రమణలు వంటి పలు అంశాలకు సంబంధించిన 62 ఫిర్యాదులను ప్రజలు పోలీస్ అధికారులకు అందజేయగా,వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, వాటిని పరిష్కరించే పోలీస్ అధికారులకు వాటిని రిఫర్ చేయడం జరిగిందన్నారు. వచ్చిన మహిళలు, వృద్ధులకు సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారం పట్ల ప్రత్యేక దృష్టి సారించి,క్షేత్రస్థాయిలో విచారణ వేగవంతం చేసి, చట్ట ప్రకారం వారికి న్యాయం చేయాలని పోలీస్ అధికారులకు ఎస్పీ సూచించారు.

గుంటూరు పట్టణ నివాసి అయిన ఫిర్యాదికి నూజెండ్ల మండలం చింతలచెరువు గ్రామంలో, ఫిర్యాది కుటుంబానికి చెందిన భూమి మొత్తం 10 ఎకరాలు 60 సెంట్లు అప్పట్లో విధుల నిర్వర్తించిన వీఆర్వో మరియు ఫిర్యాది తమ్ముడు ఇద్దరు కలిసి అక్రమం చేసినట్లు, తప్పుడు ఎంట్రీలు చేసినట్లు వీఆర్వో సంతకం ద్వారా రికార్డులకు చట్టబద్ధత కల్పించడానికి ప్రయత్నించినట్లు కావున ఫిర్యాది తమ్ముడు పై అప్పటి వీఆర్వో పైన చట్టరీత్యా చర్యలు తీసుకొని న్యాయం చేయవలసిందిగా ఎస్పీని కలిసి ఫిర్యాదు చేయటం జరిగింది.

అచ్చంపేట మండలం వేల్పూరు గ్రామానికి చెందిన ఫిర్యాది వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నట్లు, వారికి ఇద్దరు మగపిల్లలు, ఒక ఆడపిల్ల సంతానము కాగా, ఫిర్యాది పెద్ద కుమారునికి వివాహం చేయగా కుమారుడు తాటి చెట్టు నుండి పడిపోయి నడుములు విరిగిపోయినట్లు, అందుకు గాను కోడలు వెళ్లిపోయినట్లు, రెండవ కుమారునికి వివాహము కాగా ఆడపిల్లకు వివాహం ఇంకా అవ్వనట్లు, ఆడపిల్ల గుంటూరులో మెడికల్ షాప్ లో గుమస్తా గా పని చేస్తూ ఫిర్యాదుకి ఎంతో కొంత ఆదుకుంటున్నట్లు, ఫిర్యాదు రెండవ కుమారుడు ఆరోగ్యంగా ఉన్నాడని, తన కుటుంబం తన కుటుంబాన్ని చూసుకుంటాడు అని ఫిర్యాదు వ్యవసాయం చేసే రోజుల్లో రెండు టాటా ఏసీలు,ఆటోలు, రెండు బైకులు కొని పెట్టగా చెడు వ్యసనాలకు బానిసై రెండు ఆటోలు, రెండు బైకులు పోగొట్టి తన భార్యతో గొడవపడి కుల పెద్దల సమక్షంలో విడాకులు తీసుకున్నట్లు, తరువాత పెద్ద మనుషులు కూడా మరల భార్య భర్తలను కలిపినట్లు, వాళ్ళిద్దరూ కలిసి ఉంటూ ఫిర్యాది తన స్వార్థితము గా కట్టిన నాలుగు సెంట్లు ఇంటిలో ఒక పోర్షన్లో ఉంటున్నట్లు, సుమారు ఒక సంవత్సరం నుండి భార్యాభర్తలు ఇద్దరూ కలిసి ఫిర్యాదుని, ఫిర్యాదు భర్తను హింసిస్తున్నట్లు కావున వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని ఫిర్యాదుకి వారి భర్తకు ప్రాణ రక్షణ కల్పించి తగు న్యాయం చేయవలసిందిగా ఫిర్యాది ఎస్పీని కలిసి అర్జీ ఇవ్వటం జరిగింది.

పిడుగురాళ్ల వాసవి నగర్ కు చెందినటువంటి ఫిర్యాది అతని స్నేహితుడు అయిన ఒక వ్యక్తి పిడుగురాళ్ల మునిసిపాలిటీ లో శ్రీ విజ్ఞాన్ మోడల్ హై స్కూల్ 2003 నుండి 2014 వరకు ఉమ్మడిగా నిర్వహించినట్లు, ఫిర్యాది భర్త అనారోగ్యం కారణంగా 2014/11/13 వ తేదీన కిడ్నీ వ్యాధితో బాధపడుతూ మరణించినట్లు, ఫిర్యాదు భర్త మరణించే సమయానికి ఫిర్యాదు భర్తను మోసం చేసి పిడుగురాళ్ల కు చెందిన ఒక వ్యక్తి 14 లక్షల రూపాయలు ఫిర్యాదు వద్ద నుండి కొని విక్రయ అగ్రిమెంట్ ద్వారా ఒక నెలకే 25 లక్షలకు అమ్మి మోసం చేసినట్లు శ్రీ విజ్ఞాన్ మోడల్ హై స్కూల్ కు సంబంధించి పిడుగురాళ్ల పోస్టల్ ఆఫీసు నందు ఆర్ డి 50,000/- రూపాయలు 16 సంవత్సరాల నుండి ఫిర్యాది భర్త పేరు మీద ఉన్నట్లు, అయినప్పటికీ పైవారు తప్పుడు కేసులు పెట్టి ఫిర్యాదును బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నందుకు గాను ప్రాణ రక్షణ కల్పించవలసినదిగా ఎస్పీని కలిసి అర్జీ ఇవ్వటం జరిగింది.ఫిర్యాదు స్వగ్రామం నరసరావుపేట మండలం, ఎస్సీ కాలనీ, రావిపాడు గ్రామం. ఫిర్యాదుకి వివాహం అయ్యి 11 సంవత్సరాలు కాగా వారికి ఇద్దరు పిల్లలు సంతానము. కానీ ఫిర్యాది భర్త ఒక సంవత్సర కాలం నుండి రావిపాడు కు చెందిన యాదవ కులమునకు చెందిన వివాహిత తో అక్రమ సంబంధం పెట్టుకున్నట్లు, ఈ విషయమై ఫిర్యాదుకి, ఫిర్యాదు భర్తకు గొడవలు జరుగుతున్నట్లు, అయినప్పటికీ ఫిర్యాదు భర్త ప్రవర్తన మార్చుకోకుండా ఇంట్లో ఉన్న రెండు లక్షల నగదు, 52 గ్రాముల బంగారం తీసుకొని ఫిర్యాదికి తెలియకుండా ఇంటి నుండి తీసుకు వెళ్లి పోయినట్లు సుమారు రెండు నెలలు అయినప్పటికీ ఫిర్యాదు భర్త ఫిర్యాది ఫోన్ కాల్ కు స్పందించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నందుకు గాను ఫిర్యాదికి, పిల్లలకు న్యాయం చేయవలసిందిగా ఫిర్యాది ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. పి జి ఆర్ ఎస్ లో తమ సమస్యలపై అర్జీలు ఇవ్వడానికి వచ్చిన ప్రజలకు వాటిని రాసి పెట్టడం లో సిబ్బంది సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో గౌరవ ఎస్పీతో పాటు పరిపాలన అదనపు ఎస్పీ జే వి. సంతోష్ పాల్గొన్నారు.



## వినియోగదారులకు నాణ్యమైన పాలను సరఫరా చేయాలి

### - తాళ్ళరేవులో శ్రీ వీరభద్ర రైతు పాలకేంద్రం ప్రారంభం

**తాళ్ళరేవు (మనసులో మాట) మార్చి 09:** పాలకేంద్రం ద్వారా ప్రజలకు నాణ్యమైన పాలను సరఫరా చేయాలని ముమ్మిడివరం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు కోరారు. కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం తాళ్ళరేవు సంతపేట సెంటర్ లో పాత కోరంగి గ్రామానికి చెందిన అడబాల వీరబాబు నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ వీరబద్ర రైతు పాలు దుకాణాన్ని ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు దొమ్మేటి శామ్యూల్ సాగర్, టేకుమూడి లక్ష్మణరావు, దూళిపూడి వెంకటరమణ, కొప్పిశెట్టి చంటి, కొత్తూరు కాశి ఈశ్వరుడు, అడబాల రత్న ప్రసాద్, వేగేసిన రమేష్ రాజు, జవ్వాది తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో ప్రజలకు త్రాగునీరుకు అందించడమే లక్ష్యం

### - బొల్లం రెడ్డి



**గండేపల్లి (మనసులో మాట) మార్చి 9..** ఎండాకాలంలో ప్రజలకు తాగునీటి ఎద్దడి తట్టుకోవడానికి మండల కేంద్రమైన గండేపల్లి గ్రామంలో మంచినీటి చెరువు గట్టుపై బోరు మంజూరు చేయడం జరిగిందని గ్రామ టిడిపి అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ అన్నారు. జగ్గంపేట శాసనసభ్యులు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ వారి సహకారంతో గండేపల్లి మండలం గండేపల్లి గ్రామంలో బోరు మంజూరైనది అని ఈరోజు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ప్రజల కష్టసుఖాలను గుర్తించి పరిపాలన అందించే వారే ప్రజా నాయకుడని ఆయన మన జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత జ్యోతుల నెహ్రూ అని వారి ఆధ్వర్యంలో రెండు సంవత్సరాల్లోనే ప్రగతి పథంలో నడిపించడం జరిగిందని అన్నారు. గండేపల్లి మండలంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ సహకారంతో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహన్ రావు మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు శ్రీకారం చుడుతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంటిపూడి రామయ్య,వెంపాటి రాజు, ఆళ్ల సత్తిబాబు, రెడ్డి సుబ్బారావు, పైల వెంకన్న, జల్లూరి ప్రదీప్, పోతుల బుల్లిదొర, చిటికెల కన్నబాబు, మాచిన బాబురావు, కంటిపూడి జిమ్మీ, బొల్లిన వేణు, సుంకవిల్లి హనుమాన్, ముంగర సూర్యారావు, పెనుగాడి నాగరాజు, నాలం వీరబాబు, సుంకవిల్లి శివరామకృష్ణ, కొమ్ముకూరి శ్రీను, గరిగిపాటి రమణ, చిక్కాల రాజు పాల్గొన్నారు.

## సేవ రత్న అవార్డు తీసుకున్న భాగ్యవతి




**గండేపల్లి మార్చి 9.** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గండేపల్లి లో ఆశ వర్కర్ గా పనిచేస్తున్న నొక్కు భాగ్యవతి సేవలను గుర్తించిన వందన యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు పులి ప్రసాద్ సేవ రత్న అవార్డుకు ఎంపిక చేసి భాగ్యవతికి అవార్డు ప్రధానం చేశారు. గండేపల్లి మండలం రాగం పేట లో ఉన్న పరిణయ ఫంక్షన్ హాల్ లో జరిగిన సభలో ఆమెకు సేవ రత్న అవార్డు అందజేసినారు. అనంతరం భాగ్యవతి మాట్లాడుతూ సేవ రత్న అవార్డు ఇచ్చి నా మీద మరింత బాధ్యతలు పెంచినారు నాకు ఈ అవార్డు ఇచ్చిన వందనాలు యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు పులి ప్రసాద్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జగ్గంపేట ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ మరియు కే గీత, రాజేశ్వరి, ఎస్ ఎన్ వి కుమారి, ఝాన్సీ రాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 48 అర్జీలు




**పిఠాపురం, ( మనసులో మాట) మార్చి 9:** పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ కార్యాలయంలో సోమవారం యధావిధిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి 48 అర్జీలు వచ్చినట్లు ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి ఆయా శాఖల అధికారులకు పరిష్కారం నిమిత్తం బదిలీ చేసినట్లు తెలిపారు. పౌరులు అర్జీ నమోదు, స్థితిని తెలుసుకునేందుకు డబల్ వన్ డబల్ జీరో(1100) కు నేరుగా ఫోన్ చేయవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గలోని వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## ఆంధ్రప్రదేశ్ లో అర్బన్ చాలెంజ్ ఫండ్ అమలుపై రాజ్యసభలో ప్రశ్నించిన సానా సతీష్ బాబు

**కాకినాడ (మనసులో మాట) మార్చి 9..** రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఆంధ్రప్రదేశ్‌లో అర్బన్ చాలెంజ్ ఫండ్ ( యు సి ఎఫ్) అమలు గురించి రాజ్యసభలో ప్రశ్నించారు. దీనికిసమాధానంగా కేంద్ర గృహనిర్మాణ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపిన వివరాల ప్రకారం, 202526 కేంద్ర బడ్జెట్‌లో 1 లక్ష కోట్ల రూపాయల తో అర్బన్ చాలెంజ్ ఫండ్ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ నిధి ద్వారా దేశంలోని పట్టణాభివృద్ధి ప్రాజెక్టులకు మద్దతుఅందించనున్నారు. ఈ ఫండ్ మూడు ప్రధాన రంగాల్లో ప్రాజెక్టులకుఉపయోగపడుతుంది. అవి సిటీస్ యాజ్ గ్రోత్ హబ్‌లు, నగరాల పునర్నిర్మాణం, నీరు మరియు పారిశుద్ధ్య రంగం. ఈ పథకం కింద ప్రాజెక్టు వ్యయంలో 25 శాతం వరకు కేంద్రం నిధులు అందిస్తుంది. మిగతా నిధుల్లో కనీసం 50 శాతం బాండ్లు, బ్యాంకు రుణాలు లేదా పీపీపీ విధానంలో సమీకరించాలి అని ప్రభుత్వం తెలిపింది. ఈ ఫండ్‌కు 2026 ఫిబ్రవరి 13న కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం అమలు మార్గదర్శకాలు సిద్ధం చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఈ ప్రశ్న ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని నగరాలు ఈ అర్బన్ చాలెంజ్ ఫండ్ ద్వారా ఎలా లాభపడతాయో తెలుసుకోవాలని సానా సతీష్ బాబు కోరారు.

## సీఎం సహాయ నిధి.. పేదలకు పెన్నిధి

### 61 మందికి రూ 32 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఎమ్మెల్యే అంజిబాబు



**భీమవరం, (మనసులో మాట) మార్చి 9 :** సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిధి అని, ఆరోగ్యపరంగా అండగా ఉపయోగపడుతుందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం 61 మంది లబ్ధిదారులకు రూ 32,03,132 ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అంజిబాబు అందించారు. ఇప్పటి వరకు భీమవరం నియోజకవర్గంలో 637 లబ్ధిదారులకు రూ 5 కోట్ల 11 లక్షల 85 వేల 177 లను అందించామని, అర్హత ఆధారంగా ప్రతిఒక్కరికి సీఎం రిలీఫ్ ఫండ్ అందిస్తున్నామన్నారు. వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీఎం సహాయ నిధి ద్వారా వైద్యం, ఇతర అత్యవసరాల కోసం బాధితులకు చెక్కుల పంపిణీ నిరంతరం కొనసాగుతోందని, అర్హులైన పేదలకు సకాలంలో సాయం అందుతోందన్నారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కులను అందించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# మహిళలను వేధిస్తే కఠిన చర్యలు

**- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ**

**- నెల్లూరులో మహిళా జన సున్వాయి - బాధితుల సమస్యలపై తక్షణ స్పందన**




**నెల్లూరు బ్యూరో, మనసులో మాట, మార్చి 9:** మహిళలను వేధింపులకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ హెచ్చరించారు. సోమవారం ఉదయం నెల్లూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో మహిళా జన సున్వాయి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను మహిళా కమిషన్ ఎదుట విన్నవించి అర్జీలు సమర్పించారు. పోలీసు అధికారులు, సంబంధిత శాఖల అధికారుల సమక్షంలో మహిళల సమస్యలను చైర్‌పర్సన్ రాయపాటి శైలజ క్షుణ్ణంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకునేలా ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును వేగంగా విచారించి బాధిత మహిళలకు న్యాయం చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన రాయపాటి శైలజ, జాతీయ మహిళా కమిషన్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 8వ తేదీ నుంచి 13వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా మహిళా జన సున్వాయి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్రంలో మొదటిసారిగా నెల్లూరులో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి మహిళల సమస్యలను నేరుగా తెలుసుకున్నామని చెప్పారు. దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. మంగళగిరిలోని మహిళా కమిషన్ కార్యాలయానికి చాలా మంది మహిళలు తమ సమస్యలతో రావడం కష్టసాధ్యమవుతుందని పేర్కొన్న ఆమె, అలాంటి మహిళల కోసమే కమిషన్ స్వయంగా వారి చెంతకు వచ్చి సమస్యలు తెలుసుకుని పరిష్కారం చూపే విధంగా ఈ కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 30 మందికి పైగా మహిళలు తమ సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకువచ్చారని, ప్రతి ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపి పరిష్కారం చూపుతామని తెలిపారు. ఎక్కువగా గృహహింస, వెట్టిచాకిరి, వృద్ధులను వేధించడం మొదలైన ఫిర్యాదులు వచ్చినట్లు చెప్పారు. కొన్ని సమస్యలపై అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కార మార్గం చూపినట్లు తెలిపారు.

సమాజంలో ఏ ఒక్క మహిళ కూడా బాధపడకుండా ఉండేలా రాష్ట్ర మహిళా కమిషన్ కట్టుబడి పనిచేస్తుందని ఆమె స్పష్టం చేశారు. తొలుత నెల్లూరు ఆర్ అండ్ బి అతిథి గృహంలో మహిళా కమిషన్ చైర్పర్సన్ రాయపాటి శైలజ కి ఆర్డీవో అనూష ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హేనాసుజన్, జడ్పీ సీఈఓ శ్రీధర్ రెడ్డి, లీగల్ కౌన్సిలర్ పూజిత, సీఐ సుబ్బారావు, సోషల్ వెల్ఫేర్ డీడీ శోభారాణి, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తక్షణం పరిష్కారానికి సిబ్బంది కృషి చేయాలి



**మండపేట (మనసులో మాట) మార్చ్ 9..** మండపేట పుర పాలక సంఘం లోని అన్ని వార్డుల్లో ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా మునిసిపల్ సిబ్బంది, ఉద్యోగులు, స్వర్ణ సచివాలయం ఉద్యోగులు కృషి చేయాలని పుర పాలక సంఘం కమీషనర్ టీవీ రంగారావు తెలిపారు.

మండపేట పురపాలక సంఘ కార్యాలయం లో సోమవారం కమీషనర్ టి.వి.రంగారావు ఆధ్వర్యంలో ఇంజనీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్ విభాగాల శాఖాధిపతులు స్వర్ణ వార్డు శానిటేషన్ ఎన్విరాన్ మెంట్ సెక్రటరీలకు, ఎమినిటీస్ సెక్రటరీలకు వార్డు ప్లానింగ్ సెక్రటరీలతో సమీక్ష నిర్వహించారు. ప్రతిరోజు ఉదయం 6:00 గంటల నుండి క్షేత్ర స్థాయిలో వార్డులలో అందుబాటులో ఉండి ప్రజల నుండి వచ్చిన సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. పారిశుద్ధ్య కార్మికులచే డోర్ టు డోర్ కలెక్షన్ తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి వీధులలో చెత్త చెదారాలు లేకుండా డ్రైన్ లను శుభ్రం చేయాలన్నారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించి స్వచ్ఛ సర్వేక్షన్ 2026 పోర్టల్ లో ఆయా ఫోటోలు వెంటనే అప్లోడ్ చేయాలన్నారు. గొల్లపుంతలోని టిడ్కో గృహప్రవేశాలు ఉగాదిలోగా జరగాలని ఆదేశించారు. పట్టణ పరిధిలో అక్రమ కట్టడాలను గుర్తించి, రోడ్డు మార్జిన్ లో ఆక్రమణలు గుర్తింపు, అనధికార ఫ్లెక్సీలు తొలగింపు మొదలగు విధులకు సంబంధించి వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆస్తి పన్నులు వసూలు వేగవంతం చేయాలని ఆదేశించారు. డిప్యూటీ ఎగ్జిక్యుటివ్ ఇంజనీర్ కె.శ్రీనివాస్ , రెవిన్యూ ఆఫీసర్ మాచిరాజు రవి , శానిటరీ ఇన్స్పెక్టర్ ముత్యాల సత్తిరాజు , టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కె.రమ్య గారు, స్వర్ణ వార్డు మేనేజర్ దంటు శ్రీనివాస్ , అసిస్టెంట్ ఇంజనీర్లు పవన్ కుమార్, అనూష సంబంధిత స్వర్ణ వార్డు సెక్రటరీ లు పాల్గొన్నారు.

# జనసేన ఉద్యమి సభ్యత్వం దీపం లాంటిది

**- ప్రతిఒక్కరూ సమాజ మార్పులో భాగస్వాములు కావాలి**

**- రాజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్నిప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు**



**భీమవరం, (మనసులో మాట) మార్చి 9 :** ఒక్కడి చేతిలో దీపం వెలిగితే ఒక ఇంటి చీకటి పోతుందని, వేల చేతుల్లో దీపం వెలిగితే సమాజం వెలుగుతుందని, జనసేన ఉద్యమి సభ్యత్వం కూడా అలాంటి ఒక దీపం లాంటిదే అని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం గునుపూడిలోని రాజ్ ట్రస్ట్ కార్యాలయంలో సోమవారం రాజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. 340 మంది జనసేన ఉద్యమి సభ్యత్వాన్ని స్వీకరించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ జనసేనాని అడుగుజాడల్లో నడిచే ప్రతిఒక్కరూ సమాజ మార్పులో భాగస్వాములు కావాలన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలు, రాష్ట్ర అభివృద్ధిపై ఆయనకున్న నిబద్ధతకు ఆకర్షితులై ప్రజలు యువత పెద్ద ఎత్తున ముందుకు వచ్చి ఉద్యమి సభ్యత్వాన్ని స్వీకరిస్తున్నారన్నారు. జనసేన ఉద్యమి సభ్యత్వంలో అత్యంత ముఖ్యమైన అంశం బీమా రక్షణ అని, అనుకోని ప్రమాదాలు జరిగితే వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇవ్వాలని జనసేన ఉద్యమి సభ్యత్వం పార్టీ నిర్ణయించిందన్నారు. ప్రమాదవశాత్తూ మరణం సంభవిస్తే రూ 5 లక్షల బీమా, ప్రమాదంలో గాయపడిన వారికీ వైద్య చికిత్స బీమా కూడా అందిస్తామన్నారు. ప్రజల సమస్యల మధ్య నిలబడి సేవ అనే వెలుగును సమాజంలో విస్తరించే ఒక ఉద్యమంగా జనసేన ఉద్యమి సభ్యత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. జనసేన ఉద్యమి సభ్యత్వాన్ని చేయిస్తున్న రాజ్ ట్రస్ట్ సభ్యులను అభినందించారు. క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ వేగేశ్న కనకరాజు సూరి, ఏపిఐఐసి డైరెక్టర్ చెనమల్ల చంద్రశేఖర్, ఎఎంసి వైస్ చైర్మన్ బండి రమేష్ మాట్లాడుతూ పార్టీ భావజాలం నమ్మే వారందరూ ఈ సభ్యత్వంలో చేరాలని, వయసుతో సంబంధం లేదని, ఉద్యమిగా మారిన వారికి పార్టీ నుండి బీమా వంటి ఇతర సౌకర్యాలు లభిస్తాయన్నారు. పార్టీ సభ్యత్వం శ్రేణులకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. నూతన సభ్యత్వ విధానంలో సభ్యత్వం చేసుకున్న వారికి ప్రమాద బీమా రూ 5 లక్షలు వర్తిస్తుందన్నారు. అనంతరం సభ్యత్వాలను నమోదు చేయించారు. కార్యక్రమంలో జనసేన పట్టణ కార్యదర్శి పత్తి హరివర్ధన్, యర్రంశెట్టి శివకృష్ణ, కొప్పినిడి శ్రీనివాస్, రెడ్డి సత్తిబాబు, రాజ్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



## అమలాపురంలో రెస్టారెంట్ల యాజమాన్యంతో ఫుడ్ సేఫ్టీ అధికారులు సమావేశం

**అమలాపురం(మనసులో మాట) మార్చి 9 :** అమలాపురం లో ఉన్న రెస్టారెంట్ హోటల్స్ యాజమాన్యంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి రాములు రుకో రీ పర్పస్ యుజ్డ్ కుకింగ్ ఆయిల్ సిబ్బంది అమలాపురం ఏ బి సిడి ఫుడ్ కోర్ట్ నందు సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రెస్టారెంట్స్ యూనియన్ అధ్యక్షులు నల్లా పవన్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమం లో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోణం సత్య వరప్రసాద్ రెస్టారెంట్స్ యజమానులు అందరూ పాల్గొనగా ఈ సమావేశంలో ఫుడ్ సేఫ్టీ అధికారి రాములు మాట్లాడుతూ ప్రభుత్వం వారు రెస్టారెంట్స్ ,హోటల్స్ ,ఫాస్ట్ ఫుడ్ లో ఉపయోగించిన ఆయిల్ ని అవుట్సోర్సింగ్ వారికి కాంట్రాక్ట్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ఆయిల్ని కలెక్ట్ చేసి బయో డీజిల్ను తయారు చేసే విధంగా వారి ఆయల్ని ఉపయోగిస్తున్నారు కావున రెస్టారెంట్లో మిగిలిన ఆయిల్ ని రూకో వారు ఇచ్చిన టిన్స్ లో భద్రపరిచి ఉంచితే ప్రతి నెల వారు తగు రేట్ కి ఆయిల్ న్ని కలెక్ట్ చేసి తీసుకెళ్తారని ఈ రకంగా ఫుడ్ క్వాలిటీ దృశ్య,ప్రజల ఆరోగ్య దృశ్య యూజ్డ్ ఆయిల్ ని రుకో వారికి ఇవ్వాలని రూకో నుండి వచ్చిన ప్రతినిధులు కోరారు అనంతరం రెస్టారెంట్స్ యాజమాన్యం వారు అనేక సమస్యలు,విషయాలు పై చర్చించారు. ఈ సమావేశంలో యూనియన్ సెక్రటరీ కోకా రాంబాబు ఏబీసీడీ ఫుడ్ కోర్ట్ కార్తీక్ ,జీకే గ్రాండ్ హోటల్ వంశీ ,శ్రీకర రెస్టారెంట్ బాబి ,కోకాస్ హోటల్ శేఖర్ బొండం బాబాయ్ హోటల్ సంతోష్ కుమార్ సత్కార్ హోటల్ రాజేష్ ,హ్యాపీ హోవర్ సురేష్ ,తార హోటల్ హరిబాబు, దుర్గాస్ హోటల్ శంకర్ పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్ కృష్ణకుమారికి ఉత్తమ సేవా పురస్కారం



**తాళ్ళరేవు (మనసులో మాట) మార్చి 09:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గాడిమొగ అంగన్వాడి టీచర్ పినపోతు కృష్ణకుమారి ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. కాకినాడలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సగిలి సన్మోహన్, కాకినాడ అర్బన్ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. జిల్లా స్థాయిలో ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్న కృష్ణ కుమారిని పలువురు అభినందించారు.

## గ్యాస్ ధరల పెంపుకు నిరసనగా సిపిఎం ఆందోళన




**పెద్దాపురం (మనసులో మాట) మార్చ్ 9;** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్యాస్ సిలిండర్ల ధరలను పెంచడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ పెద్దాపురంలో సోమవారం సిపిఎం నేతలు ఆందోళన నిర్వహించారు. ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధం సాకుతో గ్యాస్ సిలిండర్ల ధరలను దారుణంగా పెంచారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నీలపాల సూరిబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. డొమెస్టిక్ సిలిండర్లపై 60 నుండి 65 రూపాయలు, వాణిజ్య సిలిండర్లపై115 రూపాయల ధరలను పెంచడం వల్ల పేద ప్రజలు, చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులకు గురి కావలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అంతేకాకుండా ధరల పెంపు షాకుతో పేదల నడ్డి విరుస్తున్నప్పటికీ, సిలిండర్లు కూడా సామాన్యులకు గత మూడు రోజులుగా దొరకని పరిస్థితి నెలపొందని సూరిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన ధరలను తగ్గించాలని కోరుతూ పెద్దాపురం రెవిన్యూ డివిజనల్ కార్యాలయం వద్ద సోమవారం ఆందోళన నిర్వహించి, అధికారులకు వినతి పత్రాలు అందించారు. తక్షణమే పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిరిపురపు శ్రీనివాస్ కేదారి నాగు కూనిరెడ్డి అప్పన్న గడిగట్ల సత్తిబాబు రొంగల సుబ్బలక్ష్మి, చల్ల విశ్వనాథం, టి.శ్రీను, రమణ, సిరిపురం బంగారు రాజు ,క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలు




**గండేపల్లి . (మనసులో మాట) మార్చి 9..** మార్చి 8 వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గండేపల్లి మండలం సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుమారి పరుచూరి రాజశ్రీ,క్యాంపస్ లీడ్–టెక్నికల్ ఐటి స్పెషలైజ్డ్ హైరింగ్,టిసిఎస్ వారు ముఖ్య అతిధిగా విచ్చేసారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా పరుచూరి కృష్ణారావు మాట్లాడుతూ విశ్వవ్యాప్తంగా ఉండే మహిళలకు మరియు తమ కళాశాల మహిళా సిబ్బందికి తన హృదయపూర్వక శుభాభివందనాలను తెలియజేసారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలలో ప్రతిభ కనపరచిన విద్యార్థినులను ప్రశంసించారు. ముఖ్య అథిదిగా విచ్చేసిన కుమారి పరుచూరి రాజశ్రీ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ సమాజంలో మహిళా శక్తి అన్ని రంగాలలో విస్తరించి ప్రపంచ పురోగతిలో కీలకపాత్ర వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ మానేజ్మెంట్ ఎం వి. హరనాధబాబు,వైస్ ప్రెసిడెంట్ ఎం సతీష్,కె సత్యనారాయణ,జి నరేష్, వై జయబాబు, ఎం రాధికామణి,ఉమెన్ ఎంపవర్మెంట్ గ్రీవెన్స్ సెల్ సభ్యులు,వివిధ విభాగాధిపతులు, కళాశాల మహిళా ఉద్యోగినులు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## వైసిపి యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షులు గా అబ్బిరెడ్డి.....

**మండపేట (మనసులో మాట ) మార్చ్ 9,..** మండపేట మండలం కేశవరం కు చెందిన అబ్బిరెడ్డి వీర్రాజు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసిపి యువజన విభాగం ఉపాధ్యక్షులు గా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర వైసిపి పార్టీ ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ సందర్భంగా అబ్బిరెడ్డి వీర్రాజు మాట్లాడుతూ తనని నియమించినమాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు , వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా , వైసీపీ రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబు లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. ఆయనను పలువురు అభినందించారు.

## పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించండి

**- మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు**



**పల్నాడు, మార్చి 9, (మనసులో మాట):** పిడుగురాళ్ల పట్టణ పరిధిలోని ప్రజలందరూ తమ పన్నులను సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధికి తోడ్పడాలని మున్సిపల్ కమిషనర్ ఇరువూరి శ్రీనివాసు కోరారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పన్నులు వసూళ్లపై అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 31వ తేదీలోగా ఇంటి పన్ను, నీటి పన్ను, ఖాళీ స్థలాల పన్ను, ట్రేడ్ లైసెన్స్ ఫీజుల వసూలలో వేగం పెంచాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా సచివాలయ ఉద్యోగులు క్షేత్రస్థాయిలో పర్యటించి, నిర్దేశించిన గడువులోగా పన్నులు వసూలు చేయాలని స్పష్టం చేశారు. అదేవిధంగా పట్టణంలోని వ్యాపార సంస్థల ట్రేడ్ లైసెన్సులపై ప్రత్యేక దృష్టి సారించాలని సానిటరీ ఇన్స్పెక్టర్లకు సూచించారు. మార్చి 31 తేదీలోగా బకాయిలు చెల్లించాలని, దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న పన్నులను త్వరతగతిన కట్టాలని సూచించారు. వసూళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ప్రజలు తమ బాధ్యతగా పన్నులు చెల్లించి మున్సిపాలిటీకి సహకరించాలని, సకాలంలో పన్నులు చెల్లించని వారిపై రెడ్ నోటీసులు జారీ చేయడం, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మార్చి 31వ తేదీ ఆర్థిక సంవత్సరం ముగింపు లోపు పన్నులు చెల్లించి, జరిమానాలు చట్టపరమైన ఇబ్బందులను నివారించు కోవచ్చు అని సూచించడం జరిగింది.

### గ్రామీణ ప్రజల ఆరోగ్యానికి మంత్రి సుభాష్ భరోసా

# ప్రజల ముంగిటకే ఆరోగ్య సేవలకు శ్రీకారం

- రూ. 2 కోట్లతో గ్రామీణ సంచార వైద్యశాల, 3 కంటైనర్ హెల్త్ క్లినిక్ లు ప్రారంభం
- నెరవేరిన మంత్రి సుభాష్ ఆశయం
- రామచంద్రపురం నియోజకవర్గంలో 3 కంటైనర్ హెల్త్ క్లినిక్‌లు, ఒక సంచార వైద్యశాల ప్రారంభంతో ప్రజల్లో హర్షం
- మంత్రి వాసంశెట్టి సుభాష్ సంకల్పానికి కియా సంస్థ చేయూత



**కాజులూరు (మనసులో మాట) మార్చి 9..** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రజల ఆరోగ్య భద్రతకు మరో కీలక అడుగు పడింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రామచంద్రపురం నియోజకవర్గ పరిధిలో ద్రాక్షారామం, కె గంగవరం, కాజులూరు మండలాల్లో ఏర్పాటు చేసిన మూడు కంటైనర్ హాస్పిటల్ క్లినిక్‌లు, ఒక గ్రామీణ సంచార వైద్యశాల (డాక్టర్ ఆన్ వీల్స్) సేవలను మంత్రి సుభాష్, కియా మోటార్స్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ టీ హూ ఇన్ కిమ్, సీనియర్ లీగల్ అడ్వైజర్ జింగో యాన్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ లతో కలిసి ప్రారంభించారు.
ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గ ప్రజల ఆరోగ్య రక్షణ కోసం తాను కలగన్న స్వప్నం నేడు కార్యరూపం దాల్చడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఇంటి వద్దకే వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కంటైనర్ హెల్త్ క్లినిక్‌లు, సంచార వైద్యశాలలను ఏర్పాటు చేశామని తెలిపారు.
అనారోగ్యంతో బాధపడుతున్నవారు కేవలం ఒక మిస్డ్ కాల్ ఇస్తే ఎలక్ట్రికల్ ఆటో వారి ఇంటి వద్దకు వెళ్లి రోగులను ఆసుపత్రికి తీసుకువస్తుందని, అక్కడ వైద్యుల పరీక్షలు, మందులు, రక్త పరీక్షలు తక్షణమే పూర్తి చేస్తామని మంత్రి వివరించారు.
అధునాతన టెక్నాలజీ అయిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టెతస్కోప్ సహాయంతో గుండె సంబంధిత వ్యాధులను తక్షణమే గుర్తించే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ పరీక్షల వివరాలు మొబైల్ యాప్ ద్వారా ముంబై, హైదరాబాద్ నగరాల్లో ఉన్న గుండె నిపుణుల వైద్యులకు వెంటనే చేరి, వారు పరిశీలించి సకాలంలో చికిత్స సూచనలు అందిస్తారని చెప్పారు. కేవలం నామమాత్రపు చార్జీలతో ఈ కంటైనర్ హెల్త్ క్లినిక్‌లు పనిచేస్తాయని మంత్రి తెలిపారు. ఈ సేవల కోసం కియా మోటార్ సంస్థ తమ జూ= నిధుల ద్వారా రెండు కోట్లు కేటాయించినందుకు సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి కంటైనర్ హెల్త్ క్లినిక్‌లో డాక్టర్‌తో పాటు వైద్య సిబ్బంది ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సేవలు అందిస్తారని చెప్పారు. గత 19 నెలల్లో తన నియోజకవర్గంలో సుమారు 450 మంది గుండెపోటుతో మరణించారని, అలాంటి మరణాలను నివారించడమే లక్ష్యంగా ఈ కంటైనర్ హెల్త్ క్లినిక్‌లను ప్రారంభించామని మంత్రి పేర్కొన్నారు. సంచార వైద్యశాల నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో తిరుగుతూ ప్రజలకు వైద్య సేవలు అందిస్తుందని తెలిపారు.
మరో ఐదు కోట్ల ఓఎన్జిసి సిఎస్ఆర్ నిధులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సహకారంతో అన్ని రకాల శస్త్ర చికిత్సలు జరిగేలా కార్పొరేట్ స్థాయి ఆసుపత్రి నిర్మానానికి కృషి జరుగుతుందన్నారు. దీనికి దాతలు కూడా స్థలం ఇచ్చేందుకు ముందుకు వచ్చారన్నారు. త్వరలోనే ఈ ప్రక్రియను కూడా వేగవంతం చేస్తామన్నారు.
కియా సంస్థ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ టీ హూ ఇన్ కిమ్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతలో భాగంగా మంత్రి సుభాష్ సూచన మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలకు సంస్థ సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. మొబైల్ మెడికల్ యూనిట్ల ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించడం సాధ్యమై ప్రాణనష్టాన్ని నివారించవచ్చన్నారు. ప్రజల పట్ల మంత్రి సుభాష్ చూపుతున్న చొరవ అభినందనీయమని పేర్కొన్నారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ మంత్రి సుభాష్ మార్గదర్శకత్వంలో తమ ఫౌండేషన్ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు వైద్య, సామాజిక సేవలు అందిస్తుందని తెలిపారు. సహారా హెల్త్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ శంకర్ మాట్లాడుతూ ఈ కంటైనర్ క్లినిక్‌లలో అందిస్తున్న ఆధునిక వైద్య సేవల వివరాలను సభలో వెల్లడించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో జే రాంబాబు మాజీ ఎంపీపీ కృష్ణారావు నీటి సంఘం అధ్యక్షులు సత్యనారాయణ సహకార సంఘం అధ్యక్షుడు యాళ్ల వెంకటరమణ జనసేన నాయకుడు అన్యం శ్రీరామ్ చోడిశెట్టి శ్రీనివాస్ కాదా కోటేశ్వరరావు కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ పీ వ్యాక్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బడేటి చంటి



**ఏలూరు, మార్చ్ - 09(మనసులో మాట)..** ప్రస్తుత కాలంలో క్యాన్సర్ మహమ్మారి మరింత విజృంభిస్తోందని, దాన్ని అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషిచేస్తున్నాయని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ఏలూరు పవర్ పేటలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వ్యాధిని అరికట్టే హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బడేటి చంటి ప్రారంభించారు. తొలుత వ్యాక్సినేషన్ రూమ్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం హెచ్‌పివి వ్యాక్సిన్ వైల్ మానిటర్ - వివిఎమ్ రంగును స్వయంగా పరిశీలించి, వ్యాక్సిన్ స్థాయిని తెలుసుకున్నారు. వ్యాక్సిన్‌కు సంబంధించిన వివరాలను పవర్ పేట యూపిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గౌతమ్ రాజు ఎమ్మెల్యేకు వివరించారు. తదనంతరం పద్నాలుగేళ్ళు నిండిన బాలికలకు ఎమ్మెల్యే బడేటి చంటి సమక్షంలో వైద్య సిబ్బంది హెచ్‌పివి వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ క్యాన్సర్ మహమ్మారిని అరికట్టే ఉద్యమంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో పద్నాలుగేళ్ళు నిండిన బాలికలకు భవిష్యత్తులో క్యాన్సర్ నుండి ఎటువంటి ముప్పు వాటిల్లకూడదనే సదుద్దేశంతో హెచ్‌పివి వ్యాక్సిన్ వేస్తున్నట్లు చెప్పారు. బయట 6వేల రూపాయలు నుండి 10వేల రూపాయలు ధర ఉండే హెచ్‌పివి వ్యాక్సిన్‌ను ఉచితంగా అందిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. దీన్ని అర్హులైన బాలికలు సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు శ్రద్ధచూపాలని ఆయన సూచించారు.



## పదో తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా విద్యాశాఖ అధికారి

**అయినవిల్లి ( మనసులో మాట) మార్చి9:** పదో తరగతి పబ్లిక్ పరీక్షలు నేపథ్యంలో అయినవిల్లి మండలాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యాశాఖ అధికారి పి నాగేశ్వరరావు సోమవారం సందర్శించారు .ఈ సందర్భంగా పబ్లిక్ పరీక్ష కేంద్రాలలో మౌలిక వసతులు పరీక్షల ఏర్పాట్లు తదితర అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించారు. మండలంలో పబ్లిక్ పరీక్షా కేంద్రాలైన కే జగన్నాధపురం, నేదునూరు, సిరిపల్లి పాఠశాలలో విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు సందర్శించి అక్కడ వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షల్లో రాసే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష సమయానికి అరగంట ముందు ప్రతి విద్యార్థి ఆయా పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని సూచించారు. మండలంలో ప్రభుత్వ విద్యార్థులు 520 ప్రైవేట్ విద్యార్థులు 84 మొత్తం 604 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని ఆయన తెలిపారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు పిఎన్ వి ప్రసాద్ రావు జి సూర్యకుమారి ఏ శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

## వైఎస్సార్ విగ్రహం ధ్వంసం హేయమైన చర్య

**- జడ్పీటీసీ లోవరాజు**



**పిఠాపురం, ( మనసులో మాట) మార్చి 9:** గొల్లప్రోలు మండలం కొడవలి గ్రామంలో దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఎడమచేయిని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంపై వైఎస్సార్‌సీపీ శ్రేణులు మండిపడ్డాయి. పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వంగా గీత ఆదేశాల మేరకు జడ్పీటీసీ ఉలవకాయల నాగ లోవరాజు ఆధ్వర్యంలో సోమవారం నాయకులు శాంతియుత నిరసన చేపట్టారు. అనంతరం విగ్రహానికి పాలాభిషేకం, సంప్రోక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా లోవరాజు మాట్లాడుతూ.. విగ్రహాల ధ్వంసం సరికాదని, దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. నిందితులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. గంపల రాంబాబు, కె.సోమరాజు, అద్దాల రాజా తదితరులు పాల్గొన్నారు.

## జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డిని గైడ్స్ బృందం



భీమవరం, (మనసులో మాట) మార్చి 9 : భీమవరంలోని చింతలపాటి బాపిరాజు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జిల్లాలోని 26 పి.ఎం శ్రీ పాఠశాలల విద్యార్థినిలకు నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా గైడ్స్ బృందం కలెక్టరేట్ ఛాంబర్ వద్ద జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా గత నాలుగు రోజుల నుండి శిక్షణలో నేర్చుకున్న అంశాలను బాలికలను అడిగి తెలుసుకున్నారు. శిక్షణ కార్యక్రమంలో క్రమశిక్షణ, నైతిక విలువలు, జాతీయ భావం, దేశభక్తి తదిత అంశాలపై అవగాహన కల్పించారన్నారు. ఈ క్యాంపు శిక్షణా కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయి పర్యటనలలో అనేక అంశాలపై అవగాహన కలిగిందని జాయింట్ కలెక్టర్ కు బాలికలు తెలియజేశారు.
గైడ్స్ బృందంతో పాటు డీఈవో నారాయణ, సమగ్ర శిక్ష ఏపీసి పి.శ్యాంసుందర్, స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా సెక్రెటరీ ఉంగరాల నాగేశ్వరరావు, గైడ్ టీచర్ కళ్యాణి, పీఎం శ్రీ బిఆర్ఎంవిఎం మున్సిపల్ హై స్కూల్ పాలకొల్లు స్కౌట్ టీచర్ ఎం.వి.ఎస్.ఆర్ సిహెచ్ శ్రీనివాసరావు, వివిధ పియం శ్రీ పాఠశాలలనుండి స్కౌట్ టీచర్స్ఉన్నారు.

## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**కొత్తపేట మనసులో మాట మార్చి 9..** ఆత్రేయపురం పి హెచ్ సి నీ జిల్లా మలేరియా అధి కారి నక్క వెంకటేశ్వరరావు పరిశీలించారు. రక్త పరీక్షలకు చెందిన ల్యాబ్ను పరిశీలించి మలేరియా డెంగ్యూ సీజనల్ వ్యాధులు పట్ల ముందస్తు ఇంటింటా సర్వే నిర్వహించి ప్రజలను వ్యాధులకు గురికాకుండా నివారణ చర్యలు చేపట్టాలని ఆరోగ్య సిబ్బందికి ల్యాబ్ టెక్నీషియన్ కు వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమం లో, సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణులు డాక్టర్ పి సౌమ్య డాక్టర్ హైమశ్రీ రావులపాలెం సబ్ యూనిట్ ఆఫీసర్ చిటికెన వెంకటేశ్వరరావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ టీ అరుణ కుమారి వైద్య సహాయకులు ఎం టి వి ఎన్ మూర్తి,వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ప్రభుత్వం కానుకగా

# వంటగ్యాస్ రేటు పెంచారు




**ఏలేశ్వరం (మనసులో మాట) మార్చి 9..** అంతర్జాతీయ మహిళా దినోత్సవం వార్షికోత్సవ సందర్భంగా ఏలేశ్వరం బాలాజీ సౌక్ సెంటర్లో సీపీఐఎంఎల్ మహిళా సంఘం నాయకత్వంలో ప్రభుత్వం వంటగ్యాస్ రేటు పెంచడం పై నిరసన ప్రదర్శన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. మహిళలకు సమాన హక్కు, అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారని గొప్పలు చెప్తున్నా ప్రభుత్వాలు మహిళ వ్యతిరేక కార్యక్రమాలు మహిళలను అణసవేసే దిశగానే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగుతున్నాయని మహిళా సంఘం నాయకురాలు ఏలేశ్వరం మండలం సిపిఐ ఎంఎల్ పార్టీ కార్యదర్శి గండేటి నాగమణి విమర్శించారు. మహిళా దినోత్సవం మార్చి 8 సందర్భంగా.కానుకగ ఇచ్చిన వంటగ్యాస్ రేటు పెంచారని ఆక్షేపించారు. మహిళలకు రాజకీయ పదవులు రిజర్వేషన్ ఉన్నప్పటికీ భర్తలైన మగవాళ్లే అధిపత్యం కొనసాగిస్తారని ఆమె విమర్శించారు. ఏలేశ్వరం నగర పంచాయతీ చైర్మన్ గా ఉన్న అలమండ సత్యవతి కి బదులుగా ఆమె భర్త అలమండ చలమయ్య ప్రజల్లో చైర్మన్ గా చలామణి అవుతూ దంతాలు నిర్వహిస్తూ ఉంటారని గండేటి నాగమణి ఆరోపించచారు . సమాజంలో రోజు రోజుకి మహిళలపై అత్యాచారాలు మానభంగాలు. కాలేజీల్లో టార్చర్ అనేక సమస్యలతో మహిళలు హింసలకు గురవు తున్నారు. మహిళల కు రక్షణగా ఆయుధాలు ప్రభుత్వం ఇవ్వాలని కోరుతున్నాం ప్రతి మహిళకు ఆత్మరక్షణకు ఆయుధంఉండాలి. ఉచిత బస్సు ప్రయాణానికి మహిళలకు ఇచ్చారు అవకాశం ఏపీ రాష్ట్ర ప్రభుత్వం కానీ వృధా అవుతుంది దానివల్ల అనేక మంచి జరుగుతుంది చెడు జరుగుతుంది. మహిళలకు నిరుద్యోగ భృతి ఇష్టమని హామీ ఇచ్చి. ఇవ్వలేకపోతున్నా మగవాళ్ళు అక్రమ సంబంధాలు పెట్టుకోవచ్చు. మహిళలు అక్రమ సంబంధాలు పెట్టుకుంటే. తప్పుగా భావించి మనంపురుషులు. పంపడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ సమస్యకు పరిష్కారం ఆలోచించాలి. స్త్రీ పిల్లలు కనే. యంత్రంగా ఉంది. దీనిని ఖండించి మార్పు రావాలి. భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీని ఆదర్శంగా తీసుకుని ప్రతి మహిళ పుత్ర ఆదిపత్యాన్ని వ్యతిరేకించి. మాతృ సమాజాన్ని. కొరకు. మహిళా సంఘాలు ఉద్యమించవలసిన పరిస్థితి ఉంది.. ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి బాలాజీ సౌక్ సెంటర్ వరకు ర్యాలీగా వచ్చి. బాలాజీ సౌక్ సెంటర్లో. ప్రభుత్వానికి వ్యతిరేకంగానిరసన ప్రదర్శన నిర్వహించారు ఈ కార్యక్రమంలో. మహిళా సంఘం నాయకురాలు ఏలేశ్వరం మండలం లోకల్ కమిటీ కార్యదర్శి గండేటి పెద నాగమణి సహాయ కార్యదర్శి కందుల కృపా ప్రసాదు కదా కందుల వరలక్ష్మి. గోనాపు వరలక్ష్మి పలప సుందరి గుమ్మడి పాదాలమ్మ. పశ్చిమల్ల సుబ్బలక్ష్మి. పల్లి బోయిన లక్ష్మి పందిరి సుబ్బలక్ష్మి ఇంజుమల్ల అప్పలరాజు. యలమర్తి మనీ. పందిరి లోవ చాచుపల్లి సీత సంధక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం | చిత్తూరు | కడప
మంగళవారం 10 మార్చి 2026


# దండి మార్చ్ ను జయప్రదం చేయండి

పలమనేరు మార్చి 9( మనసులో మాట):మాదక ద్రవ్యాలను అరికట్టాలనే లక్ష్యంతో ఏ.పీ.టి.డి.సి ఆధ్వర్యంలో ఈ నెల 12న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించునున్న దండి మార్చ్. 2.0 కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి పిలుపునిచ్చారు. పలమనేరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యక్రమానికి సంబందించిన కరపత్రాలను సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజంలో మాదక ద్రవ్యాల నివారణకు అందరూ కృషి చేయాలన్నారు. మాదక ద్రవ్యల వాడకంతో జరిగే అనర్థాలపై అందరిలో అవగాహన రావాలన్నారు. ముఖ్యంగా యువత ఈ విషయంలో నడుం బిగించి మాదకద్రవ్యాల రహిత సమాజానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఈ నెల 12న పలమనేరు పట్టణంలో జరిగే 100 మీటర్ల జాతీయ పతాక ర్యాలీ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోప్రోగ్రాం కోఆర్డినేటర్ రమణ, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు ప్రమీలమ్మ, రాణి, తదితరులు పాల్గొన్నారు.






## ఆర్డీటీ సంస్థ పరిరక్షణ కోసం ధర్మవరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో త్వరలో నిరసన కార్యక్రమం నిర్వహిస్తాం

**- తుంపర్తి పరమేష్**

**ధర్మవరం మార్చి 09 (మనసులో మాట)..** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు తుంపర్తి పరమేష్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్డీటి ఆర్డీటి సంస్థకు ఎఫ్‌సీఆర్ఏ (ఖీజ=ూ) పునరుద్ధరణ చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల వద్ద ఓట్లు అడిగే నైతిక హక్కు కూటమి ప్రభుత్వానికి లేదని విమర్శించారు.
ఉమ్మడి అనంతపురం జిల్లాకు తలమానికంగా నిలిచిన, పేద ప్రజల గుండె చప్పుడైన ఆర్డీటి సంస్థను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో పేదల అభివృద్ధి, విద్య, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి వంటి అనేక రంగాల్లో కీలకంగా సేవలందిస్తున్న ఆర్డీటి సంస్థను కాపాడేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మంత్రులు వెంటనే చొరవ తీసుకోవాలని కోరారు. జిల్లాలో ఉన్న మంత్రిగారిని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తూ ఆర్డీటి సంస్థకు ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరణ జరగేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. లేనిపక్షంలో కూటమి ప్రభుత్వం ప్రజాగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆర్డీటి సంస్థ పరిరక్షణ కోసం ధర్మవరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో త్వరలో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పరమేష్ తెలిపారు. ఇందులో భాగంగా లక్ష పోస్టల్ కార్డులను రాష్ట్రపతి గారికి పంపించి ప్రజల్లో చైతన్యం కల్పించి ఆర్డీటి సంస్థను కాపాడుకుందామని ఆయన పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న స్వీపర్ల సమస్యలను పరిష్కరించాలి




ధర్మవరం మార్చి 09 (మనసులో మాట) స్థానిక ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన రాష్ట్రఆరోగ్య జాయింట్ కమిషనర్ రమేష్ నాథ్ , సి ఐ టు యు జిల్లా ఉపాధ్యక్షుడు అయూబ్ ఖాన్, పట్టణ సిఐటియు నాయకులు జె,వి, రమణ, ఆదినారాయణ, కలిసి స్థానిక ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్నటువంటి స్వీపర్ల సమస్యలను పరిష్కరించాలని అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ జీవో కనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని, ఉన్నవారికి పనిభారం తగ్గించాలని, జీతాలు పెండింగ్ లేకుండా ప్రతినెలఇవ్వాలని, కనీసవేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని తెలిపారు.అదేవిధంగా ధర్మవరం ప్రాంతంలో చిన్న చిన్న యాక్సిడెంట్ లు ఆత్మహత్యల కేసులులాంటివి వచ్చినప్పుడు ఇక్కడ మెరుగైన వైద్యం అందించలేక వేరే ప్రాంతాలకు రెఫర్ చేయడం జరుగుతున్నదని, ఈ రెఫర్లను సాధ్యమైనంత మేరకు ఇక్కడే వైద్యంఅందేలా అర్హత కలిగిన ఇద్దరు డాక్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. స్థానికంగా ఆరోగ్యశాఖ మంత్రి ఇక్కడ ఉన్నప్పటికీ మెరుగైన వైద్యం అందడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి స్వీపర్లు, ఔట్‌సోర్సింగ్ కార్మికులు పాల్గొన్నారు.

# ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రినీ ఆకస్మిక తనిఖీ

## చేసిన విజయవాడ హెల్త్ డిపార్ట్మెంట్ జాయింట్ కమిషనర్ రమేష్ నాథ్



**ధర్మవరం మార్చి 09 (మనసులో మాట)..** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని విజయవాడ హెల్త్ డిపార్ట్మెంట్ జాయింట్ కమిషనర్ రమేష్ నాథ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన ఓపి రిజిస్ట్రేషన్ విభాగం , పలు వార్డులను సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలు, సదుపాయాలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రోగుల సేవల కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.50 లక్షల వరకు నిధులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆస్పత్రిలో చిన్న చిన్న సమస్యలను పరిష్కరించేందుకు, అవసరమైన ఎమర్జెన్సీ మెడిసిన్స్ కొనుగోలు చేయడానికి ఈ నిధులను ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఆసుపత్రి కమిటీ సభ్యుల ఆమోదంతో ఈ నిధులను వినియోగించవచ్చని వివరించారు.అలాగే ఆసుపత్రిలో అన్ని విధాల స్పెషలిస్ట్ డాక్టర్లు అందుబాటులో ఉన్నారని,ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా ఎక్కువ మంది పేషెంట్లు ప్రభుత్వ ఆసుపత్రికి రావడానికి పాత్రికేయులు కూడా సహకరించాలని కోరారు. ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఎవరైనా రోగులను ఇబ్బంది పెట్టినట్లు తమ దృష్టికి వస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇది హెల్త్ మినిస్టర్ సత్య కుమార్ నియోజకవర్గం కావడంతో ప్రజల ఆరోగ్యం మెరుగుపరచడానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తున్నామని తెలిపారు. అనంతరం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులతో ప్రభుత్వ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అభివృద్ధికి చేపట్టాల్సిన విధి విధానాలను కమిటీ సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తిపేంద్ర నాయక్, ఆసుపత్రి వైద్య సిబ్బందులు, ఏవో భాస్కర్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు రిటైర్డ్ డాక్టర్ సంకారపు నర్సింహులు, పుల్లయ్య, వైద్య బృందం పాల్గొన్నారు.

# దేవాలయాలు ప్రభుత్వ ఆధీనంలో ఉండరాదు

**- జయకృష్ణ ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ కుళ్లాయప్ప యాదవ్.**

**ధర్మవరం మార్చి 09 (మనసులో మాట)..** మా సమస్యలు పరిష్కారం అయ్యేలా ప్రభుత్వం చొరవ చూపాలని, అంతవరకు రిలే నిరాహార దీక్షలు ఆపము అని, దేవాలయాలు ప్రభుత్వ ఆధీనంలో ఉండరాదని జయకృష్ణ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ వివేక్ కుళ్లాయప్ప యాదవ్ తెలిపారు.గత పది రోజులుగా దీక్షలు చేస్తున్న వీరికి విశేష స్పందన రావడం జరిగింది ఈ సందర్భంగా వారు తాసిల్దార్ కార్యాలయ ముందు రిలే నిరాహార దీక్షా 11వ రోజుకు చేరుకుంది. నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ వివేక్ మాట్లాడుతూ ఆనాటి నుండి ఈనాటి వరకు హిందూ దేవాలయాలలో జరుగుతున్న అన్యాయాలు, పరిష్కరించని సమస్యలపై హిందూ సమ్మేళనా కమిటీ పోరాటం చేస్తుందని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా తాము హిందూ ధర్మం కాపాడడం కోసం అనేక పోరాటాలు సల్పడం జరిగిందని, సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఈ నిరాహార దీక్షల చేస్తున్నామని తెలిపారు. దేవాలయాలను ప్రభుత్వ ఆధీనం నుండి తొలగించాలని, స్వతంత్ర హిందూ సనాతన బోర్డు ఏర్పాటు చేయాలని, విద్యా సంస్థలలో హిందూ ధర్మ బోధన అనుమతించాలని, దేవాలయ మాన్యాలు ఆక్రమణలు తొలగించాలని, హిందూ మైనారిటీ విద్యాసంస్థలు ఏర్పాటుకు అనుమతించాలని, పూజారులకు 15వేల రూపాయలు నెలసరి వేతనం ఇవ్వాలని, పల్లెటూరు లలో ప్రజల ప్రాణాలు కాపాడడానికి పల్లెటూరు హాస్పిటల్ లో 24 గంటల పాటు ఎంపీపీ ఎస్ డాక్టర్ అందుబాటులో ఉండాలని, ప్రతి పీహెచ్సీ లో ముగ్గురు ఎంపీపీ ఎస్ డాక్టర్లను ప్రభుత్వం వెంటనే నియమించాలని వారు డిమాండ్ చేశారు. ఈ దీక్షలో పట్టణంలోని వివిధ ఆలయముల పూజారులు పాల్గొన్నారు. అందులో రామాంజనేయులు, రామన్న, లక్ష్మీ నరసింహ, దారా పోతలయ్య, బాల గుండ్ల నాగమ్మ, గుండ్ల నాగమ్మ, రామగోని ప్రసాద్, బత్తల లక్ష్మీదేవి, మనోహర్, పూజారి తిమ్మన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# రెవెన్యూ క్లినిక్ లోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయి

**- ఇంచార్జ్ ఆర్డిఓ రామసుబ్బయ్య.**




**ధర్మవరం మార్చి 09 (మనసులో మాట)** రెవెన్యూ క్లినిక్ లోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని ఇన్చార్జ్ ఆర్డిఓ రామసుబ్బయ్య తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో ప్రజా సమస్యల పట్ల వారు స్పందించారు. అనంతరం వారు మాట్లాడుతూ వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం ఐదు వినతి పత్రాలు అందడం జరిగిందని, అందులో ఒకటి విద్యుత్ శాఖకు, మరి నాలుగు వినతి పత్రాలు రెవిన్యూ శాఖకు సంబంధించినవి అని తెలిపారు.
ప్రజల నుండి అందిన ప్రతి వినతిని ప్రాధాన్యతతో పరిగణించి, సంబంధిత శాఖల ద్వారా త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు పారదర్శకంగా, సమర్థవంతంగా, వేగవంతంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.స్వీకరించిన వినతులను సంబంధిత శాఖలకు పంపించి, వాటి పరిష్కారంపై పర్యవేక్షణ కొనసాగిస్తామని అధికారులు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను ఇలాంటి కార్యక్రమాల ద్వారా తెలియజేసి పరిష్కారం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# మార్గ మహేశ్వర స్వామి వసంతోత్సవ పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

పలమనేరు మార్చి 9( మనసులో మాట) : నియోజకవర్గం లోని బైరెడ్డిపల్లి మండలం నెల్లిపట్ల గ్రామంలో వెలసియుండు మార్గ మహేశ్వర దేవస్థాన వసంతోత్సవ పూజా కార్యక్రమాలలో పలమనేరు శాసనసభ్యులు అమరనాథ్ రెడ్డి సోమవారం పాల్గొన్నారు. ఐదు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించే ఈ ఆలయ తిరునాళ్ళల్లో చివరి రోజు నిర్వహించిన పూజల్లో ఆయన తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు సాధర స్వాగతం తెలియజేయగా ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆ దేవుని ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలందరిపై ఉండాలని పంటలు బాగా పండి అందరూ ఆయురారోగ్యాలతో రాణించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ పూజా కార్యక్రమాలలో పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కిషోర్ గౌడ, సుబ్రహ్మణ్యం శెట్టి, సింగిల్ విండో చైర్మన్ నాగరాజు, జయప్ప, రమేష్ రెడ్డి, గోవర్ధన్ జగదీష్, విల్వానాథ్,అరుణ్, పళని, ఉపేంద్ర, తిప్పారెడ్డి, రెడ్డప్ప,దేవేంద్ర, కళ్యాణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.





## పదవ తరగతి విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ.. రాయపాటి శివ

**ధర్మవరం మార్చి 09 (మనసులో మాట)..** పట్టణంలోని 37 వ వార్డులో గల శ్రీ భారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు విద్యాసామాగ్రిలో భాగంగా ప్యాడ్స్, పెన్నులు 36 వ వార్డు టిడిపి ఇన్చార్జ్ రాయలసీమ రాయపాటి శివ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని, పాటలకు టీవీలకు దూరంగా ఉంటూ పరీక్షలను మంచిగా రాసినప్పుడే ఉత్తమ మార్కులు లభిస్తాయని తెలిపారు. అనంతరం హెడ్మాస్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, నున్న కృష్ణ, గుడిపాటి సురేష్ చౌదరి, 30 9వ వార్డు ఇన్చార్జ్ కేత శ్రీనివాసులు, చారుగొండ ప్రకాష్, 35 వార్డు ఇన్చార్జి నారాయణస్వామి, టిడిపి నాయకులు ఇజ్రాయిల్, కరెస్పాండెంట్ జిలకర రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## యు.పి.ఎస్ఈ జయశ్రీ 360 ర్యాంక్ సాధించిన విద్యార్థినికి ఘన సన్మానం



**పలమనేరు మార్చి 9 (మనసులో మాట) :** యు పి ఎస్ సి,సీ.ఎస్ ఈ 2025 లో 360 ర్యాంక్ సాధించిన రాయళం జయశ్రీ సాయి శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ గంగవరం నందు తన ఇంటర్ విద్యను అభ్యసించింది. కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మి సుధా తమ పూర్వ విద్యార్థిని అభినందిస్తూ సన్మానం చేశారు. జయ శ్రీ మొదటినుండి పట్టుదల కల విద్యార్థి అనీ, తమ కళాశాల లో చదువుతున్నప్పుడు కూడా మంచి ప్రతిభ కనపరచి కాలేజ్ లో ఉత్తమ మార్కులు తెచ్చుకుందని కరెస్పాండంట్ ఎం.వీఆర్. రెడ్డి మరియు అధ్యాపకులు గుర్తుచేసుకున్నారు. ఆమె తన శిష్యురాలు అయినందుకు గర్వంగా వుంది అని అలాగే జయ శ్రీ భావితరాలకు స్ఫూర్తి అని వారు కొనియాడారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా తీర్థం గ్రామస్థులకు తోఫా పంపిణి



పలమనేరు మార్చి 9( మనసులో మాట):పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి చేతుల మీదుగా బైరెడ్డిపల్లి మండలం తీర్థం గ్రామానికి చెందిన మైనార్టీ సోదర సోదరీమణులకు సోమవారం రంజాన్ తోఫా ను పంపిణి చేశారు. తీర్థం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకులు ఎంబీఎస్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో వందమంది మైనారిటీలకు 21 రకాల నిత్యావసర వస్తువులతో కూడిన కిట్ ను ఎమ్మెల్యే ఈ సందర్భంగా పంపిణీ చేశారు. పండుగ సందర్భంగా తోఫాను అందించడం చాలా ఆనందంగా ఉందని, దాన్ని ఏర్పాటు చేసిన మహబూబ్ బాషా కుటుంబీకులను ఆయన అభినందించారు. అదేవిధంగా అక్కడి మైనారిటీ సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిషోర్ గౌడ్, సుబ్రహ్మణ్యం శెట్టిలతో పాటు తీర్థం పంచాయతీ నాయకులు గోవిందస్వామి, శీనా విశ్వనాథ్, రమేష్, రహంతుల్లా, నిజాం, నదీమ్ మురళీ, కృష్ణప్ప, వెంకట్రమణలు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక

తెలంగాణ

హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం

మంగళవారం 10 మార్చ్ 2026



# నకిలీ ఆహార పదార్థాల ముఠా పట్టివేత!

**గచ్చిబౌలిలో కల్తీ మాఫియా గుట్టురట్టు చేసిన ఎస్ఓటీ పోలీసులు**

**నూనె, గోధుమ పిండి స్వాధీనం**

**తండ్రీకొడుకుల అరెస్టు.. మొత్తం ఇరవై ఒక్క లక్షల సామాగ్రి సీజ్**

**హైదరాబాద్, మార్చి 9 (మనసులో మాట):**

హైదరాబాద్ గచ్చిబౌలిలో పోలీసులు కల్తీ మాఫియా గుట్టురట్టు చేశారు. వట్టినగులపల్లి ఇందిరమ్మ కాలనీలోని శ్రీ జస్నాత్ ట్రేడర్స్ దుకాణంపై మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు సోమవారం మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారు ఐదు వేల లీటర్ల కల్తీ వంటనూనె, ఐదు టన్నుల కల్తీ గోధుమ పిండిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నకిలీ ఆహార పదార్థాల విలువ సుమారు ఇరవై ఒక్క లక్షల రూపాయలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. నిత్యావసరాలను కల్తీ చేస్తున్న తండ్రీకొడుకులను పోలీసులు అరెస్టు చేశారు.

## ఎక్స్ పైరీ నూనెతో కల్తీ దందా

గడువు ముగిసిన వివిధ కంపెనీల వంట నూనెలను తక్కువ ధరకు సేకరించి, వాటిని సోయాబీన్ నూనెతో కలిపి నిందితులు కల్తీ వంట నూనెను తయారు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఇలా తయారైన నూనెను ప్రసిద్ధ బ్రాండ్ల పేర్లతో ప్యాక్ చేసి మార్కెట్‌లో విక్రయిస్తున్నట్లు దాడుల్లో తేలింది. అదే విధంగా గడువు తీరిన గోధుమ పిండిని వివిధ ప్రాంతాల నుంచి సేకరించి.. 'జస్నాత్ గోల్డ్ చక్కి అట్టా' పేరుతో కొత్తగా ప్యాకింగ్ చేసి అమ్ముతున్నట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ దాడుల్లో పది లక్షల రూపాయల విలువైన 5,026 లీటర్ల కల్తీ నూనె, మూడు లక్షల రూపాయల విలువైన 5,192 కిలోల గోధుమ పిండిని స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు పెయింటింగ్ మెషిన్, ఆయిల్ ఫిల్టర్ మెషిన్, గోధుమ ఫిల్టర్ మెషిన్ వంటి పరికరాలను సీజ్ చేశారు. ఈ కేసులో రాజస్థాన్‌కు చెందిన భన్వర్ రామ్ జాట్ (46), అతని కుమారుడు అశోక్ కుమార్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులుగా సంతోష్ బాధ్యతల స్వీకరణ!

**చివరి గిరిజనుడికీ సంక్షేమ పథకాలు అందాలి**

**వారంలోగా గిరిజన ప్రాంతాల్లో పర్యటిస్తానని వెల్లడి**

**హైదరాబాద్, మార్చి 9 (మనసులో మాట):**

గిరిజన సంక్షేమ శాఖ నూతన సంచాలకులుగా సంతోష్ బి.ఎం. బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లో ఉన్న కార్యాలయంలో సోమవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శాఖలోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బందితో ఆయన సమీక్ష నిర్వహించారు. విభాగాల వారీగా విధులు, పెండింగ్ పనుల వివరాలను తనకు అందజేయాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇకపై ఈ-ఫైల్స్ విధానాన్ని అమలు చేయాలని ఆదేశించారు.

గిరిజన సంక్షేమ పథకాలు అడవుల్లోని చివరి గిరిజనుడికి కూడా చేరేలా ప్రణాళికలు రూపొందించాలని సంతోష్ స్పష్టం చేశారు. ముఖ్యంగా గిరిజనుల ఆరోగ్యం, విద్యావకాశాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకునేందుకు వారం రోజుల్లోగా గిరిజన ప్రాంతాల్లో పర్యటిస్తానని వెల్లడించారు. ఈ సందర్భంగా అదనపు సంచాలకులు విట్టా సర్వేశ్వర్ రెడ్డి, చీఫ్



ఇంజనీర్ బాలు, గిరిజన పరిశోధన సంస్థ సంచాలకులు డాక్టర్ వి. సముజ్వల, జీసీసీ జీఎం ప్రతాప్ రెడ్డి, జాయింట్ డైరెక్టర్లు పోచం, సంధ్యారాణి పూల మొక్కలు ఇచ్చి సంతోష్ కు స్వాగతం పలికారు. అనంతరం సచివాలయానికి వెళ్లిన ఆయన.. సంక్షేమ శాఖల స్పెషల్ చీఫ్ సెక్రెటరీ సబ్యసాచి ఘోష్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ!

- ఒలింపిక్స్, కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేలా ప్రణాళికలు
- గచ్చిబౌలి ఔట్ డోర్ స్టేడియం పునరుద్ధరణకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం
- కోట్ల విజయభాస్కర్ రెడ్డి, ఎల్బీ స్టేడియంల ఆధునికీకరణకు గ్రీన్ సిగ్నల్



**హైదరాబాద్, మార్చి 9 (మనసులో మాట):**

అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని రకాల క్రీడలకు మైదానాల ఏర్పాటుపై తక్షణ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మాణాలకు సంబంధించిన వివిధ నమూనాలను ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేస్తూ.. యూనివర్సిటీలో ప్రపంచ స్థాయి వసతులు కల్పించాలని స్పష్టం చేశారు. ఒలింపిక్స్, కామన్వెల్త్ వంటి ప్రతిష్టాత్మక క్రీడలకు భవిష్యత్తులో తెలంగాణ ఆతిథ్యం ఇచ్చేలా పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## క్రీడాకారుల శిక్షణే లక్ష్యం

ఒలింపిక్స్ లో తెలంగాణ క్రీడాకారులు సత్తా చాటేలా వారికి అత్యుత్తమ శిక్షణ ఇచ్చేందుకు వీలుగా స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మాణాలు ఉండాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. గచ్చిబౌలి ఔట్ డోర్ స్టేడియంను పునరుద్ధరించడంతో పాటు ఆవరణలో ఇండోర్ స్టేడియం, యూనివర్సిటీ కాంప్లెక్స్, హాస్టల్ భవనాలు, ఆధునిక శిక్షణ సౌకర్యాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నగరంలోని కీలక స్టేడియంలైన కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం, ఎల్బీ స్టేడియం, సరూర్ నగర్ స్టేడియంలను భవిష్యత్తు పోటీలకు అనుగుణంగా ఆధునీకరించాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, శాప్ చైర్మన్ శివసేనా రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీలు శ్రీనివాస రాజు, శేషాద్రి, ఎండీ సోనీ బాలదేవి హాజరయ్యారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ జీ కిషోర్ సహా పలువురు ఉన్నతాధికారులు ఈ చర్చల్లో భాగస్వాములయ్యారు.

# వెలుగుమట్ల బాధితుల కోసం కవిత పోరు!

- ఖమ్మం జడ్పీ సెంటర్ లో భారీ ఆందోళన
- బాధితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని వెల్లడి
- కవిత అరెస్టు.. నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ కు తరలింపు



**ఖమ్మం, మార్చి 9 (మనసులో మాట):**

ఖమ్మం జిల్లా వెలుగుమట్ల బాధితులకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం నగరంలోని అంబేద్కర్ భవనంలో వెలుగుమట్ల బాధితులను ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటివరకు బాధితులకు ప్రభుత్వం అండగా లేదని విమర్శించారు. ప్రభుత్వం తరఫున వారికి కనీస వైద్య సహాయం కూడా అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఖమ్మం జడ్పీ కూడలిలో బాధితులతో కలిసి కవిత ఆందోళనకు దిగారు. వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలంటూ రోడ్డుపై బైఠాయించడంతో ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

## జడ్పీ సెంటర్ లో ఉద్రిక్తత.. నేతల అరెస్టు

వెలుగుమట్ల భూదాన్ యజ్ఞ బోర్డు భూముల నిర్వాసితులతో కలిసి కవిత నిర్వహించిన ఈ ర్యాలీ అంబేద్కర్ సెంటర్ వరకు కొనసాగింది. అక్కడ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించిన అనంతరం జడ్పీ సెంటర్ వద్ద ఆందోళన చేపట్టారు. నిర్వాసితులు రాస్తారోకో నిర్వహించి వాహనాలను అడ్డుకోవడంతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. పోలీసులు భారీగా మోహరించి ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ విశారదన్ తో పాటు పలువురు నిర్వాసితులను పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం కవితను నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఆందోళనల నేపథ్యంలో జడ్పీ సెంటర్ పరిసరాల్లో భారీగా పోలీసులు మోహరించి పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టారు.

# రాజ్యసభకు వేం నరేందర్ రెడ్డి.. అభిషేక్ మను సింఘ్వీ ఏకగ్రీవం!

**ధ్రువీకరణ పత్రాలు అందజేసిన రిటర్నింగ్ అధికారి ఉపేందర్ రెడ్డి**

**హైదరాబాద్, మార్చి 9 (మనసులో మాట):**

తెలంగాణ నుంచి రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేసిన ఇద్దరు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఉపేందర్ రెడ్డి సోమవారం అధికారికంగా ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలో నిలిచిన వేం నరేందర్ రెడ్డి.. అభిషేక్ మను సింఘ్వీలు రాజ్యసభకు ఎన్నికైనట్లు ఆయన వెల్లడించారు. వీరికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. అభిషేక్ మను సింఘ్వీ తరఫున అడ్వకేట్ సుందర్ చౌహాన్ ఈ పత్రాలను అందుకోగా.. వేం నరేందర్ రెడ్డి స్వయంగా అసెంబ్లీ కార్యాలయానికి వచ్చి స్వీకరించారు.

రాజ్యసభలో పలువురు సభ్యుల పదవీ కాలం ఏప్రిల్‌లో ముగియనుండటంతో కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. కాంగ్రెస్ తరఫున తెలంగాణ నుంచి అభిషేక్ మను సింఘ్వీ.. వేం నరేందర్ రెడ్డి నామినేషన్లు దాఖలు



చేశారు. అసెంబ్లీలో ఏర్పాటు చేసిన ఎన్నికల కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి ఉపేందర్ రెడ్డికి తమ పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తో పాటు పలువురు మంత్రులు.. ఎమ్మెల్యేలు.. ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో సాయి అనే వ్యక్తి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసినప్పటికీ.. పది మంది ఎమ్మెల్యేల మద్దతు సంతకాలు లేకపోవడంతో శుక్రవారం దాన్ని తిరస్కరించారు. ఇతరులు ఎవరూ పోటీలో లేకపోవడంతో కాంగ్రెస్ అభ్యర్థుల ఎన్నిక ఏకగ్రీవమైంది.

# నేరాల తీరు మారింది.. పోలీసులూ అప్ గ్రేడ్ అవ్వాలి

- ప్రజలు ఆపదలో ఉంటే ముందుగా చూసేది పోలీసుల వైపే
- శాంతిభద్రతలు ఉంటేనే అభివృద్ధి సాధ్యమన్న సీఎం రేవంత్ రెడ్డి
- ఏటా డిసెంబరులో రిట్రీట్ నిర్వహించాలని అధికారులకు సూచన



**హైదరాబాద్, మార్చి 9 (మనసులో మాట):**

ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి పోలీస్ అధికారులు చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. తెలంగాణ పోలీస్ అకాడమీలో జరిగిన తెలంగాణ పోలీస్ ఆఫీసర్స్ రిట్రీట్-2026 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం ఎక్కడున్నామో తెలుసుకోగలిగితే ఎక్కడికి చేరుకోవాలో తెలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీజీపీ శివధర్ రెడ్డితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ రిట్రీట్ కార్యక్రమం ద్వారా సమస్యలు, పరిష్కారాలపై లోతుగా విశ్లేషించుకున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు.

## టెక్నాలజీతోనే నేరాలకు చెక్

ప్రస్తుతం నేరాల స్వరూపం పూర్తిగా మారిపోయిందని, సైబర్ క్రైమ్ విపరీతంగా పెరిగిపోతున్న ఈ రోజుల్లో వ్యవస్థను అప్ గ్రేడ్ చేసుకోవాల్సిన అవసరం ఉందని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. సాంకేతిక నైపుణ్యం ఉన్న అధికారులను నియమించుకోవాలని, ఉన్న సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్ గ్రేడ్ చేసుకోకపోతే నేరాలను నిరోధించలేమని స్పష్టం చేశారు. సమస్య ఏమిటో గుర్తిస్తే సగం పరిష్కారం అయినట్లేనని, సైబర్ క్రైమ్, నార్కోటిక్స్ వంటి అంశాలపై అధికారులు ఇచ్చిన ప్రతిపాదనలను విశ్లేషించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. సాధ్యాసాధ్యాలను పరిశీలించి చట్టం రూపంలో తీసుకువస్తే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని భరోసా ఇచ్చారు.

## రాష్ట్ర అభివృద్ధిలో పోలీసుల పాత్ర

ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే శాంతిభద్రతలు అదుపులో ఉండాలని రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 పాలసీ డాక్యుమెంట్ లక్ష్యాలను వివరిస్తూ 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. ఢిల్లీలో కాలుష్యం, బెంగళూరులో ట్రాఫిక్, ముంబై, చెన్నై నగరాల్లో వరదల వంటి సమస్యల నుండి మనం గుణపాఠం నేర్చుకోవాలని సూచించారు. ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న 2100 చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని కోర్ అర్బన్ రీజియన్ గా పరిగణించి పెట్టుబడులను ఆకర్షిస్తున్నట్లు తెలిపారు. ఏ సమస్య వచ్చినా ప్రజలు మొదట సహాయం కోసం పోలీసుల కోసమే ఎదురుచూస్తారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని కోరారు.

## విధుల నిర్వహణలో పారదర్శకత

పోలీస్ శాఖలో సిబ్బంది రేషనలైజేషన్ చేపట్టి



జనాభా ప్రాతిపదికన పోలీసింగ్ ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వివిధ విభాగాల మధ్య సమన్వయ లోపం లేకుండా చూసుకోవాలని సూచించారు. ఇతర శాఖల్లా పోలీస్ శాఖలో ఆటో ప్రమోషన్లు ఉండవని, పనితీరు ఆధారంగానే పోస్టింగులు ఉంటాయని తేల్చి చెప్పారు. పోలీస్ శాఖ ఎప్పటికప్పుడు అప్ గ్రేడ్ అవ్వాలని, అవసరమైన నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని భరోసా ఇచ్చారు. ఏటా డిసెంబరులో రిట్రీట్ నిర్వహించుకుంటే బడ్జెట్ లో అవసరమైన నిధులు కేటాయించవచ్చని రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు.

# వివాదాలకు దూరం.. పార్టీ ప్రయోజనాలే ముఖ్యం!

### రాజ్యసభ ఎన్నిక ధ్రువీకరణ పత్రం అందుకున్న వేం నరేందర్ రెడ్డి

### తెలంగాణ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడి

**హైదరాబాద్, మార్చి 9 (మనసులో మాట):**



తాను వివాదాలకు దూరమని.. రాజ్యసభకు కొత్తగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ అసెంబ్లీ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుండి రాజ్యసభకు ఎన్నికైనట్లు ధ్రువీకరణ పత్రాన్ని ఆయన అందుకున్నారు. అనంతరం అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద విలేకరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. పార్టీ ప్రయోజనాలే తన ప్రయోజనాలని.. తెలంగాణ రాష్ట్రానికి తన వంతుగా చేయగలిగింది చేస్తానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తనకు స్నేహం ఉందని చెప్పారు. అయితే సోషల్ మీడియాలో ఏం జరుగుతుందో తనకు తెలియదన్నారు.

తనకు కొత్త విషయాలు నేర్చుకోవడమంటే ఇష్టమని వేం నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఇన్ని రోజులు తన పని, పద్ధతి ఒకలా ఉండేదని.. ఇకపై మరోలా ఉంటుందని తెలిపారు. రాజ్యసభకు అవకాశం కల్పించిన పెద్దలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. రెండు వేల నాలుగు (2004) నుండి రెండు వేల తొమ్మిది (2009) వరకు తాను ఎమ్మెల్యేగా పనిచేశానని గుర్తు చేసుకున్నారు. ఇప్పటి నుండి పార్లమెంట్ వేదికగా పని చేయబోతున్నానని వెల్లడించారు. తెలంగాణ సమస్యల పరిష్కారం కోసం రాజ్యసభలో పోరాడతానని ఆయన వివరించారు.

# నకిలీ మందుల విక్రయంపై ప్రభుత్వం ఉక్కుపాదం!

### డీసీఏ ఆధ్వర్యంలో బల్క్ ఎస్ఎంఎస్ అలర్ట్ సిస్టమ్ ప్రారంభం

### నాణ్యతలేని మందుల గుర్తింపుతో వెంటనే విక్రయాల నిలిపివేతకు చర్యలు



**హైదరాబాద్, మార్చి 9 (మనసులో మాట):**

నాణ్యతలేని మందుల విక్రయాన్ని అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది. రాష్ట్ర డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డీసీఏ ఆధ్వర్యంలో బల్క్ ఎస్ఎంఎస్ అలర్ట్ సిస్టమ్‌ను ప్రారంభించారు. ఈ వ్యవస్థ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మెడికల్ షాపులకు వెంటనే సమాచారం అందించేలా చర్యలు తీసుకున్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా నాణ్యతలేని, అనుమానాస్పద మందులు గుర్తించిన వెంటనే అన్ని మెడికల్ షాపులకు ఎస్ఎంఎస్ ద్వారా అలర్ట్ పంపిస్తున్నారు.

దీంతో ఆ మందుల విక్రయాన్ని వెంటనే నిలిపివేయాలని మెడికల్ షాపులకు సూచనలు అందుతాయి. ప్రజలకు హానికరంగా మారే మందులు మార్కెట్‌లో అమ్మకుండా ముందుగానే అడ్డుకోవడమే ఈ వ్యవస్థ ప్రధాన లక్ష్యం. నాణ్యతలేని మందులు అమ్మడం వల్ల రోగుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉండటంతో ప్రభుత్వం ఈ చర్యలను చేపట్టింది. ఈ కొత్త వ్యవస్థకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మెడికల్ షాపులను ప్రభుత్వం అనుసంధానం చేస్తోంది. ఒకసారి అలర్ట్ జారీ అయిన వెంటనే ప్రతి ఫార్మసీకి సమాచారం చేరేలా డిజిటల్ సాంకేతికతను ఉపయోగిస్తున్నారు.

ఔషధాల నాణ్యత, పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు డిజిటల్ సాంకేతికతను వినియోగిస్తున్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆధునిక వ్యవస్థలను ప్రవేశపెట్టి మందుల నియంత్రణను మరింత కట్టుదిట్టం చేసేలా డీసీఏ అధికారులు చర్యలు చేపడుతున్నారు.

# లక్ష రూపాయల లంచం.. ఏసీబీకి చిక్కిన ఇద్దరు ఎస్సైలు!

### ఎల్బీనగర్ సైబర్ క్రైమ్ పీఎస్ లో అధికారుల అవినీతి బాగోతం

### నిందితుడిని అరెస్టు చేయకుండా ఉండేందుకు బేరసారాలు

### రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ బృందం

**హైదరాబాద్, మార్చి 9 (మనసులో మాట):**



సైబర్ క్రైమ్ కేసులో నిందితుడిని అరెస్టు చేయకుండా ఉండేందుకు లంచం తీసుకుంటూ ఇద్దరు ఆర్ఎస్సైలు ఏసీబీ అధికారులకు దొరికిపోయారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఎల్బీ నగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్సైలు ప్రమోద్ గౌడ్, జటావత్ బాబు నాయక్ సోమవారం లక్ష రూపాయల లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. ఎల్బీ నగర్ చౌరస్తాలో ఎస్సై జటావత్ బాబు ఈ నగదును తీసుకుంటుండగా.. ఏసీబీ డీఎస్పీ గంగసాని శ్రీధర్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి పట్టుకున్నారు. లక్ష రూపాయల నగదును స్వాధీనం చేసుకున్న అధికారులు.. నిందితులిద్దరిని అరెస్టు చేసి నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు.

### అవినీతిపై ఫిర్యాదు చేయండి

బాధ్యత గల ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు ఎవరైనా విధుల ఉల్లంఘనకు పాల్పడి లంచం డిమాండ్ చేస్తే వెనుకాడకుండా ఫిర్యాదు చేయాలని ఏసీబీ శాఖ సూచించింది. పది అరవై నాలుగు (1064) టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయవచ్చని తెలిపింది. అలాగే సోషల్ మీడియా ద్వారా ఫిర్యాదు చేయాలనుకునే వారు తొమ్మిది నాలుగు నాలుగు సున్నా నాలుగు నాలుగు ఆరు ఒకటి సున్నా ఆరు (9440446106) అనే వాట్సప్ నంబర్ ద్వారా కూడా సమాచారం అందించవచ్చని వెల్లడించింది.

# రైతుబంధు బంద్.. రాహుల్ బంధు స్టార్ట్!

- సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు
- ఏటా వెయ్యి కోట్ల కప్పం కట్టి పదవి కాపాడుకుంటున్నారు: కేటీఆర్

**రాజన్న సిరిసిల్ల, మార్చి 9 (మనసులో మాట):**

రాష్ట్రంలో రైతు బంధు పథకాన్ని బంద్ చేసి కొత్తగా రాహుల్ బంధు పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకువచ్చారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఏటా వెయ్యి కోట్ల రూపాయలు పంపడమే ఈ రాహుల్ బంధు పథకమని ఆయన అభివర్ణించారు. ఏటా వెయ్యి కోట్లు కప్పం కట్టి రేవంత్ తన పదవిని కాపాడుకుంటున్నారని ఆరోపించారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించిన కేటీఆర్.. మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థులను ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సభలో కేటీఆర్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం అంటే ఇళ్లు కూల్చడమేనా అని సూటిగా ప్రశ్నించారు.

### ఇళ్లు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా?

మూడో పంటకు రైతు బంధు వేయాల్సి ఉన్నా.. నేటికీ మూడో నెల వస్తున్నా రైతుల ఖాతాల్లో డబ్బులు వేయడం లేదని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు బంధుపై దృష్టి పెట్టాలని రేవంత్ రెడ్డికి చురకలంటించారు. రాష్ట్రానికి ఆర్థిక కష్టాలు ఉన్నాయని చెబుతూనే లక్షన్నర కోట్ల రూపాయలతో మూసీ సుందరీకరణ పనులు ఎవరి కోసం చేస్తున్నారని నిలదీశారు. ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వికలాంగుల ఇళ్లను సైతం నిర్దాక్షిణ్యంగా కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి సొంత ఇల్లు, ఆయన సోదరుడి ఇల్లు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నా చర్యలు ఎందుకు లేవని ప్రభుత్వాన్ని నిలదీశారు.

### ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయి?

కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి.. వెయ్యి రోజులు కావస్తున్నా అతీగతీ లేదని కేటీఆర్ విమర్శించారు. ఆడబిడ్డల పెళ్లికి తులం బంగారం, రైతులకు పంట బోనస్, మహిళలకు నెలకు రెండున్నర వేల రూపాయల ఆర్థిక సాయం హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. కేవలం ప్రకటనలకే పరిమితమైన ఈ ప్రభుత్వం ప్రజలను వంచిస్తోందని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రతిపక్షాలపై విమర్శలు చేస్తోందని మండిపడ్డారు.



# నిరుద్యోగుల వంచనపై అసెంబ్లీలో నిలదీస్తాం

- జాబ్ క్యాలెండర్ చిత్తు కాగితంగా మారింది: వేముల ప్రశాంత్ రెడ్డి
- ఈ నెల 13న నిరుద్యోగ మార్చ్.. అసెంబ్లీ ముట్టడికి జేఏసీ పిలుపు

**నిజామాబాద్, మార్చి 9 (మనసులో మాట):**

ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ గాలిలో కలిసిందని.. అసెంబ్లీ సాక్షిగా విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ అభాసుపాలయ్యిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. రెండున్నరేళ్లు గడుస్తున్నా నోటిఫికేషన్లు ఎండమావిగా మారాయని ఆయన ఆరోపించారు. వీటన్నటిపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని ఎండగడతామని.. ఉద్యోగాల కల్పనపై నిలదీస్తామని స్పష్టం చేశారు. సమాధానం చెప్పేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదని అర్థం అవుతోందని.. నిరుద్యోగులు కళ్లు కాయలు కాసేలా ఎదురుచూసినా ఫలితం లేకపోవడంతో కాంగ్రెస్ సర్కారు తమను నమ్మించి మోసం చేసిందని నిరుద్యోగులు నిరసనలు వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని మండిపడ్డారు. హామీ మేరకు వెంటనే ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వాలని వేముల డిమాండ్ చేశారు.



### పోలీస్ కొలువుల కోసం పోరుబాట

పోలీస్ శాఖలో తక్షణమే ఇరవై వేల పోస్టులతో నోటిఫికేషన్ ఇవ్వాలని 'పోలీస్ ఉద్యోగాల నిరుద్యోగ జేఏసీ' డిమాండ్ చేస్తోంది. దీనికి సంబంధించి భారీ నిరసనలకు పిలుపునిస్తూ పోస్టర్ ను ఆవిష్కరించారు. వయోపరిమితిని ముప్పై ఐదు ఏళ్లకు పెంచాలని.. జీవో నలభై ఆరును రద్దు చేయాలని.. లాంగ్ జంప్ ను మూడు పాయింట్ ఎనిమిది మీటర్లకు తగ్గించాలనే ప్రధాన డిమాండ్లతో నిరసనలు చేపట్టనున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ పోలీస్ ఉద్యోగార్థులకు అలవిగాని హామీలు ఇచ్చి.. అధికారంలోకి వచ్చాక తమను పట్టించుకోవడం లేదని అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### 13న అసెంబ్లీ ముట్టడి

ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం కర్ణాటక తరహాలో ఉద్యమిస్తామని నిరుద్యోగులు హెచ్చరిస్తున్నారు. 'తెలంగాణ నిరుద్యోగ జేఏసీ' ఆధ్వర్యంలో ఈ నెల పదమూడున నిరుద్యోగ మార్చ్ నిర్వహించనున్నారు. రెండు లక్షల ఉద్యోగాల కల్పనలో ప్రభుత్వం విఫలమైనందున భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. పదమూడున అసెంబ్లీ ముట్టడితో పాటు టీజీపీఎస్సీని కూడా ముట్టడిస్తామని జేఏసీ నాయకులు ప్రకటించారు. బడ్జెట్ సమావేశాల లోపు అన్ని శాఖల్లోని ఖాళీలతో కొత్త జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆగస్టులో అసెంబ్లీలో ప్రకటించిన క్యాలెండర్ చిత్తు కాగితంలా మారిపోయిందని.. నోటిఫికేషన్లు రాకపోవడంతో కోచింగ్ సెంటర్లలో సమయం, డబ్బు వృథా అవుతున్నాయని నిరుద్యోగులు వాపోతున్నారు. ఇంటి నుండి డబ్బులు తెచ్చుకోలేక.. ఊళ్లకు వెళ్తే తలెత్తుకోలేక మానసిక క్షోభ అనుభవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాల్సిందే!

### దక్షిణ మధ్య రైల్వే జీఎంకు బీఆర్ఎస్ నేతల వినతి

### భూములు కోల్పోయిన స్థానికులకు ఉద్యోగాలివ్వాలని డిమాండ్

**హైదరాబాద్, మార్చి 9 (మనసులో మాట):**

బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ బాబు సోమవారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ తో భేటీ అయ్యారు. కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటుతో పాటు స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ కావాలని నలభై ఏళ్ల నుండి డిమాండ్ ఉందని తెలిపారు. అయితే కేంద్ర ప్రభుత్వం పదేళ్ల క్రితం వ్యాగన్ ఫ్యాక్టరీ కోసం ప్రకటన చేసిందని గుర్తు చేశారు. స్థానిక నాయకులు ఈ ప్రాంత రైతులతో మాట్లాడి తక్కువ ధరకే భూమి ఇవ్వడానికి ఒప్పించారని వివరించారు.

ఫ్యాక్టరీలో పనులను ప్రైవేటు వ్యక్తులతో కాకుండా స్థానికులతోనే చేయించాలని వారు కోరారు. కాజీపేట రైల్వే డివిజన్ అంశంపై రైల్వే బోర్డు నిర్ణయం తీసుకుంటుందని జీఎం వీరికి వివరించారు. కూతూరులో స్థానికులకు అవకాశం కల్పించిన విధంగానే.. కాజీపేటలో భూములు కోల్పోయిన బాధితులకు ఉద్యోగాలు ఇవ్వాలని నేతలు డిమాండ్ చేశారు.

# విద్యుత్ ఘాతానికి ఇద్దరు కూలీలు బలి!

### మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం మేదరిపేటలో విషాదం

**మంచిర్యాల, మార్చి 9 (మనసులో మాట):**

మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం మేదరిపేటలో సోమవారం ఉదయం విషాద ఛాయలు అలముకున్నాయి. ఇండియన్ పెట్రోల్ బంకు వద్ద విద్యుత్ షాక్ కు గురై ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పెట్రోల్ బంక్ నుండి ఎత్తైన ఇనుప స్టాండ్ ను తీసుకెళ్లే క్రమంలో మెయిన్ లైన్ విద్యుత్ తీగలు స్టాండ్ కు తగలడంతో ఈ ప్రమాదం జరిగింది. మృతులను మాదాపూర్‌కు చెందిన చల్ల లక్ష్మీనారాయణ (45), వెల్గనూర్‌కు చెందిన చందనగిరి నాగరాజు (40) గా గుర్తించారు. వీరు స్థానికంగా కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇద్దరి మృతితో వారి కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. బంకు నిర్వాహకుల నిర్లక్ష్యం వల్లే ఈ ఘోర ప్రమాదం జరిగిందని, బాధిత కుటుంబాలకు తగిన నష్ట పరిహారం అందించాలని కోరుతూ మృతుల బంధువులు ఆందోళన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న ఎస్సై తహసీనుద్దీన్ ఘటన స్థలానికి చేరుకుని, కేసు నమోదు చేసి వివరాలు సేకరించారు.

# సివిల్ డిఫెన్స్ వాలంటీర్ శిక్షణా కార్యక్రమం ప్రారంభం!

- విపత్తుల సమయంలో యువతే ప్రథమ స్పందనకారులు
- సైఫాబాద్ పీజీ కాలేజీలో శిక్షణ ప్రారంభించిన జీవీ నారాయణ రావు
- ఏడు రోజుల పాటు అగ్నిమాపక, ప్రథమ చికిత్స అంశాలపై తర్ఫీదు

**హైదరాబాద్, మార్చి 9 (మనసులో మాట):**

తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ సివిల్ డిఫెన్స్ శాఖ ఆధ్వర్యంలో 'సివిల్ డిఫెన్స్ వాలంటీర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్' అనే కొత్త కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది. అత్యవసర సేవలు అందే లోపు యువతను ప్రథమ స్పందనకారులుగా సిద్ధం చేయడమే ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశం. ఈ శిక్షణ కార్యక్రమం మార్చి తొమ్మిది నుండి పదిహేను (2026) వరకు మొత్తం ఏడు రోజుల పాటు జరగనుంది. సోమవారం హైదరాబాద్‌లోని సైఫాబాద్ పీజీ కాలేజీలో ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జీవీ నారాయణ రావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం అన్ని శాఖలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఎయిర్ రైడ్స్, కెమికల్ దాడులు, న్యూక్లియర్ ప్రమాదాలతో పాటు ఇతర విపత్తుల సమయంలో శిక్షణ పొందిన వాలంటీర్లు ప్రభుత్వానికి అండగా నిలవవచ్చని చెప్పారు. ఈ ఏడు రోజుల్లో వాలంటీర్లకు రక్షణ చర్యలు, అగ్నిమాపక పద్ధతులు, ప్రథమ చికిత్స, గుంపును నియంత్రించడం, సహాయక సామాగ్రి పంపిణీ వంటి అంశాల్లో లోతైన అవగాహన కల్పిస్తారు. అత్యవసర పరిస్థితుల్లో వీరు పోలీస్, ఫైర్ సర్వీసెస్, ఎన్డీఆర్ఎఫ్ వంటి విభాగాలతో సమన్వయం చేసుకుంటూ ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తారు.

డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ సివిల్ డిఫెన్స్ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. శిక్షణ పొందిన వాలంటీర్ల వల్ల బలమైన కమ్యూనిటీ ఏర్పడి విపత్తుల సమయంలో ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఫ్ఓ ఎంజెడ్-1 బీ. సుధాకర్ రావు, ప్రిన్సిపల్ డీ. కరుణ సాగర్, వైస్ ప్రిన్సిపల్ ఈ. రామాతో పాటు ఫైర్ శాఖకు చెందిన ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# నమ్మితే నట్టేట ముంచారు

- సిద్ధార్థ కాలేజీ యాజమాన్యంపై బాధితుడి ఆగ్రహం!
- సెక్యూరిటీ డిపాజిట్ పేరుతో లక్షలాది రూపాయల కోత
- డబ్బులు అడిగితే బౌన్సర్లతో వేధింపులని అచ్యుతరావు ఆవేదన






ఘట్కేసర్, మార్చి 9 (మనసులో మాట):

నమ్మకంతో వెళ్తే నట్టేట ముంచారు.. కష్టపడి పనిచేస్తే కన్నీళ్లే మిగిల్చారు. వందల మంది విద్యార్థులకు ఆకలి తీర్చిన అచ్యుతరావును హాస్టల్ యాజమాన్యం నిలువునా ముంచేసింది. సుమారు పద్దెనిమిది నెలల పాటు సెక్యూరిటీ డిపాజిట్ పేరుతో లక్షలాది రూపాయలు కట్ చేసి.. ఇప్పుడు అడిగితే బౌన్సర్లతో బయటకు గెంటేస్తున్నారంటూ బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

### నమ్మించి మోసం చేసిన యాజమాన్యం

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ ఎనిమిదో డివిజన్ పోచారం పరిధిలోని చౌదరిగూడ సిద్ధార్థ కాలేజీ చైర్మన్ హనుమంతరావు పిలుపు మేరకు అచ్యుతరావు బాధ్యత తీసుకున్నాడు. సుమారు రెండువందల యాభై మంది విద్యార్థులకు మూడు పూటలా భోజన సదుపాయం కల్పించాలని చైర్మన్ కోరగా ఈ పనిని ప్రారంభించాడు. అయితే ప్రతి నెలా వచ్చే బిల్లులో సెక్యూరిటీ డిపాజిట్ పేరుతో ముప్పై ఐదు వేల రూపాయల నుండి లక్ష రూపాయల వరకు యాజమాన్యం కోత విధించింది. ఇలా దాదాపు పద్దెనిమిది నెలల పాటు భారీ మొత్తంలో డబ్బులు ఆపుకుని.. తీరా అడిగితే వాయిదాలు వేస్తూ కాలక్షేపం చేశారు.

### బౌన్సర్లతో బయటకు గెంటివేత

తన డబ్బులు తనకు ఇవ్వాలని మేనేజ్‌మెంట్‌ను కలవడానికి వెళ్తే బౌన్సర్లను పెట్టి గేటు బయటకే నెట్టివేస్తున్నారని బాధితుడు అచ్యుతరావు వాపోయాడు. ఇప్పటికే సెటిల్ చేశామని మేనేజ్‌మెంట్ అబద్ధాలు చెబుతోందని.. మేనేజ్‌మెంట్ తనకు ఇచ్చిందెంత, ఇవ్వాల్సిందెంత అనే అంశాలపై తన వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నాడు. తనకు న్యాయం చేయాలని అచ్యుతరావు కోరుతున్నాడు.

# మహిళల హక్కులు.. ఉద్యమకారుల త్యాగఫలం!

- ఎల్బీనగర్‌లో శ్రామిక మహిళా దినోత్సవ వేడుకలు
- వేధింపులు, వివక్షపై పీఓడబ్ల్యూ నేత అనసూయ ఆవేదన




ఎల్బీనగర్, మార్చి 9 (మనసులో మాట):

వనస్థలిపురం లోని శ్రీనివాసపురం కాలనీ కమ్యూనిటీ హాల్ లో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎల్బీనగర్ కమిటీ అధ్యక్షురాలు విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి జి. అనసూయ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళల హక్కుల పోరాట దినం అమెరికాలో జరిగిన కుట్టు పనిచేసే మహిళల ఉద్యమ స్ఫూర్తికి గుర్తుగా జరుపుకుంటున్నామని తెలిపారు.

### పోరాటాల స్ఫూర్తి..

పందొమ్మిది వందల పది (1910) సంవత్సరంలో పోలీసుల దాడిలో, కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన మహిళా ఉద్యమకారుల త్యాగాల ఫలితంగానే నేడు మహిళలు హక్కులను సాధించుకున్నారని అనసూయ గుర్తు చేశారు. అయితే నేటికీ మనం అవే డిమాండ్లతో మహిళా దినాన్ని జరుపుకోవాల్సి రావడం విచారకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు మహిళలు ఉన్నత చదువులు చదువుకుంటూ అన్ని రంగాల్లో పనిచేస్తున్నప్పటికీ.. ఇంటా బయట అనేక సమస్యలను, వేధింపులను ఎదుర్కోవాల్సి వస్తోందని వివరించారు.

### వివక్షను అరికట్టాలి..

సమాజంలో లైంగిక వేధింపులు, అత్యాచారాలు, కుల వివక్ష వంటివి సాధారణమైపోయాయని.. వీటిని అరికట్టడానికి ప్రభుత్వం, సమాజం ప్రత్యేక కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ ఎల్బీనగర్ కమిటీ సభ్యులు ప్రేమలత, మానస, అఖిల, మాణిక్యమ్మ, అనిత, నిర్మల, పారిజాత, లక్ష్మి, సంతోష పాల్గొన్నారు.

# విద్యారంగానికి 20 శాతం బడ్జెట్ కేటాయించాలి!

- ప్రైవేటు స్కూళ్లలో ఫీజుల నియంత్రణకు పటిష్ట వ్యవస్థ ఉండాలి
- ప్రభుత్వ బడుల్లో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించాలని రఘునందన్ డిమాండ్






ఎల్బీనగర్, మార్చి 9 (మనసులో మాట):

మార్చి 20వ తేదీన ప్రవేశపెట్టే తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉందని బాలల హక్కుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. విద్యారంగంలో నిధుల కొరత కారణంగానే పాఠశాలల నిర్వహణ సక్రమంగా జరగడం లేదని.. సమస్యలన్నింటికీ నిధుల కొరతే ప్రధాన కారణమని అనేక సర్వేల్లో తేలిందని బాలల హక్కుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రైజింగ్ నంబర్ 1 అని చెబుతున్నప్పటికీ.. విద్యారంగానికి కేటాయించే నిధుల విషయంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అట్టడుగు స్థాయిలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్ 13 శాతం, రాజస్థాన్ 18 శాతం, మధ్యప్రదేశ్ 16 శాతం, బీహార్ 18.4 శాతం నిధులు కేటాయిస్తుంటే.. తెలంగాణ మాత్రం కేవలం 7.57 శాతమే కేటాయించిందని పేర్కొన్నారు. దక్షిణ భారతదేశంలోని కేరళ 14.8 శాతం, తమిళనాడు 13.4 శాతం, ఆంధ్రప్రదేశ్ 12 శాతానికి పైగా నిధులు కేటాయిస్తున్నాయని వివరించారు.

### బడ్జెట్ లో తగ్గుతున్న కేటాయింపులు..

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొలి ఏడాది 10.89 శాతంగా ఉన్న విద్యా బడ్జెట్.. గత పదేళ్ల పాలనలో 6.5 శాతానికి పడిపోయిందని రఘునందన్ విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో 15 శాతం నిధులు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గడిచిన రెండేళ్లలో 7.3 శాతం, 7.57 శాతమే కేటాయించిందని మండిపడ్డారు. ఈ సారైనా కనీసం 20 శాతం నిధులు ఇవ్వాలని కోరారు. నిధుల కొరత వల్ల రాష్ట్రవ్యాప్తంగా 13,574 బడుల్లో గదులు లేవని.. 21,507 స్కూళ్లలో ఒకే ఒక టాయిలెట్ ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కంప్యూటర్ ల్యాబ్ లు లేని బడులు 22,047 ఉన్నాయని.. మౌలిక వసతుల లేమితో గత రెండేళ్లలో 4,000 బడులు మూతపడ్డాయని తెలిపారు. దాదాపు 20 వేల స్కూళ్లలో సగటున ఇద్దరే ఉపాధ్యాయులు ఉన్నారని.. వేలాది పాఠశాలల్లో సైన్స్, లెక్కలు, భాషా పండితుల కొరత వేధిస్తోందని వివరించారు.

### పర్యవేక్షణ లోపించిన వైనం..

రాష్ట్రంలోని 33 జిల్లాలకు గాను 26 జిల్లాలకు పూర్తిస్థాయి జిల్లా విద్యాశాఖ అధికారులు (డీఈఓ) లేరని రఘునందన్ గుర్తు చేశారు. ఇంచార్జీలతో పర్యవేక్షణ వ్యవస్థ కుప్పకూలిందని.. కలెక్టర్లకు డీఈఓ బాధ్యతలు అప్పగించడం హేతువిరుద్ధమని పేర్కొన్నారు. డీఈఓ పదవిలో ఉండేవారికి తప్పనిసరిగా బీఈడీ అర్హత ఉండాలని.. పాఠశాల విద్యతో సంబంధం లేని వారికి ఈ బాధ్యతలు ఇవ్వకూడదని స్పష్టం చేశారు. అనేక ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్లు, వాచ్ మెన్ లేకపోవడంతో టీవీలు, ఐఎఫ్పీ ప్యానెల్స్ వంటి విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి బడిని 'మా బడి' అని గర్వంగా చెప్పుకునేలా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని రఘునందన్ పేర్కొన్నారు.

### ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించాలి..

ప్రతి ప్రాథమిక పాఠశాలకు పీఈటీ పోస్టును మంజూరు చేయాలని రఘునందన్ డిమాండ్ చేశారు. చైనా వంటి దేశాలు పాఠశాల స్థాయి నుంచే క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చి ప్రపంచ స్థాయిలో రాణిస్తున్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వ బడుల్లో ఎల్ కేజీ, యూకేజీ తరగతులు లేకపోవడం వల్లనే తల్లిదండ్రులు ప్రైవేటు స్కూళ్ల వైపు వెళ్తున్నారని.. అందువల్ల వెంటనే అన్ని ప్రభుత్వ బడుల్లో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించాలని కోరారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణకు పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. ఖాళీగా ఉన్న డీఈఓ పోస్టులు భర్తీ చేయాలని.. తాగునీరు, మధ్యాహ్న భోజనం నాణ్యత పెంచాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రే స్వయంగా విద్యాశాఖను నిర్వహిస్తున్నందున ప్రత్యేక దృష్టి సారించి బడ్జెట్లో 20 శాతం నిధులు కేటాయించాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది.

# సరూర్ నగర్ లో ఘనంగా మహిళా దినోత్సవం!

### సీపీఐ ఆధ్వర్యంలో మహిళలకు సన్మానం

### కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన బాతరాజు నర్సింహ




ఎల్బీనగర్, మార్చి 9 (మనసులో మాట):

భారత కమ్యూనిస్టు పార్టీ సరూర్ నగర్ మండల సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఐ సరూర్ నగర్ మండల కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు బాతరాజు నర్సింహ హాజరయ్యారు. మహిళా సోదరీమణులకు శాలువాలతో సన్మానం చేసి, కేక్ కట్ చేయించి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రామిక మహిళల పోరాట స్ఫూర్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ రంగారెడ్డి జిల్లా సమితి సభ్యులు రామావత్ సక్రు నాయక్, వద్రే ఇస్తారి, నూర్జహా తో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# సాహిత్యం ప్రజలకు నిరంతర చైతన్యం

### హయత్ నగర్ లో కవిత్వోద్యమాలపై సర్టిఫికెట్ కోర్సు ప్రారంభం

### సమాజ ప్రతిబింబమే సాహిత్యం అన్న ప్రిన్సిపల్ సురేష్ బాబు




ఎల్బీనగర్, మార్చి 9 (మనసులో మాట):

హయత్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో 'తెలుగులో కవిత్వోద్యమాలు' అనే అంశంపై సర్టిఫికెట్ కోర్సును కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు అధ్యక్షతన లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ సమాజ ప్రతిబింబమే సాహిత్యం అని.. దేశ కాల పరిస్థితులకు అనుగుణంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక అంశాలలో మార్పులు చోటు చేసుకుంటాయని తెలిపారు. వీటిని సాహిత్యం అనేక ప్రక్రియలలో రికార్డు చేస్తూ ప్రజలను నిరంతరం చైతన్య పరుస్తుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఇందిర, తెలుగు విభాగాధిపతి డాక్టర్ బి. నరసింహ పాల్గొన్నారు. వీరితో పాటు అధ్యాపకులు డాక్టర్ వెంకటలక్ష్మి, డాక్టర్ శశిధర్, యాదయ్య, మల్లేశం, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ అపర్ణ చతుర్వేది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జనాభా దామాషా ప్రకారం బీసీలకు బడ్జెట్

### అసెంబ్లీలో యాభై వేల కోట్లు కేటాయించాలన్న బాతరాజు నర్సింహ

### సరూర్ నగర్ డిప్యూటీ తహసీల్దార్ కు వినతి పత్రం అందజేత



ఎల్బీనగర్, మార్చి 9 (మనసులో మాట):

బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో సరూర్ నగర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ భానుకు సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు బాతరాజు నర్సింహ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. జనాభాలో బీసీలు పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికీ వారికి సమాన న్యాయం జరగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని రంగాలలో ఉన్నప్పటికీ వారు వెనుకబడి ఉండటం విచారకరమని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇకపై జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయించి బీసీలకు అన్ని విధాలుగా న్యాయం చేయాలని కోరారు.

బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సమితి పిలుపు మేరకు మార్చి ఇరవైన అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్ లో బీసీలకు యాభై వేల కోట్ల రూపాయలు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని, అట్రాసిటీ చట్టాన్ని బీసీ కులాలకు కూడా వెంటనే వర్తింపజేయాలని, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. బ్యాంకులతో సంబంధం లేకుండా బీసీలకు చెందిన చిన్న వ్యాపారులకు పది లక్షల రూపాయల చొప్పున వ్యక్తిగత రుణాలు అందించాలని, నామినేటెడ్ పదవుల్లో యాభై శాతం రిజర్వేషన్లు కేటాయించాలని కోరారు.

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో బీసీలకు యాభై శాతం రిజర్వేషన్లు కల్పించాలని బాతరాజు నర్సింహ డిమాండ్ చేశారు. విద్యా హక్కు చట్టం ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల పిల్లలకు ఉచిత విద్యను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి మండల కన్వీనర్ జిల్లాల కృష్ణ, ఎండీ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# హయత్ నగర్ ప్రజా సమస్యలపై అధికారులకు వినతి!

**కుమ్మరి కుంట చెరువు ప్రక్షాళనకు నవజీవన్ రెడ్డి డిమాండ్**

**దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులు, పార్కుల రక్షణకు విజ్ఞప్తి**



**ఎల్బీనగర్, మార్చి 9 (మనసులో మాట):**

ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గానికి చెందిన బిజెపి కార్పొరేటర్లతో కలిసి పలు ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ లోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరారు.

### కుమ్మరి కుంట చెరువు సమస్య

హయత్ నగర్ లోని కుమ్మరి కుంట చెరువు పూర్తిగా గుర్రపుడెక్కతో నిండి ఉండటంతో తీవ్ర దుర్వాసన వస్తోందని నవజీవన్ రెడ్డి తెలిపారు. దీనివల్ల విపరీతంగా దోమలు పెరిగి పరిసర కాలనీల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వెంటనే చెరువును శుభ్రపరచి దోమల నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.

### దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులు

హయత్ నగర్ నుండి ఇంజాపూర్ వెళ్లే మార్గంలో జైస్వాల్ ఫర్నిచర్ సమీపంలో గత వర్షాకాలంలో దెబ్బతిన్న రోడ్డు ఇప్పటివరకు మరమ్మత్తులకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రహదారి విజయవాడ జాతీయ రహదారి, నాగార్జున సాగర్ జాతీయ రహదారిని కలిపే కీలక మార్గం కావడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని.. వెంటనే బీటీ రోడ్డు పనులు చేపట్టాలని కోరారు.

### పార్కుల ఆక్రమణలు, పారిశుద్ధ్యం

హయత్ నగర్ డివిజన్ లోని పలు కాలనీల్లో పార్కు స్థలాలకు సరైన రక్షణ లేకపోవడంతో ఆక్రమణలకు గురవుతున్నాయని తెలిపారు. పార్కు స్థలాలకు వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలని అధికారులను కోరారు. అలాగే పలు కాలనీల్లో పారిశుద్ధ్యం అధ్వాన్నంగా ఉందని, చెత్తను సమయానికి తొలగించి శుభ్రత చర్యలు మెరుగుపరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ కార్పొరేటర్లు రాధా ధీరజ్ రెడ్డి, కొప్పుల నరసింహారెడ్డి, పవన్, రంగ నరసింహ గుప్తా, ప్రేమ మహేశ్వర్ రెడ్డి, చింతల అరుణా సురేందర్ యాదవ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి!

**తుర్కయాంజాల్ కాలనీల సమస్యలపై ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సమీక్ష**

**వెంకటేశ్వర స్వామి, బీరప్ప స్వామి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే**

**శానిటేషన్, డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరచాలని అధికారులకు ఆదేశం**



**రంగారెడ్డి జిల్లా, మార్చి 9 (మనసులో మాట):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక"లో భాగంగా తుర్కయాంజాల్ కమ్మగూడ పరిధిలోని పలు కాలనీల అభివృద్ధి పనులపై ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సమీక్ష నిర్వహించారు. శివాజీ నగర్ ఫేస్ 2, అన్నపూర్ణ కాలనీ, వశిష్ట కాలనీ, సాయి ప్రియ కాలనీ, సాయి నగర్, ఇందిరమ్మ కాలనీ, నవ భారత్ కాలనీ, టీచర్స్ కాలనీ, మన్నెగూడ, ఎంఎం కుంట ప్రాంతాల వాసులతో ఆయన ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి కాలనీ, ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. కాలనీల అభివృద్ధికి కావాల్సిన నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. సమస్యలను తెలుసుకునేందుకు అధికారులు నేరుగా ప్రజల వద్దకే వెళ్లాలని సూచించారు. ప్రతి కాలనీలో శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులను ఆదేశించారు. నివాసితులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అండర్ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని స్పష్టం చేశారు.

అనంతరం తుర్కయాంజాల్ కమ్మగూడలో వెలసిన వెంకటేశ్వర స్వామి వారి సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కురుమ సోదరుల ఆరాధ్య దైవం బీరప్ప స్వామి కల్యాణ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి, బీరప్ప స్వామి కృపతో నియోజకవర్గంతో పాటు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. భగవంతుని దీవెనలతో ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# నోముల వెంకటేశ్వర్లుకు 'తెలంగాణ బెస్ట్ సైకాలజిస్టు' అవార్డు

- **మానసిక ఆరోగ్య సేవల్లో విశిష్ట కృషికి గుర్తింపు**
- **గోల్డ్ మెడల్, స్వర్ణ ఘంటా కంకణంతో ఘన సన్మానం**



**ఎల్బీనగర్, మార్చి 9 (మనసులో మాట):**

సికింద్రాబాద్ హరిహర కళా భవన్‌లో సర్ సీవీ రామన్ అకాడమీ, సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ముప్పై ఎనిమిదో సేవా ఉగాది మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్, ప్రముఖ సైకాలజిస్టు డాక్టర్ నోముల వెంకటేశ్వర్లుకు 'తెలంగాణ బెస్ట్ సైకాలజిస్టు అవార్డు ఉ 2026' ప్రదానం చేశారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్, డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, కృష్ణ చాముండేశ్వర మహర్షి, మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలరపు లింబాద్రి ముఖ్య అతిథులుగా హాజరై ఆయనను ఘనంగా సత్కరించారు. మానసిక ఆరోగ్య రంగంలో ఆయన చేసిన విశిష్ట కృషికి గుర్తింపుగా గోల్డ్ మెడల్, స్వర్ణ ఘంటా కంకణం, అవార్డు ట్రోఫీ, సర్టిఫికేట్ అందజేసి శాలువాతో సన్మానించారు.

### అలుపెరగని సేవలు

గత పదిహేను సంవత్సరాలుగా మానసిక ఆరోగ్య రంగంలో సేవలు అందిస్తున్న నోముల వెంకటేశ్వర్లు.. ఇప్పటివరకు సుమారు ఐదు వేల మంది విద్యార్థులు, వందలాది కుటుంబాలకు కౌన్సెలింగ్ సేవలు అందించారు. రాష్ట్రవ్యాప్తంగా మూడు వందలకు పైగా విద్యాసంస్థలను సందర్శించి మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు యాభైకి పైగా ఉచిత వైద్య, మానసిక ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా లక్ష మొక్కలను పంపిణీ చేసిన ఆయన.. ఎఫ్ ఎం రేడియో కార్యక్రమాలు, టీవీ చర్చలు, పత్రికా వ్యాసాల ద్వారా సామాజిక చైతన్యం కల్పిస్తున్నారు.



### అవార్డుల పంట

గతంలో ఆయనకు బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్, కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్, మాజీ గవర్నర్ సీ. రంగరాజన్ చేతుల మీదుగా సన్మానాలు లభించాయి. జేసీఐ సంస్థ నుండి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు, శారద ఎడ్యుకేషనల్ సొసైటీ అవార్డు, వింగ్స్ ఆఫ్ ఫైర్ ఎక్సలెన్సీ అవార్డులను కూడా అందుకున్నారు. వెంకటేశ్వర్లుకు అవార్డు రావడం పట్ల హయత్‌నగర్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.




# ఇళ్లు, స్థలాల కోసం సీపీఎం భూపోరాటం

- **రేవంత్ రెడ్డిని కూడా ఇంటికి పంపిస్తాం: జాన్ వెస్లీ హెచ్చరిక**
- **ఎల్బీనగర్ లో ఉద్రిక్తత.. సీపీఎం నేతల అరెస్టు**

**ఎల్బీనగర్, మార్చి 9 (మనసులో మాట):**

ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వకుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కూడా కేసీఆర్ మాదిరిగా ఇంటికి పంపిస్తామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ హెచ్చరించారు. ఎల్బీనగర్ సీపీఎం సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నుంచి ప్రజా భవన్ వరకు తలపెట్టిన పాదయాత్ర కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జాన్ వెస్లీతో పాటు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రమోహన్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ పేదలకు ఇళ్లు ఇవ్వమని అడిగినందుకే గతంలో కేసీఆర్ ను కమ్యూనిస్టులు ఇంటికే పరిమితం చేశారని గుర్తు చేశారు. నాటి పోరాటాలకు మద్దతు తెలిపిన రేవంత్ రెడ్డి.. నేడు అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారంటీలు అడిగితే అరెస్టులు చేయించడం దారుణమని మండిపడ్డారు. ప్రభుత్వ భూములను ఇష్టారాజ్యంగా అమ్ముతున్న సర్కారు.. పేదలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని ధ్వజమెత్తారు. కార్పొరేట్లకు కట్టబెట్టిన భూములను తిరిగి పేదలకు పంపిణీ చేస్తామన్న మాట ఏమైందని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం కనీసం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లనైనా నిర్మించిందని.. కానీ ప్రస్తుత ప్రభుత్వం పేదల ఇళ్లను కూల్చడమే లక్ష్యంగా పెట్టుకుందని ఆరోపించారు. కేసీఆర్ నిర్మించి ఖాళీగా ఉన్న ఇళ్లను అర్హులైన పేదలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నా నేటికీ విచారణ లేదని వివరించారు.

### రణరంగంగా మారిన ఎల్బీనగర్ చౌరస్తా

పాదయాత్రకు అనుమతి లేదని పోలీసులు అడ్డుకోవడంతో ఎల్బీనగర్ చౌరస్తా రణరంగంగా మారింది. నేతలను అదుపులోకి తీసుకునే క్రమంలో మహిళా కార్యకర్తలు పోలీసులను అడ్డుకోవడంతో తోపులాట జరిగింది. జాన్ వెస్లీ, భూపాల్, పగడాల యాదయ్య, చంద్రమోహన్ లను పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. విషయం



తెలుసుకున్న వందలాది మంది కార్యకర్తలు, మహిళలు పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి నిరసన తెలిపారు.

ఏసీపీ కృష్ణయ్య, ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్ నేతలతో చర్చలు జరిపి శాంతిభద్రతల దృష్ట్యా పాదయాత్రను అడ్డుకున్నట్లు వివరించారు. అయితే అరెస్టులు, జైళ్లు కమ్యూనిస్టులకు కొత్త కాదని.. ఇళ్లు ఇచ్చే వరకు పోరాటం ఆపబోమని నేతలు స్పష్టం చేశారు. సాగర్ రింగ్ రోడ్డు నుంచి ఎల్బీనగర్ రింగ్ రోడ్డు వరకు సుమారు ఏడు వందల మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ కమిటీ ప్రతినిధులు పీ. రామస్వామి, బీ. కాశయ్య, ఎం. రాధమ్మ, లక్ష్మణ్, గంగమ్మ, పద్మ, అంజి రాథోడ్, ముత్యం, రేణుక, వెంకటమ్మ, రాములమ్మ పాల్గొన్నారు.

# లక్ష రూపాయల లంచం తీసుకుంటూ.. ఏసీబీకి చిక్కిన ఎస్ఐలు!

**ఎల్బీనగర్ సైబర్ క్రైమ్ పీఎస్ లో కలకలం**

**41ఏ నోటీసు ఇచ్చేందుకు డిమాండ్.. రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న అధికారులు**

**ఎల్బీనగర్, మార్చి 9 (మనసులో మాట):**

ఎల్బీనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఇద్దరు ఎస్ఐలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కడం కలకలం రేపింది. ఒక నిందితుడికి సీఆర్పీసీ 41ఏ నోటీసు ఇచ్చేందుకు ఎస్ఐలు బాబునాయక్, ప్రమోద్ లు ఫిర్యాదుదారుడి నుండి లక్ష రూపాయలు లంచం డిమాండ్ చేశారు. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ హైదరాబాద్ రేంజ్–2 డీఎస్పీ గంగసాని శ్రీధర్ బృందం, సైబర్ స్టేషన్‌లో సోదాలు నిర్వహించి, లంచం సొమ్ము తీసుకుంటుండగా ఎస్ఐ లను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.









# ప్రభుత్వ పాఠశాలలకు విద్యా, క్రీడా సామగ్రి పంపిణీ

- మెడ్వాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చేయూత
- బ్యాగులు, పుస్తకాలు, క్రీడా కిట్లు అందజేసిన నిర్వాహకులు

**సంగారెడ్డి, మార్చి 9 (మనసులో మాట):**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలంలోని ఎంపీ యూపీఎస్ చిన్న కంజరల, ఎంపీపీ ఎస్, జెడ్పీహెచ్ఎస్ పెద్ద కంజరల, యూపీఎస్ ఇంద్రేశం పాఠశాలల్లో పార్కర్ హనీ ఫిన్ ఇండియా సంస్థ సహకారంతో మెడ్వాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎడ్యుకేషన్ కిట్లు, క్రీడా సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పుస్తకాలు, బెల్టు, టై, షూస్, కంపాస్ బాక్సు, పెన్ను, పెన్సిలు, లైబ్రరీ పుస్తకాలు వంటి విద్యా సామగ్రిని అందజేశారు.

మెడ్వాన్ డైరెక్టర్ హెచ్. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ఇలాంటి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. గ్రామంలోని పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలల్లోనే చదవాలన్నదే తమ ముఖ్య ఉద్దేశమని చెప్పారు. గత ఐదు సంవత్సరాలుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, తాము ఎంపిక చేసిన పాఠశాలల్లో గణనీయమైన మార్పు వచ్చిందని అన్నారు. పాఠశాల అభివృద్ధికి గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.

మూడు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మెడ్వాన్ స్వచ్ఛంద సంస్థ విద్యార్థులకు ఎంతో మంచి సహకారం అందిస్తోందని తెలిపారు. ఈ సేవల వల్ల తల్లిదండ్రులు సైతం ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంచుకుంటున్నారని చెప్పారు. పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల తరఫున మెడ్వాన్ డైరెక్టర్ హెచ్. మధుసూదన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. పిల్లలను తప్పకుండా పాఠశాలకు పంపడం తల్లిదండ్రుల బాధ్యత అని, ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలకే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్. మధుసూదన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. అలాగే పార్కర్ కోఆర్డినేటర్ హాఫీజ్, ఆమదాయ్య కోఆర్డినేటర్ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# చెత్తను కుండీలోనే వేయండి.. పార్కుల అందాన్ని పెంచండి!

- మైత్రివనంలో స్వయంగా చీపురు పట్టిన కమిషనర్ అశ్రిత్ కుమార్
- తొంభై తొమ్మిది రోజుల ప్రణాళికలో భాగంగా పారిశుద్ధ్య పనులు



**మనసులో మాట - సిద్దిపేట**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న తొంభై తొమ్మిది రోజుల కార్యాచరణ ప్రణాళిక కింద సిద్దిపేట పట్టణంలోని పార్కులు, పట్టణ ప్రకృతి వనాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మైత్రివనం పార్కులో కమిషనర్ అశ్రిత్ కుమార్ స్వయంగా చీపురు పట్టి పార్కులో పేరుకుపోయిన ఎండుటాకులను కుప్పగా ఊడ్చి శుభ్రం చేశారు. అలాగే అక్కడక్కడ పెరిగిన పిచ్చి గడ్డి, చెత్తను తొలగించారు. అనంతరం మైత్రివనం పట్టణ ప్రకృతి వనంలో కూడా ఎండిపోయిన మొక్కలు, పిచ్చి గడ్డి తొలగించే పనులు చేపట్టారు. ఊడ్చి కుప్పగా చేసిన ఎండుటాకులను సేంద్రియ ఎరువు తయారీ కేంద్రాలకు తరలించాలని సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పార్కులు, బహిరంగ ప్రదేశాలను శుభ్రంగా ఉంచడం ద్వారా పర్యావరణాన్ని కాపాడటంతో పాటు వ్యాధులను నివారించవచ్చన్నారు. పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజూ చెత్త తొలగించడం, ఆకులు ఊడ్చడం, చెత్త బుట్టలను ఖాళీ చేయడం, పొదలను కత్తిరించడం వంటి పనులు చేస్తున్నారని తెలిపారు. ఈ చర్యల వల్ల పార్కులు నివాసయోగ్యంగా, సురక్షితంగా, ప్రజలకు ఆహ్లాదకరంగా మారుతున్నాయని పేర్కొన్నారు. పార్కులకు వినోదం కోసం వచ్చే ప్రజలు తినుబండారాలు లేదా పానీయాలు తీసుకున్నట్లయితే వాటి వల్ల వచ్చే ప్లాస్టిక్ బాటిళ్లు, గ్లాసులు వంటి చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన చెత్త బుట్టల్లోనే వేయాలని సూచించారు. ప్రజలు సహకరిస్తే పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం మరింత సులభమవుతుందని ఆయన అన్నారు.

# అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి!

గ్రామపంచాయతీ నిబంధనల ఉల్లంఘనపై ఏఐవైఎఫ్ ఆగ్రహం

సర్పంచికి వినతి పత్రం అందజేసిన మహేష్ యాదవ్ బృందం



**బెజ్జంకి, మార్చి 9 (మనసులో మాట):**

గ్రామపంచాయతీ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అక్రమ నిర్మాణాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతరవేణి మహేష్ యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం బెజ్జంకి గ్రామ సర్పంచి బొల్లం శ్రీధర్ ను కలిసి ఆయనకు వినతి పత్రం అందించారు. గ్రామపంచాయతీ నియమ నిబంధనలను ఉల్లంఘిస్తూ రోడ్డుకు ఆనుకొని పార్కింగ్ స్థలం లేకుండా చేపట్టిన అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆ వినతి పత్రంలో కోరారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి నుంచి గుండారం, కల్లేపల్లి, బెజ్జంకి క్రాసింగ్ కు వెళ్లే రహదారికి ఆనుకొని నిబంధనలకు విరుద్ధంగా ఈ నిర్మాణాలు సాగుతున్నాయని పేర్కొన్నారు.

ఈ అక్రమ నిర్మాణాల వల్ల రహదారి వెడల్పు తగ్గిపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని.. దీనివల్ల తరచూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తి ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. ఇవన్నీ ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా ఉండటమే కాకుండా గ్రామపంచాయతీ చట్టాలను, భవన నిర్మాణ నిబంధనలను బహిరంగంగా ఉల్లంఘించడమేనని స్పష్టం చేశారు. ఇప్పటికైనా నిబంధనలకు విరుద్ధంగా వెలసిన అక్రమ కట్టడాలను తొలగించి బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ మేరకు సర్పంచి తో పాటు పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచి ధూమాల మహేష్ లకు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు రోడ్డు చరణ్, అంతటి సురేష్, తిరుపతి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.




# మహిళా పోలీస్ సిబ్బందికి ఘన సన్మానం

రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ లో వేడుకలు

శాంతిభద్రతల పరిరక్షణలో మహిళల పాత్ర కీలకం అన్న ఎస్సై వివేక్

**మనసులో మాట - సిద్దిపేట**

నగునూరు మండలం రాజగోపాలపేట పోలీస్ స్టేషన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీస్ సిబ్బందిని ప్రత్యేకంగా సన్మానించారు. వారి విశేష సేవలను ప్రశంసిస్తూ పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజగోపాలపేట ఎస్సై టీ. వివేక్ మాట్లాడుతూ.. మహిళా పోలీస్ సిబ్బంది అత్యంత క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నారని కొనియాడారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణలో వారు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని అన్నారు. నేడు మహిళలు ప్రతి రంగంలోనూ పురుషులతో సమానంగా ముందంజలో నిలుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ పీస్ కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అబాకస్ జాతీయ పోటీల్లో సాన్వికి రెండో బహుమతి!

స్టార్ జూనియర్ లెవల్-1 విభాగంలో విద్యార్థిని ప్రతిభ

సిద్దిపేట విద్యవర్ధిని పాఠశాల యాజమాన్యం హర్షం




**మనసులో మాట - సిద్దిపేట ప్రతినిధి**

హైదరాబాద్‌లో నిర్వహించిన అబాకస్ జాతీయ స్థాయి పోటీల్లో సిద్దిపేట మంగమ్మ తోటలోని విద్యవర్ధిని ఇంగ్లిష్ మీడియం హై స్కూల్ విద్యార్థిని జి. సాన్వి అద్భుత ప్రతిభ కనబరిచింది. స్టార్ జూనియర్ లెవల్-1 విభాగంలో పోటీపడ్డ ప్రథమ తరగతి విద్యార్థిని సాన్వి.. జాతీయ స్థాయిలో ద్వితీయ బహుమతిని కైవసం చేసుకుంది. 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించిన ఈ పోటీల్లో తన ప్రతిభతో జడ్జీలను ఆకట్టుకుని రెండో స్థానం సాధించడంతో పాటు నగదు బహుమతిని కూడా అందుకుంది. చిన్న వయసులోనే అబాకస్‌లో విశేష ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం పట్ల పాఠశాల యాజమాన్యం ఆనందం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా విద్యార్థిని సాన్విని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. మోహన్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఉపాధ్యాయులు శామీమ్, భార్గవి కూడా సాన్వికి శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు పట్టుదలతో కృషి చేస్తే జాతీయ స్థాయిలో కూడా విజయాలు సాధించవచ్చని వారు పేర్కొన్నారు.

# జైపూర్, ఇందారం గ్రామాల్లో ప్రగతి పనులకు శ్రీకారం!

జైపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద కమ్యూనిటీ టాయిలెట్ల నిర్మాణం

ఇందారంలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా పారిశుద్ధ్య పనులు, పశువుల పాకల ఏర్పాటు



**జైపూర్, మార్చి 9 (మనసులో మాట):**

జైపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణ పనులను అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు. గ్రామ పంచాయతీ నిధులు, స్వచ్ఛ భారత్ మిషన్ నిధులతో ఈ నిర్మాణం చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణ, ఎంపీఓ శ్రీపతి బాపు రావు, జైపూర్ సర్పంచి కూన భాస్కర్, విద్యాసాగర్, ఆర్.డబ్ల్యూ.ఎస్ డీఈ రాజ్‌కుమార్, ఏఈ పీఆర్ పాల్గొన్నారు. వీరితో పాటు ఏపీఓ బాల్లయ్య, ఈసీ రాజమొగిలి, పంచాయతీ కార్యదర్శి ఉదయ్ కుమార్, స్వచ్ఛ భారత్ మిషన్ సిబ్బంది శృతి, రాము హాజరయ్యారు.

**ఇందారంలో పారిశుద్ధ్య పనులు..**

అనంతరం ఇందారం గ్రామ పంచాయతీలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. గ్రామంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ఉపాధి హామీ పథకం కింద నిర్మిస్తున్న పశువుల పాకల నిర్మాణాన్ని సర్పంచి ఫయాజ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణ, డీఈఈ విద్యాసాగర్, ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన లక్ష్మీనారాయణ నాయక్!



**జనగామ జిల్లా, మార్చి 9 (మనసులో మాట):**

దేవరుప్పుల మండలం కడవెండి మాజీ ఎంపీటీసీ పొట్టిగుట్ట తండాకు చెందిన జాటోత్ ఈర్యానాయక్-దేవి దంపతుల కుమారుడు గణేష్ కుమార్, వాణిశ్రీల వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకలో టీపీసీసీ సభ్యుడు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్, దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాసంపెల్లి మహేందర్, నరేష్ పాల్గొనగా.. సీతారాంపురం, పడమటి తండా (డీ), ధర్మగడ్డ తండా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వరికెల రతన్, జాటోత్ వీరన్న, యాదగిరి హాజరయ్యారు. వీరితో పాటు నాయకులు రుద్రోజు చారి, నర్సింహా, పడమటి తండా (డీ) గ్రామ సర్పంచ్ జాటోత్ నవీన్, ఉపసర్పంచ్ బద్రు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# వెలుగులోకి సింథటిక్ డ్రగ్స్

**ఈగిల్ ఫోర్స్ దాడుల్లో వెలుగులోకి సంచలన విషయాలు**

**హైదాబాద్, మార్చి 9:** తెలంగాణలో భారీ సింథటిక్ డ్రగ్స్ రాకెట్‌ను పోలీసులు వెలుగులోకి తెచ్చారు. షాద్‌నగర్‌లో రహస్యంగా మెఫెడ్రోన్ డ్రగ్ తయారీ చేస్తున్న గ్యాంగ్ కార్యకలాపాలను ఈగిల్ ఫోర్స్ దర్యాప్తులో గుర్తించారు. ఈ కేసులో సంచలన విషయాలు బయటపడటంతో పోలీసు శాఖ అప్రమత్తమైంది. దర్యాప్తులో భాగంగా ఎస్సార్ ఇన్నోవేషన్స్ అనే సంస్థ ద్వారా డ్రగ్స్ తయారీలో ఉపయోగించే నిషేధిత రసాయనాలను సరఫరా చేస్తున్నట్టు గుర్తించారు. ముఖ్యంగా మెఫెడ్రోన్ తయారీలో ఉపయోగించే 2 బ్రోమో–4 మెథైల్ ప్రోపియోఫీనోన్ అనే రసాయనంతో పాటు, క్లోఫెడ్రోన్ తయారీలో ఉపయోగించే 3 క్లోరో–1 ఫెనైల్–1 ప్రోపనోన్ అనే కెమికల్స్‌ను సరఫరా చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో ఎస్సార్ ఇన్నోవేషన్స్ డైరెక్టర్ షేక్ రఫీ కీలక పాత్ర పోషించినట్టు తెలిసింది. ఇండియా మార్ట్ ద్వారా రాజస్థాన్‌కు చెందిన నిందితులకు ఈ రసాయనాలను సరఫరా చేసినట్లు పోలీసులు గుర్తించారు. రాజస్థాన్‌కు చెందిన గ్యాంగ్ మూడు విడతల్లో దాదాపు 300 కిలోల రసాయనాలను కొనుగోలు చేసినట్లు సమాచారం. నిందితులు తప్పుడు కంపెనీ పేర్లతో కెమికల్స్ కొనుగోలు చేసి షాద్‌నగర్‌లో అ÷–దదె గదిని తీసుకుని అక్కడే డ్రగ్స్ తయారీ చేస్తున్నట్లు



దర్యాప్తులో వెల్లడైంది. తయారు చేసిన డ్రగ్స్‌ను తిరిగి రాజస్థాన్‌కు తరలించి విక్రయిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. ఈ గ్యాంగ్‌కు రాజస్థాన్‌కు చెందిన గిరీష్ థాపర్ అలియాస్ వీరేంద్ర స్వామి నాయకత్వం వహిస్తున్నాడు. నకిలీ పేర్లతో వ్యవహరిస్తూ డ్రగ్స్ తయారీకి అవసరమైన ముడి సరుకును సేకరించినట్లు పోలీసులు గుర్తించారు. గ్యాంగ్‌లో మనీష్ బిష్ణోయి, మనోజ్ మాథూర్, శిశుపాల్, సుమిత్, రాజు కీలక పాత్ర పోషించినట్టు తెలిసింది. ఈ కెమికల్స్ సరఫరాకు సంబంధించి లక్షల రూపాయల లావాదేవీలు జరిగినట్లు అధికారులు వెల్లడించారు. ఈగిల్ పోలీసుల సమాచారంతో రాజస్థాన్ పోలీసులు వీరేంద్ర స్వామి, మనీష్ బిష్ణోయిని అదుపులోకి తీసుకున్నారు. వారి విచారణలో షాద్‌నగర్‌లో నడుస్తున్న డ్రగ్ ల్యాబ్ విషయం బయటపడింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నార్కోటిక్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుల కేసు నమోదు చేశారు. పోలీసులు మరికొంతమంది నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.

## డిజిటల్ అరెస్ట్ పేరుతో రిటైర్డ్ జడ్జికి 1.66 కోట్ల మోసం

- మనీ లాండరింగ్, మానవ అక్రమ రవాణా కేసుల పేరుతో టార్గెట్
- వీడియో కాల్ చేసి తాము సీబీఐ అధికారులమని బెదిరింపులు
- ఇంటి నుంచి బయటకు రావొద్దంటూ 'డిజిటల్ అరెస్ట్'
- ప్రతిష్ట దెబ్బతింటుందని భయపెట్టి మనీ ట్రాన్స్ ఫర్
- నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు



**హైదరాబాద్:** రిటైర్డ్ జడ్జిని లక్ష్యంగా చేసుకుని సైబర్ నేరగాళ్లు 'డిజిటల్ అరెస్ట్' పేరుతో భారీ మోసానికి పాల్పడ్డారు. మనీ లాండరింగ్, మానవ అక్రమ రవాణా కేసుల్లో మీపై కేసులు ఉన్నాయని చెప్పి బెదిరించి మొత్తం రూ. 1.66 కోట్లు దోచుకున్న ఘటన వెలుగులోకి వచ్చింది. పోలీసు కథనం ప్రకారం.. సైబర్ నేరగాళ్లు వీడియో కాల్ చేసి తాము సీబీఐ అధికారు లు అంటూ బాధితుడిని భయపెట్టారు. మీ ఆధారు అనుసంధానమైన రెండు మె–ంబైల్ నంబర్ల నుంచి మహిళలకు అభ్యంతరకర కాల్స్ వెళ్తున్నాయని, ఈ వ్యవహారంపై బెంగళూరులోని ఇందిరానగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైందని చెప్పారు. అదేసమయంలో మానవ అక్రమ రవాణా కేసులో సుప్రీంకోర్టు నాన్బెయిలబుల్ వారెంట్ జారీ అయిందని కూడా నమ్మబలికారు. ఈ కేసు విచారణ జరుగుతున్నందున ఇంటి నుంచి బయటకు రావొద్దని, ఎవరికీ చెప్పొద్దని 'డిజిటల్ అరెస్ట్' పేరుతో ఆంక్షలు విధించారు. బ్యాంక్ ఖాతా వివరాలు ఇవ్వాలని ఒత్తిడి చేసి, విచారణ పూర్తయిన తర్వాత డబ్బు తిరిగి ఇస్తామని నమ్మిం చారు. అరెస్టు అయితే ప్రతిష్ట దెబ్బతింటుం దనే భయంతో రిటైర్డ్ జడ్జి మొత్తం రూ. 1.66 కోట్లు వారి ఖాతాలకు బదిలీ చేశారు. తర్వాత డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో మోసపోయి నట్లు గుర్తించిన బాధితుడు పోలీసులను ఆశ్ర యించారు. దీనిపై నేరేడు మెట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## లోక్‌సభలో గందరగోళం

**దక్షిణాసియా యుద్ధంపై చర్చకు విపక్షాల పట్టు**

**చైర్మన్ నిరాకరణతో వెల్‌లోకి దూసుకెళ్లి నిరసనలు**

**సభ నేటికి వాయిదా**



**ఢిల్లీ:** అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు సంయుక్తంగా ఇరాన్ దేశంపై దాడి చేయడంతో మిడిల్ ఈస్ట్ కంట్రీస్‌లో ఆందోళనకరమైన వాతావరణం నెలకొంది. ముఖ్యంగా ఇరాన్ ప్రతికార దాడులను అరబ్ కంట్రీస్ పై చేయడంతో ప్రపంచ వ్యాప్త వాణిజ్యంపై ప్రభావం చూపుతుంది. ఈ యుద్ధం ప్రభావం ప్రస్తుతం భారత బడ్జెట్ సమావేశాలపై కూడా పడింది. మిడిల్ ఈస్ట్ దేశాల్లో నెలకొన్న యుద్ధ వాతావరణం, ఆ పరిస్థితులపై లోక్ సభలో తక్షణ చర్చ చేపట్టాలని కోరుతూ ప్రతిపక్షాలు పట్టుబట్టడంతో సోమవారం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. సభ ప్రారంభమైన వెంటనే ప్రతిపక్ష సభ్యులు వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించి, సరిహద్దుల్లో మారుతున్న పరిణామాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అయితే, చైర్మన్ ఈ ప్రతిపాదనను తిరస్కరించడంతో సభలో ఒక్కసారిగా గందరగోళం మొదలైంది. ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా ప్రతిపక్ష నేతలు నినాదాలు చేస్తూ సభా కార్యక్రమాలను అడ్డుకున్నారు. వారితో చైర్మన్ వారించినప్పటికీ విపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లి ప్లకార్డులతో నిరసన తెలిపారు. యుద్ధం వంటి సున్నితమైన అంశంపై చర్చకు వెనుకాడటం సరికాదని, దేశ భద్రత దృష్ట్యా దీనిపై సమగ్ర వివరణ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. సభ్యుల నినాదాలు, తోపులాటల మధ్య సభలో తీవ్ర గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో సభను సజావుగా నడిపించడం సాధ్యం కాదని భావించిన చైర్మన్ లోక్‌సభను నేటికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

## గవర్నర్‌కు ఘన వీడ్కోలు

**బేగంపేట విమానాశ్రయంలో పుష్పగుచ్ఛాలు అందజేసిన ఉన్నతాధికారులు**





**హైదరాబాద్, మార్చి 9 :** తెలంగాణ గవర్నర్‌గా సేవలందించి, బదిలీపై మహారాష్ట్ర గవర్నర్‌గా వెళ్తున్న జిష్ణు దేవ్ వర్మకు సోమవారం బేగంపేట విమానాశ్రయంలో ఘనంగా వీడ్కోలు పలికారు. మహారాష్ట్రలో నూతన బాధ్యతలు చేపట్టేందుకు ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి ఇక్కడి నుంచి బయలుదేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, మున్సిపల్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్, పంచాయతీ రాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాహుల్ బొజ్జ తదితరులు బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ దంపతులకు పుష్పగుచ్ఛాలు అందజేసి, వారిని సాదరంగా కలిశారు. తెలంగాణలో వారి పదవీకాలం విజయవంతంగా సాగినందుకు అభినందనలు తెలుపుతూ వీడ్కోలు పలికారు. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తన పర్యటన ముగించుకుని ప్రత్యేక విమానంలో ముంబైకి బయలుదేరి వెళ్లారు. అక్కడ ఆయన మహారాష్ట్ర నూతన గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు.



## తిరుపతి జిల్లాలో విషాద ఘటన

**కరెంట్ తీగలకు రెండు ఏనుగులు బలి**

**తిరుపతి,మార్చి 9:** జిల్లాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఎర్రావారి పాలెం మండలంలోని నెరబైలు అడవికి సమీపంలో వేటగాళ్లు వేసిన కరెంట్ ఉచ్చులో చిక్కి రెండు ఏనుగులు మృతిచెందాయి. ఈ ఘటన సోమవారం ఉదయం వెలుగులోకి రావడంతో స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం, ఎర్రావారి పాలెం మండలం నెరబైలు అడవికి సమీపంలోని సాయిబులపల్లె ప్రాంతంలో వేటగాళ్లు అక్రమంగా కరెంట్ ఉచ్చులు వేశారు. అడవిలో నుంచి మేత కోసం పొలాల వైపు వచ్చిన రెండు గజరాజులు ఆ కరెంట్ ఉచ్చులో చిక్కి తీవ్ర షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలుస్తోంది. ఘటనను గమనించిన స్థానికులు వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. వేటగాళ్లు ఉద్దేశపూర్వకంగా కరెంట్ ఉచ్చు పెట్టడం వల్లనే ఈ ఘటన జరిగి ఉండవచ్చని అటవీ శాఖ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. అలాగే ఈ ఘటనకు కారణమైన వేటగాళ్లను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని అటవీ శాఖ అధికారులు వెల్లడించారు.

## ఆర్థిక సంక్షభంతో తగ్గుతున్న పసిడిధరలు

**బంగారం, వెండిపై స్వల్పంగా తగ్గుదల**



**న్యూఢిల్లీ, మార్చి 9:** గత కొద్ది రోజులుగా తగ్గుతూ వస్తున్న బంగారం, వెండి ధరలు సోమవారం మరింత కిందకు వచ్చాయి. అంతర్జాతీయంగా అనిశ్చితి నెలకొన్నప్పటికీ బంగారం, వెండి ధరలు మాత్రం పడిపోతుండడం నిపుణులకు ఆశ్చర్యం కలిగిస్తోంది. సోమవారం వెండి కేజీకి రూ. 5 వేల మేర తగ్గింది. మరోవైపు బంగారం ధర కూడా భారీగా తగ్గింది. సోమవారంఉదయం 10:30 గంటల సమయంలో హైదారాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ. 1,61,680కు చేరుకుంది. నిన్నటి ధరతో పోల్చుకుంటే దాదాపు రూ. 1960 మేర తగ్గుదల నమోదు చేసింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,48,200 దగ్గర ఉంది. ముందటి రోజు ధరతో పోల్చుకుంటే రూ. 1800 మేర తగ్గింది. మరోవైపు వెండి కూడా భారీ తగ్గుదల నమోదు చేసింది. బుధవారం కిలోకు రూ. 5 వేల మేర తగ్గింది. దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర ప్రస్తుతం రూ. 2.80 లక్షలుగా ఉంది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర ప్రస్తుతం రూ. 2.90 లక్షలుగా ఉంది. గమనిక: పైన పేర్కొన్న బంగారం, వెండి రేట్లు ఎప్పటికప్పుడు మారుతుంటాయి. కాబట్టి వీటిని కొనుగోలు చేసే సమయంలో మళ్లీ ధరలు తెలుసుకోవాలని సూచన.

## లెబనాన్‌లో ఇండ్లపై వైట్ ఫాస్ఫరస్

**దక్షిణ లెబనాన్లోని యోహ్మోర్ లో ఘటన**

**కనీసం రెండు ఇళ్లల్లో అగ్ని ప్రమాదాలు**

**హ్యూమన్ రైట్స్ వాచ్ సీరియస్**

**టెహ్రాన్:** దక్షిణ లెబనాన్‌లోని నివాస ప్రాంతాలపై ఇజ్రాయెల్ తెల్ల ఫాస్ఫరస్ ఆయుధాలను వినియోగించినట్లు మానవ హక్కుల సంస్థ హ్యూమన్ రైట్స్ వాచ్ ఆరోపించింది. ఈ నెల 3న లెబనాన్ లోని యోహ్మోర్ ప్రాంతంపై తెల్ల ఫాస్ఫరస్ గోలాలు ప్రయోగించినట్లు ఆధారాలు ఉన్నాయని తెలిపింది. ఈ ఘటనకు సంబంధించిన ఏడు ఫొటోల నిజానిజాలను తమ పరిశోధ నలో ధ్రువీకరించినట్లు వెల్లడించింది. ఆ చిత్రా ల్లోనివాస ప్రాంతం మీద తెల్ల ఫాస్ఫరస్ గోలాలు పడటం, కనీసం రెండు ఇళ్లలో మంటలు చెలరే గిన దృశ్యాలు కనిపిస్తున్నాయని తెలిపింది. ఈ విషయంపై హ్యూమన్ రైట్స్ వాచ్కు చెందిన లెబనాన్ పరిశోధకుడు రామ్ కైస్ స్పందిస్తూ, నివాస ప్రాంతాలపై ఇలాంటి ఆయుధాలను వినియోగించడం అత్యంత ఆందోళనకరమ ని అన్నారు. తెల్ల ఫాస్ఫరస్ వల్ల కలిగే అగ్ని ప్రభావం తీవ్రమైన గాయాలు, మరణాలకు దారితీసే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఈ రసాయన ఆయుధం కారణంగా బాధితులు జీవితాంతం తీవ్ర నొప్పి, బాధలు అనుభవించే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.





# భార్యకు సంజు ఎమోషనల్ మెసేజ్..

## వరల్డ్ కప్ హీరో మనసులో మాట ఇదే!

**ఢిల్లీ:** 2026 టీ20 ప్రపంచకప్‌లో భారత జట్టు చారిత్రాత్మక విజయం సాధించిన వేళ, టీమిండియా స్టార్ బ్యాటర్ సంజు శామ్సన్ తన అద్భుత ప్రదర్శనతో యావత్ క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచారు. ఈ టోర్నీలో 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా నిలిచాడు సంజు. న్యూజిలాండ్‌తో జరిగిన ఏకపక్ష ఫైనల్లో భారత్ ఘనవిజయం సాధించడంలో సంజు శామ్సన్ కీలక పాత్ర పోషించారు. ఈ టోర్నీలో మొత్తం 321 పరుగులు చేసి భారత్ తరపున టాప్ స్కోరర్‌గా నిలిచిన సంజు, తన కెరీర్ లోనే అత్యుత్తమ ఫామ్ ను ప్రదర్శించారు. ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన తర్వాత సంజు తన భార్యతో దిగిన ఫోటోను షేర్ చేస్తూ ఒక ఎమోషనల్ నోట్ రాశారు. ఈ నోట్‌లో వరల్డ్ కప్ హీరో సంజు మనసులో మాట ఏంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం. ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన తర్వాత సంజు తన సక్సెస్ వెనుక ఉన్న అసలు శక్తి తన భార్య చారులత అని పేర్కొంటూ సోషల్ మీడియాలో చేసిన భావోద్వేగ పోస్ట్ ఇప్పుడు వైరల్ అవుతోంది. "మనం కలిసిన రోజు నుంచి నేటి వరకు.. నా ప్రతి అడుగులో నాకు అండగా నిలిచినందుకు ధన్యవాదాలు. బయటి ప్రపంచం నన్ను ఎలా చూసినా, నాలోని మంచిని, చెడును చూసి కూడా నా పక్కనే బలంగా నిలబడ్డావు. నా జీవితంలో క్రికెట్ ప్రాముఖ్యతను గుర్తించి, దానికి తగిన గౌరవం ఇచ్చినందుకు థాంక్స్. ఈ అద్భుత క్షణం కోసం నేను ఎంతగా ఎదురుచూశానో, నువ్వు కూడా అంతే ఆరాటపడ్డావు. థాంక్యూ డియర్" అంటూ రాసుకొచ్చారు. ఇదే సమయంలో వరల్డ్ కప్ హీరోగా కేరళకు తిరిగి రానున్న సంజు శామ్సన్‌కు ఘన స్వాగతం పలికేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. కేరళ క్రీడా శాఖ మంత్రి వి.శివన్‌కుట్టి స్పందిస్తూ, సంజును రాష్ట్ర ప్రభుత్వం తరపున ఘనంగా సత్కరిస్తామని ప్రకటించారు. త్వరలోనే ఈ సన్మాన కార్యక్రమ వివరాలను వెల్లడించనున్నట్లు తెలిపారు.

# పీసీబీ పరువు తీసిన షోయబ్ అక్తర్!

## భారత క్రికెట్ వ్యవస్థకు సలాం అంటూ షాకింగ్ కామెంట్స్



**ఢిల్లీ:** 2026 టీ20 ప్రపంచకప్‌లో భారత జట్టు అద్భుత విజయంపై పాకిస్థాన్ మాజీ ప్లేయర్ షోయబ్ అక్తర్ ప్రశంసల వర్షం కురిపించాడు. టీమిండియా అద్భుత ప్రదర్శనను కొనియాడుతూనే, తన సొంత దేశపు క్రికెట్ బోర్డు పరువు తీశాడు. భారత యువ జట్టు ప్రపంచ ఛాంపియన్‌గా నిలవడంపై షోయబ్ అక్తర్ స్పందిస్తూ, ఇది కేవలం ఆటగాళ్ల విజయం మాత్రమే కాదని, భారత క్రికెట్ వ్యవస్థ సాధించిన విజయమని అభివర్ణించారు. మెరిట్ ఆధారంగా నిర్ణయాలు తీసుకోవడంలో బీసీసీఐ అనుసరిస్తున్న విధానమే భారత్‌ను విశ్వవిజేతగా నిలిపిందని కొనియాడాడు.

### సంజు శామ్సన్ ప్రదర్శనపై ప్రశంసలు..

ముఖ్యంగా ఈ టోర్నీలో 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా నిలిచిన సంజు శామ్సన్‌ను అక్తర్ ప్రత్యేకంగా అభినందించారు. "అవకాశం ఆలస్యంగా వచ్చినా, కేవలం 4-5 మ్యాచ్‌ల్లోనే అద్భుత ప్రదర్శన చేసి టోర్నీలోనే అత్యుత్తమ ఆటగాడిగా నిలవడం సామాన్యం కాదు. సంజు ఈ అవార్డుకు 100 శాతం అర్హుడు" అని కొనియాడాడు. ఇషాన్ కిషన్ తన ప్రతిభను మరోసారి నిరూపించుకున్నాడని, ఫైనల్‌లో అభిషేక్ శర్మ ఆడిన మెరుపు ఇన్నింగ్స్ జట్టును గెలిపించిందని అక్తర్ ప్రశంసించాడు. టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్



తీసుకున్న సాహసోపేత నిర్ణయాలే ఈ విజయానికి పునాది అని అక్తర్ విశ్లేషించాడు. "సీనియర్లను పక్కన పెట్టి యువ ఆటగాళ్లపై నమ్మకం ఉంచడం ఒక సాహసం. ఆ నమ్మకాన్ని గంభీర్ అండ్ కో నిలబెట్టుకుంది. టీమ్ మేనేజ్‌మెంట్ తీసుకున్న ధైర్యమైన నిర్ణయాలే భారత్‌కు ట్రోఫీని అందించాయి" అని అన్నాడు.

### పీసీబీకి చురకలు..

ఇదే క్రమంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డుపై అక్తర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. "సరైన ప్రతిభను గుర్తించడంలో, యువతకు అవకాశాలివ్వడంలో బీసీసీఐని చూసి పీసీబీ చాలా నేర్చుకోవాలి. మెరిట్ పక్కన పెట్టి నిర్ణయాలు తీసుకుంటే ఫలితాలు ఎలా ఉంటాయో పాకిస్థాన్ క్రికెట్‌ను చూస్తే అర్థమవుతుంది" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశాడు.

# టీ20 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత గ్యారీ కిర్‌స్టన్‌కు కొత్త బాధ్యతలు




**ఢిల్లీ:** టీ20 వరల్డ్ కప్‌లో న్యూజిలాండ్‌పై గ్రాండ్ విక్టరీ కొట్టి.. వరుసగా మూడో సారి వరల్డ్ కప్‌ను ముద్దాడింది భారత జట్టు.. అయితే, ఈ పరిణామం జరిగిన మరుసటి రోజు అంటే.. ఈ రోజు దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్.. టీమిండియా మాజీ హెడ్ కోచ్ గ్యారీ కిర్‌స్టన్‌కు కొత్త ఇన్నింగ్స్ ప్రారంభించేందుకు సిద్ధమయ్యారు.. గ్యారీ కిర్‌స్టన్‌కు రో కీలక బాధ్యత దక్కింది. శ్రీలంక క్రికెట్‌సోమవారం ఆయనను శ్రీలంక జాతీయ పురుషుల క్రికెట్ జట్టుకు కొత్త ప్రధాన కోచ్‌గా నియమించినట్లు ప్రకటించింది. ఈ నియామకం ఏప్రిల్ 15 నుండి అమలులోకి రానుంది. దక్షిణాఫ్రికాకు చెందిన మాజీ క్రికెటర్ అయిన గ్యారీ కిర్‌స్టన్ తన అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌లో విశేష గుర్తింపు పొందాడు. 2008 నుంచి 2011 వరకు ఆయన ఇండియా నేషనల్‌క్రికెట్‌టీంకుప్రధాన కోచ్‌గా పనిచేశారు. ఆ సమయంలో భారత జట్టు 2011 ఐసీసీ క్రికెట్‌వరల్డ్‌కప్‌ను గెలుచుకోవడంలో కీలక పాత్ర పోషించారు. తర్వాత 2011 నుంచి 2013 వరకు సౌత్ ఆఫ్రికా నేషనల్‌క్రికెట్‌టీంకు కూడా ప్రధాన కోచ్‌గా పనిచేశారు. ఆయన మార్గదర్శకత్వంలో దక్షిణాఫ్రికా జట్టు 2013లో క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్లలో ప్రపంచ నంబర్-1 జట్టుగా నిలిచింది. శ్రీలంక క్రికెట్ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, కొత్త ప్రధాన కోచ్ నియామకం జాతీయ హై పెర్ఫార్మెన్స్ వ్యవస్థను బలోపేతం చేసే కార్యక్రమంలో భాగమని తెలిపింది. ఇటీవల గ్యారీ కిర్‌స్టన్ నమిబియా నేషనల్‌క్రికెట్ టీంతో కన్సల్టెంట్‌గా పనిచేశారు. ఐసీసీ మెన్స్‌టీ20 వరల్డ్‌కప్2026 సందర్భంగా నమీబియా జట్టుకు మార్గనిర్దేశం చేశారు. క్రీడాకారుడిగా 1993 నుంచి 2004 వరకు కొనసాగిన తన కెరీర్‌లో కిర్‌స్టన్ టెస్ట్ మరియు వన్డే క్రికెట్‌లో కలిపి 14,087 పరుగులు సాధించారు. ఇందులో 21 టెస్ట్ సెంచరీలు మరియు 13 వన్డే సెంచరీలు ఉన్నాయి. ఇక, శ్రీలంక క్రికెట్‌లో ఆయన నియామకం రెండేళ్ల పదవీకాలం ఉండనుంది. ఇది ఏప్రిల్ 14, 2028 వరకు కొనసాగుతుంది. ఈ సమయంలో ఆయన ప్రధాన బాధ్యతల్లో ఒకటి ఐసీసీ మెన్స్‌క్రికెట్‌వరల్డ్‌కప్2027కు శ్రీలంక జట్టును సిద్ధం చేయడం. ఈ టోర్నమెంట్ సౌత్‌ఆఫ్రికా, నమిబియా, జింబాబ్వేలో జరగనుంది. కాగా, టీ20 వరల్డ్ కప్‌లో శ్రీలంక పెద్దగా ప్రభావాన్ని చూపలేకపోయిన విషయం విదితమే..

# ఇషాన్ కిషన్ గర్ల్ ఫ్రెండ్ ఎవరో తెలుసా!

## ఇంత ఏజ్ గ్యాపా?



**ఢిల్లీ:** టీమిండియా స్టార్ క్రికెటర్ ఇషాన్ కిషన్ వ్యక్తిగత జీవితం మరోసారి వార్తల్లో నిలిచింది. ముఖ్యంగా ఇటీవల జరిగిన ఐసీసీ టీ20 వరల్డ్‌కప్‌ఫైనల్ సందర్భంగా అతని గర్ల్‌ఫ్రెండ్ అదితి హుండియా అందరి దృష్టిని ఆకర్షించింది. మ్యాచ్ సమయంలో స్టాండ్స్‌లో నుంచి ఇషాన్‌కు ఆమె ఉత్సాహంగా మద్దతు ఇస్తూ కనిపించింది. ఇక, భారత్ విజయం అనంతరం ఇషాన్ కిషన్ తన లేడీ లవ్‌కు ముద్దు పెట్టుకోవడం కూడా అభిమానుల దృష్టిని ఆకర్షించింది. దీంతో సోషల్ మీడియాలో అదితి హుండియా గురించి విస్తృతంగా చర్చ జరుగుతోంది. ఇదే సమయంలో ఇషాన్ కిషన్ మనసు దోచిని అదితి హుండియా ఎవరు? ఆమె నేపథ్యం ఏంటి? అనే చర్చ సాగుతుండగా.. ఆమెది జైపూర్.. ఆమె వృత్తిరీత్యా మోడల్ మరియు ఫ్యాషన్ ఇన్‌ఫ్లుయెన్సర్. ఆమె తండ్రి జైపూర్‌లో ప్రముఖ వ్యాపారవేత్తగా గుర్తింపు పొందిన వ్యక్తి. ఫ్యాషన్ ప్రపంచంలో అదితి తన అందం, స్టైల్ మరియు ఆకర్షణీయమైన చిరునవ్వుతో మంచి గుర్తింపు సంపాదించింది. అదితి 2018లో జరిగిన మిస్ దివా 2018 పోటీలో విజేతగా నిలిచింది. అంతకుముందు ఫెమినా మిస్ ఇండియా పోటీలో ఫైనలిస్ట్‌గా కూడా నిలిచింది. ఆ తరువాత ఆమె ఫ్యాషన్ రంగంలో అడుగుపెట్టి అనేక మోడలింగ్ ప్రాజెక్టుల్లో పాల్గొంది. అంతేకాదండోయ్.. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమెకు లక్షలాది మంది అభిమానులు ఉన్నారు. ప్రస్తుతం ఆమెకు సుమారు 3.7 లక్షల ఫాలోవర్లు ఉన్నారు. ఫ్యాషన్ ఇన్‌ఫ్లుయెన్సర్‌గా మాత్రమే కాకుండా కంటెంట్ క్రియేటర్‌గా కూడా ఆమె మంచి గుర్తింపు పొందింది. చాలామందికి తెలియని విషయం ఏమిటంటే అదితి ఒక వ్యాపారవేత్త కూడా. ఆమెకు స్వంతంగా ఒక ఫ్యాషన్ లేబుల్ ఉంది. అదితి సెంట్‌స్కావీయర్స్‌కాలేజీ నుంచి బీబీఏ డిగ్రీ పూర్తి చేసింది. కాలేజీ రోజుల నుంచే మోడలింగ్, ఫ్యాషన్ షోలలో పాల్గొంటూ కెరీర్‌ను ప్రారంభించింది. అదితి ప్రముఖ గాయకుడు అర్మాన్ మాలిక్ నటించిన "టూటే ఖాబ్" మ్యూజిక్ వీడియోలో కూడా కనిపించింది. 2019 ఐపీఎల్ సమయంలో ఇషాన్ కిషన్‌తో లింక్ పెడుతూ వార్తల్లో లిచింది అదితి హుండియా.. అప్పటి నుంచే వీరి ప్రేమకథ ప్రారంభమైనట్లు ప్రచారం జరిగింది. మీడియా కథనాల ప్రకారం, అదితి హుండియా ఇషాన్ కిషన్ కంటే ఏజ్‌లో కాస్త పెద్దది. ప్రస్తుతం ఇషాన్ వయసు 27 సంవత్సరాలు కాగా, అదితి వయసు 29 సంవత్సరాలు. వీరి జంటను అభిమానులు సోషల్ మీడియాలో " మేడ్‌ఫర్‌ఈచ్‌అదర్" అంటూ ప్రశంసిస్తున్నారు. మరి వీరి మధ్య లవ్ ఉందా.. అది పెళ్లి పీటల వరకు వెళ్తుందా అనేది మాత్రం వేచి చూడాలేమో..



# స్విస్ ఓపెన్ నుంచి సింధు ఔట్.. లక్ష్య సేన్ డౌటే..!



**ఢిల్లీ:** ప్రతిష్ఠాత్మక ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో ఆడలేకపోయిన భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు కీలక నిర్ణయం తీసుకుంది. తీవ్ర భయాందోళన మధ్య దుబాయ్ నుంచి స్వదేశం వచ్చిన సింధు.. స్విస్ ఓపెన్‌లోనూ ఆడకూడదని తీర్మానించుకుంది. మూడు రోజుల దుబాయ్‌లో బిక్కుబిక్కుమంటూ గడిపిన తను.. మానసికంగా, శారీరకంగా సన్నద్ధంగా లేనందునే స్విస్ ఓపెన్‌ను బాయ్‌కాట్ చేస్తున్నట్టు పేర్కొంది. పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా దుబాయ్‌లో చిక్కుకున్న పీవీ సింధు ఆల్ ఇంగ్లండ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు దూరమైంది. మూడు రోజుల తర్వాత స్వదేశం చేరుకున్న తెలుగు తేజం ఇంకా కుదురుకోలేదు. దాంతో.. వెంటనే కోర్టులోకి దిగేందుకు ఆమె సిద్ధంగా లేదు. సో.. స్విట్జర్‌లాండ్ ఓపెన్ టోర్నమెంట్ నుంచి వైదొలగాలని సింధు నిర్ణయించుకుంది. రెండోసారి కూడా ఆల్ ఇంగ్లండ్ ఛాంపియన్‌షిప్ ఫైనల్లో కంగుతిన్న లక్ష్య సేన్ సైతం ఈ పోటీల్లో ఆడడంపై సందేహాలు నెలకొన్నాయి. మార్చి 10 నుంచి మొదలయ్యే ఈ ఈవెంట్‌కు తాను అందుబాటులో ఉండడని ఆమె తెలిపింది. స్విట్జర్‌లాండ్‌లోని సెయింట్ జకొబ్‌షల్లేలో మార్చి 10వ తేదీ నుంచి మార్చి 15 వరకూ స్విస్ ఓపెన్ జరుగనుంది.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక



## త్రిషకు పార్తీబన్ క్షమాపణలు

ఇటీవల చెన్నైలో జరిగిన ఓ ఈవెంట్‌లో త్రిషను ఉద్దేశించి నటుడు, దర్శకుడు పార్తిబన్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. దీనిపై త్రిష కూడా పరోక్షంగా స్పందించడంతో ఆయన మరో పోస్ట్ పెట్టారు. ఈ విషయంలో జరిగినదంతా తప్పుగా భావించారు. ఇప్పుడు నాకు పశ్చాత్తాపపడటం తప్ప మరో మార్గం లేదఅని తన పోస్ట్‌లో రాశారు. దీంతో ఈ వివాదానికి ఫుల్‌స్టాప్ పడినట్లు అయింది.అసలేం జరిగిందంటే.. గత కొన్ని రోజులుగా త్రిష ప్రేమకు సంబంధించిన రూమర్స్ వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆమె కోలీవుడ్ అగ్ర కథానాయకుడు విజయ్‌తో కలిసి ఓ వివాహ వేడుకకు హాజరుకావడం ఆ వార్తలకు మరింత బలం చేకూరింది. ఓ ఈవెంట్‌లో త్రిష గురించి పార్తిబన్ మాట్లాడుతూ.. ఆమె కొన్ని రోజులు ఇంట్లోనే ఉండటం మంచిది. ఎందుకంటే ఆమె బయటకు వస్తే ఎక్కడ లేని సమస్యలు వస్తున్నాయని అన్నారు. ఈ వ్యాఖ్యలపై త్రిష పరోక్షంగా స్పందించారు. 'చేతిలో మైక్ ఉంది కదా అని మాట్లాడితే కామెడీ అవ్వదు. అది కేవలం మూర్ఖత్వమే' అని పోస్ట్ పెట్టారు.

## సూపర్ మ్యాన్ తరహా స్టోరీతో అల్లు అర్జున్



అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్ – మలయాళ దర్శకుడు బసిల్ జోసెఫ్ కలయికలో సినిమా ఎప్పట్నుంచో ప్రచారంలో ఉంది. సూపర్‌మ్యాన్ తరహా కథతో సినిమా తెరకెక్కే అవకాశం ఉన్నట్టు కూడా పరిశ్రమలో చర్చ సాగింది. అయితే అల్లు అర్జున్ వరుసగా తమిళ దర్శకుడు అట్లీ, లోకేశ్ కనగరాజ్‌లతో సినిమాలకు పచ్చజెండా ఊపడంతో, బసిల్ జోసెఫ్‌తో సినిమా గురించి చర్చకు బ్రేక్ పడింది. ఇటీవల జరిగిన అల్లు శిరీష్ పెళ్లి వేడుకకు బసిల్ జోసెఫ్ హాజరు కావడంతో మరోసారి ఆయన, అల్లు అర్జున్ కలయికలో సినిమా తెరపైకొచ్చింది. ఇద్దరూ కలిసి సినిమా చేయడం ఖాయమనే సంకేతాలు వచ్చినట్లైంది. బసిల్ జోసెఫ్ మలయాళంలో కథానాయకుడిగా నటిస్తూనే, దర్శకుడిగా పలు విజయాల్ని అందుకున్నారు.



## సల్మాన్‌కు జోడీగా నయనతార

దక్షిణాదిన అగ్రస్థానంలో ఉన్న కథానాయిక ఎవరంటే.. 'నయనతార' అని టక్కున చెప్పేస్తారు. పారితోషికం పరంగా కూడా నయనే నంబర్ వన్. ప్రస్తుతం ఆ భాష, ఈ భాష అని లేకుండా, అన్ని భాషల్లోనూ సినిమాలు చేస్తూ సత్తా చాటుతున్నది నయనతార. మెగాస్టార్‌తో ఆమె రీసెంట్ హిట్ 'మన శంకర వరప్రసాద్‌గారు' టాలీవుడ్ రీజనల్ సినిమాల్లో నంబర్‌వన్ హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం బాలకృష్ణ 'ఎన్‌బికె 111'లో కథానాయికగా నటిస్తున్నది నయనతార. ఇక తమిళంలో అయితే.. ఆమె చేతిలో చాలా సినిమాలున్నాయి. ఇదిలావుంటే.. రీసెంట్‌గా ఓ బాలీవుడ్ సినిమాకు నయన్ సైన్ చేసినట్టు విశ్వసనీయంగా తెలిసింది. బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్‌ఖాన్ హీరోగా రూపొందనున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి టాలీవుడ్ డైరెక్టర్ పైడిపల్లి వంశీ దర్శకుడు. దిల్‌రాజు నిర్మిస్తారట. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రానున్నది. ఇక నయన్ నటించిన తమిళ చిత్రం 'ముక్తీ అమ్మన్' సమ్మర్‌లో విడుదల కానుంది.

## చిన్న పిల్లలపై అత్యాచారాలు అరికట్టాల్సిందే

### సరస్వతి సినిమా ప్రమోషన్స్‌లో వరలక్ష్మీ శరత్ కుమార్



తెలుగు, తమిళ సినీ పరిశ్రమల్లో క్యారెక్టర్ ఆర్టిస్టుగా మంచి గుర్తింపు పొందిన వరలక్ష్మీ శరత్ కుమార్ తాజాగా చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల ఆమె ప్రధాన పాత్రలో నటిస్తూ దర్శకత్వం వహించిన సరస్వతి సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో చిన్నారులపై జరిగే అత్యాచారాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నపిల్లలపై జరుగుతున్న లైంగిక దాడులు సమాజానికి పెద్ద ప్రమాదంగా మారుతున్నాయని ఆమె అన్నారు. అలాంటి నేరాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. 'చిన్న పిల్లలను హరాస్ చేసే వాళ్లను, అత్యాచారం చేసే వాళ్లను అసలు వదిలిపెట్టకూడదు. వాళ్లకు సాధారణంగా మరణశిక్ష ఇవ్వడం సరిపోదు. అలాంటి వాళ్లకు మరింత కఠినమైన శిక్షలు ఉండాలి, కట్ చేసి పడేయాలి' అని వరలక్ష్మి పేర్కొన్నారు. నేను ఎప్పుడైనా ముఖ్యమంత్రి అయితే రేప్ లాంటి నేరాలకు పాల్పడే అబ్బాయిలకు కఠినమైన శిక్ష విధించేలా ప్రత్యేక చట్టం తీసుకువస్తాను. అప్పుడు అలాంటి నేరాలు చేయడానికి కూడా వాళ్లు భయపడతారు. సమాజంలో ఆ భయం రావాలి అని ఆమె అన్నారు. అదే సమయంలో పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు కూడా జాగ్రత్తగా ఉండాలని వరలక్ష్మి సూచించారు. చిన్నారులకు చిన్నప్పటి నుంచే 'గుడ్ టచ్', 'బ్యాడ్ టచ్' గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. పిల్లలకు ధైర్యం ఇవ్వడం, ఏదైనా తప్పు జరిగితే చెప్పేలా వారికి నమ్మకం కల్పించడం ఎంతో ముఖ్యమని ఆమె అభిప్రాయపడ్డారు. ఇక వరలక్ష్మి శరత్‌కుమార్ నటించిన సరస్వతి సినిమా చిన్నారులపై జరుగుతున్న లైంగిక దాడుల నేపథ్యంలో రూపొందిన సామాజిక అంశాలతో కూడిన చిత్రంగా తెరకెక్కింది. ఈ సినిమాతో ఆమె దర్శకురాలిగా కూడా కొత్త ప్రయాణాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం ఈ సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## ట్రోల్స్ పెద్ద పదం

### ఇప్పుడిప్పుడే అలవాటు పడుతున్నా



విమర్శల నుంచి నేను చాలా నేర్చుకున్నానంటోంది హీరోయిన్ ప్రియాంక అరుళ్ మోహన్. 'మేడ్ ఇన్ కొరియా' సినిమాతో త్వరలోనే వీక్షకులందరికీ కొరియా సంస్కృతిని పరిచయం చేసే తమిళ అమ్మాయిగా ఓటీటీలో సందడి చేయనుంది. ఈ సందర్భంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె సామాజిక మాధ్యమాల్లో తనపై వస్తున్న ట్రోల్స్ గురించి స్పందించింది. 'సోషల్ మీడియాలో 'ట్రోల్స్' అనేది చాలా పెద్ద పదం. గతం గురించి ఆలోచించడం నాకు ఇష్టం లేదు. కానీ, ఇది చిత్రపరిశ్రమ. అనిశ్చితమైన పరిస్థితులు ఎదురవుతాయి. ఇక్కడ ఎవరికైనా ఏదైనా జరగొచ్చు. నేను దాని నుంచే చాలా నేర్చుకున్నాను. సహజంగానే ట్రోల్స్ బాధించినా ఎదగడానికి తోడ్పడతాయి. కొన్నిసార్లు మీరు పడిపోతేనే పైకి రావడానికి అలాంటివి సహాయపడతాయి. నేను ఇలాంటి ప్రతికూల పరిస్థితులను సానుకూలంగా మార్చుకుంటూ కెరీర్‌ని ముందుకు తీసుకెళ్లాలనుకుంను' అని చెప్పింది. గతంలో ప్రియాంక తనపై కొందరు ఉద్దేశపూర్వకంగానే ట్రోల్స్ చేస్తున్నట్లు వెల్లడించిన సంగతి తెలిసిందే.

CHIEF EDITOR BY KANCHARLA ATCHUTA RAO PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY CHAITANYAVARADHI PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861